
4370

జమీన్‌రైతు




ఆధునిక అందాలభరిణె





★ వర్తకులకు రైల్వేవారి హెచ్చరిక ★



వ్యాపారీ! మీకు సహాయపడుటకు మాకు తోడ్పడుము



1. మీ సరకును సక్రమంగా ప్యాక్ చెయ్యకుండా నష్టానికి, దొంగతనానికి యితరులను నిందించి ప్రయోజనంలేదు.
2. మీ పేకేజిలపై సరిగా అడ్రసు వ్రాయకుంటే తప్పు రవాణాకు, తప్పు బట్వాడాకు ఆస్కారముంటుంది.
3. ప్రతి కన్సయిన్‌మెంటుపై స్పష్టమైన 'గుర్తు' వుండవలెను. వాటిమీదవుండే పాతగుర్తులు తొలగించడంలో మీ సహకారము అవసరము.
4. అమల్లోవున్న నిర్బంధాల ననుసరించి వేగన్లు ప్రత్యేకించబడును. ఆయా స్టేషన్లలో ప్రయారిటీరిజిస్టరు వుంచబడును.
5. అత్యవసర వస్తువుల కొఱవువలన, ప్రభుత్వప్రయారటీలు రైల్వేలను బద్ధగించును.
6. సాధ్యమైనంత వరకు నాన్-ప్రయారటీట్రాఫిక్ సాగుతున్నది. ఈవిషయంలో ప్రతిఒక్కరిని సంతృప్తి పరచడమనేది సాధ్యపడుపనిగాదు.
7. రైల్వేలు జాతీయ వ్యాపారసంస్థలుకాబట్టి, రవాణాచేయ వీలుంటే చేయకుండావుండు అభిప్రాయముండదు.
8. బుకింగుకువున్న ప్రస్తుత నిర్బంధాలలిస్టు ప్రతి గూడ్సుషెడ్డువద్ద నోటీసుబోర్డులో అంటించబడివుంటుంది.
9. మీరుగూడ మీ పేరును మీరే ఆ బోర్డులో భర్తీచేసి గానియిచుట వేవార్లు వుంచండి. మీ అవకాశమును పోగొట్టుకొనకుడు.
10. నీవు యిండెంట్ చేసినదానిలో మార్పు చేయాల్సివుంటే, క్రొత్తగా నమోదుపరచుకొని, వేరే టర్న్ తీసుకోవలెను.
11. వేగన్స్ డిమాండు రిజిస్టరు, పనిజేయుకాలంలో, ఎవ్వరైనవచ్చి తనిఖీ జేసుకొనవచ్చును.
12. గూడ్సుషెడ్డు నోటీసుబోర్డు ఆరోజు లోడింగు ఆర్డర్సు, నిర్బంధాలు తెలియజేస్తుంది.
13. పెద్ద అధికార్లచే, స్థానిక సిబ్బందిచే స్టేషన్లలో యివ్వబడే వేగన్ అలాట్‌మెంటు ఆర్డర్లు అమలుజరుపబడవలెను.
14. నీఒక్కరిపనేగాదు వారు చేయవలసివుండేది అందువల్ల నీవు ప్రత్యేకంగా పనిజేయించుటకు వుద్యోగులకు లంచమివ్వవద్దు.
15. రైల్వేలు ఫూల్‌ప్రూఫ్ సౌకర్యాలుమాత్రం కలుగజెయ్యగలవు. అన్నివిధాల అవి సంతృప్తికరంగావుండుటకు సహాయపడుము.
16. తమ జీవితాలను ప్రమాదకరం జేసుకొని యితరులపనికి భంగంకలిగించనిదే, వారు నీకు మొగమోటపడలేరు.
17. వాగన్లు గోడౌన్సుకానేరవు. గూడ్సుషెడ్డుస్థలం ప్రతిరోజుజరిగే లోడింగు, అన్‌లోడింగుకు కావలసివుంటుంది.
18. అందువల్ల దయచేసి కన్సయిన్‌మెంట్సు సక్రమంగాతీసుకొని, నష్టాలు, దొంగతనాలు తగ్గించండి.
19. రైల్వేలు ప్రజలసొమ్ము. దానిలో నీవూ ఒకభాగస్థుడవే. అందువల్ల కేవలం వినాశకరమైన విమర్శనలవల్ల ప్రయోజనంలేదు.
20. అన్ని కంప్లెయింట్లు విచారింపబడుచున్నవి. విచారింపబడవనే పాత అభిప్రాయాలిప్పుడు యదార్థంగాదు.
21. నీ కంప్లెయింటు సబబుగావుండి అందులో సాక్షులపేర్లను పొందుపర్చవలెను. అప్పుడు సక్రమవిచారణకు వీలవుతుంది.
22. రైల్వేవారు — మీరు వేరుగాదు. మీరు — వారు అందరూ భారతీయులే. అందరు భారతరైల్వేల సమష్టిభాగస్వాములే!

Inserted by the Public Relations Officer M. S. M & S. I. Rys - Madras. 2.

ఆరిపోవని దివ్వెలు

అనంత సమర సంఘటిత విశ్వతారక శాంతియుతులు

వారు. నేడు

ఏనాటి కేనైన।

ఆర్య ధర్మ దాంపత్య జీవనాదర్శ మూర్తులు

నలభైకోట్ల

కలియుగార్జునుల

నిదురలేపి

స్వాతంత్ర్య దాహమ్ము రేపి

ఏక సత్యాగ్రహాస్త్రమ్ము నిచ్చిన

శివ పార్వతులు।

మనకొక్క చేబాట

యుగయుగాంతము

చూపిపోయిన

కర్మవీరులు

అరుగో।

జోహారు। జోహారు।

—ఆత్రేయ.

Estd. 1930

విడి పత్రిక 0-8-0

Telugu New Year Special

జమీన్ రైతు

THE ZAMIN RYOT - NELLORE

సంపాదకుడు. నెల్లూరు వెంకటరామానాయుడు

సంపుటి 20 || 30-3-1949 బుధవారం సంచిక 14

సర్వధారి

భారతదేశానికి సంబంధించినంతవరకు, సర్వోత్త కల్పించిపోయిన సమస్యలెన్నిటిని చాలవరకు పరిష్కరించి, విపత్కర పరిస్థితుల నధిగమింపజేసి, దేశాన్ని స్థిమిత వాతావరణంలో విడిచి సర్వధారి సెలవుపుచ్చుకొన్నది. 'విరోధి' నామంతో నూత్నవత్సర పురుషుడు ప్రవేశించాడు. వీరికి మా స్వాగతం-సర్వధారికి మా వీడ్కోలు.

అంతర్జాతీయంగా కల్లోలిత వాతావరణాన్ని సృష్టించి, దేశదేశాల మధ్య విద్వేషాన్ని రగుల్కొల్పి, ప్రపంచాన్ని రెండు పరస్పర విరుద్ధ కూటాలుగావిడగొట్టి, యుద్ధోన్ముఖులను గావించి, సర్వధారి చెప్పకుండా తప్పుకొన్నది. పుణ్యభూమి పాలస్తీనాలో పవిత్రక్షేత్రం కొరకు యుద్ధం ప్రజ్వలించింది, స్వాతంత్ర్య సాధనలో ఐక్యరాజ్య సమితి దూత బెర్నడట్టో అసువులు గోల్పోయింది ఈసంవత్సరంలోనే. ఇండోనీషియా స్వాతంత్ర్య ప్రజలపై డచ్ సామ్రా[illegible] చికిత్సం, [illegible] జరుగుతున్నది. [illegible] అంతర్యుద్ధం, ఇండోచైనా, [illegible] విప్లవ [illegible] రూపందాల్చింది సర్వధారిలో. [illegible] అన్నిటికంటె [illegible] [illegible] వ్యాలగ [illegible] మధ్య [illegible] [illegible], యిరువురు [illegible] కూలదేశాలకు చేరదీసి సైనిక, ఆయుధ సం[illegible] అనిపించుకొంటూ, యుద్ధానికి [illegible] ప్రపంచ [illegible] యుద్ధాల [illegible] [illegible] సృష్టించగలదని [illegible] [illegible] సర్వధారి [illegible]

— [illegible]

ALL INDIA CONGRESS COMMITTEE

अखिल भारतीय कांग्रेस कमेटी

स्वराज भवन इलाहाबाद

~~Swaraj Bhawan~~

~~Allahabad~~

آل انڈیا کانگریس کمیٹی

سوراج بھون - الہ آباد

New Delhi - 12-2-49.

[illegible]

[illegible]

ఋతు సంహారం

గ్రీష్మము

వెలుఁగుల కేని కాఁకఁ బ్రభ
విల్లు వలంతిఁ దోలంగఁ గ్రోయు లో
కులు శీకరాంశు వాఁగమునుఁ
గోర, వజస్రవిరాగాహాసక్షమం
బులగు జలంబులున్ దుదిల
భాగ్యములైన దినంబులుం బ్రవ
ర్తిల, నుపశాంతిమన్మథ మి
డే, వడకా రరుడెంచె నెచ్చెలీ !

అలసము శాల్మలీ వనుల
యం దహకించుగఁ దోఁచు, విస్ఫుర
త్కనకరుచిన్ జ్వలించుఁ దరు
కాండము నెల్లెలలోన, శిక్షప
క్షినికర సంగవాదప
సమ్ములపై నగఁ బ్రాంక తృషిత్వవన్
వనముల నెల్లెడం గలయఁ
బోఁబు మహాగ్రిమరుద్వ్యాప్తిపై.

◆◆ ◆◆ ◆◆

వర్ష

జలదియుతింగా, వ, ధుని
వందమునన్ దోలు కారు, గాఁ బూ
వులఁ జెలువారు కొండ్రగడ
పూసరులన్ బువ్వుటోండ్లకున్ కరం
బులఁ గయి సేసె, యూథికల
మొగ్గల, విచ్చినకొత్తపూలఁ కే
శలనదఫుల్ల నీపములఁ
జక్కఁ రచించెను గర్జపూరమున్.

వనితరో ! ఫుల్లనూనముల
భాసిలు నీపములన్ బ్రవాస్వము
గనివయాటుల్, మరుప్పలిత
కమ్రలతాగమపంక్తి నృత్యముం
బొనరిచినట్లు, గెడఁగి ప్ర
ఫుంగమి ఊకుల నవ్వినట్లు, నూ
తనజలసేక కాంతిపరి

శరత్తు

కలువల కేనిచే నిశలు,
కైరవ వారముచేఁ గొలంకులు
జ్యోలసుమ భారనమ్ర నవ
శారదభూరుహాపంక్తిచే వన
మ్ములు, మను కొల్లు పూఁబొదల
భూతల, మంచలబారులన్ స్రవం
తులు, పింజాజిపూల నవ
తోఁటలు తెల్లనివయ్యె నెల్లెడన్.

నిగనిగ కళలీను సీధ్రుదుక్కైదు మీలు
కమనీయ కాంత మేఖలలుగాఁగఁ,
బర్యంతి సంస్థిత పాండురాండజ పంక్తు
లమలమణిమయహారములుగాఁగ,
లలితపికాలాస్ఛ పులినాంత సీమలు
మహీతనితంబ బింబములు గాఁగ,
సలిల గ్రంథితి వినిర్మల వారి భర కాంతి
తనువున మేలి వందనము గాఁగ,

గూలముల జాలుగాను తెల్లుపూలపొలుపు
నవ దుకూలంపు టవ కుంఠనమ్ము గాఁగ,
మెల్లఁగా మెల్లఁగా నదులెల్ల నిపుడు
సమదలో ప్రమదలటుల సాగుచవిఁ !

గొండ వాసన కలిన విఘట్టిత
ప్రకట తరంగ మాలికలతోడ,
సారస కలహంస సముదయా వారతి
సంకీర్ణ తీర దేశములతోడ,
సద్యోపనిర్భిన్న శతపత్త్రి ప్రస్ఫుర
జ్జ్యోత్స్నత మనోజ్ఞ జలముతోడఁ,
బ్రత్యగ్ర సంఫుల్ల వనజ ప్లవస్థిత
పరాగ విరతి సంచయముతోడఁ,

నవన పోతపలితి సవిధ పాదపగళత్
సురభిలప్రసూన భరముతోడ,
సవ్య శోభ గన్న నదులెన్నొ జనులకు
సంతసమ్ము గూర్చు సంతతమ్ము.
లలిత చయాంచలము

కె. నారాయణరావు
బి. ఏ. బి. యల్.

జాత సమున్నతి సొంపునింప, నె
చ్చెలి ! సముదాలిపీత మధు
సేకభరంబగు కోవిదారు మ
గ్గలముగ నేని చిత్తమున
గల్పదు ? శారదవాసరంబులన్.

◆◆ ◆◆ ◆◆

హేమంతము

పైరుపంటలు మిక్కిలి వ్యాప్తిఁ గొనఁగ,
వాడువేళ్ళ బారులుదీరి యాడుచుండ,
జాను కాంచెల రవలులు జాలువాఱ
సంతసము గూర్చు మదికి సీమాంతరములు

పలు నావగంటు చిన్ని పల్వల్వ కానలు,
గట్టి గీటులకుం జిక్కి కొనిన చనులు,
నవ్య లావణ్య వతులైన నారు లొందు
నిష్టయ రతోప భోగముం చెలువు నిపుడు.

దర్పణము గొంగొని మోముఁదప్పు శేత
యుండఁ గైసేసి కొను నొక్కయింతి, ప్రియు ని
పీతసారమ్ము, రదనాగ్ర భిన్నమైన
స్వాధరము విప్పి కొని చూచి హర్షమొందు.

◆◆ ◆◆ ◆◆

శిశిరము

చెలువపుఁ గెంపుమోవుల, వి
శిష్ట సువర్ణ బిస ప్రసూనశో
శల ముఖమండలంబులను,
స్కంధ నిషిక్త కచంబులన్, విపా
టల మృదులాంతముల్ శ్రుతి త
టస్థిత రమ్యములౌ విలోచనం
బుల, గృహాలక్ష్ములట్టు నవఁ
బోణులు పొల్చిరి ప్రత్యూషంబునన్.

సవురుగొల్పెడు పసుపట్లు చనులబిగియ,
గ్రొత్త జిగిపట్టు పుట్ట మూరువులఁ గ్రాల,
విరులు లోలోనఁ దుఱిమిన కురులతోడఁ
జెలువలు హిమాగమమ్ము గైసేరుచోలు.

◆◆ ◆◆ ◆◆

వసంతము

జ్జల కుసుమభార నమ్రితములు,
సౌరభ యుక్తము మాకందమ్ము, సొం
పలరు ప్రదోషముల్ మిత్రుల
నందములౌ దివసమ్ములన్ బ్రియ
క్త్రీలు మధుమాస కాలమిది
హృద్యము చుమ్మీ సమస్త భంగులన్.

అలికులవేణి! చూత మధు
రాసవమాని మదించి కండుగో
యిల యనురాగ హృష్టత ని
దే ప్రియురాలిని ముద్దుపెట్టి, సం
జాల జలజంబునన్ మనము
పొక్కగ గానమొనర్చు తేటియున్
కిం సితవర్ణ కృత్యములఁ
జేయపికిం దమిఁగూర్చు సంతయున్,

పలుకల సోయగంబునకుఁ
జిక్కిన ప్రాయపువాని చిత్తముం
గలుచు మెగంబు దంబునను
కెన్నెలరా రెడి కింసుకంబు ల
గ్గలముగఁజేల్పవో? మిగులఁ
గాల్పవో కోమల కర్ణికారముల్
కలరుతులన్ వనప్రియాము
కాల్పడు పట్టుఁ జేఁ బెడిదయున్ ?

చెలియ! మిటార పుంబడఁతి
చిర్నగవుంబలె నెల్లనైన ము
ల్లల వెలుగొందుతోఁటలు బ
శ్శా! హరియించు మునీంద్రమానసం
బులన విరక్తి రాగముల;
మునుమ్మను రాగమలీమసంబులై
యలరెడు నూత్న యౌవనుల
స్వాంతము లాఁచుటఁజెప్ప నేటికిన్ ?

వివిధమనోజ్ఞ నూనవిటు
పిప్రజముల్ కదలన్ రహింప, హ
ర్షవిత కోకిలధ్వనులఁ
బ్రస్థములొప్ప, శిలాజతుచ్ఛటల్
జవలిన బాలతోఁడ తగు
భూధరముల్ జనకోటి కెల్ల ను
త్సవమొనరించు చున్నయవి
తన్వరో! యిమ్మధుమాసవేళలన్

—ఆంధ్రీకరణము.

'జమీన్‌రైతు'కు శ్రీ శరీశ చంద్రచటోపాధ్యాయ సందేశము

[పాకిస్థాన్ పార్లమెంటు కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ శరీశ చంద్ర చటోపాధ్యాయగారు 'జమీన్‌రైతు' ఉగాది సంచికకు మా పాకిస్థాన్ విలేఖరిద్వారా యీక్రింది సందేశమును పంపిరి. —సం. జ.రై]

◆◆ ◆◆ ◆◆

Karachi,
March, 15, 1949

I am glad to know that Mr. Velluru Venkata Rama Naidu is bringing out an Ugadi Number on March 30.

I wish him every success and pray that he will get strength to advocate the right cause of the kisans of India.

Saris Chandra Chattopadhyaya.

◆◆ ◆◆ ◆◆

కరాచీ,
మార్చి 15, 1949

నెల్లూరు వెంకటరామానాయుడు మార్చి 30 నేది ఉగాది సంచిక ప్రచురిస్తారని విని సంతోషిస్తున్నాను.

వారి యీ ప్రయత్నం విజయవంతం కావాలని అభిలషిస్తూ, భారతదేశంలో న్యాయమైన హక్కుల కొరకు పాటుబడుటకు తగిన శక్తిని పొందుటకు దేవుని ప్రార్థిస్తున్నాను.

—శరీస్ చంద్ర చటోపాధ్యాయ

ఉగాది వాంఛ



ఈ సంచికలోని ప్రకటనకర్త లెల్లరకు వ్యాపారాభివృద్ధి కలుగునట్లు హృదయపూర్వకముగ వాంఛించుచున్నాము,

—మేనేజరు, ప్రకటనశాఖ

1 వ పేజీకొరవ

రూపొందించింది. అట్లాంటిక్, తూర్పు యూరప్ కూటముల అవతరణతో, అగ్రరాజ్యాలు దానిని నిరాదరించాయి.


భారతదేశ విషయంలో సర్వధారి పెక్కు విషమసమస్యల పరిష్కరించి, శాంత వాతావరణాన్ని సృష్టించిందనే చెప్పవచ్చు. భారతదేశంలో కోసపడిన అంగంగా వుండిన హైదరాబాదుకు శస్త్రచికిత్స జరిగి పోయింది. బాల్యదశలోవున్న యిండియా, పాకిస్థాన్ డొమినియన్లమధ్య భీకరయుద్ధం అనివార్యంగావచ్చునని వాతావరణం గాఢంగా వ్యాపింపజేసిన కాశ్మీర్ సమస్య యుద్ధకాండనుండి, శాంతియుత పరిష్కార మార్గానపడింది. మతకల్లోలాలు మందుకైనా కానరాలేదు. 562 సింహాసనాలు అంతర్థానంగావడం పూర్తయి, ప్రజాస్వామ్య పరిపాలనకు దారితీసి, దేశసౌష్ఠవానికి దోహదమిచ్చాయి. ఏ అగ్రరాజ్యాలతోను సంబంధం పెట్టుకోనక, తటస్థంగావుండి, ప్రపంచ శాంతికి పాటుబడడమే భారత వైదేశికవిధానమన్న నెహ్రూసూత్రం; ఇండోనీషియా విషయంలో ఇండియా అవలంభించిన విధానం భారతదేశానికి ఎనలేని కీర్తిప్రతిష్ఠలను చేకూర్చినవి. గాంధీజీ విశిష్టలక్ష్యాలను ఆచరణలో పెడుతున్నారన్న ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని, ఖ్యాతిని నెహ్రూపండితుడు భారతదేశానికి ఒనగూర్చాడు. భారతదేశం పొందిన యీ ప్రతిష్ఠనే నేడు అదిలేనిదే కామన్వెల్తు రాజ్యాలకూటం సంతృప్తికరంగాదు అన్న స్పష్టాభిప్రాయం గ్రేట్ బ్రిటన్‌లాంటి దేశాలకు కలుగుటకు కారణం. దేశంలో కార్మికుల అశాంతిని, కమ్యూనిస్టు, ఆర్. యస్. యస్. వారి విచ్ఛిన్నకర చర్యలను ప్రభుత్వం కడుసమర్థతతో ఎదుర్కొన్నది. ఆహార విషయంలో కొరత అలాగేవుండిపోయింది.

కోట్లకొలది రైతులను పీల్చి పిప్పిచేసిన జమీన్‌దారీవిధానం రద్దుగావడం, ప్రజలను ఆర్థికంగానేగాక, నైతికంగాకూడా పతనం చేసిన మద్యపానం పూర్తిగానిషేధింపబడడం మదరాసురాష్ట్రంలో చెప్పుకోదగ్గ విశేషాలు. జమీన్‌దారీరద్దుకు శ్రీ కళా వెంకటరావు గారికి జమీన్‌రైతులెల్లరు సదా కృతజ్ఞులు. అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీలో విభేదాలు యీసంవత్సరంలోగూడా సమసిపోక, ఎక్కువయి, పరిపాలనాసౌష్ఠవాన్ని తగ్గించాయి.

రాష్ట్రం సిద్ధించలేదనే కొరత వేధించినా, యీ సంవత్సరంలో ఆంధ్రులకు అఖండసన్మానం జరిగింది. డాక్టర్ పట్టాభిసీతారామయ్యపంతులు రాష్ట్రపతిగా జయపూర్ కాంగ్రెస్‌లో ఎన్నుకోబడ్డారు. ఏవిషయంలో ఎట్లున్నా, ఆంధ్రరాష్ట్ర విషయంలో ఆంధ్ర త్రిమూర్తులు ఐక్యమై, ఒక్కమాటమీద నడవడం సంతోషించదగ్గ విషయం. ఈవిధంగా సర్వధారి దేశాన్ని నడిపించిపోయింది.

'విరోధి' తననామాన్ని సార్థకంచేసుకోకుండా, ప్రజావిరోధులు, స్వాతంత్ర్యవిఘాతకులు, జాత్యహంకారులు, అధికార దురాశాపరులు, యుద్ధప్రేరేపకుల పాలిటికి విరోధియై, సర్వప్రజలకు శాంతి, సౌఖ్యాలు చేకూర్చాలని, ఆంధ్రరాష్ట్రం లభ్యపరచాలని ప్రార్థిస్తాము.





మాకొత్త రాజ్యాన రేకొత్త సిరికాంతి
ప్రాకవలె మహిలో అశోకచక్రపతాక

మాకొత్త రాజ్యాన
రేకొత్త సిరికాంతి.

తడపలేదు జగంబు నుదుకు నెత్తురుతోడ
నడపలేదు రథంబు నరనాశనము కాగ
సత్యాగ్రహస్వామి సాధుచోదకక్రింద

సాధించినాము దేశస్వతంత్ర్యజయంబు.

మారాష్ట్ర సంపత్తు మాసొత్తు కావలె
తెనుగుతల్లిపాలు తెనుగుబిడ్డలపాలు
కావలె, స్వర్గమై, కైలాస సర్గమై

మనవాలె మనయాంధ్ర మంగళక్షేత్రంబు.

అన్నవస్త్రములకై అల్లాడు ప్రజకెల్ల
అందాలె దినవెచ్చ మగచాట్లు పడకుండ
మరుపీమల పొలాలు మాకందవనములై

రాణింపనిండాలె రామపదసాగరము.

చావాలె కులకత, పోవాలె పేరాస,
జాతులమద్వేషంబు, నీతిలో కపటంబు,
పీడాలె మనరాజవిద్యామహామహంబు,

రావాలెభూమిపై రామరాజ్యవిభూతి.

పటుయంత్ర ఘటనంబు, బహుపావభాగ్యంబు,
బేరాల కలనేత, వేసాల పయిపూత,
హరియించిన విజనుల అర్థాలు ప్రాణాలు,

ఆగాలె యీవక్ర నాగరకచక్రంబు.

మనసులో పాముపగ, మాటలో తడిమతత
దినుసులో కాయికము, తీర్పులో కుటిలంబు
సోకినది జాతులకు సోదంటసీవ్యాధి,

బహునాయికముకాని పదకంబుపెతకాలె.

అతిహోష దశలలో అణగారని ప్రశాంతి
దిగ్విజయదీప్తిలో తెగిపోని వినయంబు
శోధించి, బోధించె నేధీరకాంతుండు

ఆమహాత్ముని దివ్య నామంబువెలయాలె.

తలవాకిటి కిరాత తంతముల తెగటార్చి
నట్టింటి పెనుబాము పుట్టమొదల గలించి
దేశభయభిదాళి తీర్చిదిద్దమొనర్చు

మాకూటబలములకు మందారజయమాల
నెహ్రూప్రధానికీ నిత్యజయమంగళము.



* విరోధి పంచాంగం *

నవగ్రహములు

ఈసంవత్సరమునకు రాజు, మంత్రి, బుధుడు; ధాన్యాధిప అర్ఘాధిప నాయకులు: గురు, శుక్రులు; నీరసాధిపతి చంద్రుడు; సస్యాధిపతి కుజుడు బలభద్రుడు.

ఆర్ద్రా ప్రవేశము

రాత్రిపూట ఆర్ద్రా ప్రవేశము జరుగును.

జగల్లగ్నము

జగల్లగ్నము శుభయోగముకలిగినను, అంగారకుడు సైన్యమేఘాధిపతి, యముడు పశుస్థాన రక్షకుడు.

వర్షము

చాతుర్గ్రహ, పంచగ్రహ, సప్తగ్రహకూట అపయోగములు కలుగుటవలన మేఘములు వాతాహతములైనను సస్యానుకూల వర్షములుండును.

ధాన్యములు

మినుములు-పెసలు-మొదలగు నల్లధాన్యము లున్నూ; రాగి-పులవ-మొదలగు యెఱ్ఱధాన్యములు, వేరుశెనగ పంటలు సామాన్యముగా వుండును.

వరి-జొన్న-కొఱ్ఱ మొదలగు తెల్లపైర్లున్నూ, ప్రత్తి-పసుపు-మొదలగు సరసవస్తువులున్నూ, చక్కగాఫలించును.

రసవస్తువులకు ధరలు సామాన్యముగావుండినను, పత్తి-బంగారము-పసుపు-నూలు-వస్త్రములు-పత్తిములు-ధాన్యములు-మొదలగు నీరస వస్తువులు ధరలు కలిగియుండును.

వ్యాధులు

ఈ సంవత్సరము మారి, స్ఫోటకము, రాజాద్యుపద్రవములు కొన్నియున్నను. ప్రజలు సుసుష్టిన సుఖముగనుందురు.

పశువులు

రోగాదిబాధలున్నను కొంతవరకు ఆరోగ్యముచే క్షీరప్రదములైయుండును.

వర్షములు

చైత్ర-వైశాఖమాసములలో తొలకరివర్షము లున్నూ, జ్యేష్ఠ-ఆషాఢ మాసములందు వ్యవసాయానుకూల వాయుసహితవృష్టిన్నీ, శ్రావణ-భాద్రపదమాసములందు సస్యానుకూలవృష్టిన్నీ, అశ్వయుజ-కార్తీకమాసములు సువృష్టిన్నీకలిగి నదీ నదములు చక్కగా ప్రవహించును.

పంట

మూడుతూములవాన, మూడుతూములగాలి వల్లి పూర్వ-మధ్య సస్యములు చక్కగాఫలించును. సమష్టిన 9 వీసములపంట ఫలించును.

తుంగానది పుష్కరము

అశ్వయుజ బహుళ అష్టమినాడు తుంగానది పుష్కరప్రవేశము.

గ్రహణము

అశ్వయుజ శుద్ధ పున్నమనాడు గ్రహస్తోదయ గ్రస్త చంద్రగ్రహణము కలుగును.

మేషసంక్రాంతిఫలమ్

చైత్రశుద్ధ ౧౫ సౌమ్యవాసరే మధ్యాహ్న కాలే రవేర్మేష ప్రవేశః=తే 13—4—49 ది తత్ఫలం శ్లో=నావాచే మేషసంక్రాంతి రసర్ష కలహప్రదా=వార ఫలం=భాగ్యవృద్ధి=తిథిఫలం=సుఖం=నక్షత్రఫలం=నానావిధ ధాన్యవృద్ధిః=యోగ ఫలం=శుభమ్=కరణఫలం=సుభిక్షం=లగ్న ఫలం సుభిక్షం॥

ఆర్ద్రా ప్రవేశఫలమ్

జ్యేష్ఠబహుళ ౧౦ కుజవాసరే రాత్రౌ ద్వితీయయామే కుంభలగ్నే రవేరార్ద్రా ప్రవేశః=తే 21—6—49 దీ తత్ఫలం తిథిఫలం=సుభిక్షం=వారఫలం=వృష్టినాశః=నక్షత్రఫలం వృద్ధిః=యోగ ఫలం=యుద్ధం=లగ్నఫలం=వృష్టినాశః=రాత్రికాలం=సస్యాభివృద్ధి=సుభిక్షం.

మకరసంక్రాంతిఫలమ్

ఏతత్సంవత్సర పుష్యబహుళ ౧౦ భృగువాసరే అనూరాధానక్షత్రే గండనామయోగే బవకరణే రాత్రి చతుర్థయామే ధనుర్లగ్నే రవేర్మకర ప్రవేశః=తే 18—1—50 దీ తత్ఫలం=తిథి

ఫలం=క్షేమం= వారఫలం=సువృష్టిః=నక్షత్రఫలం=సుభిక్షం=యోగఫలం=సస్యనాశనం=కరణ ఫలం=ఆరోగ్యం=లగ్నఫలం=విప్రాణామరిష్టం.

వర్షాలు - పంటలు

వర్షము=చైత్ర, వైశాఖ, తొలకరి. జ్యేష్ఠాషాఢ కృషికనుకూలం. శ్రావణ, భాద్రపద పైర్లకనుకూలం. ఆశ్వయుజ, కార్తీక సువృష్టిప్రదము=పంటలు=వరి, జొన్న, కొఱ్ఱ, ప్రత్తి పైర్లు చక్కగాఫలించును=మినుములు, పెసలు, రాగి, పులవ సామాన్యముగఫలించును.

సంవత్సరఫలం

శ్లో॥ విరోధివత్సరే భూపాః పరస్పరవిరోధినః. యీసంవత్సరమున దేశీయపాలకులు పరస్పరం కలహప్రియులుగాయుందురు.

తెలుగుసంవత్సరాది 30—3—1949=అరవ తే 13—4—1949 దీ.

విరోధినామ సవత్సరఫల సమాప్తిః.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

** ** ఉగాది బిరుదులు ** **

రాష్ట్రపతి పట్టాభి—
నిధిస్థాపకేత్యాది అర్థసేకరణవిద్యానిధాన,
ఆంధ్ర వృద్ధరాజకీయ విజ్ఞాన వచోధురీణ.

భారతప్రధాని నెహ్రూ—
మౌంట్ బ్యాటన్ కుటుంబ మిత్ర,
అంతర్జాతీయరంగ యశశ్చరిత్ర.

ఉపప్రధాని పటేల్—
అహింసాపూర్వక అఖిల
రాజసింహాసన శిరశ్ఛేద పరశురామ.

మాజీప్రధాని రెడ్డియార్—
నిష్పక్షికపాలనాదక్ష,
సంశయగ్రస్త ముకుళిత మానస.

ప్రధాని కుమారస్వామిరాజా—
కామరాజప్రియ, అయాచిత అమాత్య
పదవీ విభూషిత.

కామరాజనాడార్—
నిష్కామ; నిరాడంబర, రాజకీయాధికార
నిర్మాణచతుర.

ప్రకాశంపంతులు—
పదవీ వ్యామోహ మోహినీ పరంధ తృష్ణా
వృద్ధ రసికాగ్రేసర.

ఆచార్య రంగ—
పదవీ వ్యామోహదూర,
నిర్వ్యాజ సేవావిభూషణ.

ఆర్థికమంత్రి గోపాలరెడ్డి—
సందర్భనప్రేక్షక కస్సు బుస్సు మనీం,
నిష్పక్షిక పాలనా కుతూహల సారీణ.

కళా వెంకటావు—
జమీందారీ విధ్వంసక కళా కృత్యకృత్య
చాణక్య, చీఫ్ పాపులారిటీకారణ
అఖిలజన బాహ్య మైత్రీసఖ్య.

తెన్నేటి విశ్వనాధం—
జమీందారీపక్ష సమర్థనక్రియాభ్రష్ట
కాంగ్రెస్‌నాయక.

కాశీశ్వరావు—
వివిధరాజకీయముఖా క్షణిక స్తప్రియ.

పీఠాపూర్ రాజా—
కృష్ణవేణీ (నది) పరిత్యాగానంతర -
శోభిత చిత్రకళాదృక్

అంజలీదేవి—
కీలుగుఱ్ఱభూత నాట్యయు కోవిదాంగన.

తిక్కవరపు రామిరెడ్డి—
కటుభాషణ స్వభావ, నానాస్వాతి
పరిపోషక పితరః దానవిద్యావిభవ.

ఏ సి సుబ్బారెడ్డి—
ఆశ్రిత సర్వరాజకీయపక్షప్రియ-

పింగళ్లి కోదండరామరెడ్డి—
స్థానికసంస్థోద్యాన వసంత నిరక్షిత
పికరాజ.

మన్నేపల్లి హనుమంతు—
రాజకీయభూదాన అభినయ బలిచక్రవర్తి.

పెరుమాళ్లనాయుడు—
రాజకీయ రణరంగ బాహ్యాతటస్థ
కృత్రిమసాధు స్వభావ నటనాప్రవీణ.

బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి—
ఆకాంక్షపదవి వైముఖ్య ప్రవర్తక.

కె. నారాయణరావు—
ఉభయపక్ష పరిత్యక్త నటన విద్యాకళల.

మదిపూరు కోదండరామిరెడ్డి (హాస్యకుడు)—
సుందరకోమలవిలాస నిర్ముక్త
యశశ్శోభాయమాన.

బెజవాడ శివకోటారెడ్డి—
అనిచ్ఛాప్రారబ్ధలబ్ధ స్వాతంత్ర్యభాగ్యపోషిత.

వాకాటి వీరరాఘవరెడ్డి—
రోగబాధితప్రజా నిష్కామసేవా పరి
తోషిత హృదయ

నెల్లూరు వెంకటరెడ్డి—
మైకాలక్ష్మీకటాక్షపోషిత నానాముఖ
సినిమా భవననిర్మాణప్రియ,

గోగినేని వెంకటసుబ్బయ్య—
సింహపురీ పా మైకాదత్త భాగ్యకారణ
స్వసంస్థా స్వకీర్తి, స్వయంసేవా పోషక
దానప్రకాండ

రామానాయుడు—
ఆచార్యరంగా ప్రతిపక్ష రాజకీయ మార్గ
సమర్థనాదక్ష

ఇంటి కృష్ణరావు—
నానావిధ ఆరంభ సంస్థా రాజకీయ
ప్రభావ సంశోభిత—

— చిత్రగుప్తుడు.

శ్రీ

మహాత్మాపిక్చర్సువారి

ఉగాది సందేశము

★ మంజరి ★

(తెనుగు జానపద చిత్రము)



నారాయణరావు — మాధవపెద్ది — సత్యనారాయణ

కుమారి రుక్మిణి — యస్. వరలక్ష్మి

ఇత్యాది ప్రముఖ తారాగణము



కవి	కళ	సంగీతము	నాట్యము
బలిజేపల్లి	టి. వి. యస్. శర్మ	సుబ్బరాం	వెంపటి

దర్శకుడు

వై. వి. రావు



నిర్మాతలు

మహాత్మాపిక్చర్సు లిమిటెడ్

6 పత్రికాళ మొదలివీధి:

మదరాసు 17.

★ విద్యావేత్తగా గాంధీజీ ★

గాంధీమహాత్ముడు అన్ని సమస్యలవలెనే విద్యావిధాన సమస్యనుగూడ తన అహింసా దృష్టితో పరికించాడు. ప్రపంచమంతటా ప్రాపకములో నుండే నేటి విద్యావిధానము ఎక్కువ హానికరమైనదనియు, మానవుల సంకుచిత స్వభావమునకు కారణభూతమయినదనియు ఆయన గ్రహించాడు. నేటి సాంఘిక అనర్థముల యొక్కయు, అంతర్జాతీయ వైషమ్యములయొక్కయు, దేశములలో అనేకము సామాన్యప్రజ యొక్క మనస్సులలో వారి పతితనమున నే- ప్రపంచసమస్యలకు వారిని సమ్ముఖులుగాగల సమర్థత గల్పించగలదను మాతృభాషలతో పాఠశాలలలోను, తదితరముగాను అధ్యాపకులచేతను తల్లిదండ్రులచేతను విద్యార్థులు [illegible] కాలములోనే- నాటబడుచున్నవని మహాత్ముడు గ్రహించాడు. ఈ విద్యావిధానము ఎక్కువమంది పిల్లలకు ఆనందమునకు, [illegible] [illegible] గ్రహణకు, భవసేకరణకు మూలముగా నుండవలసినదిమారుగా బాధాకరమున ప్రతి బంధకమును అయినట్టి సాధనముగా తయారైనదని మహాత్ముడు సిద్ధాంతీకరించినాడు. అందువలననే, చిన్నవయస్సులో మనస్సుకు యిట్టి బాధ, నలుగుడు తగిలినవారు, హృదయావేదన పడినవారు, పెద్దపెరిగినతరువాత అహింసాతత్వ వులుగాను, పరస్పర ప్రేమ పూరితులుగాను ఉండగలుగుట, తప్పనిసరిగా నడచుచున్న ఈ విద్యావిధానములో బాలురకు గలుగుచున్న అనవసరబాధలవలనవారికి సంభవించగలిగే ప్రతీకార ఉపమనో ప్రవృత్తిని జయించగలుగుట! విరకేత్యాయములని మహాత్ముని అభిప్రాయము కాబట్టి, వివిధజాతులలో, మానవులలో, శాంతి [illegible] బలపడవలెనన్నట్లయితే, అహింసావాది గల వర్ధమాన ప్రజాస్వామ్యసంఘము స్థాపించబడవలెనన్నట్లయితే, విద్యావిధానములో పూర్తి పరివర్తన జరుగవలెను. మరియు విద్యాభ్యాసన [illegible] సమయములు, ఉపయోగ పడుటకు, ప్రవృద్ధి [illegible] [illegible], ఆయన కోరికగా పిల్లలను తయారు [illegible] , విద్యార్థులుగాను విజ్ఞ కము, ఆనందకరము అయినట్టి [illegible] కారుణ్యము గాను-మార్పు చెందవలెనని గాంధీజీ నిర్ణయము.

పిల్లలకు విద్యను బలవంతముగా నూరి పోయుట సహజక్రమము గాదు. పిల్లలు విద్యకు స్వాగతమిచ్చు పద్ధతిలోనుండవలెను. వాస్తవంగా, పిల్లలే విద్యను ఆశించవలెను. అనుక్రమేణ వారు అధికాధికంగా విద్యను గడించుటకు తగినఅవకాశములు వారికి గలిగించవలెను. ఆ యవకాశములు అభిరుచులకనుగుణ్యముగాను, ఉపయోగములైనవిగాను ఉండవలెను. పిల్లలదృష్టిని



ఆచార్య రంగా

ఆకర్షించునవియును, చేతికి అభిరుచికరములును, మనస్సుకు ఉత్తేజకరములును, హృదయమోహకములు, అయినటువంటి వివిధ మార్గములను- వివిధ సాధనోపాయములను పిల్లలకుమాత్రము [illegible] లముగా వారికు అధికాధికంగా విద్యను ఆర్జించేదానికి ఆకర్షణ గలిగించవలెను, గాని ఎప్పుడు గూడ ఏదో ఒక నిర్ణీతమార్గములో బలవంతముగా ప్రవేశపెట్టరాదు. అంటే, సంఘము పిల్లలపట్ల తగినంత ఓపికబట్టి యుండవలెనన్నమాట. పసిబిడ్డ జీవితముయొక్క వివిధ క్షేత్రములలో తన అభిరుచులను సూచించేవరకు సంఘము ఓపిక [illegible] పట్టి వూరుకుండవలెను.

విద్యను అర్జించుటకు ఆర్జించుటకు, క్రియ రీత్యా భావసమాగమమునకు, తెలిసికొని గాని తెలియనిగాని సాంఘిక ప్రవృత్తులు, భావము లలో, పతిదానినిగురించిగాని లేక ఏఒక్కదానినిగురించిగాని 'ఇదిఏమిటి' 'ఇదిఎందుకు' అని పిల్లలు ప్రశ్నించుటకు తనయొక్క [illegible] మార్గములను, అవకాశములను, పిల్లలకు చూపించవలెను. పసిబిడ్డలు తమ దృష్టిపథంలోకి వచ్చిన అనేక [illegible] ములనుగురించి అనేక ప్రవృత్తులనుగురించి పెద్దవాళ్లు పిల్లలకుబోధించి చెప్పే శక్తివిషయములలో పిల్లలు ఓర్పులేకుండ ప్రవర్తిస్తుంటారు.-వారి కుతూహలమట్టి [illegible]- అని మహాత్ముడు గ్రహించాడు. అందువలన పిల్లలు అనుక్రమేణ ప్రత్యక్ష [illegible] మనోహ్లాదయావసరములకు గావలసిన విద్యను అధికంగా అర్జించేసమయము కొరకు సంఘము అట్టి ఏక్కువకాలము కాచుకొనియుండ వలసి నగములేదు [illegible] వాడు ఏ భావములలో - ఏ భావములలో మాత్రమే-అభిరుచి గలిగింపబడవలెను; విశాలప్రపంచముపట్ల తనసరి ఎట్లుండవలెను, తను వ్యవహరిస్తుంటే [illegible] సంఘముపట్ల [illegible] దృష్టితో నడచుకొనవలెను, అను విషయములనుగురించి 'ఇదమిత్థం' అని నిర్ణయించుటకు, ఆదేశించుటకు, తండ్రిగాని, తల్లిగాని, పురుషుడగాని, స్త్రీగాని, ఎవ్వరికి గూడా హక్కు గలిగియుండుటకు గాంధీజీ విముఖుడు తాను నిర్ణయించుకొనుటకు, కోరుకొనుటకు, పసిబిడ్డకు స్వాతంత్ర్యము ఉండవలెను. తనగూర్చి తాను వెదకుకొనుటకు బిడ్డ హక్కు ఉండవలెను సంఘమునకుండే హక్కు, గురుస్థానము ఎంతవరకనగా-రెండుగాని ఎక్కువగాని ప్రవృత్తులు,భావములు పసిబిడ్డలను కొంచము ఇంచుమించు సమానముగా ఆకరించినప్పుడు, బిడ్డలు ఒక నిర్ణయమునకు వచ్చేగానికి కొంచెం సహాయపడేవరకే కాని ప్రస్తుతపరిస్థితి ఏమనగా, తల్లిదండ్రులకు అధ్యాపకులకు ఇష్టములేను [illegible] చదువుకుంటు

లెను, ఏది చదువకూడదు, ఏది జ్ఞాపకముంచుకొనవలెను-ఏదైన ఒకదానిని ఎంతవరకు నేర్చుకొనవలెను-ఇటువంటి నిర్దేశములు ఆదేశములతో సరిపోవుచున్నది. సదుద్దేశ్యయుతమైనదైనను, అనుద్దేశ్యంగా పసిబిడ్డలకుచేసే ఈ ఆదేశములవల్ల వాళ్ళయొక్క వికసించే మనోహృదయములు గాయపడుచున్నవని ఎవ్వరూ గ్రహించడంలేదు. కొన్ని సంవత్సరములపర్యంతము పిల్లవాడు మన ఇళ్ళలోను, బళ్ళలోను, కళాశాలలలోను బంధీకృతుడులాగా ఉంటున్నాడు. మన తల్లితండ్రులు, అధ్యాపకులు, జయిలువార్డన్లమోస్తరు తయారవుతారు. మన పాఠ్యగ్రంథములు-పాఠ్యావళి, పిల్లలు యువకులై పౌరసత్వమును పొందుటకుగాను ఛేదించవలసినటువంటి అప్రియములయిన ద్వారకటకములవలె ఉంటున్నవి. ఈ విధానంలోఉండే బాధాకరత్వమును గ్రహించినది మహాత్ముడొక్కడే. ఆయనయొక్క మవిశాల హృదయము ఈవిధంగా బాధపెట్టబడుతున్న పసిబిడ్డలనుగురించి దుఃఖపూరితమైనది. బాధాయుతమైన ఈ భయంకరవిధానంలోనుండి పసిపిల్లలను రక్షించవలెనని వారు నిశ్చయించుకున్నారు. ఐచ్ఛికంగా పసిబిడ్డలు విషయములు సేకరించుట, భావములను గ్రహించుట మొదలైన పద్ధతులలో విద్యాభ్యాసము చేయించుచు, ఉత్సాహయుతమైన సాంఘిక సహకారములో తనంతట తాను స్వయముగా సంపాదించుకొన్న శక్తిని పెంపొందచేయురీతిలో పసిబిడ్డకు శిక్షణఇచ్చుచు ఈ బంధనుండి బిడ్డను విముక్తునిచేయుట-అనునిది విప్లవకారికి ముఖ్యమైన కర్తవ్యములలో ఒకటియని వారికి (మహాత్ముడికి) దృఢముగాతోచినది. తాను విప్లవాగ్రణి కావడంచేత తానే ఈపనికి ముందుపూనుకొన్నాడు. గాని పర్యవసానమే - కృపలానీగారి మాటలలో చెప్పవలెనంటే-వారి (మహాత్ముని)యొక్క అధునాతన ఛాందసము (The latest fad)- అంటారు.

ఈ విధానము ప్రకారము, ఒకబడిలో అయిదారు వృత్తులు కళలు నేర్చుకొనుటకు తగిన అవకాశముండవలెను. మఱి, ఈ కళలు, వృత్తులు అన్నము, వస్త్రము, ఇళ్లు, ఆరోగ్యము, వినోదము, మొదలైనట్టి మానవజాతియొక్క ప్రాథమిక అవసరములను తీర్చుదానికి సంబంధించినవిగా ఉండవలెను. బడికిపొయ్యే బిడ్డలకు బడిలోవారికి గల అన్ని యవకాశములను చవిచూస్తూ, వాటినిగురించి తమ యిష్టమొచ్చినట్లు విషయములను అడిగితెలుసుకొనుటకు, వివిధ పద్ధతులు, ప్రవృత్తులు నేర్చుకొనుటకు ప్రయత్నించుచూ క్రమేణ వాళ్ళ అభిమతమును గాంచించుచు, తుట్టతుదకు ఒకటిగాని రెండుగాని, లేక ఎక్కువగాని, కళలో, వృత్తులో నిర్ణయించుకొనుటకు తగిన స్వాతంత్ర్యముండవలెను. ప్రతివిషయమును పరామర్శచేయుచూ-సేకరించుచు- ఒకవిషయమునుండి మరొక విషయమునకు దుముకుచూ, కొన్ని పనులు సంప్రదాయ పద్ధతిలోగాని యితర పద్ధతిలోగాని చేస్తూ వాటిని నిర్మాణముచేసిగాని వినాశనము చేసిగాని- విషయమును గ్రహించుచు- వస్తువులయొక్క సంయోగములు, పరివృత్తులు అర్థము చేసుకొనుచు- అభిరుచికరములు, ఉపయోగకరములు, అవసరములు, అయిన వస్తునిర్మాణ

షులు చేయుచూ క్రమేణ వారి వారి విశిష్టమైన అభిమతములు, అభిరుచులు, శక్తులు పెంపొందించుకొనుచు విద్యను అభ్యసించవలెను. ఆవిధముగా తమ పనిలో శుభమైన సంతోషము వాళ్లు పొందుతూ, వాళ్లలో నిగూఢంగా వుండే ఉత్తమ గుణములు, స్థితులు వ్యక్తీకృతమగులాగున వాళ్ల వ్యక్తిత్వమునకు ఆకృతి ఇచ్చుచు విద్యాభ్యాసము చేయించవలెను. ఇట్లు గాంధీజీ కళలు, వృత్తులు, పనిపాటులు, ఆటపాటలు, ఐచ్ఛిక ప్రవృత్తులు, స్వయం నిర్ణయవిచారము మొదలైన పద్ధతులద్వారా పిల్లలకు విద్యాబోధన చేయవలెననే సిద్ధాంతమునకు వచ్చినారు.

అటువంటి పాఠశాలలో ఉపాధ్యాయుని పని ఎంతవరకనగా.. దీపస్తంభమువలె- సైన్ బోర్డువలె- నిఘంటువువలె- సంయోజకుడువలె ఉండుటమాత్రమే! పసిబిడ్డయొక్క కుతూహలము, సిగ్గు, ఆతురత అన్నీ అధ్యాపకుడు గమనిస్తుంటాడు. పరిపూర్ణమైన వ్యక్తిత్వముల వారిపట్ల ఎట్లో అదేవిధంగానే పసిబిడ్డపట్ల సుకుమారంగా ప్రవర్తించవలెనని అధ్యాపకుడు తెలుసుకుంటాడు. బిడ్డల మనోభావములను గుర్తెరిగి ఆదరణతో అధ్యాపకుడు ప్రవర్తిస్తాడు. పిల్లవాని ప్రశ్నలను ఎప్పుడుగూడ పెడచెవిని పెట్టగూడదు; కుఱ్ఱవాడి ఆతురతను అలక్ష్యము చెయ్యకూడదు, కుఱ్ఱవాళ్ల భావప్రకటనలను ఎప్పుడూ గమనిస్తూనే ఉండవలెను. పిల్లలకు ఉన్నతి భావములు విజ్ఞానములు స్ఫురించినపుడు అధ్యాపకుడు వాటిని బాగుగా అర్థము చేసుకొనవలెను. జ్ఞాన సముపార్జనలోను, భావ సేకరణలోను, కుఱ్ఱవాడు ఒకదశకు వచ్చిన తరువాత ఆ బిడ్డను గురువు ముఖస్తుతి చేయవలెను. బిడ్డయొక్క కుతూహలమును ఉత్తేజకరంగా చేయవలెను. కుఱ్ఱవాళ్ల సమస్యలను గుణాగుణ విచక్షణ చెయ్యడానికి సర్వసంసిద్ధంగా ఉండాలి. వాళ్లలో విశ్వాసమును ప్రోత్సహించవలెను వాళ్ల విశ్వాసమును ఆహ్వానించవలెను సంక్షిప్తంగా చెప్పవలెనంటే, అధ్యాపకుడు విద్యార్థికి స్నేహితుడుగాను, తత్వబోధకుడుగాను, మార్గదర్శకుడుగాను ఉండడానికి ప్రయత్నం చెయ్యవలెనన్న మాట

ఇటువంటి అధ్యాపకులుగా ఉండడానికి ఎవరు తగినవారు? నిశ్చయంగా పురుషుడికన్న స్త్రీకి ఇట్టి అధ్యాపకత్వము సులభము అందువల్లనే తండ్రివద్దకన్న, తల్లివద్ద నేర్చుకొనడమంటే బిడ్డలకు ఎక్కువ ఇష్టము. ఇంగ్లీషు ఎలిమెంటరీ పాఠశాలలు, కొంత స్పష్టమైన క్రూరత్వంతో కూడియున్నప్పటికిన్ని, భారతదేశములో పాఠశాలకన్న మేలుగానున్నవి ఎందువల్లననగా, ఇంగ్లాండు బళ్లలో అధ్యాపకులు స్త్రీలు. భారతదేశములో అధ్యాపకులు పురుషులు. ఏ అధ్యాపకులు, కైంటేగిలును గురించిన చింతలేకుండా, పిల్లలయొక్క ఆటపాటలలోను, అరపులు కేకలలోను, నిర్మాణకరములు ఉపవినాశకరములు, ఉపయోగకరములు నిరుపయోగకరములు అయినటువంటి వాళ్ల ప్రవృత్తులలో సంతోషము పొందుచూ ప్రబోధకులుకాగలరో, ఎవరు అహింసా సిద్ధాంతముయొక్క విలువను గ్రహించి-బిడ్డలు ఆడుకొనునపుడు, పాడుకొనునప్పుడు తమ భావనిర్మాణము చేసుకొంటూ, అంగీకృతములైన భావప్రకటనలు-ఆటపాటలలోనుంచి సంయుక్తభావములు జీర్ణించు

కొనుచు విద్యను అభ్యసించుట అవసరమని గ్రహిస్తారో, అట్టివారే అహింసాయుత సంఘమునకు తగిన అధ్యాపకులు కాగలరు. అటువంటి అధ్యాపకులను తయారుచేసుకొనుట కష్టసాధ్యము కాదు. ఇట్టి ఉపాధ్యాయులను తయారుచేసుకొనుట నేటి మన ఉపాధ్యాయులను తయారుచేసుకొనుటకన్న, ఎక్కువ సులభము. ఈ నవీన ఉపాధ్యాయులుచేసే పనివల్ల వారికిగలిగే భౌతికలాభములకన్న ఆత్మతృప్తి ఎక్కువ. నిశ్చయంగా, ఈలాటి ఉపాధ్యాయులకన్న, అటువంటివారే మనజాతి సుఖసంపదకు ప్రసన్నమైన ఉపకారులు కాగలరు

గాంధీమహాత్ముని భావనలోని ఈ పాఠాలలు మంచి అగ్రప్రయోజనముగల్లవిగాకూడ యున్నవి. పిల్లలయొక్క నిర్మాణప్రవృత్తి వాళ్ల వినాశప్రవృత్తికన్న ఎక్కువ తూగుతుందని మహాత్ముడు నిరూపించినాడు. తమయొక్క పనిపాటులవల్లను, తమకు సహజమైన ఆతురత స్వభావసిద్ధమైన ప్రవృత్తులు, మనోచంచలత వల్లను, పిల్లలు మనస్ఫూర్తిగా వస్తువునునిర్మించి ఉత్పత్తిచేసి సంఘమునకివ్వగలరని మహాత్ముడు చూపించినాడు.

పిల్లల విద్యాభ్యాసమునకు సంఘము ఉపయోగించగలిగినదానికన్నా, వారిఆటపాటలే వారికి ఎక్కువ ఉపయోగము. ఈ సిద్ధాంతమే, పేద ప్రజలు, వెనకబడియున్న జాతులయొక్క సాంఘిక భవిష్యత్తునుగురించి మహాత్మునికి ఎక్కువ నమ్మకము కలిగించినది.

ఎవ్వరికిగాని-తన యోగక్షేమములు మాని కొంటూ కష్టించనలేకుండ పనిచేసేటటువంటి సమర్థుడైన శ్రమజీవిగా తయారుకావడానికి తగిన కనీసపు అవకాశములు వుండివుండేతప్ప-ఎవ్వరినిగాని సంఘములో ఏపనిలోగాని బలవంతముగ ప్రవేశపెట్టగూడదు అని మహాత్ముని అభిప్రాయము. 16 సంవత్సరములవరకుబడిలో శిక్షణ పొందనిదే, ఏవిద్యగాని సమగ్రత, సాఫల్యమువుండే శ్రమజీవి కాజాలడని గాంధిజీ నమ్మకము. మెట్రిక్యులేషన్ కనీసపక్షపు విద్యగానుండవలెను. కాని ఇండియా, చైనా, ఆఫ్రికా, అరేబియా మొదలైన దీనదేశములు సర్వజనీనంగా వున్నతవిద్యను పొందడానికి వీలవుతుంది? పిల్లలకర్తవ్యాలన్ని వాళ్ల మనోరథములకు తగిన ప్రవృత్తులు, ఆటపాటలు. అభిరుచులకు సరిపోవువిధంగా వాళ్లకు విద్యాభ్యాసము చేయించినట్లయితే పిల్లల ఉత్పత్తి ప్రవృత్తులను విద్యాభ్యాసముతోగూడ జోడించినట్లయితే, అప్పుడు ఈ పేదపిల్లలుగూడ తక్కిన అందరులాగే, వాళ్లభృతికి వాళ్లు యిచ్చుకొనగలరని మహాత్ముడు సిద్ధాంతీకరించినాడు. ఈవిధంగా భాగ్యవంతులేగాకుండ, ముందుపడినవారేగాకుండ, పేదలు, వెనుకబడియుండినవారు సర్వేసతమబిడ్డలకు జాతీయమును, నిత్యజీవనమును అయిన ప్రాథమిక, ఉన్నత విద్య లభ్యసింపజేసి వారిని ఉపయోగపడ్డలైన పౌరులనుగా తయారుచేయవచ్చునని మహాత్ముడు గ్రహించినాడు. ఏసంఘములో బిడ్డలు ఈవిధమైన శిక్షణ పొందుతారో, ఏసంఘములో యువకులు ఈవిధంగా కళలు, వృత్తులు అభ్యసించి ఉత్పత్తికరులై జీవించుకుంటున్నారో ఏసంఘములో మాత్రమే పౌరసత్వం పొందచేయ్యేవాళ్లు బాల్యములోను వయస్సులోను, ప్రేమతో ఐచ్ఛికప్రయత్నముతో, సహకారక్రమతో కళలు, వృత్తులు, అభ్యసించి అహింసయొక్క విలువను గ్రహించినవారవుతున్నారో అట్టి సంఘమునందే ప్రతివ్యక్తికిగాని వ్యక్తిత్వముయొక్క విలువను, మానవునియొక్క స్వాతంత్ర్యమనోప్రవృత్తిని గ్రహించగలుగుతున్నది. అప్పుడే ప్రతిఒక్క [illegible]యొక్క వాక్కులు, వాటి అవసరము, విలువ, మరియు ప్రజాస్వామ్యముయొక్క ప్రయోజనములను అర్థముచేసుకొన గలుగుతున్నది. ఇట్లు మానవులు ఇటువంటి అహింసాయుతమైన విద్యాభ్యాసము జరిగినపిమ్మట ఏర్పడబోయ్యే సంఘమే మహాత్ముని భావనలోని ప్రజాస్వామ్యసంఘము-అనగా ఏసంఘములో ప్రతివ్యక్తి తనధర్మమును తాను నిర్వహిస్తూ, తనహక్కులనుకూడ వినియోగము చేసుకుంటూ, ప్రవర్తించవలసిన అవసరమును అర్థంచేసుకుంటాడో అట్టి ప్రజాస్వామ్య సంఘమును-అర్థముచేసుకొనగలుగుతుంది. ప్రతివ్యక్తికి వ్యక్తిత్వమును, వాడిస్వబుద్ధిని వ్యక్తపరచుటకు ఎక్కువ స్వాతంత్ర్యము, అవకాశము కలుగజేయుటంలోనే సంఘము తనబాగాన్ని తాను చేకూర్చుకుంటుంది.

ఇట్లు మహాత్ముడు విద్యావిధానంలో మార్గదర్శకుడై, మన బిడ్డలయొక్క స్వాతంత్ర్యమునకు, ఆనందమునకు, సుఖమునకు విశాలమై జాజ్వల్యమానమైన దృష్టిపథాన్ని చూపించినాడు. ఈ విధానంలో ఏబిడ్డగాని పెద్దలయొక్క పూర్వనిర్ణీతమైన భావములచేత ఘాతిలబడవలసిన [illegible], పెద్దలయొక్క ఉద్దేశములు, భావములు అణగద్రొక్కబడడంవల్ల వాళ్ల హృదయాలలో కలిగే ఆవేదన ఈ విధానంలో బిడ్డలు పడనక్కరలేదు. సంతోషంగా, ఆనందంగా, ఉత్సాహంగా, ఉండే పసిబిడ్డలమీద నిరంకుశ ఆదేశములకు తావులేదు. ఈవిధంగా, మహాత్ముడు పిల్లలయొక్క సుఖమునకు, వినోదమునకు, ప్రేమకు, సౌందర్యమునకు దారితీసినాడు. ఆయనయొక్క ఈ విద్యావిధానము మనబిడ్డలకు ప్రజాస్వామ్య గుణము పెంపొందడానికి ఆధారభూతము. మహాత్ముడు ప్రతిబిడ్డను ప్రేమించినాడంటే, ఆయన సన్నిధానంలోకివచ్చిన ప్రతిబిడ్డ ఆయనను ప్రేమించిందంటే, ఆశ్చర్యపడ నవసరంలేదు. ఆయన వృద్ధుడైనప్పటికిని, పసిబిడ్డ హృదయమువంటి హృదయముతో ప్రకాశించాడు. వాస్తవంగా, ఆయనను 'బిడ్డల' మనిషి అని చెప్పవచ్చు. ఎందుకనగా ఆయన వాళ్లకు మిత్రుడు-రక్షకుడు. బిడ్డలకు ఇదేవిధంగా [illegible] మహాత్మునికి పరమ సన్నిహితులైనవారేగదా.

[ఇంగ్లీషునుండి అనువదించింది శ్రీ [illegible] చంద్రశేఖరరెడ్డిగారు]



భారతదేశంలో జమీన్దారీల రద్దుకృషి

1946 ఏప్రియలులో కాంగ్రెసు ప్రభుత్వములు రాష్ట్రములలో ఏర్పడినవి. దరిదాపుగా మూడు సంవత్సరములయినది. అయినను భూమి శిస్తు సంస్కరణ ముందునకు సాగుటలేదని చెప్పకతీరదు. 1947 లో ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షుల ఆహ్వానముపైకూడిన రాష్ట్ర రివిన్యూ మంత్రుల సమావేశములో కొన్ని తీర్మానములు చేయబడినవి.

1. మధ్యవర్తులు (Intermediaries) అనగా పన్నువసూలు చేయువారిని ప్రప్రథమమున రద్దుచేయవలెను.

2. భారతదేశమంతటను ఒకేపద్ధతిపై నష్టపరిహారము యిచ్చుట సంభవముకాదు. ఏ రాష్ట్రమునకు, ఆ రాష్ట్రమే స్థానిక పరిస్థితులనుబట్టి వాస్తవముగా నిర్ణయించుకొనవలెను.

3. ఒక మొత్తమునకు మించిన నష్టపరిహారమును ధన రూపకముగా నివ్వవలెను.

4. జమీందారీలను రద్దుచేసినప్పటికీ భూమి శిస్తు కేవలము నిర్ణయించవలెను. ఈ విషయమై కాంగ్రెసు అధ్యక్షులు విచారణసంఘమును నియమింపవలెను.

ఈ నిర్ణయముల ననుసరించి వివిధ రాష్ట్రములలో తీసుకొనబడుచున్న చర్యల యిక్కడ వివరింపబడుచున్నది. శ్రీ జె. సి. కుమారప్పగారి అధ్యక్షతక్రింద ఒక వ్యవసాయ సంస్కరణ సంఘమును కాంగ్రెసు నియమించెను. ఆసంఘము వారు భారతదేశములోని వివిధ రాష్ట్రములలో పర్యటనచేసి ప్రస్తుతము తమ నివేదికను తయారు చేయుచున్నారు. జమీందారులను తొలగించిన పిమ్మట భూస్వామికి, కౌలుదారునకు మధ్య యుండవలసిన సంబంధమునుగురించిన్ని (Tenancy) వ్యవసాయాభివృద్ధికి, రైతువారీపద్ధతా, సహకారపద్ధతియా లేక సమష్టిపద్ధతా, ఏది అనుకూలించునది, వారు సిఫార్సుచేయుదురు.

భూమి శిస్తుసంస్కరణవిధానములో జమీందారీలరద్దు కాంగ్రెసు ప్రణాళికలో ప్రథమ ఆశయము. భూమి, భూమిశిస్తు, రాష్ట్రముల, రాష్ట్రప్రభుత్వముల అధీనములోనున్నవి. అందువలన మనదేశములోని వివిధరాష్ట్ర ప్రభుత్వములు యీవిషయమై చర్యతీసుకొనవలసియున్నది. ఇందువిషయమై ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వములు యీ గిగువచర్యలు తీసుకొనినవి.

అస్సాము

ఇప్పుడు ఒక జిల్లాలోమాత్రము జమీందారీ లున్నవి. రద్దుబిల్లు ప్రచురింపబడి, సెలెక్టుకమిటీ ముందరనున్నది.

బంగాళం

ఇంకను బిల్లు ప్రచురింపలేదు.

బీహారు

రద్దుబిల్లును శాసనసభలు ఆమోదించినవి.



శ్రీ కళా వెంకటారావు

గవర్నరుజనరలుగారివద్ద ఆమోదమునకు వేచియున్నది.

సంయుక్తరాష్ట్రము

ప్రత్యేకముగా నియమింపబడిన సంఘము వారి రిపోర్టు (2 సంపుటములు) ప్రచురింపబడినవి. ఇంకను బిల్లు ప్రచురింపలేదు.

పంజాబు

జమీందారీలు లేవు.

మధ్యరాష్ట్రము

ఇచ్చట మాలుగుజారీలుగలవు. వీరిని రద్దుచేయుదమని ప్రభుత్వము ప్రకటించినది. ఇంకను చర్యతీసుకొనలేదు. కాని, మాలుగుజారీలు ప్రభుత్వమునకు చెల్లింపవలసిన పన్ను (పేష్కసు వంటిది) శాసనరూపకముగా హెచ్చింపబడినది.

ఒరిస్సా

బిల్లు ప్రచురింపబడలేదు. ప్రధాన మంత్రి మెహతాబుగారు ఒక అభిప్రాయమును ప్రకటించిరి. స్వదేశసంస్థానముల, రాజులకు యిచ్చుచున్నటులనే జమీందారులకు వార్షికము యిచ్చుట మంచిది. ఆ వార్షికము వారి వారి ప్రస్తుత ఆదాయములో కొంత భాగముగానుండవలెను.

బొంబాయి

ఇచ్చట యినాములుమాత్రము కలవు. ఇంకను చర్యతీసుకొనలేదు.

మదరాసు

(అ) ఆస్తుల క్రాంతి నిషేధపుబిల్లు—ఎస్టేటులలోని కొన్ని హక్కులను జమీందారులు అన్యాక్రాంతముచేయ వీలులేదు. ఈ శాసన మింకను కొన్ని రద్దగును.

(ఇ) శిస్తుతగ్గింపు చట్టము:— ప్రస్తుతమున్న జమీందారీ, ఇనాందారీ శిస్తులన్నియు తాత్కాలికముగా రైతువారీరేట్లకు తగ్గింపబడును. ఈ తగ్గింపబడినరేట్లు సర్వే సెటిల్మెంటు పూర్తి అగునరకు అమలులోనుండును.

(ఉ) రద్దుచట్టము. ఉభయ శాసనసభల ఆమోదమునుపొందినది గవర్నరు జనరలు ఆమోదమునకు పంపియున్నది.

స్వదేశసంస్థానములు

వేర్వేరు సంస్థానములలో కొంత చర్యతీసుకొనబడుచున్నది. జాగీరులు రద్దుచేయబడుచున్నవి. నైజాములో సర్ఫెకాసు (కమతం) రద్దుఅయినది. ఇంకను సంపూర్ణీకరణ జరుగలేదు.

రాష్ట్రములలో ప్రవేశపెట్టబడిన, లేక ఆంగీకరింపబడిన, లేక తయారు గావింపబడుచున్న పై సంస్కరణలలోని కొన్ని విశేషాంశములను పరికించుట యుక్తము.

బీహారు

ఈ రాష్ట్రమంతయు పెర్మనెంటు సెటిలు

మెంటులోనున్నది. ఇచ్చటి జమీందారీల రద్దు చట్టముప్రకారము ప్రొప్రయిటరు యొక్కయు, అతనితోపాటు శిస్తు వసూలుచేయు హక్కుగల వారియొక్కయు, శిస్తు వసూలుకొరకుపయోగింపబడుచున్న గృహములయొక్కయు, అడవులు, గనులు వగైరాలపై హక్కులు ప్రభుత్వ వశమునకు తీసుకొనబడుచున్నవి. పని చేయబడుచున్న గనులు ప్రొప్రయిటరుకు గాని, కౌలునకు తీసుకొన్న వారికిగాని, ప్రభుత్వము విధించు షరతులకులోబడి వదలబడును. ప్రొప్రయిటరుకు యీక్రింది భూవసతులు స్థిరపరుప బడును. కాని యీ ఆస్థులపై ప్రభుత్వమునకు పన్ను చెల్లింపబడవలెను.

1 గృహములు: గృహావరణములు: అందుతో చేరిన చెరువులు.

2 జమీందారు తన సొంతవ్యవసాయములో నుంచుకొన్న "ఖాసీ" భూమియంతయు.

3 కొన్ని యితరరకముల స్వంతభూములు: నష్టపరిహారము ఈ దిగువరీతిగా నిర్ణయింప బడినది. మొదట "స్థూలఆదాయము" (Gross assets) స్థిరపరుపబడును. ఈ మొత్తములో యీ దిగువవాంశములు చేరును.

(1) గత సంవత్సరములో జమీందారునకు రావలసిన భూమిశిస్తు (Rent) సిస్తులు:

2. "ఖాసు" భూములపైన, "గైర్ మక్తువా" ఖాస్‌భూములపైన రాబడి.

3. రేవులు, చేపలు అమ్మకము, బజారులు, సంతలపై గత సాలుఆదాయము.

4. జమీందారు పన్ను చెల్లింపని కారణముచే వేలములోకొన్న భూములపైవచ్చినఆదాయము.

5. గత 25 సంవత్సరముల సగటున, అడవులపై ఒక సంవత్సరము ఆదాయము.

6. "కౌలుదారులుయిచ్చురాజా" Royalties కాని, గత 12 సంవత్సరముల సగటున, గనులపై జమీందారులకువచ్చు ఆదాయముకాని.

ఈ పైకూడికనుండి "నికరాదాయము" నిర్ణయింపబడును. అందుకొరకు పైమొత్తమునుండి యీక్రింది వాంశములు తీసివేత చేయబడును.

1. ప్రభుత్వమునకు చెల్లింపవలసిన అన్ని పన్నులు పేష్కారీ, మ్యునిసిపలు పన్నులు.

2. ఆదాయపు మొత్తముపై నిర్ణయింపబడిన వతుల నూటికి 5 నుండి 20 చొప్పున, పరిపాలన ఖర్చులు (Management charges)

3. నూటికి 4 నుండి 12 చొప్పున నీటివసతుల వగైరాలకొరకు ఖర్చులు.

4. జమీందారు స్వయముగా పనిచేయు చున్న గనులపై పెట్టుబడి ఖర్చులు (Working expenses)

ఇటుల స్థిరపరుపబడిన నికరాదాయము యొక్క స్థూలమునననుసరించి నష్ట పరిహారము యిచ్చుటకు నిర్ణయముకలదు. నికరాదాయము రు 500 ఉన్న 20 రెట్లును, లక్షయున్న మూడు రెట్లున్ను, మధ్యతరగతులతో నిర్ణయింపబడినవి. పన్ను [illegible] మొత్తములో సగము జమీందారునకివ్వబడును. [illegible] [illegible] గానిలేదు. [illegible] అసలు [illegible]. నష్టపరిహారము మొత్తము 127 కోట్ల రూపాయలకు అంచనా వేయబడినది.

మదరాసు

మదరాసు బిల్లులోని వివరములు 'జమీన్ రైతు' పాఠకులకు విదితమే. కనుక విపులముగా వ్రాయుటలేదు. బిల్లు ప్రచురింపబడినపుడు అన్ని ఎస్టేటులకును వర్తింపచేయబడినది. అనగా అన్ని యినాము గ్రామములు చేర్చబడినవి. కాని బిల్లు ప్యాసు అగుటకుముందర 1936 లో ఎస్టేటులుగా పరిగణింపబడిన యినాములు తగ్గింపబడినవి. ఆ యినాముల సందర్భములో ప్రత్యేకశాసనము కొని రాబడును. కాని ఆ యినాము గ్రామములకుకూడ తాత్కాలిక శిస్తు తగ్గింపుచట్టము అమలులోనుండును. అందు వలన "రద్దు" ఆగినదికాని, రయితులకు కొంత శిస్తు తగ్గినది. రద్దుబిల్లులోని ముఖ్యాంశములేమన, సర్వే సెటిల్మెంటు జరపినమీద, రైత్వారీ భూముల పన్ను పరిమాణమునకు శిస్తు తగ్గింప బడును. ఆ తగ్గింపబడిన శిస్తులో మూడవవంతు తీసుకొని, దానిలో నూటికి 8 1/3 చొప్పున పరిపాలనా ఖర్చులకు, నీటివసతులకొరకు మరమత్తునకు తగ్గింపబడును. అనగా తగ్గింపబడిన శిస్తులో నాలుగవ వంతును పునాదిగా చేసుకొని, ఆ మొత్తమును 12½ మొదలు 30 వరకు నష్టపరిహారమునకై కట్టించెదరు: రు 1 లక్ష నిశ్చితమైన ఆదాయమైనచో 12½ రెట్లు, రు 1000లకు తక్కువదైనచో 30 రెట్లు. నిశ్చితమైన ఆదాయమునకు (Basio annual Sum) అడవులు, గనులువగైరా ఆదాయములలో ½ వంతు కలుపబడును. మతాదాయ, విద్య, ధర్మాదాయ సంస్థలకు, ప్రస్తుతము 5 సంవత్సరముల సగటుపైవచ్చు ఆదాయము "మోహినీ గ్రాంటు"గా యివ్వబడును. ఏకాయిశిస్తులు 2 సంవత్సరములపై చెల్లించినచో, నిలువయుండు బకాయి అంతయురద్దగును. నష్టపరిహారపు మొత్తము 17½ కోట్లు రూపాయలుగా అంచనావేయబడినది.

అస్సాము:

ఈబిల్లు, గోలుపరా, కరీముగంజ్ జిల్లాలకు మాత్రము వర్తించును. ఈ ఎస్టేటుల విస్తీర్ణము 16,71,984 ఎకరాలు: ఆదాయము 31,62,000. ఇచ్చటకూడ నికరాదాయము నిర్ణయింపబడి, దానికి కొన్నిరెట్లు నష్టపరిహారమునిచ్చు పద్ధతి నిర్ణయింపబడినది. మొత్తపువరుంబడి నిర్ణయించుటకు కొంచెము తేడాలో బిహారుపద్ధతి అనుసరింపబడినది. ఆమొత్తములో మాములుతీసివేతలు జరుగును: పరిపాలనకొరకు ఆదాయమునుబట్టి నూటికి12 మొదలు 17 వంతున,నీటివసతులకొరకు 8 మొదలు 12 వంతున తగ్గింపబడును. స్వంతసేద్యపు జమీందారులకు వదలబడినవిగాని, వాటిగరిష్ఠ విస్తీర్ణము 300 ఎకరాలకు మించియుండరాదు. నికరాదాయముపై రు 5000 ల లోపునకు 10 రెట్లును, రు 1 లక్ష ఆదాయమునకు 3 రెట్లును నిర్ణయింపబడినవి. బకాయిల తగ్గింపులేదు. వసూలైన మొత్తములో నూటికి 50 జమీందారునకిచ్చెడి నిర్ణయముకలదు.

సంయుక్తరాష్ట్రములు:

ఇచ్చట యింకను బిల్లు ప్రచురింపబడలేదు. ఈమధ్యనే యీరాష్ట్రములో నియమింపబడిన విచారణసంఘనివేదిక ప్రచురింపబడినది. ఆ రిపోర్టులో జమీందారీల రద్దికొరకేగాక, కౌలుదారునకు సంబంధించిన సిఫారసులుకూడ చేయబడినవి. సిఫారసులలో ముఖ్యమైనవి. యీదిగువ నుల్లేఖింపబడుచున్నవి.

1. జమీందారులు రద్దుచేయబడుదురు.

2. "శార్, కుదుకస్తు" (అనగా స్వకీయం) జమీందారుల స్వంతవ్యవసాయములో నున్నవి వారికి వదలబడును. ఇట్టి భూములు కౌలులో నున్నచో U. P. Tenanoy చట్టము

మెంటులోనున్నది. ఇచ్చటి జమీందారీల రద్దు చట్టముప్రకారము ప్రొప్రయిటరుల యొక్కయు, అతనితోపాటు శిస్తు వసూలుచేయు హక్కుగల వారియొక్కయు, శిస్తు వసూలుకొరకుపయోగింపబడుచున్న గృహములయొక్కయు, అడవులు, గనులువగైరాలపై హక్కులు ప్రభుత్వవశమునకు తీసుకొనబడుచున్నవి. పని చేయబడుచున్న గనులు ప్రొప్రయిటరుకు గాని, కౌలుకు తీసుకొన్నవారికిగాని, ప్రభుత్వము విధించు షరతులకులోబడి వదలబడును. ప్రొప్రయిటరుకు యీక్రింది భూవసతులు స్థిరపరుపబడును. కాని యీ ఆస్థులపై ప్రభుత్వమునకు పన్ను చెల్లింపబడవలెను.

1 గృహములు: గృహప్రాంగణములు: అందుతో చేరిన చెరువులు.

2 జమీందారు తన సొంతవ్యవసాయములో నుంచుకొన్న "ఖాసీ" భూమియంతయు.

3 కొన్ని యితరరకముల స్వంతభూములు:

నష్టపరిహారము ఈ దిగువరీతిగా నిర్ణయింపబడినది. మొదట "స్థూలఆదాయము" (Gross assets) స్థిరపరుపబడును. ఈ మొత్తములో యీ దిగువ అంశములు చేరును.

(1) గత సంవత్సరములో జమీందారునకు రావలసిన భూమిశిస్తు (Rent) సెస్సులు:

2. "ఖాసు" భూములపైన, "గైర్ మశరువా" ఖాన్ భూములపైన రాబడి.

3. చెట్లు, చేపలు అమ్మకము, బజారులు, సంతలపై గత సాలుఆదాయము.

4. జమీందారు పన్ను చెల్లింపని కారణముచే వేలములోకొన్న భూములపైవచ్చినఆదాయము.

5. గత 25 సంవత్సరముల సగటున, అడవులపై ఒక సంవత్సరము ఆదాయము.

6. "కౌలుదారులయిచ్చునజరానా" Royalties కాని, గత 12 సంవత్సరముల సగటున, గనులపై జమీందారులకువచ్చు ఆదాయముకాని.

ఈ పైజాబితానుండి "నికరాదాయము" నిర్ణయింపబడును. అందుకొరకు పైమొత్తమునుండి యీక్రింది అంశములు తీసివేత చేయబడును.

1. ప్రభుత్వమునకు చెల్లింపవలసిన అన్ని పన్నులు చౌకీదారీ, మ్యునిసిపలు పన్నులు.

2. ఆదాయపు మొత్తముపై నిర్ణయింపబడినటుల నూటికి 5 నుండి 20 చొప్పున, పరిపాలన ఖర్చులు (Management charges)

3. నూటికి 4 నుండి 12 చొప్పున నీటివసతుల వగైరాలకొరకు ఖర్చులు.

4. జమీందారు స్వయముగా పనిచేయుచున్న గనులపై పెట్టుబడి ఖర్చులు (Working expenses)

ఇటుల స్థిరపరుపబడిన నికరాదాయము యొక్క స్థూలయునమునుబట్టి నష్ట పరిహారము యిచ్చుటకు నిర్ణయముకలదు. నికరాదాయము 500 లున్న 20 రెట్లును, లక్షయున్న మూడు రెట్లున్న, మధ్యతరగతులతో నిర్ణయింపబడినది. పన్నుబకాయి మొత్తములో సగము జమీందారునకివ్వబడును. బకాయిల లెక్కవ్రాగాని, వైగానిలేదు. రైతు చెల్లించు శిస్తునకు అసలు సంబంధములేదు. నష్టపరిహారపు మొత్తము 127 కోట్ల రూపాయలుగానని అంచనావేయబడినది.

మదరాసు

మదరాసు బిల్లులోని వివరములు 'జమీన్ రైతు' పాఠకులకు విదితమే. కనుక విపులముగా వ్రాయుటలేదు. బిల్లు ప్రచురింపబడినపుడు అన్ని ఎస్టేటులకును వర్తింపచేయబడినది. అనగా అన్ని యినాము గ్రామములు చేర్చబడినవి. కాని బిల్లు ప్యాసు అగుటకుముందర 1936 లో ఎస్టేటులుగా పరిగణింపబడిన యినాములు తగ్గింపబడినవి. ఆ యినాముల సందర్భములో ప్రత్యేకశాసనము కాని రాబోవును. కాని ఆ యినాము గ్రామములకుకూడ తాత్కాలిక శిస్తు తగ్గింపుచట్టము అమలులోనుండును. అందు వలన "రద్దు" ఆగినదికాని, రయితులకు కొంత శిస్తు తగ్గినది. రద్దుబిల్లులోని ముఖ్యాంశములేమన, సర్వే సెటిలిమెంటు జరపినమీద, రైత్వారీ భూముల పన్ను పరిమాణమునకు శిస్తు తగ్గింపబడును. ఆ తగ్గింపబడిన శిస్తులో మూడవవంతు తీసుకొని, దానిలో నూటికి 8 1/3 చొప్పున పరిపాలనా ఖర్చులకు, నీటివనరులకొరకు మరమ్మతునకు తగ్గింపబడును. అనగా తగ్గింపబడిన శిస్తులో నాలుగవ వంతును పువాదిగా చేసుకొని, ఆ మొత్తమును 12½ మొదలు 30 వరకు నష్టపరిహారమునకై గట్టించెదరు: రు 1 లక్ష నిశ్చితమైన ఆదాయమైనచో 12½ రెట్లు, రు 1000లకు తక్కువదైనచో 30 రెట్లు. నిశ్చితమైన ఆదాయమునకు (Basio annual Sum) అడవులు, గనులువగైరా ఆదాయములలో ½ వంతు కలుపబడును. మతాదాయ, విద్య, ధర్మాదాయ సంస్థలకు, ప్రస్తుతము 5 సంవత్సరముల సగటుపైవచ్చు ఆదాయము "మోహినీ గ్రాంటు"గా యివ్వబడును. బకాయిశిస్తులు 2 సంవత్సరములపి చెల్లించినచో, నిలువయుండు బకాయి అంతయురద్దగును. నష్టపరిహారపు మొత్తము 17½ కోట్లు రూపాయలుగా అంచనావేయబడినది.

అస్సాము:

ఈబిల్లు, గోలుపరా, కరిముగంజ్ జిల్లాలకు మాత్రము వర్తించును. ఈ ఎస్టేటుల విస్తీర్ణము 16,71,984 ఎకరాలు: ఆదాయము 31,62,000. ఇచ్చటకూడ నికరాదాయము నిర్ణయింపబడి, దానికి కొన్నిరెట్లు నష్టపరిహారమునిచ్చు పద్ధతి నిర్ణయింపబడినది. మొత్తపువరుంబడి నిర్ణయించుటకు కొంచెము తేడాలో బీహారుపద్ధతి అనుసరింపబడినది. ఆమొత్తములో మామూలుతీసివేతలు జరుగును: పరిపాలనకొరకు ఆదాయమునుబట్టి నూటికి12 మొదలు 17 వంతున, పనివారలకొరకు 8 మొదలు 12 వంతున తగ్గింపబడును. స్వంతసేద్యపు జమీందారులకు వదలబడినవిగాని, వాటికి విస్తీర్ణము 300 ఎకరాలకు మించియుండరాదు. నికరాదాయముపై రు 5000 ల లోపునకు 10 రెట్లును, రు 1 లక్ష ఆదాయమునకు 3 రెట్లును నిర్ణయింపబడినవి. బకాయి తగింపులేదు. సమానమైన వాయిదాలో నూటికి 50 జమీందారునకిచ్చెడి నిర్ణయముకలదు.

సంయుక్తరాష్ట్రములు.

ఇచ్చట యింకను బిల్లు ప్రవేశపెట్టబడలేదు. ఈమధ్యనే యీరాష్ట్రములో నియమింపబడి విచారణసంఘమువేదిక ప్రచురింపబడినది. ఆ రిపోర్టులో జమీందారీల రద్దుకొరకేగాక, కౌలుదారునకు సంబంధించిన సిఫారసులుకూడ చేయబడినవి. సిఫారసులలో ముఖ్యమైనవి. యీ దిగువ నుల్లేఖింపబడుచున్నవి.

1. జమీందారులు రద్దుచేయబడుదురు.

2 "సీర్, ఖుదుకస్తు" (అనగా స్వంతం) జమీందారుల స్వంతవ్యవసాయములో నున్నవి వారికి వదలబడును. ఇట్టి భూములు కౌలులో నున్నచో U. P. Tenanoy చట్టము

వర్తించును.

3. తోటలు జమీందారులకుండును.

4. గ్రామముల వెలుపలనున్న అడవులు (Reserved forests) ప్రభుత్వమునకు, గ్రామ సరిహద్దులలోని అడవులు (Unreserved) పంచాయితీలకును చెందును.

మొత్తపు ఆదాయములో, రైతు చెల్లించు శిస్తుఅంతయు, కమతముకాని స్వంత భూమిపై వచ్చు వరుండి, ధాన్యపుశిస్తు, అడవులపై సగటు ఆదాయము, వగైరా చేరును.

నికరాదాయముకొరకు (Net income,) యీదిగువ హంశములు మొత్తపుటాదాయములో తీసివేయబడును.

(1) ప్రభుత్వమునకు చెల్లించుపన్ను (పేష్కసు)
(2) సెస్సులు.
(3) నూటికి 5 మొదలు 15 వరకు మేనేజిమెంటు ఖర్చులు. ఇట్టి నికరాదాయముపై 10 నుండి 25 రెట్లువరకు నష్టపరిహార మీయబడును. మొత్తము నష్టపరిహారము 136 కోట్ల రూపాయలగునని అంచనా వేయబడినది. ఒకాయిల గురించి నిర్ణయములేదు. పది ఎకరాలకు తక్కువ వసతిగల రైతులకు రూపాయకు 1 అణా నుండి, ఆరణాలవరకు శిస్తుతగ్గింపబడును. ఇతర రైతులకు తగ్గింపులేదు. ఇంతేకాక పైన చెప్పినటుల సహకార వ్యవసాయము, కౌలుపద్ధతి వగైరాలపై సిఫార్సులున్నవి. జమీందారీల రద్దునకు ప్రత్యక్షముగా సంబంధించినవికావు కనుక, అవి యిచ్చట వ్రాయుటలేదు. ఈసిఫార్సుల నెంతవరకు రాష్ట్రప్రభుత్వము అంగీకరించి బిల్లులోనికి కొనితెచ్చునో ఇంకను తెలియుటలేదు.

ఒరిస్సా:

ఈరాష్ట్రములో మూడు పూర్వపురాష్ట్రముల ఎస్టేటు చట్టములు అమలులోనున్నవి. బెంగాళము, బీహారు, మదరాసు. ఈ మూడు రాష్ట్రభాగములను కలుపుటచే నీరాష్ట్రము ఏర్పడుటవలన నిట్లయినది. ఇచ్చట భూమిశిస్తువిధానముపై నొకవిచారణ సంఘము నేర్పరచినది. ఆరిపోర్టు ఇంకను తయారు కాలేదు. ఇంతలో ఆ రాష్ట్ర ప్రధానమంత్రి హరికృష్ణ మెహతాబ్ గారు ఒక ప్రణాళికను ప్రకటించిరి. ప్రస్తుతము ఇదిజరుగదు. ఎస్టేటులను ప్రభుత్వము వశపరచుకొనును. జమీందారులకు వారి ప్రస్తుతాదాయములో అయిదవ వంతు భృతిగా నీయబడును. ఆర్థికపరిస్థితులు చక్కబడినపుడు నష్టపరిహారము మాట ఆలోచింపవచ్చును.

సి. పి బీరారు:

ఇచ్చట మహాలువారీపద్ధతిని సెటిలుమెంటు జరిగినది. జమీందారులను 'మాల్ గుజారీ'లందురు. వీరిని రద్దుచేయుట తమ యాశయమని రాష్ట్రప్రభుత్వము ప్రకటించినది. కాని అందులకొరకింతవరకు చర్య తీసుకొనలేదు. కాని మాలుగుజారీలు ప్రభుత్వమునకు చెల్లించవలసిన పన్నును హెచ్చించుచు రెండు శాసనములను చేసిరి.

పశ్చిమ బంగాళము:

ఇచ్చట నింతవరకు ఏచర్యయు తీసుకొనలేదు.

పైవిషయములను పరికించినచో ఏరాష్ట్రము ఆ రాష్ట్రముయొక్క స్థానికపరిస్థితులపై నాధారపడినటుల స్పష్టమగుచున్నది. రెండు రాష్ట్రములుమాత్రము చట్టములుచేసినవి: ఒకరాష్ట్రము బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టినది. ఒక రాష్ట్రము రిపోర్టుప్రచురించినది. ఇంకొక రాష్ట్రము రిపోర్టును సిద్ధము చేయుచున్నది.

రెండు రాష్ట్రము లింకను ఖచ్చితముగ చర్య తీసుకొనలేదు. ఈ పరిస్థితి కొంతవరకు శోచనీయమే.

అసాము, బీహారు, యు. పి. రాష్ట్రములు నికరాదాయముపై నష్టపరిహారమును నిర్ణయించిరి. మదరాసు మాత్రము వేరొక పద్ధతి నవలంబించినది. అది శాస్త్రీయుక్తమైనదని రివిన్యూ మినిస్టరుల సభలో అంగీకరింపబడినది. నష్టపరిహారమిచ్చుటలో మదరాసులో గుణింపులు హెచ్చుగ కనుపించినను గుణింపబడవలసిన Basic annual sum ఇతర రాష్ట్రములలోని Net income కంటె చాల తక్కువ అగుటచే, పర్యవసానములో మొత్తపు నష్టపరిహారము తక్కువ అయినది. మదరాసులో ప్రథమమున శిస్తు తగ్గింపు జరుగుచున్నది. అటుల తగ్గింపబడు శిస్తుపైననే నష్టపరిహారము నిర్ణయమగుచున్నది. అందువలన రైతులకు శిస్తు తగ్గుటయే గాక, మొత్తపు నష్టపరిహారము తగ్గుచున్నది. యు. పి. రాష్ట్రము తక్క యితర రాష్ట్రములలో కూడ శిస్తు తగ్గింపు ప్రయత్నమే లేదు. యు.పి. రాష్ట్రములో గూడా శిస్తు తగ్గింపు నికరాదాయములో భాగముగా చేర్పబడలేదు. రద్దు పూర్తి అయిన వెనుక శిస్తు తగ్గును. అదికూడ పదియకరములలోపు ఆసాములకే చెల్లును.

శిస్తుబకాయల విషయమై మదరాసు బిల్లులోని సౌకర్యము, యితర రాష్ట్రములలో లేదు.

ఈ సంస్కరణలన్నియు అమలులోనికివచ్చినచో నష్టపరిహారము యీరీతిని నుండగలదు.

మద్రాసు (1908 ఇనాములతో సహా)			17½ కో.	రూ.	
బీహారు	,,	,,	126	,,	,,
సంయుక్తరాష్ట్రములు		,,	137	,,	,,

ఇతర రాష్ట్రముల అంచనాలు ఇంకను ప్రకటింపబడలేదు. బంగాళము, ఒరిస్సా, మధ్యరాష్ట్రములలో నష్టపరిహార మొత్తము రు 200 కోట్లుండునని అంచనా వేయవచ్చును. అనగా జమీందారీలరద్దునకు రు 480 కోట్లు లేక రు 500 కోట్లు అగును. ఈ పెద్ద మొత్తమును బజారులో అప్పుచేయుటవలనగాని, నష్టపరిహారము పొందవలసినవారికి బాండ్లుల నిచ్చుటవలనగాని చెల్లించవలసియున్నది. నేడు దేశములో ప్రబలియున్న ద్రవ్యోల్బణవలన యీ ఖర్చు దేశపు టార్థికస్థితి కష్టము కలిగించునని, కొందరు పెద్ద లంటు [illegible]

పడుచున్నారు. మరియు యింత మొత్తమును వెచ్చించుట వలనవచ్చు ఆర్థికలాభము లేదనియు యీ ఖర్చు ఆదాయమునిచ్చు పెట్టుబడి కాదనియు (Productive enterprise) అందువలన కొంతకాలము ఆపియుంచుట శ్రేయస్కరమనియు చెప్పుచున్నారు. కొందరు న్యాయశాస్త్రవేత్తలు, శెక్షను 299 (2) క్రింద నివార్యదగు పరిహారము పొందుటరూపకముగా నివ్వవలెనని యుద్దేశముగ నిశ్చితి వలెననియు అభిప్రాయముల వెల్లడించుచున్నారు. ఇంతవరకు శాసనసభల ఆమోదమునుపొందిన బీహారు, మదరాసు బిల్లులలో నష్టపరిహారమును చెల్లింపవలసిన విధానము యీ క్రింద నిర్ణయింపబడియున్నవి.

బీహారు:

శెక్షను 27 (2) నష్టపరిహారము ధనరూపకముగాని పత్రముల రూపకముగాని, రెండింటినిగాని యివ్వవచ్చును. పత్రములు వడ్డీ 2 1/2 (సాలుసరు) చొప్పున 40 సంవత్సరములలోపున చెల్లింపబడవచ్చును.

మదరాసు:

శాసనసభ ఆమోదమును పొందిన బిల్లు ప్రకారము, నష్టపరిహార ద్రవ్యము ధనరూపకముగానైనను, పత్రములరూపకముగానైనను

వర్తించును.

3. తోటలు జమీందారులకుండును.

4. గ్రామముల వెలుపలనున్న అడవులు (Reserved forests) ప్రభుత్వమునకు, గ్రామ సమీపమందలి అడవులు (Unreserred) పంచాయితీలకును చెందును.

మొత్తపు ఆదాయములో, రైతు చెల్లించు శిస్తుఅంతేయు, కమతంకాని స్వంత భూమిపై వచ్చు వరుంబడి, ధాన్యశిస్తు, అడవులపై వచ్చు ఆదాయము, వగైరా చేరును.

నికరాదాయముకొరకు (Net income,) యీదిగువహంశములు మొత్తపుటాదాయములో తీసివేయబడును.

(1) ప్రభుత్వమునకు చెల్లించుపన్ను (పేష్కసు)
(2) సెస్సులు.
(3) నూటికి 6 వంతుల 15 వరకు మేనేజిమెంటు ఖర్చులు. ఇట్టి నికరాదాయముపై 10 నుండి 25 రెట్లువరకు నష్టపరిహార మీయబడును. మొత్తము నష్టపరిహారము 136 కోట్ల రూపాయలగునని అంచనా వేయబడినది. బకాయిల గురించి నిర్ణయములేదు. పది ఎకరాలకు తక్కువభూమిగల రైతులకు రూపాయకు 1 అణా నుండి, ఆరణాలవరకు శిస్తుతగ్గింపబడును. ఇతర రైతులకు తగ్గింపులేదు. ఇంతేకాక పైన చెప్పినటుల సహకార వ్యవసాయము, కౌలుపద్ధతి వగైరాలపై సిఫార్సులున్నవి. జమీందారీల రద్దునకు ప్రత్యక్షముగా సంబంధించినవికావు కనుక, అవి యిచ్చట వ్రాయుటలేదు. ఈసిఫార్సుల నెంతవరకు రాష్ట్రప్రభుత్వము అంగీకరించి బిల్లులోనికి కొనితెచ్చునో ఇంకను తెలియుటలేదు.

ఒరిస్సా:

ఈరాష్ట్రములో మూడు పాతాయిరాష్ట్రములయొక్క ఎస్టేటు చట్టములు అమలులోనున్నవి. బంగాళము, బీహారు, మదరాసు. ఈ మూడు రాష్ట్రభాగములను కలుపుటచే నీరాష్ట్రము ఏర్పరుపబడుటవలన నిట్లయినది. ఇచ్చట భూమిశిస్తువిధానముపైన విచారణ సంఘము నేర్పాటుచేసిరి. ఆరిపోర్టు ఇంకనుతయారు కాలేదు. ఇంతలో ఆ రాష్ట్ర ప్రధానమంత్రి హరికృష్ణ మెహతాబ్ గారు ఒక ప్రణాళికను ప్రకటించిరి. ప్రస్తుతము [illegible]. ఎస్టేటులను ప్రభుత్వము వశపరచుకొనును. జమీందారులకు వారి ప్రస్తుతాదాయములో అయిదవ వంతు భృతిగా నీయబడును. ఆర్థికపరిస్థితులు చక్కబడినపుడు నష్టపరిహారము మాట ఆలోచింపవచ్చును.

సి. పి. బీరారు:

ఇచ్చట మహాలువారీపద్ధతిని సెటిలుమెంటు జరిగినది. జమీందారులను 'మాల్‌గుజారీ'లందురు. వీరిని రద్దుచేయుట తమ యాశయమని రాష్ట్రప్రభుత్వము ప్రకటించినది. కాని అందులకొరకింతవరకు చర్యతీసుకొనలేదు. కాని మాలుగుజారీలు ప్రభుత్వమునకు చెల్లించవలసిన పన్నును హెచ్చించుచు రెండు శాసనములను చేసిరి.

పశ్చిమ బంగాళము:

ఇచ్చట నింతవరకు ఏచర్యయు తీసుకొనలేదు.

పైవిషయములను పరికించినచో ఏరాష్ట్రము ఆ రాష్ట్రముయొక్క స్థానికపరిస్థితులపై ఆధారపడినట్లు స్పష్టమగుచున్నది. రెండు రాష్ట్రములుమాత్రము చట్టములుచేసినవి: ఒకరాష్ట్రము బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టినది. ఒక రాష్ట్రము రిపోర్టు ప్రచురించినది. ఇంకొక రాష్ట్రము రిపోర్టును సిద్ధము చేయుచున్నది.

రెండురాష్ట్రము లింకను ఖచ్చితముగు చర్య తీసుకొనలేదు. ఈపరిస్థితి కొంతవరకు శోచనీయమే.

అసాము, బిహారు, యు. పి. రాష్ట్రములు నికరాదాయముపై నష్టపరిహారమును నిర్ణయించిరి. మదరాసుమాత్రము వేరొకపద్ధతి నవలంబించినది. అది శాస్త్రయుక్తమైనదని రివిన్యూ మినిష్టరులసభలో అంగీకరింపబడినది. నష్టపరిహారమిచ్చుటలో మదరాసులో గుణింపులు హెచ్చుగ గనుపించినను గుణింపబడవలసిన Basic annual sum. ఇతర రాష్ట్రములలోని Net income కంటెచాల తక్కువ అగుటచే, పర్యవసానములో మొత్తపు నష్టపరిహారము తక్కువఅయినది. మదరాసులో ప్రథమముగ శిస్తు తగ్గింపుజరుగుచున్నది. అటుల తగ్గింపబడు శిస్తుపైననే నష్టపరిహారము నిర్ణయమగుచున్నది. అందువలన రైతులకు శిస్తు తగ్గుటయేగాక, మొత్తపు నష్టపరిహారము తగ్గుచున్నది. యు. పి. రాష్ట్రము తక్క యితర రాష్ట్రములలోకూడ శిస్తుతగ్గింపు ప్రయత్నమే లేదు. యు.పి. రాష్ట్రములోగూడా శిస్తుతగ్గింపు నికరాదాయములో భాగముగా చేర్పబడలేదు. రద్దు పూర్తిఅయినవెనుక శిస్తుతగ్గును. అదికూడ పదియకరములలోపు ఆసాములకే చెల్లును.

శిస్తుబకాయల విషయమై మదరాసు బిల్లులోని సౌకర్యము, యితర రాష్ట్రములలోలేదు.

ఈ సంస్కరణలన్నియు అమలులోనికివచ్చినచో నష్టపరిహారము యీరీతిని నుండగలదు.

మద్రాసు(1908ఇనాములతోసహా)			17½కో.రూ.
బీహారు	,,	,,	126 ,, ,,
సంయుక్తరాష్ట్రములు	,,		137 ,, ,,

ఇతరరాష్ట్రముల అంచనాలు ఇంకను ప్రకటింపబడలేదు. బంగాళము, ఒరిస్సా, మధ్యరాష్ట్రములలో నష్టపరిహార మొత్తము రు 200 కోట్లుండునని అంచనావేయవచ్చును. అనగా జమీందారీలరద్దునకు రు 480 కోట్లు లేక రు 500 కోట్లు అగును. ఈపెద్దమొత్తమును బజారులో అప్పుచేయుటవలనగాని, నష్టపరిహారము పొందవలసినవారికి బాండ్లుల నిచ్చుటవలనగాని చెల్లించవలసియున్నది. నేడు దేశములో ప్రబలియున్న ద్రవ్యోల్బణవలన యీఖర్చు దేశపు టార్థికస్థితికి కష్టములకలిగించునని, కొందరు పెద్దలున్ను రిజర్వుబ్యాంకిఅధికారులున్ను అభిప్రాయపడుచున్నారు. మరియు యింతమొత్తమును వెచ్చించుటవలనవచ్చు ఆర్థికలాభములేదనియు యీఖర్చు ఆదాయమునిచ్చు పెట్టుబడికాదనియు (Productive enterprise) అందువలన కొంతకాలము ఆపియుంచుట భావ్యమనియు చెప్పుచున్నారు. కొందరు న్యాయశాస్త్రవేత్తలు, సెక్షను 299 (2) క్రింద నిర్ణయించు పరిహారము బాండులరూపకముగా నియ్యరాదనియు, ధనరూపకముగ నిచ్చితీరవలెననియు అభిప్రాయముల వెల్లడించుచున్నారు. ఇంతవరకు శాసనసభలఆమోదమునుపొందిన బీహారు, మదరాసు బిల్లులలో నష్టపరిహారమును చెల్లింపవలసిన విధానము యీరీతిగ నిర్ణయింపబడియున్నది.

బీహారు:

సెక్షను 27 (2) నష్టపరిహారము ధనరూపకముగాగాని ప్రతిజ్ఞాపకముగాగాని, రెండింటినిపైనగాని యివ్వవచ్చును. ప్రతిజ్ఞాపకములనగా 2 1/2 (సాలుసరి) చొప్పున 40 సంవత్సరములలో వాయిదాలలోన చెల్లింపబడవచ్చును.

మదరాసు:

శాసనసభ ఆమోదించును నియమనిబంధనలప్రకారము, నష్టపరిహారము ద్రవ్యరూపకముగానైనను, ఏసమయములోనైనా

యివ్వవచ్చును.

ఈరీతిని నష్టపరిహారము చెల్లించుపద్ధతి శాస్త్రీయుక్తము కాదను వాదమువలననే యీ బిల్లులు యింకను గవర్నరు జనరలుగారి ఆమోదము పొందలేదను సంశయము గల్పించుచున్నది. బీహారు బిల్లులో నిర్ణయింపబడిన 40 సంవత్సరములు కాలవ్యవధివలన నష్టపరిహారము వ్యర్థమగుచున్నదనియు, ఇన్ని వాయిదాలను నిర్ణయించుటవలన పరిహారమునిచ్చుట కాదనియు వారి వాదన: కాని మదరాసుబిల్లుకు యీ బాధలేదు. ఎందుకనగా, భారతప్రభుత్వము నిర్ణయించు విధానము ప్రకారము 40 సెక్షను క్రింద శాసనసభల ఆమోదమును పొందవలసిన నిబంధనలను కాలక్రమేణ తయారుచేయవచ్చును. ఇంక తప్పకపోయినచో అయిదారు సంవత్సరములలోగా నష్టపరిహార మొత్తమునంతను ధనరూపకముగా నిచ్చివేసినను, రాష్ట్ర ఆదాయమునకు ముప్పువాటిల్లకపోవుటయేగాక, లాభమే చేకూరగలదు. ఈ నష్టపరిహార మొత్తము పెట్టుబడి పెట్టినతర్వాత బీహారులో లాభనష్టములగూర్చి చెప్పజాలను గాని, సంయుక్త రాష్ట్రములో సాలుసరి ఆరుకోట్లును, మదరాసులో సాలుసరి కోటియు రూపాయలు హెచ్చు లాభము రాగలదు.

ఒక సందేహమాత్రము అంగీకరింపక తప్పదు: మదరాసు తక్క యితరరాష్ట్రములు ధనరూపకముగా నష్టపరిహారము నియ్యజాలవు: అందువలన బాండులనే నియ్యవలెను. బాండులు నాలుగు రకములు:


1. Negotiable - ఇంకొకరికి హుండీలవలెనే అమ్ముటకు గాని మార్చుటకుగాని వీలైనవి.
2. Non - negotiable - అట్లు మార్చుటకు వీలులేనివి.
3. Non - Transferable - రిజిస్ట్రారు ఆఫీసులో ఆస్తివలె స్టాంపు పెట్టి మార్చవలసియుండును.
4. Terminable or Non - terminable:- తారీజలోపుగా అసలు మొత్తము పూర్తిగా చెల్లింపబడునవి. అట్టుల జరుగనవి. 1, 2, 3, అయిటములు యీ స్వరూపములలో నేదోఒకటి పొందియుండవచ్చును:

1 రకము ధనముతో సమానము: ఎవరైనను తనబాండును బజారులో ఎక్కువకో తక్కువకో అమ్ముకొనవచ్చును అందువలన అందరును తమ బాండులను బజారునకు తెచ్చినచో బాండుల సహజమగు ఖరీదు తగ్గుటయేగాక, పత్రముల బజారు (Stock and share market) గల్లంతుకాగలదు. కావున రిజర్వు బాంకు ఈ పద్ధతికి ఒప్పుకొన నిష్టపడుటలేదు.


2 వరకముగా నష్టపరిహారమిచ్చుట 299 సెక్షనుక్రింద శాస్త్రయుక్తముగాదని చెప్పబడుచున్నది. అందువలన నూతన రాజ్యాంగచట్టములో 24 సెక్షను స్వరూపమును, అర్థమును మార్చవలసియున్నది. అందుకొరకు ఆ సెక్షనులోని "Payment" అనే మాటకు "Non - negotiable Bond" అనే అర్థము వుండవలెనని శ్రీ గోవిందవల్లభ పంతుగారు (సంయుక్త రాష్ట్రప్రధాని) ఒక సవరణను తెచ్చినారు. ఇంకను నిర్ణయముకాలేదు: ఇంతలో బిహారుప్రభుత్వము, జమీందారీలను ప్రభుత్వపరిపాలనక్రింద తెచ్చుటకొక శాసనమును శాసనసభలో ప్రవేశపెట్టినది. ఇందువలన రద్దు ఆలస్యముకాగలదని భయము కలుగుచున్నది.

ఇంకను పలువిషయములను చర్చించుటకు నాకు కాలవ్యవధి లేకపోయినది. మదరాసుబిల్లు పారిశ్రామికస్యమునుగూర్చిగాని, అపారిశ్రామికస్యమునుగూర్చిగాని, దానితో సంబంధము గల నేను చర్చించి యితర బిల్లులతో సరిపోల్చజూచుట ధర్మముకాదు. కాని జరుగుచున్న ఆలస్యమునకు నా మనస్సు పరితపించుచున్నది. ఈ ఆలస్యమునకు కొంతవరకు కారకులు కేంద్రప్రభుత్వమువారు. వారికికూడ యీ విషయములో కొంతపూచీ వున్నమాట నిజము. నష్టపరిహార మొత్తములకు ఋణముల వగైరా వారే సేకరించవలసియుండును. అందులకొరకేదో నిర్ణయముచేయుట యుక్తము. కాలవిలంబన అరాచకమునకు దారితీయును. జమీందారీ శిస్తులు వసూలు అగుటలేదు. తత్కారణమున ప్రభుత్వమునకు పేష్కషు లేదు: జలాధారముల మరమ్మతులేదు. ఈసందిగ్ధ పరిస్థితి అంతముకావలెను. దేశ మొత్తముమీద యీ రద్దు సంస్కరణ అమలులో పెట్టించవలసిన బాధ్యత, ధర్మము, కాంగ్రెసు అధిష్టానవర్గములపై కలదు. నాయుపేక్షభావముతో నుండక కార్య సాధనను ప్రోత్సహింపవలసియున్నది. నా నూతన పదవినుండి, పై రెండు విషయములగూర్చి నేను చేయవలసిన సేవ నిరంతరము చేయుచున్నానని మాత్రము మనవిచేయగలను.





చైత్రలక్ష్మి




మధుమాసశోభనా
హృదయాన నొకకాంత్రి
ముదమురేకెత్తించి
మదిచింత దీర్చింది
తపనాంశుహతిచేత
తల్లడిల్లినకలువ
చంద్రచంద్రిక స్పర్శ
సంతసించినయట్లు ॥ మ ॥

పిల్లతెమ్మెర రెక్క
చల్లగా విప్పింది
తనువు పులకరమొందె
మనము కోరికలూరె
పరిమళము సాంద్రమై
పైపైకి పరువెత్తె
వనవీధి సొగసు నా
కనులపండువజేసె ॥ మ ॥

గూళ్ల నిద్దురలేచి
గొంతుకలు సవరించి
పులుగు తుటుములుసన్న
ఎలుగెత్తి పాడినవి
ఎలుగులో ఏ విసవు
పలుకు తొనకెనొగాని
కలువచానల తలల్
మెలిత్రిప్పివైచినది
పాటలోవాకలై
వరుగిడిన యమృతంబు
నలినముల నవ్వించ
నలినాప్తు డిలిచినది ॥ మ ॥

తెలిమంచు ముత్యాల
వలిపమ్ము దొలగించి
మలయ పవనుడు మదిని
మంత్రోక్తి పఠించె
పూలమొగ్గల చిలుల్
పులకింప చుంబింప

రచయిత



శ్రీ సోమారెడ్డి
సుందరరామిరెడ్డి

సమ్మదాశ్రువులనగ
జలజలని రాల్చినవి
విరియబూచినపూలు
విశ్రుతంబుగ లతల్
మాధవుని పెండ్లిలో
మధుపాంగనాళిప్రియ
కుసుమ గుచ్ఛపు మధువు

కొల్లగా తెగద్రావి
సంగీత ఫణితిసే
మంగళము పాడింది
మధుపూర్ణ ఫలము లిం
పొదవ తృప్తిగమెక్కి
కీరశారికలెల్ల
కేకిసలగొట్టినవి ॥ మ ॥

పర భృతంబులు మాత
తరు సౌధములనెక్కి
ఎలమి మీంగలేత
తలిరుటాకులమేసి
ప్రేమసన్నుతుల నా
పెండ్లి కొమరునిగూర్చి
పాడంగ సృష్టియే
పారవశ్యము నొందె
తిసలోన నవ్వుకొని
వనమెల్ల వికసించె
మనసిజుని చాపమున
మధురనాదముతోచె ॥ మ ॥

ఏను కోకిలమునై
ఈ నవోదయవేళ
తేనె గొంతుకనెత్తి
తీయగాపాడుదును
జగము సంభ్రమమంద
సొగసు తొణికిసలాడ
చైత్రి లక్ష్మికిఎంతొ
సంతోష మొదవంగ ॥ మ ॥



మన జాతీయ పునర్నిర్మాణంలో స్త్రీలపాత్ర

శ్రీమతి శ్రీరాజ్యం సిన్హా

ప్రజాస్వామ్యాన్ని, సామ్యవాదాన్ని స్థాపించడం మన జాతీయోద్యమ లక్ష్యం అని అందరూ అంగీకరించిన విషయమే. జీవిత రంగాలన్నింటిలో అన్ని రంగాలలోను ప్రజాస్వామ్యాన్ని కలిగించే సంస్థలు వున్న నూతన సాంఘికవ్యవస్థను స్థాపించడంద్వారా ఆ లక్ష్యాన్ని చేరగలం. అటువంటి సమాజంకావాలంటే లోపాలతోకూడిన ప్రస్తుత సాంఘికవ్యవస్థను ఆర్థిక, రాజకీయ, సాంఘిక విషయాలలో అన్నిరంగాలలోను సమూలంగా నిర్మూలించాలి. ఇంటిపనులలోను, పౌరులుగా, స్త్రీ పురుషుల జీవితాలలో ఆధ్యాత్మిక, భౌతికరంగాలలోనే గాక, వ్యక్తిగత జీవితంలోగూడ స్వాతంత్ర్యం సమకూర్చడం ఈ వ్యవస్థయొక్క ఆశయం. తమ జీవిత విధానాలను, వ్యక్తిత్వాన్ని స్వతంత్రంగా అభివృద్ధి చేసుకోడానికి ఎలాంటి అవరోధాలులేక అందరకూ యీ వ్యవస్థ సమానావకాశాలు కల్పించాలి. తినడానికి తిండి - కట్టడానికి గుడ్డ - వుండడానికి ఆశ్రయం, యింకా సుఖజీవనానికి కావలసిన విద్య, వైద్యసౌకర్యం మొదలగు ప్రాథమిక అవసరాలన్నిటిలో సంపూర్ణమైన కనీసజీవిత పరిమాణాన్ని సర్వమానవులకూ కల్పించడం యీ సాంఘికవ్యవస్థయొక్క పరమలక్ష్యం.

ఇలాంటి వ్యవస్థను స్థాపించడం మహత్తరమైన బాధ్యతలతో కూడుకున్న కార్యం. ఇది ఒక్క ప్రభుత్వంవల్లగాని, లేక కొలది మంది రాజకీయ నాయకులతోగాని జరిగే పనికాదు. పాతవ్యవస్థను సమూలంగా నిర్మూలించి, సాంఘిక, ఆర్థిక, రాజకీయరంగాలన్నింటిలోను పునాదులనుండి నూతనవ్యవస్థను స్థాపించాలంటే దేశంలోని యావన్మంది ప్రజల శక్తిసామర్థ్యాలను సమీకరించాలి.

పౌరులుఅంటే ఒక్క పురుషులుమాత్రమే అని, ఏ కొద్దిమంది స్త్రీలో వున్నప్పటికీ, అప్పుడప్పుడు బొమ్మలులాంటి మేధస్సులేని స్త్రీలుమాత్రం వుంటారని అనుకోవడం ఒక పరిపాటియైయింది.

స్త్రీల సమానత్వం, స్వాతంత్ర్యాన్ని గురించి యీనాడు ఎన్నో మాటలు వినిపిస్తున్నా, సంసారాన్ని చక్కగా నడుపుకుంటూ, గృహజీవితంలో సౌభాగ్యాన్ని కలుగచేసే ఆదర్శగృహిణిగా ఉండడంమాత్రమే స్త్రీల కర్తవ్యం అన్న సంకుచితదృష్టి ఇంకాపోలేదు. దేశజనాభాలో సగం సంఖ్యగలయిన స్త్రీల కర్తవ్యం ఒక్క ఆదర్శగృహిణి కావడమే కాదు. అనేక బాధ్యతలు వహించవలసి వుందని యింకా సమాజం గుర్తించలేదు - నూతన జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో పురుషులతోపాటు స్త్రీలకు కూడ ముఖ్యబాధ్యతలున్నాయి అన్న ఈదృష్టి అలవడనంతవరకు జాతీయపునర్నిర్మాణ కార్యక్రమం చురుకుగాసాగడం అసంభవంఅనడంలో అత్యుక్తిలేదు. రాజకీయరంగంలో అక్కడక్కడ కొద్దిమంది స్త్రీలు ఎన్నుకోబడుతుండడం స్త్రీల చైతన్యానికి చిహ్నంగావచ్చు. కాని ఒకపక్షంగా స్త్రీలందరియొక్క శక్తిసామర్థ్యాలను గుర్తించే అవకాశాలనుమాత్రం అది సూచించదు.

విద్య, ఆరోగ్యం మొదలగు దేశానికి సంబంధించిన కొన్ని కార్యక్రమాలను పురుషులకంటె ఎక్కువ సమర్థతతో స్త్రీలు నిర్వహించగలరు- దీనికి కారణం స్త్రీల స్వభావం, ప్రకృతి-

విద్య, ఆరోగ్యం, కుటీర పరిశ్రమలు, వ్యవసాయాభివృద్ధి మొదలగునవి జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంయొక్క ముఖ్యపనులు.

ప్రపంచంలో అభివృద్ధి గాంచిన దేశాల్లో 100కి 80 మంది చదువుకున్నవారైతే ఇప్పుడు మనదేశంలో చదువుకున్నవారు 100-కి 14.6 మాత్రమేవున్నారు. ఆహారం, దుస్తులు, గృహం, తర్వాత జాత్యభివృద్ధికి ముఖ్యవిషయం విద్య. ఒక్క ప్రాథమిక విద్యకే సార్జెంటు స్కీము ప్రకారం 18 లక్షలమంది ఉపాధ్యాయులు కావాలి. ఇంకాఉన్నతవిద్య, వయోజన విద్య మొదలగునవి కావాలి. ఈశాఖను స్త్రీలు ప్రత్యేక నిపుణతతో నిర్వహించగలరు. భావి సంతతిని తయారుచేసే బాధ్యత మాతృమూర్తి స్త్రీదే! విద్య బాల్యంనుండే ప్రారంభం కావలి గదా! తల్లి విద్యావంతురాలైతేనే తనబిడ్డలను చక్కగా తయారు చేయడానికి అవకాశం వుంటుంది. పైగా గ్రామాలలో పురుషులకంటె స్త్రీలకే ఎక్కువ తీరిక సమయ ముంటుంది. అందుచేత వారికి యీతీరిక సమయాన్ని విద్యాప్రచారంలో వినియోగించేటట్లు చేయవచ్చును.

కళ, చిత్రలేఖనం, సంగీతం మొదలగునవి ఒక జాతిగౌరవాన్ని యినుమడింప జేస్తాయి. ముఖ్యంగా యివి స్త్రీల సహజ సంపత్తి. ఈ సందర్భంలోకూడ స్త్రీలశక్తి సామర్థ్యాలు రాణించేటట్లు చేయగల అవకాశాలు కల్పించి వారి మేధాశక్తి దేశానికి ఉపయోగపడేటట్లు గా చేయవచ్చును.

ఆరోగ్యం

భౌతికావసరాలు తీరినతర్వాత ప్రతిమనిషికి చక్కని ఆరోగ్యం వుండేటట్లుచూడడం జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో మరొక ముఖ్య విషయం.

ప్రస్తుతం మనదేశంలో ఆరోగ్య పరిస్థితి, చాలా శోచనీయమైనది. ఇతరదేశాలలో సగటున వయఃపరిమితి 60 అయితే, మనదేశంలో 26. ఇతరదేశాలలో 776 మందికి ఒకడాక్టరు, 435 మందికి ఒకనర్సువుంటే, మనదేశంలో 9

వేలమందికి ఒకడాక్టరు, 30 వేలమందికి ఒక నర్సూ వున్నారు. మన 7 లక్షల గ్రామాలకు, ఒక్కొక్క గ్రామానికి ఒకడాక్టరు, ఇద్దరు నర్సులు, ఒకమంత్రసానీ వుంటేతప్ప జాతి ఆరోగ్యం అభివృద్ధికాదు. ఈ కార్య నిర్వాహణకు ఎంతోమంది స్త్రీ పురుషులు కావాలి.

జనరల్ ఆస్పత్రులకుతోడు గర్భిణీస్త్రీల ఆస్పత్రులుకూడ ప్రత్యేకంగావుండాలి. ఒక్క సంవత్సరంలో యిప్పుడు మనదేశంలో 2 లక్షల మంది గర్భిణీస్త్రీలు చనిపోతున్నారు. సరైన వైద్యసహాయముంటే యింతమంది చనిపోయేవారుకారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ముఖ్యంగాఎంతోమంది స్త్రీలతో అవసరముందని మనం వేరుగా చెప్పనవసరంలేదు.

కుటీరపరిశ్రమలు

ఆస్ట్రేలియా మొదలగు దేశాలవారి భాగీ పరిశ్రమలను స్థాపించనందువల్ల మనదేశంలో సమస్యలు పరిష్కారం కావాలవు. బహుసంఖ్యాకులుగా, నిరుద్యోగులుగానున్న మన ప్రజలకు పనిచూపించడం మనసమస్య. అందుచేత ప్రతి గ్రామానికి చవుకగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేసి కుటీర పరిశ్రమలను స్థాపింపడం జాతీయ పునర్నిర్మాణ కార్య క్రమంలోని లక్ష్యం కావాలి. ఈపనిలో స్త్రీలు విరివిగా తోడ్పడగలరు. చాలాచోట్ల స్త్రీలు యీపనులు చాకచక్యంతో నిర్వహించడం మనం చూస్తూనే వున్నాం. కాని ఆపని యిప్పుడు ఒక ప్రణాళిక ప్రకారం జరగాలి. స్త్రీలకు తగిన తర్ఫీయతు నిచ్చి చక్కని అవకాశాలు కలుగచేయుట ద్వారా, యీ సందర్భంలో పురోభివృద్ధి జరుగగలదు.

వ్యవసాయం

మనదేశంలో భూమి ముక్కలు ముక్కలుగా వున్నందువల్ల, శాస్త్రీయమైన పరికరాలు ఎరువులు మొదలైనవి లేనందువల్ల, వ్యవసాయం అధోగతిలోవుంది. దారిద్ర్యాన్ని అంతం చేయడానికి, దేశం సర్వసంపదలతో తులతూగేటట్లు చేయడానికి, వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి తద్వారా హెచ్చుపంటలను పండించడం జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమం యొక్క పనులలో ఒకటి. వ్యవసాయకూలీలుగా స్త్రీలు అనేకమంది వ్యవసాయపనులను ప్రత్యేక నిపుణతతో నిర్వహించడం మనం చూస్తూనే వున్నాం. ఈపనిలోకూడ తగిన తర్ఫీయతు, అవకాశాలుయిచ్చి స్త్రీల శక్తిసామర్థ్యాలను యీ శాఖలో వినియోగించుకోవచ్చును.

ప్రభుత్వోద్యోగాలు!

ప్రభుత్వశాఖల నిర్వాహణకుకూడ అనేకమంది వ్యక్తులుకావాలి. మన దేశజనాభాలో యించుమించు సగం జనాభా మాత్రమేవున్న సోవియట్ రష్యాలో షుమారు 1 కోటిమంది వుద్యోగస్థులు కావలసి వచ్చాయి. ఇందులో షుమారు 10 లక్షలమంది ఉపాధ్యాయిలు, 24 లక్షల మంది అకౌంటెంట్లు సిద్ధంగా వున్నారు. అందుచేత 40 కోట్ల జనాభావున్న మనదేశంలో పైసంఖ్యకు రెట్టింపుసంఖ్య ప్రభుత్వ నిర్వాహకులు కావాలి. స్త్రీలు అకౌంటెంట్లు, క్లెర్కులు, స్టెనోగ్రాఫర్లు, ఆఫీసు మేనేజర్లుగా ప్రభుత్వ నిర్వాహణలో పాల్గొనగలరు.

రాజకీయాలు

జాతీయ జీవనానికి సంబంధించిన సమస్యల నన్నింటినీ అర్థంచేసుకొంటూ, దూరదృష్టితో చర్చించి పరిష్కారమార్గాన్ని చూపించడంలో పౌరులందరూ ముందంజవేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలక్ష్యం. ఇందుకు పత్రికలు చక్కనిసాధనము. అందుచేత స్త్రీలు జర్నలిస్టులుగా ఎంతో మంది తయారుకావాలి. శాసనసభ్యులుగా కూడ ప్రజాసేవచేయాలి.

స్త్రీల శక్తిసామర్థ్యాలు, సమానహక్కులు గుర్తింపబడాలి. అంతేగాని ఎక్కడకూడా కొన్ని స్థానాలు లేక పురుషుల ఉదారస్వభావం వల్లగాని వచ్చేసమానత్వం నిజమైన సమానత్వం కాజాలదు.

స్త్రీలు దేశపునర్నిర్మాణంలోని అన్నిరంగాలలో పాల్గొంటేతప్ప దేశౌన్నత్యం పురోగతి సృష్టి కాజాలదు.

ప్రత్యేకమంత్రిణి

ప్రతి రాష్ట్రప్రభుత్వంలోను, కేంద్రప్రభుత్వంలోను ఒక స్త్రీని మంత్రిగానియమించాలి. ఏదో ఒక శాఖను ఆమెకుయిచ్చి స్త్రీలకు ప్రాతినిధ్యం లభించిందనుకోవడం కాదు. మంత్రివర్గంలోని సహచరులందరితో కలిసి సమన్వయంచేసుకోవడం స్త్రీ మంత్రి కార్యం. ప్రతిశాఖలోను స్త్రీలకు తగిన అవకాశాలు లభించేటట్లు చేయాడం ఆవిధంగా జాతీయపునర్నిర్మాణంలోని ప్రణాళిక లన్నింటిలోను స్త్రీలశక్తిసామర్థ్యాలు ఉప



వడకుతూవున్న గాంధీజీ ప్రతిమను ప్రఖ్యాతశిల్పి [illegible] వేసింది, ఇది ఢిల్లీలోని రాజఘాట్‌లో వుంచబడింది. ఆమె దానిముందు కూర్చొనివుంది. గవర్నర్‌జనరల్ రాజాజీ ప్రక్కన నిలబడివున్నారు—

యోగపడేటట్లు చూడడం ఆమె బాధ్యత. ఉదాహరణకు . విద్యాశాఖ మంత్రిగారికి స్త్రీలను విద్యావతులుచేయడానికి ఆమె ఒక ప్రణాళికను తయారుచేసియిస్తుంది. పరిశ్రమల శాఖ మంత్రిగారికి ఏఏ పరిశ్రమలలో స్త్రీలను ఎలా వినియోగించవలసిందో వివరిస్తూ ఒక ప్రణాళికను యిస్తుంది. అలాగే జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని దృష్టిలోవుంచుకుని, ప్రతిశాఖలోను స్త్రీలను ఆ కార్యక్రమానికి వినియోగించడానికి తగిన ప్రణాళికలు తయారుచేసి అమలు జరిపించడం ఆమె బాధ్యతగావుండాలి.

జాతీయ పునర్నిర్మాణానికి కావలసిన ఎన్నో పనులు చేయగల మేధస్సుగల స్త్రీలు ఎప్పుడూ వంటచేయుట, అంట్లుతోముకొనుట మొదలగు గృహకృత్యాలలోనే నిమగ్నులయుంటే అది సంఘానికి నష్టం. ఎన్నో పనులు కో-ఆపరేటివ్ సంస్థలద్వారా చేయించి, స్త్రీలకు తీరిక సమయం కల్పించవచ్చును. అప్పుడు వారి శక్తిసామర్థ్యాలు దేశానికి లభించగలవు.

స్వీడన్, రష్యా మొదలగుదేశాలలో ఆలాంటి విధానాలను ప్రవేశపెట్టారు. కొన్ని కుటుంబాలు కలసి వంటలు సమష్టిగా చేయించుకుంటారు. కొంత అన్యోన్యంగా చేసికొన్న పనులను సమష్టిగా పంచుకుంటారు. పిల్లలను చూడడానికి ప్రత్యేకంగా దాదులను నియమించుకుంటారు.

స్త్రీలకు సమానావకాశాలు కల్పించబడిన సోవియట్ రష్యా స్త్రీల స్థితి [illegible] స్త్రీలందరు గ్రహించదగినది "వంటచేసే ప్రతి స్త్రీ పరిపాలించడం కూడా నేర్చుకోవాలి" అన్నారు లెనిన్ మహాశయుడు. ఇప్పుడు స్త్రీలు ప్రవేశించని రంగంలేదు. 20 లక్షల 50 వేలమంది [illegible] మంది స్త్రీలు [illegible] ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. 8 లక్షలమంది ఉపాధ్యాయినీలు 1 లక్ష 26 వేలమంది డాక్టర్లువున్నారు. ఇంకా శాస్త్రజ్ఞులుగా, జర్నలిస్టులుగా అన్ని రంగాలలో ప్రముఖపాత్ర వహిస్తున్న స్త్రీలు వున్నారు.

పెట్టుబడిదారీ విధానం అమలులోవున్న దేశాలలో మాత్రం స్త్రీలు అంటే భోగవిలాస వస్తువులు అన్న దృష్టి యింకాపోలేదు. సాధారణవర్గస్త్రీలు గత్యంతరంలేక ఆర్థిక పరిస్థితులు ఒత్తిడివల్ల ఫ్యాక్టరీలలో, గనులలో, పొలాలలో పనిచేస్తూ మానవజాతి సౌఖ్యాలను అనుభవించలేకపోతున్నారు.

స్త్రీ వ్యక్తిత్వం సర్వతోముఖంగా వికసించినప్పుడే, ఆమె నిజమైన సహధర్మచారిణి కాగలదు. స్త్రీలు తమ స్వశక్తిద్వారా, సంఘానికి సేవచేసి, ఆర్థికంగా స్వతంత్రురాలైతే ఆమె విలువ, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం యినుమడింపగలవు. అప్పుడే స్వర్గతుల్యమైన కుటుంబ సౌఖ్యం అనుభవించగలరు.

సమాన పౌరులవలె స్త్రీ పురుషులిద్దరూ ఉత్కృష్ట సంస్కృతిని సాధించుటలో సమాన బాధ్యతలు వహించినరోజునే, వర్గరహిత సంఘ నిర్మాణం, ప్రజాస్వామ్యవ్యవస్థను సాధించగలమన్న విషయాన్ని మనం మరచిపోకూడదు.

విశ్వ రూప సందర్శనం

(శ్రీ) కె. సభా

> మా స్వతంత్ర్య సాహితీసమితి కార్యదర్శి శ్రీ చిన్ని కృష్ణ గారికి శ్రీమతి సావిత్రిదేవిగారికి జరిగిన వివాహ సందర్భంలో ఈరచనను వారితరపున "జమీన్ రైతు" పత్రికకు పెళ్ళికానుకగా సమర్పిస్తున్నాము
>
> కె. సభా
>
> స్వతంత్ర సాహితీసమితి

అదొక భీకర భయంకరసీమ. కరుడుగట్టిన చీకటిగడ్డలతో పేరుకుపోయిన ఆకాశం కారునలుపుల్ని కలియచిమ్ముతోంది. ప్రళయదేవత విలయనృత్యంలోని పరమస్థాయిని గమనానికి తెస్తూ చెదరిపోని హిమగిరుల్లాంటి కరగిపోని పట్టుబండల్లాంటి మొరటు గుండెల్ని సహితం పిండివేస్తోంది. శతకోట్ల తారకల కాంతిలో వెలుగులు చిందుతూ మెరుగులుజిలికే ఆకాశవాణి పయ్యెదలో దాక్కున్న కోటుకొండల్లాంటి నల్లటి మదపుటేనుగుల చిత్రాలను వూహించుకుంటున్న నా గుండెల్లో ఏదో మోయరాని మహాచలాలు అమాంతంగా నృత్యం చేస్తున్నట్లు, పాతాళాన్ని స్పృశించే మహోదధులు కెరటాల ఘోషల్తో మూలుగుతున్నట్లు నామనస్సుకు తోచింది.

మీకంతా ఒక సంశయం తోచవచ్చు. ఇతడేదో కవిత్వాన్ని ఒలకపోస్తున్నాడని, భావాలను ప్రవహింపజేస్తున్నాడని, పదగుంభనలతో రచనను సానబెట్టుకుంటున్నాడని. ఇది కవిత్వంకాదు. రచనకాదు. కథకాదు. కావ్యమూ కాదు... ఇదొక జాగృతిమాత్రమే.. ఒక సంఘటనమాత్రమే..

ఆ విపరీత వాతావరణంలో ఆ ప్రమాద సంభరిత చివరిదశలో నేనెక్కడున్నానో ఏం చేస్తున్నానో ఏంచేయాలనుకున్నానో తెలిసింది గాదు. తెలుసుకొనే శక్తి నాలోలేదు.

అసలా సమయంలో నేనొక శిలాప్రతిమనైపోయాను. శుష్క చిత్రమైపోయాను.

పేరుకుపోయిన చీకటితెరలు పగుళ్లు విచ్చేస్తాయా? మరుగుపడ్డ తారాపథం గోచరమౌతుందా?

అదే నా ఆలోచన. ఎందుకిలాంటి ప్రళయం సంభవించింది? అసలిది ప్రళయమేనా? ఏమో! ఎలాగా తెలుసుకోడం?

ప్రకృతి కోపించలేదుగదా? సూర్యుడు దారి తప్పలేదుగదా? ఎక్కడ ప్రపంచమంతా? ఎందుకు కనబడ్డంలేదు? నా కంతాఅయోమయం ఆ వేదన.

నిముషాలు గడచిపోతున్నాయి. నడవలేక నడచిపోతున్నాను. నాగమ్యస్థానం ఎక్కడికో నాకే తెలీదు.

ఎక్కడో నక్కలు అరుస్తున్నై. గూబలు కూస్తున్నై. ప్రకృతి ఏడుస్తున్నదేమో అనుకున్నా.

ఏదో పెద్ద శబ్దం. భూగోళమే బ్రద్దలయిందేమో! లేకుంటే అర్థం ఎందుకుంటుంది? అంతర్ధ్వని ఎలాపుడుతుంది?

పిడుగులు రాలుతున్నాయా? మబ్బులు రాముతోనే మెరుపులు కనిపించకనే అదెలా సాధ్యమవుతుంది?

అంతరిక్షం వైపుచూడ్డానికి శరీరం వణకిపోతుంది. చుట్టూ లక్షలాది యమకింకరుల్లా, రాకాసిమూకల్లో, భేతాళదశాలో ముట్టడిస్తున్నట్టు చీకటి తెరగుంపులనుండి చితాగ్నిలను సృష్టిస్తున్నది. పాదాలను మోపడానికి చోటులేదు. అన్నీ శవాలు. ఎముకలగుట్టలు. నెత్తురు కాల్వలు. ఎక్కడో రక్తకడలిలో ఎముకల పడవలో మనిషి గుండెల్ని నంజుకుంటూ వెడుతున్న సామ్రాజ్యభూతం వికటాట్టహాసం చేసినట్టు తోడేళ్లు అరుస్తున్నై.

ఆ ప్రకృతి. ఆమృగ్గంధం...ఆ వాతావరణం ఎలాభరించడం? అనుహోభయానకశ్మశాన వాటికలో నాదిక్కు చూపేవాళ్లెవరూ లేకపోయారు.

ఒక్కక్షణంలో ఉన్నట్టుండి జిగేలుమంటూ ఒక వెలుగు. ఆ వెలుగుతో చుట్టూ చూచాను. పైకిచూచాను..

అంతరిక్షంలో ఏర్పడ్డ ఆ విద్యుత్కాంతుల వలయంలో జగత్తంతా కనిపించింది.. ఇదేమి మాయా? మహేంద్రజాలమా? గారడీనా? మరేమిటి? ఆకాశంలో ప్రపంచపటాన్ని చూస్తున్నాను. వివిధదేశాల పేర్లను చదువుకుంటున్నాను.

నేనున్నది చలనచిత్రశాల కాదుగదా? ముమ్మాటికీగాదు.. ఆలోచిస్తుండగానే ఆ వెలుగు చల్లారిపోయింది.. మళ్లీ మబ్బుదొంతరలే ... తెరలే..

నాకేమీ అర్థంకావడంలేదు. ఎలాగా అర్థమవుతుంది? నేనూ ఒకమనిషి నేగా..

"ఇది ప్రళయమోయి, ఐదివిలయమోయి
ప్రకృతే నిలువునా బ్రద్దలాయెనోయి".

ఇదెక్కడిసంగీతం? హాలాహలప్రవాహ తరంగాల కదలికలో కొనూపిరితో గుటకలుమ్రింగుతున్న నాపాలిటికది అమృతస్రవంతి కన్నె కోయిలగళములో గానలహరి విశ్వమోహనరాగాల వీణమీద మృదువుగాజారినట్టు మధువులు చిలికినట్టుండే..

"విలయప్రళయముల హేతువులేవో
కనుగొనుమదిగో.. కవ్వావా ఆదెస."

[illegible].. నాలుగుప్రక్కలా చూ[illegible] వెలుగులో..

సన్నటి బక్కపల్చని వ్యక్తి.. ఎక్కడో చూచినట్టు గమనం.. చెదరిపోయిన బట్టతో చీకిపోయిన తలవెంట్రుకలతో...వీపంతా చెరుకుపోయిన లక్షలాది ముడుతలతో వంచినతలతో కూచున్నాడు., కాళ్లు ముడుచుకున్నాడు.. ఆబక్క మనిషి ప్రక్కనే ఎక్కిపోయిన ఎడ్లు పండుకున్నై.. నాగలి నిలిచిపోయింది.

"నీవునాగలిపట్టి నేలదున్నకపోతే
రాజాధిరాజులకు రాలదోకగింజైన"

మన అమరకవి శ్రీశ్రీపల్లి గమనానికివచ్చాడు.. గంజి కాలకుండేమానెగదా? ప్రకృతే శ్మశానవాటికైపోదే...ఇక జగత్తేలేదా?

"నీనాగలే కదలితే నవధాన్యములపంట
నీనాగలెనిలిచిన జగాన ఆకలిమంట.."

అంతేగా.. ఉండేమాత్రం లేదనుకున్నా.. నాగలి కార్యకలాపాలు యథాప్రకారం జరగడంలేదెందుకు? నాగలికదలకపోతే ప్రకృతి ఆగదా? ప్రపంచ ప్రగతి వుండదా?

"అనుగో సఖుడా ఆ కోసాగంతే
వృష్టియిప్రజలు కనవోయీ"

ఎక్కడినుండో టార్చ్‌తో ఫోకస్ చేసినట్టు వెలుగుల రేఖలు ఆ ప్రజాసమూహంమీదికి ప్రసరింపబడుతున్నవి. ఎక్కడివక్కడే వున్నాయి. ఎక్కడివాళ్లక్కడ నిద్రపోతున్నాయి. ఎవరికివారే ఎముకలగూళ్లే అయిపోయారు.

ఆ వెలుగువెంట నడిచిపోతున్నాను.

పూర్తిగాని నెలాఖరుంబడు బోరగిలా పడుకున్నాడొక రైతు. అతడి కళ్లలో జీవాలున్నాయో లేవో చెప్పడానికి సాధ్యంకావడంలేదు.

కుడిచేతినిండా కుంచెలున్నాయి. అప్పుడప్పుడే పూర్తయిన చిత్రంలో బోధివృక్షచ్ఛాయల్లో గౌతముడు నిమీలితనేత్రుడై యున్నాడు. ఆ చిత్రంనిండా జీవకళ తొణికిసలాడుతోంది. కాని చిత్రకారుని ముఖకమలం కమిలిపోయింది. పెదవులు ఎండిపోయాయి. అతడు బ్రతకడం ఎల్లాగా?

ఆ ప్రక్కనే సన్నని యిసుకతిన్నెపై ఒక కవి. ఆ కవి గేయంపాడుకుంటూ ఆకాశంకేసి చూస్తున్నాడు.

తిన్నగా రహదారి చేరుకున్నాను. ఎక్కడిబండి అక్కడే. రైలు కూయడంలేదు. దాని చక్రాలు తిరగడంలేదు. స్టేషన్‌లోని దీపాలు వెలగడంలేదు. ...

మెల్లగా నా అడుగులు పట్టణవీధుల్లో పడుతున్నాయి. ఆ విద్యుద్దీపాలేవీ కనబడ్డంలేదు. చలనచిత్రశాలల్లో ఏసందడీలేదు.

తిన్నగా వైద్యశాలవైపు దారితీశాను. రోగుల మంచాలపై రోగిష్ఠులు. వారికి కలికాని వైద్యుడు కనబడ్డంలేదు. ఆడాక్టర్లు, ఆకాంపౌండర్లు ఆయాకుర్చీలపై పడుకుని మూలుగుతున్నారు. ఆకలి రోగమట. ఆరోగ్యానికి మందెక్కడుంది?

"నీశక్తిగురుతించు నేతన్నా
నిజమైనదాతవు నీవన్నా
శిల్పులనుపోషించు శిల్పివోయి
కవులనాదరించు కవివోయి
వనమూలికలనొసగు వైద్యుడివోయి
జగతిసేవ్యసృష్టించు స్రష్టవోయి॥"

ఈపాటువింటుంటే నాకు క్రొత్తగా కొంత మెలకువ వచ్చింది. రైతుకే అన్నికరువైతే ఎల్లాగా?

ఆలోచించాను. కళ్ళు వడిగాను. కవిని ప్రశ్నించాను. డాక్టర్తో పలకించాను. ఏమంటారు పాపం! డ్రైవర్లు, కండక్టర్లు, ఆఫీసర్, మంత్రి, మొదలు మాంత్రికుడు వరుసగా చూచాను. ఆ వెలుగి వెళ్ళిన దిక్కల్లా వెళ్ళాను. ఏందాకా...

'రైతులేమన్నా ధాన్యాలు పండిస్తున్న' అంటున్నారు. ఇక ప్రపంచం ముందుకు సాగిందా? నాకు విచిత్రంవేసింది. ఇదేదో మాసనకున్నా.

"కనవోయీ యిటు
వినవోయీ వుర
నోరులేని మానవుడుంటె
తిండేలేని శ్రామికుడుంటె
వడిగానడమను దసదసనడమను
నడుపుకోవోయీ జగతిని
నడపుకోవోయీ"

కదా మరి.. ఎంతటి మౌర్ఖ్యం. నోరులేని ప్రాణి వున్నాడా? తిండిలేని మానవుడున్నాడా? ఇంతచిన్న విషయాన్ని ప్రపంచం ఎందుకు గుర్తించడంలేదు? గుర్తించలేదు సరిగదా అధమపక్షం విద్యావంతులైనా ఈ చిన్న సత్యాన్ని గుర్తించరెందుకు? "ఆగునా జీవాలు సాగునా లోకాలు"

ఆగుతాయా మరి ప్రాణాలు.. తిండిలేని ప్రాణి ఏంకావాలి? అసలు శవాలు నించి శ్మశానం నిర్మింపబడితే లోకాలలా సాగు

న్నాయి?...

ఏవేవో ఆలోచనతెరలు హృదయంలో ముసుగులెత్తుకొని వీడిపోతున్నాయి.

"నాగటి నీకిదే జోహారులు
నా భాగ్యదేవతా జోహారులు"

ఎవరో పాడుతున్నారు..

"ఏలుకోయీ రైతురాజా
ఏలుకో యీ పుణ్యభూమిని"

ఎంతో శ్రీమాగా వినపడుతుంది ఎలుగు.. ఎన్నో మధుర కంఠాలు మంతికైకోరలు సాగుతున్న గానలహరిలో ఉవరిపొదం లోకాలను పిల్చుతుంటు కోనూవరతో అరచేతి ప్రాణాలు పట్టుకొని ఆకలికడుపులతో ఎండుగడ్డి పండుటాకులు అని ఆకాశంకేసి చూస్తూన్న కోట్ల కొలది ప్రజానీకానికి జీవంపోసింది..

"నాగేలునడుపంచవోయీ నా రైతు
జగములను పోషించవోయీ"
"నిఅరకఅరిగితే గిరిసెలన్నీ విరుగు
నీనాగలేకదలితే నవధాన్యములుపండు"

మళ్లీ చీకటిదట్టంగా అల్లుకుపోయింది. ప్రళయం అంత్యమౌతుందని, విలయం ముగిసిపోతుందని ఎంతో ఆశపడ్డ నా హృదయంలో పెద్ద తుఫాను మళ్లీ ఆవిర్భవించింది. అది అణుగారే ప్రయోగం మళ్లీ కనిపిస్తుందా? ఏమో ఎవరికి తెలుసు? ఇంతటితోనే ప్రపంచ ప్రగతి ఆగిపోతుందని ఏవేవో పిచ్చిఊహలు అల్లుకున్న క్షణాలుగూడాలేకపోలేదు.

కానీ యింతలోనే అనుకోనిమార్పు. జగత్కల్యాణానికి నాంది. విశ్వశాంతికి వెలుగుల రహదారి.. ప్రపంచపోషణకు తొలిప్రయత్నం.. అపూర్వ శోభలతో నిండుబలంతో వడిగా ఎగిరే చురుకైన చిన్నిగిత్తలతో నాగలి సాగిపోతున్న దృశ్యం.. నాగేటిచాలు కొంబడి ఊగులాడకుండా చెలకోలనాడిస్తూ చకచకా నడచిపోతున్న రైతుబిడ్డ.. ఆ మెలిదిరిగిన కండరాలు ఆ నిక్కుదేరిన బాహువులు.. ఆ ఎనతై నొసటి నుండి సన్నగా చెదిరిపడుతున్న స్వేదబిందువులు ఆ బంగారుకాంతుల వలయంలో కనబడుతు.

అంతటితోనే విశ్వమంతటా ఒకేవెలుగు. ఎప్పటి ఆనందం - ఎప్పటి ప్రపంచం. ఇదేమిటీ విచిత్రం. నేనెక్కడున్నాను? మళ్ళీ ఒకసారి ఆలోచించాను - తీవ్రంగానే ఆలోచించాను. చివాలున పైకిలేచాను. ఎవరో పిలిచినట్టుకల్లైం. కళ్ళుతెరచాను. కాని కనబడిందిమాత్రం పూరిగుడిసె. ఇంటిముంగిట్లోనే మోటతోలే బక్కపెద్దె. ఆ బక్కమనిషి మల్లయ్య కూనిరాగాలు "రారాన్న పాటలే...".

నిశ్శబ్దంగా కూచుని ఆలోచించాను. భగవద్గీతను యింతవరకు పదిమార్లయినా పఠించివుంటాను. కాని అందులో విశ్వరూపసందర్శనం యింకా అర్థంకాలేదు. విచిత్రమేమంటే ఒక్కపావుగంటలో కనబడ్డ ఈ వింతస్వప్నంలో నాకుకనబడ్డ విశ్వాన్ని ఏమనాలి?

విశ్వరూపసందర్శనం కావాలంటే భగవద్గీత చదవాలా? అసలు భగవద్గీత చెప్పిందెవరు? ఒక రైతంటాను? ఆ రైతులోనే విశ్వముందని నేనంటే మీరు నమ్ముతారా? శ్రీకృష్ణుడు రైతంటే మీరు ఊరుకుంటారా?

మీరేమన్నా నాకేమీలేదుకానీ విశ్వమంటే ఏమిటో ఆలోచించమని మాత్రమే నాసలహా. అది ఎవరిమీద పూర్తిగా కాకున్నా ఎక్కువగా ఆధారపడింది?

—

ఆంధ్రరాష్ట్రము
రాయలసీమ



రాయలసీమ వాసులు పరాక్రమశీలురు తెల్గునాటనే
పాయలు దీయు పద్ధతికి పాల్పడి రన్న యశో విహీనమౌ
హాయని పచ్చ దెచ్చుకొను మాన్యత గాదిక నైక్యబుద్ధి మై
మీయభిమాన మాంధ్రుల సమిష్టి సమున్నతి కొప్పు జేయుడీ.

గణనీయుండగు పానగల్ విభుని ప్రజ్ఞల్ మెచ్చరే కట్టమం
చిని వేనోళ్ల నుతింపరే సుగుణసంశీలున్ మునిస్వామి నా
యుని, సర్వేపలిన్ స్మరింపుడు విధేయుల్ గారె? సర్కార్ల వా
రన మీరేటికి కాలుదువ్వెదరు? రాష్ట్రప్రాప్తి వైముఖ్యతన్.

అరి భయంకరులై వెల్గినట్టి దొరలు
మేటిమొనగాండ్రు రాయలనాటివారు
ఉత్తరాంధ్రుల రక్షణ కొసఁగరము
చేయిఁ జాచుట సిగ్గుచేటుగాదె?

చెన్ననగరమ్ముపై హక్కు సున్న జట్టి
పిడుగువాదను పాగాలు వేయుచుండ
భయము మనకేల? "శ్రీభాగుప్యాక్టు" గలదు
దీనినెరవేర్పుడని విల్వదీయరాదె?

జనసామాన్య క్షేమమె,
మనమున నూహించి రాష్ట్రమర్యాదకు మీ
రనయమ్ము పాటుపడ మిముఁ
గనుమూసియు గంతగట్టగా వశమగునే?

సర్వవిషయాల మన కతిశయత గలదు
భయ పడఁగ నేల? యనుమాన పడఁగ నేల?
ఉత్తరాంధ్రులు మనకెదు రొడ్డగలరె?
రాష్ట్రవిషయాన వారితో రాజితగును.

అరవలును, కన్నడులు, ఒరియాలు గలసి
రాష్ట్రపరిహద్దులకును పోరాడుచుండ
నకట మీరింటిలో కలహాలు రేపి
రోషములు పెంచ మొదటికే మోసమగును.

శ్రీ: బూదూరు రామానుజులు రెడ్డి

నదులకన్నిటికీ అనకట్టలు కట్టి: ప్రాజెక్టులు; అవి లాభపడని ప్రాంతాలలో చెరువులు, గొట్టపు బావులు నిర్మిస్తే మనదేశంలో పాలు ప్రవహించి బంగారు పంటలు పండగలవు.

★ భారత ఆహారసమస్య: రైతుల అవసరాలు ★

శ్రీ వేగిరెడ్డి బాలిరెడ్డిగారు

దేశాన్ని యెదుర్కొంటున్న వివిధ సమస్యలలో ఆహారసమస్య అతివిషమంగా పరిణమించినది. పేరుకు వ్యవసాయికదేశమైనా ఆహారధాన్యాలకొరకు యితరదేశాలపై యింతగా మరెన్నడూ ఆధారపడియుండలేదు.

దేశంలో, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, అధికాహారోత్పత్తికి గత రెండుసంవత్సరాలనుండీ ఉద్యమాలను ప్రారంభించారు. ఎంతో ధనవ్యయంతో వాటిని సాగిస్తూనేవున్నారు. ఎంత కృషిచేసినా, దిగుమతి చేసికొంటూవున్న ధాన్యాలమొత్తం, ప్రతిసంవత్సరమూ హెచ్చుతూనేవుంది కాని తగ్గుటలేదు. కారణం అంత సులువుగా అర్థంకాదు.

ప్రస్తుతమున్న ఆహారకొరత తీర్చడమేగాక, దినదినానికీ విపరీతంగా పెరిగిపోతూన్న జనాభాకు తిండిపెట్టడం ప్రభుత్వానికి కష్టతరంగానేవుంది.

1945-46 సం॥ లలో మనదేశ జనాభా 38 కోట్ల 90 లక్షలని అంచనా వేయబడ్డది. ప్రస్తుత జనసంఖ్య 35 కోట్లవరకూ పెరిగి వుంటుందని, అంచనాలవలన తెలుస్తూవుంది. వయస్సువచ్చిన ప్రతిమానవునికి దినానికి 16 ఔన్సుల ఆహారం అవసరం. ఈలెఖల ప్రకారమైతే, మనకు 58 లక్షల టన్నుల ఆహారధాన్యాల కొరత యేర్పడుతుంది.

కావలసినంత ఉత్పత్తిచేసికొనలేని పరిస్థితులేర్పడుటచే, అవసరాలను తగ్గించుకోవలసివచ్చినది. ప్రస్తుతపరిస్థితులలోనున్న రేషనింగు సిద్ధాంత ప్రకారం అంచనాలువేస్తే, 1949 సం॥ములో 40 లక్షల టన్నులధాన్యం దిగుమతి చేసికొంటే చాలునని కేంద్రప్రభుత్వంఅంచనా వేసింది.

[illegible] ప్రతిసంవత్సరమూ, కేం[illegible] 100 కోట్ల [illegible] ఖర్చుపెట్టుతూవుంది ఈ సంవత్సరం, దిగుమతుల ఖరీదు దాదాపు 200 కోట్ల రూపాయలవరకూ పోవచ్చు. ఈవిధంగా ప్రతిసంవత్సరమూ కేవలం ఆహారధాన్యాలపైననే కోట్లకొలది ధనాన్ని వ్యయంచేయవలసి వచ్చినపుడు, దేశపు ఆర్థికపునాదులకే చేటురానున్నదనుట అతిశయోక్తి కానేరదు. మనకిప్పటివరకూవున్న స్టర్లింగు, డాలరునిల్వలు దినదినానికీ తగ్గిపోవుచుండుట వలన, దేశాభ్యున్నతికి అత్యవసరమైన పరిశ్రమలకు కలయు భారీయంత్రాలను కొనుటకు వీలుగాకుండా పోతుంది. కాబట్టి ఆహారదిగుమతులను రెంతత్వరగా, యెంతగా తగ్గించుటకు వీలగునో, సర్వప్రయత్నాలు చేసితీరాలి. ప్రతి సం॥మూ 40-50 లక్షలవరకూ పెరుగుతూవున్న మన జనాభాకు తిండిపెట్టుతూ, దేశంలో యేర్పడిన ఆహారకొరతను తగ్గించగల్గుటలోనే నేటి ప్రభుత్వనిపుణత, నేర్పరితనము యిమిడివుంది.

నీటివనరులు

ఆహారసమస్యా సందర్భంగా కేంద్రప్రభుత్వం ప్రకటించేలెక్కలు యెంత భయంకరంగా వున్నా యీ క్లిష్టదశను దాటుటకు సదుపాయాలు లేకపోలేదు. మనదేశానికున్నంతటి సైసర్గిక సంపద, అభివృద్ధిఅవకాశాలు మరేదేశానికి లేవని చెప్పవచ్చు.

మనకు కావలసినన్ని నదులు కలవు. ఆనకట్టలు, చెరువులు సులువుగా నిర్మించుట కవకాశములున్నవి. నదులలోపారునీటిలో 100 టికి 6 పాళ్లు మాత్రమే యిప్పు డుపయోగపెట్టబడుచున్నది. మిగతా 94 భాగాలు వృథాగా సముద్రంలో కలియుటం జరుగుతూవుంది. నీటిని నిలువచేయుటద్వారా, పంటలు సక్రమంగా పండుటయేకాకుండా వ్యవసాయపుపనులకూ, కుటీర పరిశ్రమలకూ అవసరమైన విద్యుచ్ఛక్తి తయారవుతుంది. వ్యవసాయ వుత్పత్తిని సులవుగా, చౌకగా రవాణా చేయుటకు వీలవుతుంది. వర్షాకాలములో వరదలవలన, మానవులకు, పంటలకు కలుగు విపరీత నష్టములనుంచి రక్షణకల్గుటయేగాక భూమి కోతపడకుండా కాపాడుటకు వీలుండును.

నీటిని నిలువ చేయుటలోనే దేశ సంపద యిమిడివుంది. నీటిద్వారా, విద్యుచ్ఛక్తిద్వారా సాధించలేనిపని, పొందలేని అభివృద్ధి మరిలేదు. విద్యుచ్ఛక్తిద్వారా, వ్యవసాయాన్ని సులభంగా, స్వల్పవ్యయంతో సాగించ వీలవుతుంది. వ్యవసాయకుల పీడిస్తూన్న యెరువుల కొరతనుండి తప్పించుకొనవచ్చు. రసాయనిక యెరువులను పెద్దయెత్తున ఉత్పత్తిచేయు ఫ్యాక్టరీల నెన్నింటినో స్థాపించవచ్చు. అందరికీ అవసరమైనంతగా ఆహార ముత్పత్తియగుటయేగాక, శాశ్వత ఆర్థికాభివృద్ధికర కార్యాలనెన్నింటినో సాధించవచ్చు. తద్వారా దేశం స్వయంపోషకమగుటయేగాక, విదేశ వాణిజ్య, వ్యాపారముల న[illegible] వృద్ధిపరచుటకు వీలవుతుంది.

కాబట్టి, నీటిని నిలువచేయుటలోనే మన దేశ పురోభివృద్ధి ఆధారపడియుండినదని నిర్వివాదాంశము. అదృష్టవశాత్తు మనదేశానికి పెద్ద యెత్తులనుండీ, కొండలపైనుండీ ప్రవహించు నదులు వందలాదిగాగలవు. ఆ వున్నవదులు, యేదొక ప్రాంతంలోనోగాక, దేశమంతటా, వివిధ ప్రాంతాలలో విస్తరింపబడియుండుట మరీ అదృష్టము.

భారతదేశంలో ప్రస్తుతమున్న అనకట్టలు, చెరువులు, బావులు మ॥ వాటిద్వారానీటి

పారుదలక్రిందనున్న భూములలో పండుపంటల ఖరీదు షుమారు 300 కోట్ల రూపాయలకు తక్కువగాకుండా యుండునని అంచనా వేయబడినది. నదులకన్నింటికీ అడ్డకట్టలుకట్టి, పెద్ద నదులు, ప్రాజెక్టులు నిర్మించాలని, లాభపడని ప్రాంతాలల్లో చెరువులు, కాల్వలు త్రవ్వితే, నిర్మిస్తే మనదేశంలో చాలు ప్రదేశం అంతా బంగారుపంటలు పండగలవు. ఆ సాధనమెంతో దూరానలేదు. అటువంటి కాలంలోనే ప్రపంచానికి అన్నదాతలం కాగల సువర్ణ సుదినాలు, శుభసమయం రానున్నది.

ప్రాజెక్టులు, చెరువుల నిర్మాణముద్వారా దేశసంపద హెచ్చుగావడమే గాకుండా, ప్రభుత్వాదాయము కూడ కొన్ని రెట్లు పెరుగగలదు. ఫ్యాక్టరీలభివృద్ధి చెందుటద్వారా ప్రభుత్వానికి అమ్మకపుపన్ను, దిగుమతి, ఎగుమతి సుంకాల ద్వారా వచ్చేఆదాయం పెరుగుతుంది. రవాణా లోనూ, పరిశ్రమలలోనూ యెంతోమందికి చేతినిండా పనిలభిస్తుంది. తద్వారా నిరుద్యోగము నశించి, ప్రజానీకపు జీవితప్రమాణము హెచ్చే అవకాశము లభిస్తుంది. కరువుకాటకి నివారణ ప్రాంతాలక్రిందనూ, చౌకధాన్యపు దుకాణాలక్రిందనూ, ప్రభుత్వాలుచేయు వ్యయము తగ్గిపోగలదు. అన్నిటికీమించి భూముల్లోనే 10, 20 రెట్లు, కొన్ని ప్రాంతాలలో నూరు రెట్లు పెరుగగలదు.

గ్రామసీమలను ఆవరించియున్న అవిద్య, అనారోగ్యము, అనాగరికత, అజ్ఞానమూ అంతరించి, విజ్ఞానంతో, వివేకంతో విజ్ఞానంతో, నిండుఆరోగ్యంతో అలరారగలవు. హీరాకుడ్, దామోదర్, భాక్రా, తుంగభద్రా, క్రిష్ణా, రామపాదసాగర్, పెన్నా మొదలగు గొప్పప్రాజెక్టుల నిర్మాణముపూర్తి అయినదేగాని, దేశం స్వయంపోషకమై సర్వతోముఖాభివృద్ధి చెందలేదు. ఈ ప్రాజెక్టుల ద్వారా, కొన్ని సంవత్సరములవరకూ, సాలీనా 100 కోట్ల రూపాయలు వ్యయపడవలసివస్తుంది. అయినప్పటికీ ఫలితములపై మనము ధారపోయు సొమ్మెంత? ఫలితముగా చెట్లు పైగా యిన్నో రెట్లు పెరుగగల ధాన్యోత్పత్తి, తదితర పారిశ్రామికాభివృద్ధి జరుగునుగదా!

అధికోత్పత్తికి భూమికి ఇప్పుడు కొన్ని ముఖ్యవిషయాలు గమనించాలి. ఇప్పుడు అధిక మగుచున్న కొన్ని ఉత్పత్తిదారుల విధా

నము, ప్రమాణము అభివృద్ధిచెందునటుల చూచుట ప్రభుత్వాల ప్రథమకర్తవ్యము. జనాభాకు తగినంతగా ఉత్పత్తిచేయుటయే కాక, ఆ ఉత్పత్తిచేయునది, పుష్టికరమైన, మానవ ఆరోగ్యసంపదను పెంపొందించేదిగా యుండాలి. ఆహారములతోపాటు, పైరులకు ధనాన్ని తెచ్చి పెట్టు వ్యాపారపంటలను కూడా అభివృద్ధిపర చాలి. లేకున్న రైతుల ఆర్థికస్థితితోపాటు దేశపు పరిశ్రమలుకూడా కుంటుపడును. ఆర్థిక సౌష్టవములేని రైతులు దేశప్రజానీకము రక్షణకు తోడ్పడలేరు.

శ్రీ వేగిరెడ్డి బాలిరెడ్డి

మార్కెటింగ్ సౌకర్యాలు.

ప్రస్తుతం పండించు పంటలకు తగిన వ్యాపార, రవాణా సౌకర్యములు లేక రైతులు బాధపడుచున్నారు. కొనుగోలుదార్లు చెల్లించు ధరలో 100 కి 40 వంతులు మధ్యవర్తులు, వ్యాపారులు కమీషన్ యేజంట్లు దోపిడీ చేయుచున్నారు. కష్టఫలితములో దాదాపు సగానికి సగము రైతుకు దక్కని యీనికృష్ట పద్ధతి నిర్మూలనము కానంతవరకూ అధికోత్పత్తి నిరుత్సాహంగానే యుండగలదు. దినదినానికీ ఉత్పత్తి అధికమౌతున్న ప్పుడు మధ్యవర్తుల దోపిడీ జోక్యములేకుండా, కొనుగోలుదారు చెల్లించుమొత్తం ప్రభుత్వముం కాలు, రవాణాఖర్చులు పోను అంతా రైతుకే చెల్లింపగల సహకార వ్యాపార సంస్థలను నెలకొల్పుటకు తగిన ప్రయత్నాలు యిప్పటి నుంచే జరగాలి.

ఎంతో ధనవ్యయంతో, కష్టపడి, భూమిని చదునుచేసి సాగు క్రిందికి తెచ్చిన రైతు వర్షలోపంవల్లనూ, వరదలు, పంటతెగుళ్లు మొ॥ వాటివలన పైరు చెడపోయినపుడు నష్టపడకుండా రైతును కాపాడుటకు పంటలభీమా అవసరం. అదేరీతిగా పశువులకుకూడా పంటల పశువుల భీమా బాధ్యతను ప్రభుత్వం శాసన రీత్యా అమలులోనికి తీసుకరావాలి.

ఇతరదేశాలతో పోల్చినచో, ఎకరం ఒకటికి మనదేశంలోవచ్చు ఫలితము చాలా హీనంగా వున్నది. హెచ్చుఫలితము రావాలంటే సమృద్ధిగా యెరువులు మంచివిత్తనములు శాస్త్రీయ కొరముట్లు అవసరం. ఎరువులు బొత్తిగా వేయనందువలననే భూములు దినదినానికీ సారహీనమై పోవుచున్నవి. మంచివిత్తనములు రైతులకు సరఫరా చేయు యేర్పాట్లు బొత్తిగాలేవు. డెన్మార్కు, స్వీడెన్, న్యూజీలెండు, ఆస్ట్రేలియా దేశాలలో భూములలో చల్లుటకు ముందుగా విత్తనములను పరిశోధనాలయములలోనికి తీసి కెళ్ళి, సమ్మతిపత్రాన్ని బడయాలి. అలా చేయని రైతు శిక్షింపబడుతాడు. మంచివిత్తనములుత్పత్తిచేయు రైతులను ప్రభుత్వం గౌరవించి, బహుమతులిచ్చి, సబ్సిడీలు చెల్లించాలి. విత్తనముల నుత్పత్తిచేయుట వ్యవసాయశాఖ కప్పగించుట యదార్థ జ్ఞానశూన్యం.

పురాతనకొరముట్లతోనే వ్యవసాయముసాగింపబడుచున్నది. లోతుగా భూమిని పెళ్లగింపగల నాగళ్లు, గుంటుకలు వీటిని లాగుటకుట్రాక్టర్లు ప్రతి తాలూకాలో 2 కేంద్రాలలో సైనావుంచి, రైతులకు బాడుగకు యిచ్చు యేర్పాట్లు చేయాలి. భూస్వామి, రైతుమధ్య పంట పంపకములో న్యాయమైనవిధాన శాసనరూపకంగా అమలులోనికి తీసుకరాబడాలి. సంవత్సరమంతా కష్టించి పండిన ధాన్యమంతా భూస్వామి కప్పగించి, రైతు వట్టిచేతులతో యింటికిమరలుట చాలా ప్రాంతాలలో జరుగుతూవుంది. ఇదిపోయి, రైతుకు లాభసాటియైన వ్యవస్థ యేర్పడాలి.

రైతులకు యిలాంటివసతులు, ప్రోత్సాహమూ లభ్యమైనపుడే, ఉత్పత్తి అధికంకాగలదు. అప్పుడే, వ్యవసాయకూలీలకుకూడా నిండైన న్యాయమైన వేతనాలు లభించి గ్రామీణులంతా అధికోత్పత్తి ప్రణాళికలను విజయవంతంగా ఆచరణలోనికి తీసుకరాగలరు.

అండమాన్ దీవులు నాడు - నేడు



బ్రిటిష్ ప్రభుత్వపుకాలంలో అండమానుదీవులంటే నరకలోకంతో సమానమని ప్రజలు అభిప్రాయపడుతుండేవాళ్లు. అప్పట్లో ఈదీవులు కేవలం, ఖూనీలు, హత్యలు దోపిళ్లు మొదలైన ఘోరకృత్యాలు చేసినవ్యక్తులను నిర్బంధించేనిమిత్తం మాత్రం వుపయోగిస్తుండేవారు. 19 వ శతాబ్దంలో బ్రిటిష్‌వారు ద్వీపాంతరవాస శిక్షను అనుభవించే ఖైదీలకోసం ఈదీవులలో పోర్టుబ్లేరు అనుపేరుతో ఒక క్రిమినల్ సెటిల్‌మెంటును స్థాపించారు. రెండవప్రపంచయుద్ధం తర్వాత 1945లో ఈసెటిల్‌మెంటును రద్దుచేశారు. ఇప్పుడు ఇండియాప్రభుత్వంవారు ఈదీవులలో దేశ విభజనవల్ల పరుగెత్తివచ్చిన తూర్పుబెంగాల్, పశ్చిమపంజాబ్, శరణార్థులను ప్రవేశపెట్టుటకై తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల పశ్చిమబెంగాల్ మంత్రి శ్రీ నికుంజబిహారీమైతే, మరికొందరు సభ్యులుకలసి ఈ దీవులను సందర్శించి శరణార్థులకు కలసఏర్పరచుటకు అండమాన్‌దీవులు నివాసయోగ్యములుగానున్నవని ఇండియాప్రభుత్వంవారికి సమర్పించిన నివేదికలో ఈక్రిందివిషయములు తేటతెల్లమగుచున్నవి.

పోర్టుబ్లేర్

పెద్దవి, చిన్నవి కలసిమొత్తం 200 దీవులు బంగాళాఖాత మధ్యభాగంలో అండమాన్‌దీవులని పిలువబడుచున్నవి. వీటిలో పెద్దవి ఐదు దీవులున్నవి. 1 ఉత్తరఅండమాన్ 2 మధ్యఅండమాన్ 3 దక్షిణఅండమాన్ 4 బారటంగ్ 5 రట్‌లేండ్ పోర్టుబ్లేర్ అన్నేప్రదేశం దక్షిణ అండమాన్ దీవిలోనున్నది. పోర్టుబ్లేర్ కలకత్తాకు 780 మైళ్లు, మద్రాసుకు 740 మైళ్లు, రంగూనుకు 860 మైళ్ల దూరములోవున్నది.

విస్తీర్ణం


ఈమొత్తం దీవులవిస్తీర్ణం 3508 చదరపుమైళ్లు. అండమాను, నికోబారుదీవులకు రెండింటికీ కలసి ఒక చీఫ్‌కమీషనరు పోర్టుబ్లేర్‌లో వుంటాడు. దక్షిణ అండమాన్‌దీవి విస్తీర్ణం దాదాపు 500 చదరపుమైళ్లు. ఈవుత్తరివిస్తీర్ణం చాలా సారవంతమైనప్రదేశం. ఈదీవి వ్యవసాయానికి చాలా అనుకూలమైంది.

శీతోష్ణస్థితి

అండమాన్‌దీవులు మొత్తంమీద సమశీతోష్ణస్థితి కలిగివున్నవి. ప్రతిసం॥రం మేనెల సెప్టెంబరు మధ్య, నవంబర్ జనవరినెలల మధ్యవర్షం కురుస్తుంది.

జనసంఖ్య

ఇప్పటి జనాభాలెఖల ప్రకారం అండమాన్‌దీవుల జనసంఖ్య 14500. వీరిలో 11885 మంది భారతీయులున్నారు.



నీటివసతి

సెటిల్‌మెంటు ప్రాంతంలోమాత్రం కొండలు, గుట్టలు, ఎక్కువగా కనుపిస్తవి. కాని దీవులలో ఎచ్చట బావులుత్రవ్వినాసరే మంచి నీళ్లే పడుతవి.

భాష

సెటల్‌మెంటు ప్రాంతంలో ఎక్కువగా వురుదునే మాట్లాడుతారు. అయితే స్వచ్ఛమైన వురుదును, దీవులలో ఏప్రాంతంలోకూడ మాట్లాడరు.

ఆరోగ్యం

అండమాన్‌దీవులలో వుండేవారికి ఆరోగ్యం బాగా నేవుంటుంది. హిందూదేశంలోని ప్రజలు చెప్పుకొనేంత దోమకాటులేదు. భయంకరమైన వ్యాధులు లేనేలేవు. ప్లేగు, స్ఫోటకం, కలరా, మలేరియా, మొదలైన వ్యాధులు వారికి తెలియనే తెలియవు.

స్టీమరు సర్వీసు

ఇండియాకు, అండమాన్ దీవులమధ్య ఇప్పట్లో సముద్రంమీదనే ప్రయాణం సాగుతుంది. కలకత్తాకు పోర్టుబ్లేరుకు, మద్రాసుకు పోర్టుబ్లేరుకు స్టీమరుసర్వీసు వున్నది. తపాలా స్టీమరుద్వారానే నడుస్తున్నది.

రోడ్డు మార్గాలు

అండమాన్‌దీవులలో మోటార్ సౌకర్యాలు రోడ్డుమార్గాలు బాగానేవున్నవి. పోర్టుబ్లేరుకు చుట్టుప్రక్కల పల్లెటూళ్లకు మంచి బస్‌ట్రాఫిక్‌కూడా వున్నది. కొన్ని బస్సులుకూడా నడుస్తున్నవి.

పోస్టల్ సౌకర్యాలు

పోర్టుబ్లేరులో ఒక పోస్టాఫీసు, ఒక టెలిగ్రాఫ్‌ఆఫీసు కలవు. అయితే టెలిగ్రాములు తక్కువరేట్లతోనే వైర్‌లెస్‌ద్వారా ఇండియాకు పంపుతారు.

విద్య

ఇచ్చట కలకత్తా యూనివర్సిటీలో చేరిన ఒక గవర్నమెంటు హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు వున్నది. ఈ స్కూలులో 750 మంది విద్యార్థులుకూడ వున్నారు. పోర్టుబ్లేరులో ఒక గొప్ప గవర్నమెంటు ఆసుపత్రికూడ కలదు.

టెలిఫోను సౌకర్యాలు

దీవులలో పోర్టుబ్లేరుకు, తక్కిన ప్రదేశాలకు మధ్య టెలిఫోను సౌకర్యాలుకూడావున్నవి. ఇచ్చట ఎలెక్ట్రిసిటీకూడ వున్నది. ఒక ఐస్ ఫ్యాక్టరీకూడకలదు.


ఆహార పదార్థాలు

ఎక్కువగా తిండిపదార్థాలు ఇండియాదేశం నుండి దిగుమతి చేసుకుంటారు. రేషనింగుపద్ధతి ఇచ్చటకూడా అమలులో వున్నది. ధరలకు కూడా కంట్రోల్లు వున్నవి. ఇండియాలో దొరికే ఆహారపదార్థాలన్నీ కంట్రోలుధరకు పోర్టుబ్లేరులో దొరుకుతవి.

పంటలు

వరి, మొక్కజొన్న కొద్దిగా పండుతుంది. కూరగాయలు, పండ్లు విరివిగా పండుతవి. కొబ్బరిచెట్లు, చెరకు, ఆరంజి, అరటిపంటలు కూడావున్నవి. టీ, రబ్బరు, కాఫీ పంటలు కూడా స్వల్పంగా వున్నవి.

తరువాత 88 వ పేజీలో


శాస్త్రీయమైన
భృంగామలక తైలం
క్షీరబల
పక్షవాతము – రక్తవాతము – కీళ్లనొప్పులు– మున్నగు వాత వ్యాధులకు
మహాత్రిఫలాది తైలం
రక్తపోటు – నిద్రాభంగం – శిరోభ్రమ
మనోదౌర్బల్యములకు
కల్పాశ్రమము - నెల్లూరు

నాటి కళలు - నేటి నాట్యము

దరూ చిత్రమునకు వన్నెతెచ్చి వారివారి అనుభవములు వ్యక్తీకరించబడుటకు తగిన అవకాశంకలుగ చేయుటలేదు. ఈనాడు చలనచిత్ర పరిశ్రమను గురించి ఎక్కువగా మనముమాత్రం ప్రచురణలు

కూచిపూడి కళాకేంద్ర స్థాపకుడు: శ్రీ వెంపటి సత్యం

ప్రకృతి కళాప్రపంచములో పరమాత్మ స్వరూపమై పరబ్రహ్మప్రబోధకమైన నాట్యశాస్త్రము తిరిగి పునరుద్ధరణ జరుగుచున్నది. బ్రహ్మచే పంచమవేదసారముగా నెంచబడు ఈశాస్త్రము

"కేళిరసి శివయోర్లాసో
నృత్యమస్మిన్నితి కైలాసః"

కైలాసశిఖరాగ్రములందు పార్వతీసమేతుడై పరమేశ్వరుడు నాట్యమొనరించినట్లు తెలియనగును

ఈశాస్త్రమునకే నందికేశ్వరుడు "భరతార్ణవము" అను పేరుతో విశేషగ్రంథరాజంబు చెప్పియున్నాడు.

"నతత్ శ్రుతం నతత్ శిల్పం
నసావిద్యా నసాకళా
నసాయోగో నతత్ కర్మ
యన్నాట్యేఽస్మిన్నదృశ్యతే"

లలిత కళలన్నిటి కలయికే నాట్యకళగా నెంచదగును. భారతదేశములో అనాది కాలంనుంచి నాట్యశాస్త్రము ఆచరింపబడుచున్నది. అట్టిశాస్త్రమును భరతఋషి నిర్దేశించి నాట్యము చతుర్వింశతి విధములుగా చెప్పియున్నాడు. ఈ నిర్దేశించిన నాట్యములే భారతీయులు ఆచరించు భారతీయనాట్యములు. భారతదేశములోని నాట్యము ఆర్యనాగరికతలతో ముడిపెట్టి నిత్యజీవితములో పచ్చతోరణమై వర్ధిల్లినది. భారతదేశమున విదేశపరిపాలన యేర్పడినతరువాత కళలన్నిటితోపాటు నాట్యకళకూడా కళలు క్షీణచంద్రుడుగా జారిపోయి వాటి పరిణామఛాయలుమాత్రం మనకు ఆధారములుగా నిలిచిపోయినవి.

పాశ్చాత్యపరిపాలన ఏర్పడినతరువాత, వారి మాయానాటకములకు మనములోనై వారి నాగరికతలను అలవరించుకొని, మన ప్రాచీనసాంప్రదాయములు మరచిపోయినాము. మనకళలన్నియూ [illegible] — [illegible]లుగా తయారయినవి. శ్వేతజాతుల నాగరికతలతోపాటు వారి పరిశ్రమలుకూడా మనము అభ్యసించినాము. అట్టి పరిశ్రమలలో చలనచిత్ర పరిశ్రమ ఒకటి.

ఈ పరిశ్రమ మనదేశమునకు వచ్చి 20 సం॥లు. ఈమధ్య మనలో ఎంతమార్పు కలుగజేసినదో, యెంత అభివృద్ధినొందినదో మనము చూచుచున్నారము. మన ప్రాచీనకాలమునుండి వచ్చుచున్న మన లలితకళలు, మన సాంప్రదాయములు రెండువందల సంవత్సరముల ఈమధ్య కాలంతోపాటు పరిణామం చెందలేకపోగా మనలోని సంస్కృతిని విజ్ఞానమును కోల్పోయినాము—

ఈనాడు మనదేశములో మన ప్రాచీనకళామధురిమ పుటకి తరుగబోసుకొని క్రొత్తకళలు వెల్లివిరియునప్పుడుకూడా మనఆంధ్రదేశములో అణుమాత్రమైనా కదలికలేదుగదా? కలయికకూడా కించుకాగడాలతో వెదకినను కానరాదు. అదియునుగాక మనము బాగుపడలేము, బాగుపడినవారిని చూచి మనం ఓర్వలేము—

పోనీ మనకు ప్రచారక సంఘములున్నవా? ప్రబోధక సంస్థలు వుంటేగా ప్రచారమునకు. ప్రచురణకు పత్రికలుమాత్రం కరపరంపరలుగా ప్రజ్వరిల్లినవి. ఇందు చాలాభాగము చలనచిత్ర పరిశ్రమను గురించియే కృషి చేయుచున్నవి. అందుకూడా మనకు కావలసిన ప్రబోధక చిత్రములుగాని, రాజకీయ చిత్రములుగాని తయారుగాని కారణములు - తీసిన చిత్రములే కొద్దికొద్ది మార్పులతో తీయుచున్న దర్శకుల వుద్దేశ్యములు, పాత్రధారుల కష్టసుఖములు, ప్రచురణ లేకపోగా వ్యక్తిగత విమర్శలుమాత్రం ప్రతి సంచిక ప్రశ్నోత్తరములలో చూచుచున్నారము. ప్రస్తుతము చిత్రపరిశ్రమ అభివృద్ధి తగ్గినది. ఏ రీతిగా యీపరిశ్రమ అభివృద్ధి నొందగలదో ప్రచురణయేలేదు. దర్శకుని సహాయభూతులైన టెక్నిషియన్లు వున్నారు. వీరలు పడుకష్టసుఖములు, వీరల అనుభవము [illegible]. వీరు [illegible] ఏమనగా, అనుభవముగల తారలతోపాటు నూతన తారలనుగూడా అందలములనెక్కించి ఎన్నడూ ఎరుగని కీర్తిగోపురములంద చేయుచున్నారు. ప్రతిదశ పత్రికలు వెలువడినవెంటనే ప్రత్యక్షమగునవి పంచరంగుల ప్రసారములతో ప్రకాశించు తారాముఖ చిత్రములే. అట్టిచిత్రములుండినగాని మన చదువరులు ఆసంచికలను

[31 వ పేజీ కొరవ]

అడవులు

గొప్ప గొప్ప అరణ్యాలే ఈ దీవులలో ముఖ్యమైనధనం. దట్టమైన అడవులు ఎక్కువగా కనుపిస్తవి. ప్రభుత్వంవారు చాలాభాగం ఈ అరణ్యాలను నరికించి కలపరూపేణ చాలా డబ్బుకూడ గడించారు.

వృత్తులు

ఇటీవల ఇండియా ప్రభుత్వంవారిచే నియమింపబడ్డ వ్యవసాయకమిషన్ వారు ఈదీవులలో పర్యటనచేసి వ్యవసాయంచేసుకోదలచిన శరణార్థులకు ఈదీవులు ఎంతైనా వుపయోగపడగలవని తెలిపారు. వ్యవసాయదారులకంటె చేపలు పట్టేవారికి ఈదీవుల సముద్రతీరం ఇంకా చాల వుపయోగకారి అనికూడ తెలిపారు.

కూలీలు

అండమాన్ దీవులు వృద్ధిపొందాలంటే ఇప్పుడు అన్నివిధాలైన కూలీలు అచ్చట ఎంతైనా అవసరం. అడవులు నరకడానికి సేద్యం చెయ్యడానికి, పశువులను పెంచడానికి, ఇండ్లు కట్టడానికి, పడవలుకట్టడానికి, రోడ్లువెయ్యడానికి, మొదలైన పనులన్నింటికీ ప్రజలు ఈదీవులలో ఎక్కువగా కావాలి. ఇండియా ప్రభుత్వం వారు త్వరలోనే శరణార్థులనుపంపి వారికితగిన ఆర్థికసహాయంచేసినయెడల, త్వరలోనే అండమాన్ దీవులు వృద్ధిపొందగలవు.

కేకొనరు. ఆముఖచిత్రము ఏకళాజీవి చిత్రమో తెలియనెడల పత్రికలు గిట్టదనే కొందరి సంపాదకుల అభిప్రాయము. నిజంకూడా అంతేనేమో? ఇంకా ఆసంచికనుంచి మనము తెలుసుకొను విషయములు ఏమనగా, ముందు తారల జీవితచరిత్రలు, అంతేకాదు, ఒకేతార యొక్క ఛాయాచిత్రములు దాదాపు ఇరువదికి పైగానుండును. ఆచిత్రములుకూడా అనేకర్లు వేయు కళా చిత్రములే కాదు! నిత్యజీవితములో [illegible] కొన్ని [illegible] పడుగులెత్తు చిత్రములున్ని. ఇట్టిచిత్రముల వల్ల తార పేరుప్రఖ్యాతులు [illegible] పెంచుకొనవచ్చు. సంపాదకునికి [illegible] సంపాదకులవల్ల [illegible] కొనవచ్చునేమో [illegible] లోకానికి ప్రయోజనం? [illegible] అనేకకళలు [illegible] పొంగ[illegible] అన[illegible] [illegible] అనేకోగాక కళా[illegible] సోద[illegible] సహాయభూతులైనవారెవరు —

మన జీవితపాత్రలు ప్రచురించుకొనుటకు గాంధీవహాత్ము నిల్చాంటి వృత్తమపురుషుని చరిత్రలుగావు. మనవి సినిమాజీవిత చరిత్రలు. [illegible] చరిత్రలవలన మనకు ప్రయోజనము వుండదు [illegible] లోకానికి మనముచేయు లాభము? మన కృషినైనా వెల్లడించుట మనవిధి. సంపాదకులుకూడా గమనించవలసినది ఏమనగా ప్రతి [illegible] వలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి ఏవిధముగా తోడ్పడుచున్నారో, అటులనే ఆంధ్రదేశములోని కళాక్షేత్రములను, కవులను, గాయకులను, నాట్యాచార్యులను, చిత్రలేఖకుల మొదలుగాగలవారి [illegible] కని పెట్టవలయును.

అట్టి కళాక్షేత్రములలో నొకటి కృష్ణా [illegible] కనలిదూరములోనున్న కూచిపూడి అగ్రహారము. కూచిపూడి నాట్యము ఆంధ్ర దేశము [illegible], యావద్భారతదేశములోను ప్రసిద్ధి [illegible] ఇది మనకు గర్వకారణమే.

[illegible] 18 [illegible] నాట్యము వృద్ధిచెందుచున్నది. అప్పటినుండి కాలానుగుణ్యముగా కళలో [illegible] [illegible], భామాకలాపం, కుచేలోపాఖ్యానము మొదలుగాగల కథలు [illegible] లు [illegible] లోకానికి [illegible], కళా[illegible] కళాజీవులు [illegible]. అట్టివారిలలో ప్రముఖులు శ్రీ శ్రీ వెంపటి వెంకటనారాయణ [illegible]. వీరు డెబ్బది వత్సరములువరకు, అనగా 1925 వరకు ఆప్రాంతములలో ప్రదర్శనము ఇచ్చుటయేగాక విద్యప్రసాదించిన ధన్యజీవి. వీరికాలములోనే యక్షగానములను ప్రచారము [illegible] కాలానుగుణ్యముగా సంఘాచారముల [illegible] సమన్వయించుచూ నూతనపద్ధతుల నెలకొల్పి, నాట్యబృందముల స్థాపించి క్రమశిక్షణా పద్ధతులతో శిష్యకోటుల తయారుచేసి, దేశదేశముల పర్యటన సాగించిన ప్రతిభాశాలి. శ్రీ శ్రీ చింతా వెంకటారామయ్యగారు (మాప్రథమ గురువులు) కీరు 1860 సం॥ జన్మించి 1949 సం॥ వరకు కళాజీవనముగడిపి కాలప్రవాహములో కలసి పోయిరి. అట్టి మహనీయుని భావ భంగిమలే నేడు ప్రవర్తించు కూచిపూడి యక్షగానములు. ఈ యక్షగానములుకూడా, స్టేజీ నాటకముల [illegible] వృద్ధికొందలేకపోయినవి. చలన చిత్రపరిశ్రమ వృద్ధినొందినతదుపరి యక్షగానములు ప్రజలదృష్టిలో సన్నగిలి పరిహాసేతికము [illegible] పరిగణింపబడినవి. మరల దేశమంతటా నాట్యము ప్రచారములోనికి వచ్చుచున్నను, ఆంధ్రదేశములో [illegible] కూచిపూడి నాట్యమును మరచి ఆంధ్రులు అరవ సోదరి [illegible], మలయాళపు మాన్యశ్రేయులను, ఆంధ్రదేశమున కాహ్వానించి, వారలు కోరిన [illegible] వెల్లించి, వారలు నిర్ణయించిన కాలము వరకై నిరీక్షించుట తెలుగువారి తెలివై పోయినది.

కూచిపూడివారు వారి కళామతల్లి కరుణచే కల్గిన "అగ్రహారము హక్కుల" కొరకు కళ్లలో జ్యోతులుంచుకొని కాచుకొనియున్నారు. కళామతల్లి కారుచీకటిలో కలకలలాడుచున్నది.

కూచిపూడి కళాసాగరమునుండి బయల్వెడలిన కళావాహిని రెండుభాగములై "కథకళి" యనుపేరుతో కేరళ కళామండలముతోను, తిరువాన్కూరు ప్రభువులవల్లను కలయబోకినది. రెండవది "తంజావూరు భరతనాట్యము" అను పేరుతో దక్షిణాదిని మాయవూరి మద్రాసు నగరమున కళాక్షేత్రముద్వారా కలకల లాడుచున్నది.

కూచిపూడి నాట్యకళ తిరిగి యథాస్థానము మాక్రమించుకొనుటకు ఉవ్విళ్లూరుచున్నది. దానిని ప్రోత్సహించుట ప్రజల విధిగాను, పోషించుట ప్రభుత్వధర్మంగాను ఎంచవలెను.

ఏది మన ప్రధానసమస్య?

★ ★ ★ శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య ★ ★ ★

★

కర్షకుని సర్వతోముఖ అభ్యుదయంలోనే మన అన్ని సమస్యల పరిష్కారం ఆధారపడి వుందని రచయిత యిందులో వివరించారు. ఈరచయిత రైతు కాంగ్రెస్ గొర్రెపాటిగారుకాదు. వీరు 'రచయిత గొర్రెపాటి'గా ఎక్కువ ప్రసిద్ధి సం.ఆం.రై.

మనం పరపాలననుండి విముక్తిపొందాము. దేశస్వాతంత్ర్యాన్ని నిలుపుకొని, సుఖశాంతులు పొందాలంటే మన ప్రధాన సమస్య ఏమో తెలుసుకొనుట అవసరము.

రాష్ట్రీయ మంత్రులు, భారత మంత్రులు, ప్రభుత్వాన్ని బలపరచవలసినదిగా పదే, పదే, హెచ్చరికలుచేస్తూ అదేమన ప్రధానసమస్యగా చిత్రిస్తున్నారు. ప్రజలాశించినంతగా ప్రభుత్వమువల్ల ప్రయోజనములు పొందకపోయినా ఘనతరత్యాగాలుచేసిన మంత్రులైన మననాయకుల యందుండే భక్తి విశ్వాసాలతో ప్రజానీకము ప్రభుత్వాన్ని బలపరుస్తూనే వున్నది. ప్రభుత్వము బలపడటము, బలపడకపోవడము దాని విధానమునందున్నది కాని ప్రజలపైలేదు.

ఆంగ్లేయులు మనదేశాన్ని జయించి తమ యిష్టమువచ్చినట్లుగా రాష్ట్రాలను యేర్పాటు చేసుకున్నారు. స్వతంత్ర భారత వర్షములో భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణము తక్షణావసరసమస్యగా చిత్రిస్తున్నారు కొందరు.

ఇది కేవలము దక్షిణహిందుస్థాన సమస్యగానే యెంచవచ్చును. ఔత్తరాహుల కెవ్వరికీ యీవిషయములో వుత్సాహములేదు.

మన మద్రాసురాష్ట్రములోని, కేరళ కర్నాటకప్రాంతాలు, దేశీయసంస్థానాలు, రద్దుకానిదే స్వయంపోషకములుగా మనజాలవు.

భారతదేశములో 8వ వంతు సంస్థానాధీసుల స్వాధీనములోవున్నది. ఈప్రాంతాలు ప్రాంతీయ రాష్ట్రములలో లీనమైనప్పుడే, సహజమైనట్టియు, సంపూర్ణమైనట్టియు, భాషాప్రయుక్త నిర్మాణము సాధ్యమవుతుంది.

ఆంధ్రరాష్ట్రము స్వయంపోషకమైనా, కేవలం మద్రాసురాష్ట్ర ఆంధ్రులతోనే భాషాప్రయుక్తరాష్ట్రమని భావించుకొని నైజాంలో 80 లక్షల తెలంగాణా ప్రజలను, మైసూరులోని లక్షమంది ప్రజలను ఉపేక్షించతగినదైన సంస్థానములలోని ఆంధ్రులనువిడిచి భాషాప్రయుక్త రాష్ట్రమును కోరుట ఆత్మవంచన పరవంచన కాదా?

బొంబాయి ప్రణాళికాకర్తలు ఓక్కొక్కరయ్యపరిశ్రమల నభివృద్ధిచేయుటయే ప్రధాన సమస్యగా ప్రచారముచేస్తున్నారు.

ప్రజల కొనుగోలుశక్తి పెంపొందింపజేయనియెడల పరిశ్రమలు వృద్ధిచెందవు. కూడుగుడ్డలకు మొగమువాచిన మన జనసామాన్యము యొక్క కొనుగోలుశక్తినిగూర్చి వీరుగాని ప్రణాళిక సక్కరలేదు.

నాగరిక దేశములన్నిట నూటికి 90 మంది అక్షరాస్యులైయున్నారు. మన దేశంలో అవిద్య, అజ్ఞానం తాండవ మాడుతున్నవి. దేశము అభివృద్ధి కావాలంటే నిరక్షర స్మృతి నిర్మూలం కావాలంటారు కొంతమంది. విద్య, ఆర్థికపరిస్థితులు అవి నాభావ సంబంధముగలవి. దారిద్ర్యపీడితులైన వారిబిడ్డలను బడులకుపంపమంటే "తిండియేది బడికిపంపను" అంటారు. పుట్టపాలింతనైని కరువు కాటకాలతో నిండి

వుండే రాయలసీమకంటే స్వయంసమృద్ధమైన సర్కారుప్రాంతముకంటే ఢిల్లీప్రాంతములో విద్యావంతులు హెచ్చువున్న సంగతి అందరికు తెలిసినదే.

దేశంలో కరువుయేర్పడినది. మన దేశపు పంట మనకు చాలడములేదు. యింతకాలము ఆహారంకోసం విదేశాలపైన ఆధారపడివుంటాము? గనుక అధికోత్పత్తియే ప్రధానసమస్య అనిఅనేకులభావన. పైకియిది యదార్థంగానే తోస్తుంది. అధికోత్పత్తికార్యక్రమం ఆరు సంవత్సరాల నుండి సాగుతూనేవున్నది. కాని అది నెరవేరలేదు. పైగా మనదేశపుపంటలు నానాటికీ తగ్గుచున్నవి. "కృషితో నాస్తిదుర్భిక్షం" అన్నమాట అసత్యమైనది. అన్నీ పండించేరైతుకే అన్నంకరువైంది. అధికోత్పత్తే మనప్రధానసమస్య అనితలచుటచేతనే అదివిఫలమైనది. అది మనప్రధానసమస్య కానేకాదు. ఆసంగతి విదితంకాలేదు.

భారతదేశము గ్రామాలకునిలయం. గ్రామపునరుద్ధరణే మనప్రధానసమస్య అంటారుగాని కొందరు. కాని యిందులోని యదార్థముగ్రహించాలి. "భారతదేశమంటే గ్రామం. గ్రామమంటే రైతు. రైతుబాగు భారతదేశముబాగు." అన్న బాపూజీమాటని ఎప్పటికి స్మృతిపథమునందుంచుకోతగినది.

మహాత్ముడు చెప్పినదానికి రెండుకారణాలున్నవి. మనదేశములో నూటికి 90 మంది గ్రామవాసులు. గ్రామవాసులలో నూటికి 80 మందికైనా రైతాంగము. వారే ఆహారోత్పత్తి చేయువారు. వ్యవసాయము మన ప్రధాన పరిశ్రమ. యింతేగాక అన్ని పరిశ్రమలకు మూలము. భారతదేశ సంపద సంపాదింపబడుతున్నది రైతులవల్లనే గనుక రైతుసమస్యయే ప్రధానసమస్య.

వ్యవసాయమంటె మంట్లో మాను- యింట్లో పుట్టెదా, అనుకొంటారు తెలియనివారు. వ్యవసాయమంటే వర్షముతో జూదము, పంటలు పండించడము అంటే పంచభూతములతో పోరాటము. యిట్లు పోరాడి పండిస్తే పన్నులపేరు సగభాగంకంటె హెచ్చు గుంజబడుతూవున్నది. ప్రభుత్వమువలనగాని, జమీందారులు మొదలైన వ్యవసాయ దళారీల వలన గాని, పండించిన పంటకు గిట్టుబాటైన ధర యివ్వక వర్తకుడు రైతును కుంగదీస్తున్నాడు. వడ్డీవ్యాపారీ దారుణమైన వడ్డీరేట్లతో అప్పులు ముప్పులనుండి బయటపడనివ్వడు. యీ అమాయిక రైతాంగాన్ని అగ్రదోక్కేని వాడెవడు? రైతులకు చదువులేదు. చదువుకున్నవారికి రైతాంగపు గోడవంటే తెలియదు. అందువల్ల అతడధోగతిలోపడి అతని బ్రతుకే భారమైనది. యితరదేశాలలో వ్యవసాయం లాభకరమైన పరిశ్రమగా సాగుచున్నది. భారతదేశములో జీవనోపాధికగూడా కొరగాని వృత్తియైనది వ్యవసాయము. మనదేశములో కొన్ని పరిశ్రమలు ప్రభుత్వ రక్షణమీద సాగుచున్నవి. మన వ్యవసాయ పరిశ్రమో రక్షణమీదగాక దోపిడిమీద సాగుచున్నది. పరోక్షంగానే గాక ప్రత్యక్షంగాకూడా, ప్రభుత్వాదాయములోని అధికభాగం రైతుల వల్లనే వస్తూవున్నది. కాని ప్రభుత్వ ధనమునుండి నూటికి పదమూడు అణాలు మాత్రమే వ్యవసాయాభివృద్ధికి ఖర్చుచేస్తున్నారు.

1893 సం॥ లో డాక్టరు ఓల్కర్ మనదేశ వ్యవసాయాభివృద్ధినిగూర్చి ఒక గ్రంథము వ్రాస్తూ, "ప్రజాపాలకుల సంపూర్ణ సహాయమువలన భూములను బాగుచేసి భూమిశిస్తు, కౌలు విధానాలు బాగుపరచిన భారతరైతు ఆర్థికస్థితి బాగుపడగలదు. కాని వాటివల్ల వాని పంట హెచ్చుకాదు. నానాటికి పెరుగుతూ వచ్చిపోతున్న ప్రజల అవసరాలు తీరవు. ఆపనిచేయగలశక్తి ఒక్క భూమికేవున్నది. ఆగు భూమి అభివృద్ధిపై ముందడుగు సాగాలంటే యెరువక్కటే ఆధారము. ఆ కారణమువల్లనే, భారతీయులు అంతెంతమాత్రముగా జీవించడానికైనా పాటించవలసిన సమస్య యెరువుల అభివృద్ధిలో హత్తుకొని పోయింది" అన్నాడు.

దీన్ని ఆధారంగా తీసుకొనకపోయినా యీ విధానముబాదనే భారత ప్రభుత్వము నాడు నేడు నడుస్తున్నది. భారత ప్రభుత్వము మనిషికిగాక మట్టికి ప్రాధాన్యత యిచ్చింది. అందువల్లనే భారత రైతాంగము అధోగతి పాలైనది. అధికోత్పత్తి అడుగంటినది.

యీ సంగతే అన్నిటా అనుభవం గడించిన కొంతి రామమూర్తిగారిలా అన్నారు "మనదేశపు వ్యవసాయములో మన్నుకన్న మనిషే ఎక్కువ ముఖ్యమని గమనించాలి. గనుక రైతుకు యెక్కువ విజ్ఞానం కలిగించి అతని ఆర్థిక లోపంతీర్చి ప్రోత్సాహబడితే అధికోత్పత్తి చేయగలడు. యేమాదిరి అభివృద్ధికైనా వ్యవసాయకుడే పునాది కావాలి. కృషికి కృషీవలునికి లాభించనిది, దేశానికేమీ లాభంలేదు"

కోపెన్‌హాగన్‌లో ప్రపంచ వ్యవసాయ ఆహారసంఘములో భారత ప్రతినిధిగా వెళ్లిన నవాబ్ ఖాన్ అబ్దుల్ ఘనీగారు కేంద్ర శాసనసభలో అధికోత్పత్తి కార్యక్రమాన్ని విమర్శిస్తూ, సత్యాన్ని కరతలామలకం చేశాడు "వేలకొలది ప్రణాళికలు తయారైనా, పిడికెడు ధాన్యమును వుత్పత్తి చేయజాలవు. నదియొడ్డున గూర్చుండి రాగాలాపన చేస్తూవుంటే చేపలు చిక్కుతాయా? వుద్యోగస్తుల బల్లలమీద కాగితపు ఫైళ్లూ, ప్లానులు, యింగ్లీషు వార్తా పత్రికలలో "అధికాహారోత్పత్తిని చెయ్యండ"ని ప్రకటనలలో ఆహారోత్పత్తిని గావించియుంటే యీనాటికి మన ప్రపంచ మంతటికీ అధికాహారాన్ని ఎగుమతి చేసేవారిలో ప్రథమములమై వుండేవారము. దురదృష్టవశాత్తు, బంగారుదుంపలు వుద్యోగస్థుల కాగితపు కట్టలలో పైరుగావు. ప్రభుత్వోద్యోగులు, విద్యాధికులు గమనించవలసిందేమంటంటే పంటలుపండించేవి ఇవేకావు. భారతదేశపు భూములుకాదు; భూమిని దున్నే వ్యవసాయదారుడనే విషయము అతడిమాట అందరు మరచిపోయారు. పండించి ప్రపంచాన్ని పోషించి అర్ధాకలితో అసువులే కృశిస్తాడంటే అతడిసంగతి యెవ్వరికి అక్కర లేకుండావుంది. నీ యజ్ఞానములో, నీ దారిద్ర్యములో, నీ రోగాలలో, నీవు మునిగి తేలుతూ వుండమని అంతా ఆశీర్వదిస్తున్నారు. దీని ఫలితమే మనమంతా అనుభవించేది- క్షామం- దేశమంతా క్షామం. మీకందరకూ, ఆకర్షకుడు యిప్పుడైనా జ్ఞప్తిలోనికి వచ్చినందుకు ఆనందిస్తున్నాను. వాస్తవానికి మన ముఖ్య సమస్య అతడేను, అతని సర్వతోముఖ అభ్యుదయములో సర్వసమస్యలు పరిష్కారమై పోగలవు"

'రైతుని రక్షించుము' అని రంగాగారు నిరంతరము చెవినిల్లు కట్టుకొని చెప్పుచుంటే, ఆయనను కర్షక పక్షపాతినితలచి, ఆయన దూరదృష్టిని దేశ హితైకాభిలాషను గ్రహించలేదు- పట్టణ నాయకులు- ప్రభుత్వము.

ఇకనైనా మన ప్రధాన సమస్యను గ్రహించి ప్రస్తుతపాలనను గడెంగుట శ్రేయస్కరము-

---

వీరేశలింగ కవి

వీరేశాఖ్యుఁడు, లింగధారి, కవితావేశుండు, సత్కావ్యముల్
నూరుల్‌గూర్చి, జాతిదేవతకు గన్నుండోయి నర్పించుచుఁ
గ్రూరాచార మహాపిశాచికెదురై క్రొంగొత్తఖడ్గాలతో
కోరల్దీసిన యోద్ధకాంధ్ర సకళాక్షోణుల్ ఋణగ్రస్తముల్.

తెలుగు శారదకు నత్తులు ముంగెరలుఁగూర్చి
క్రొంగొత్తతొడవులు గుత్తరించి
పరిహాసమన్న గోపముచేయు గద్దలో
నవనీత హాస్య వాఙ్మయము నాటి
పసి వితంతువుల దుర్భర దీనతకు గుంది
కూలిపోయిన కాపురాలు నిలిపి
గడనచేసిన చిల్లిగవ్వతో సర్వంబు
శరణాలయములపై జల్లివైచి

మరణమునకుదక్క మరి తీరుబడిలేక
కలము దాచనట్టి కవివరుండు
కందుకూరి కులుడు కాలుమెట్టినచోట
కాలుమెట్టలేదు కలుషలవము.

నన్నయ మున్నుగాఁగల సనాతన సత్కవి జీవితంబులఁ
గన్నులఁగాంచినట్లు మృతఘంటమునఁ వెలయించి, భాషకుఁ
జిన్నెలువన్నెలన్నిలిపి నేడు మహాకవులైనవారికిం
దన్నముబెట్టిపోయిన మహాత్ముని దేశము విస్మరించునే?

ఒకవంకం బదివేలకంఠములతో హుంకారముల్‌సల్పి సాం
ఘిక శార్దూలము చప్పరించుటకు లంఘింపఁగ రవంతేని జం
కక, దీక్షారధమునఁ మరల్పక, కళాశాస్త్రంబు రూపించు, ధా
ర్మిక వేదండుని యుక్కుగుండెల మహేంద్రీ! నీకునాదర్శముల్.

చిలకమర్తి నారసింహ సత్కవి నీకు
శిష్యుడఁయి ప్రసిద్ధి జెందినాడు
మ్రొక్కి నీపదాలు ముద్దాడుకతమున
రాజమహేంద్రిపురము రాణకెక్కె.

శ్రీ జి. జాషువా



పండు ముసలమ్మగా

★ ★ డాక్టర్

ఖ

శ్రీ స్థానం

జగన్నాటకరంగాన జ్ఞానమున్న మనుష్యజాతి అంతా నటులుగానే వ్యవహరించ వలసివున్నది. కాని, అందు నటులైనవారు మాత్రం బహుస్వల్పం. వారే ఆధ్యాత్మికానంద యోగులు. వారిలో కొందరు సాంసారికులైనప్పుడు భోగానంద యోగులవుతారు. వీరు జగన్నాటకసూత్రధారి దృష్టిలో మహానటులు. వీరి ప్రతిబింబాలే ప్రస్తుతపు అంతర్నాటక నటులు. నటులనిపించుకొనుటకు ఆ మహాయోగుల పుణ్యమెంతో-వీరి పుణ్యమూ అంతే అవుతుంది.

రంగు పూసుకొని రంగస్థలానికెక్కిన ప్రతివ్యక్తీ నటుడుగాలేడు. నటుడైనవాడు లేక కాదలచినవాడు అలాంటి పుణ్యసంస్కార సాధనాశక్తిని సేకరించుకోవాలి. ఇందుల కింతకోలేనివాడో వట్టి వేషధారిగానే మిగులుతాడుగాని, నటుడుగామాత్రం తేలలేడు.

ఇలాంటి వడపోతలో తేలిననటులు నా దృష్టిలో బహు కొద్దిమందే నిలుస్తున్నారు. అందులో డాక్టరు చంద్రశేఖరం ఒకరు.

వీరి వేషధారణ ప్రత్యేకప్రతిభా సమన్వితమైనది. ఆ నేర్పు అభ్యాసానుకారణ దుస్సాధ్యమైనది. అందులో ఆయనకు ఆయనే సాటి.

వీరూహించిన వేషాలు "నేను నేనంటూ" వీరినే వరిస్తుంటాయా ంతటి ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగిస్తూంటాయి. అనుకరించ లేనివారికి ర్ష్యకూడా పుట్టిస్తూంటాయి.

వ్యక్తిగతంగా వీరు అట్టేచూపరిగాదు. కాని రంగాని కెక్కినప్పుడు మాత్రం ఈయనలో మహానాయకుల మూర్తులే ప్రస్ఫుటమవుతూంటాయి. ఈ షయంలో నాకే ఆశ్చర్యంకలిగించిన ఒక అనుభవాన్నిట వినిపిస్తాను.

ఒకప్పుడు బందరు నాట్యకళా పరిషత్తులో నా ప్రక్కన కాశీధర్మా రావుగారు కూర్చున్నారు. మేమిద్దరమూ మాట్లాడుకొంటూనే వున్నాము. ంతలో తెరలేచింది. క్షణం నిశ్శబ్దంగా రంగంవంక చూస్తూన్నాము. అ ంగాన ధర్మారావుగారు కనుపించారు. "అరే! ఇదేమిటి!" అని నాప్రక్కనే ూస్తునగదా ధర్మారావుగారే కూర్చిండినారు. మరి రంగస్థలాన ఆ ధర్మా రావెవరు?......ఆయనే డాక్టర్ చంద్రశేఖర మన్నారు. మహాశ్చర్యమే ంది. ఆ తర్వాత మహాత్మాజీని, మాళవ్యాజీని, టంగుటూరి ప్రకాశం ంతులు, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, నాగేశ్వరావు పంతులుగార్లను ూడా యీయన వేషంలో చూడగలిగాము. ఆ తర్వాత ఈయన నటిస్తున్న ేషాల నెన్నింటినో చూచాను. అవన్నీ మచ్చు తునకలుగానే నిలచాయి నా నుభవంలో.

ఇక యీయన భావవ్యాఖ్యాన నటనా చాతుర్యాలందమా అవన్నీ నాట్యమహార్ణవశీ నూత్నవైచిత్ర్య తరంగాలే. ఇవెంత ఆనందదాయకాలో యీయన చూపే సాత్వికాభినయ భావ పరంపరలన్నీ అంతటి హృదయా ర్షణీయాలు.

నాటకరంగంలో ఈయన చూపించే, వినిపించేసమయస్ఫూర్తి- అభి

రిక్షావాలాగా



పండితులగా

చంద్రశేఖరం

నరసింహారావు



కాన్ని సహితమూ స్వాభావికంగా మార్చే అదొక అనూహ్యానంద సంయుక్త.

ఈయన వ్యంగ్య హాస్యంవిజ్ఞానుల కందరికో విద్యాలయం. ఎక్కడవాం డక్కడే ఎక్కడికే పసందు.

ఈయన సాధించుకొన్న అప్రతిహతమైన నటనాశక్తి ఒకొక్కప్పుడు ప్రేక్షకులను నటులనుగా పరిగొల్పుతూంటుంది. ఇక ప్రక్క వేషధారులసంగతి వేరే చెప్పడ మెందుకు?

నా దృష్టిలో నటుడెల్లప్పుడూ నాయకుడికంటే సభాకర్షణీయుడుగా వుంటాడు. కులతత్వ, దేశగౌరవ మహాత్మ్యావసరాల్లో నటుడన్నవానికి తలలు వంచని విమర్శను స్వీకరించే వుండదంటాను. ఇందులకు ప్రత్యుత్వమే ఇంతటి శక్తివంతులైన నటుల ఆదరించే కీర్తిమాన మొందినవాడు ఆంధ్రదేశాన ఇప్పుడు సజీవులైయున్న నటుల్నిటి ముఖ్యుల్లో ఈ చంద్రశేఖరం ఒకరంటాను.

ఈ పేరుపెట్టిన పెద్దల ఉద్దేశ్యమేమైనప్పటికీ, ఆ చంద్రశేఖరుని నాట్యంశను తలో తరుకొత్తుకొని, మనకొక చంద్రశేఖరుడుగా భాసిస్తున్నందులకు ఈయనను అభినందిస్తూయున్నాను.



మహానటుడైన ఆ చంద్రశేఖరుడు ఈయన [illegible] అష్టైశ్వర్యాల నిచ్చి బ్రోచుగాక. — [illegible]

తూర్పు దేశాలలో భారతీయ నృత్యకళ

కంబోడియాలో కిన్నెర నృత్యము



ఆకాశాన్నంటే రాత్రిలో బహిరంగప్రదేశములో చేయబడు నృత్యప్రదర్శనము (Open air dance performance) చూడడానికి, ఒక శిథిలదేవాలయపు విశాల ఆవరణములో జనులందరూ గుంపులుగుంపులుగా భూమిమీద కూర్చున్నారు. అక్కడక్కడ నూనెకాగడాలు వెలుగుతున్నాయి. నాడు పౌర్ణమి. పసిబిడ్డలు ఆడుకొనుటకు ఆ చెట్ల పైన వేలాడగట్టిన బంతిలాగున చందమామ ఆకాశములో కదలుచున్నాడు. సానబట్టిన పుష్పరాగాలువలె మింట తారలు దగదగ మెరియుచున్నవి.

దేవాలయములో మినుకుమినుకుమని వెలుగుచున్న దీపములకాంతిలో నర్తకులు ముస్తాబవుచున్నారు.

గమేలాన (తూర్పుదేశములవారి ఆర్కెస్ట్రా) ప్రార్థన గీతమును ముగించింది. గంటలతరంగము ఒక్కొక్క మధురధ్వని వినీవినబడనట్లు అతి నెమ్మదిగా చేయడం మొదలుపెట్టింది.

నర్తకులొక్కరొక్కరూ, ఆకసమునుండి గాలిలో యెగురుతూ భూమిపైకి జారు అప్సరసలవలె గమేలాన సంగీతమునకు తగినట్లు అడుగులు వేస్తూ దేవళములోనుండి ముఖములు ప్రేక్షకులకు కనబడకుండా విసనకర్రలను అడ్డుపెట్టుకొని దిగి — వరుసగా వంటికాలుమీద రెండవకాలు వెనుక ప్రక్కకు యెత్తివుంచి భరతనాట్యములోని 'వృశ్చిక' నృత్యకరణములో వలె నిలబడ్డారు.

వాయిద్యగాండ్రు ఒకనిముషము ఏదో స్తోత్రగీతము పాడారు.

నర్తకులు తమ ముఖాలకు అడ్డుగానున్న విసనకర్రలను మెల్లగా తొలగించి క్రిందపడవైచి, కుడిచేత పతాక హస్తములనుబట్టి ఆచేయి తమ శిరముపైకెత్తి ఆకాశమును జూపినట్లుభియ నించినారు. (ఇది దేవతలకు నమస్కరించుట)

తరువాత యెడమచేయి, నడుముపైనుంచి కుడిచేత పతాకహస్తమును ప్రేక్షకులకు చూపేరు. (పతాకహస్తము ప్రేక్షకులకు చూపిన నృత్యారంభము సూచించును.)

గమేలాన గట్టిగా మ్రోగ మొదలిడింది. వారు గమేలాన సంగీతము ననుసరించి తమ అవయవములను (కాళ్లుచేతులుమాత్రమే — కండ్లు,చాతి, మణిపూరి నృత్యకళారాధకులవలె వీరును కదలించరు) కదలించుచు తూర్పు, పడమర, ఉత్తర దక్షిణ దిక్కులకు తిరిగి నృత్యమాడిరి.

(ఇది అష్టదిక్పాలకులకులఆరాధన. మనపూర్వ సాంప్రదాయములలోనొకటి. భరతనాట్యములోని 'అలంకారింపు', కథకాళి 'తోడుపాట్టు', మణిపూరి 'రంగపూజ' నృత్యము వంటిది.)

—నటరాజ శ్రీ డి. రామకృష్ణ

ప్రార్థనా నృత్యము ముగిసింది. గమేలాన ఆగినది. వారు రాతివిగ్రహములవలెనే నిలువబడిరి.

రెండు నిముషములు నిశ్శబ్దము.

గమేలాన వసంతఋతువులో వాయుంపవయిమిన వీచు మలయమారుతమువలె పలికింది. వారు అతిరమణీయముగా అంగములు కదలించుచు, ప్రభాతసమయమున సరిగా ప్రాచీ ప్రాయని పుష్పముల రేకులను చీల్చుకొని మకరంధమును గ్రోలుతూ ఒక పూవునుండి యింకొక పూవునకు యెగురుతూ వానిపై వ్రాలుతూ తమ రెక్కలకు అంటుకొనిన పుప్పొడిని విదల్చుకొనుచూ, తమ రంగురంగుల రెక్కలను మూయుచు తెరచుచూ, ఆచక్కనిరంగుల కాసపడి తమ్ముపట్టుకొనవచ్చిన పిల్లవాండ్రను భ్రమపెట్టుచు, వారు పట్టుకొనుటకురాగా దొరకక తప్పించుకొని దూరముగా ఎగిరిపోయి ప్రకృతిలో మాయమయ్యే సీతాకోక చిలుకల లాగున వారు నృత్యముచేయ మొదలుపెట్టారు.

వారు, శరీరమునకతుకుకొని వుండునటువంటి జల్తారులో కుట్టబడిన ఊదారంగు మఖ్మల్ చూడీదారు పైజామాలు, నిండుచేతుల జాకెట్టులు ధరించారు. తలపైన కిరీటాలు, భుజములకు రెక్కలు తగిలింపబడియున్నవి. నృత్యము చేయువేళలో రెక్కలను వారు బహుచక్కగా ఆడించేవారు.

కిన్నెరను తమ నృత్యకళను దేవతలకెదురుగ ప్రదర్శించుట యీ రెండు నృత్యములో ముఖ్యోద్దేశము.

నృత్యము జరుగుతూంది. గమేలాన, విలంబితములోనుండి మధ్య, మధ్యలోనుండి ద్రుతలయలోనికి మారింది. నర్తకులు యెండకాలపు మధ్యాహ్నపు ఎండవేడికి తాళలేక తమరెక్కలను విదల్చుకొనుచు ఆకాశములో సంచారము చేయు పక్షులలాగున తమ రెక్కలనాడిస్తూ నృత్యము చేస్తున్నారు.

నృత్యము ఆఖరుదశలోనికి వచ్చింది. వారు ప్ర గాలులకు తట్టుకోలేక ఒకటిపైనొకటి వాలుగ తేలిపైరులాగున ఒకప్రక్కకు ఒరగారు.

గమేలాన ఆఖరి ముక్తాయింపులను పలుకుతూంది. వారు శిరముపై చేతులనెత్తి జోడించి ప్రణామముచేసి శిథిలాలయములో నదృశ్యమయ్యారు.

తూర్పుదేశములలోని కంబోడియాలో భారతీయ నాట్యశాస్త్రమునుసరించి చేయబడే ఒక నృత్యమీ కిన్నెరనృత్యము. ఆ దేశములలో నృత్యకళకు మన భరతశాస్త్రమే మాతృక. పాశ్చాత్య నాగరికతా ప్రభావములో, మన ప్రాచీన సంస్కృతి సాంప్రదాయములు అడుగున పడినవి. కాని వాటికి నేటికి వారు మన లలితకళలు క్షీణించకుండా, వానిని అభివృద్ధిలోనికి తెచ్చి వందలకొలది సంవత్సరాలు పోషించారు.

మనదేశ ఔన్నత్యానికి కారణం మన లలితకళలే అన్నమాట మనము మరిచిపోరాదు.

హిందూదేశము తన మతధర్మములతోను లలితకళలతోనూ ప్రపంచాన్ని జయించి సామ్రాజ్యాలు స్థాపించింది. బౌద్ధ యుగారంభములో అనేకమంది భారతీయులు, చైనా, టిబెట్టు, సయ్యాం మొదలైన దేశములకు వెళ్లి, మతప్రచారము, కళాప్రచారముచేసిరి. మన ధర్మబోధనలు, లలితకళలు అసంఖ్యాకుల హృదయాల

తరువాత 46వ పేజీలో—

రైతులకు కూలీలకు మధ్య సామరస్యత సౌమనస్యత, సహకారము, సహనము, సుహృద్భావము, సుముఖతలేకపోతే ప్రజలు ప్రభుత్వము బాధలకు లోనుకావలసిందే! పల్లె ప్రాంతాల లోని ప్రశాంతత పాడు కావలసిందే! శ్రామిక

దేశ సౌభాగ్యానికి
ప్రజా శ్రేయస్సునకు
పల్లెల క్షేమమునకు

కమ్మ. పుల్లపుడక, గడ్డిగాదము, చెట్టుచేమ- దేనికో ఒకదానికి ఆశించి ఆశ్రయించక తప్పదు. కట్టతోవద్దు వద్దతోకట్ట ఎండినట్లు రైతులు కూలీలు కలిసిమెలిసి శ్రమచేస్తూ ముందుకొండ లకు ఎండుతూ మైనురచి పనిచేస్తుంటారు.

రైతుకూలీలమధ్య సుస్థిరసామరస్య మేర్పడడం అవసరం

వర్గాలయిన రైతులు, కూలీలు తమలోతాము పోరాడి కొట్లాడుకుంటుంటే ఎక్కువ అదను అవకాశము ముందుగా చేజిక్కించుకొని యితర వర్గాలు ప్రబలి పాతుకొనిపోయి అధికారమంతా హస్తగతం చేసుకొని ఆటలాడ డానికి నిరాటంకమైన అవకాశం లభిస్తుంది. అప్పుడీ రెండువర్గాలు తమగొయ్యి తామే త్రవ్వుకొన్నట్లు- తమచితిని తామే పేర్చుకొన్నట్లు- తమకొంపను తామే కాల్చుకొన్నట్లు అవుతుంది. కాబట్టి తమ తమ స్వలాభమునకు కాని, దేశ సౌభాగ్యమునకుకాని, ప్రజా శ్రేయస్సునకుకాని, పల్లెల క్షేమమునకుకాని ఈ రెండు వర్గాల మధ్య సుస్థిరమైన సామరస్యత ఏర్పడ డము ఎంతైనా అవసరం. అలాంటి సామర స్యత సాధ్యపడేది రెండుపక్షములు సుముఖ తతో సహకరించిననాడే! "ఎద్దు రెండూ" కాడి కలిపి నడిస్తేసరికాని అదిఅటు ఇదిఇటు లాగితే బండి ఏలా సాగిపోతుంది? యజమాని యిల్లాలు యిద్దరూ కావాలనుకుంటేనే కాపురము- కాని ఎడమొగము పెడమొగము అయితే ఎలా కద లుతుంది? సహనములోను, సామరస్యతలోను సమస్యలు సాధించడమే సరియైన రాచబాట. వర్గ సౌమనస్యతద్వారా సాధించడం ఆలస్య మైతే కావచ్చు కాని అత్యుత్తమమైన మార్గ మనడానికి అవగింజంతయినా అనుమానంలేదు. మన ఆశయాలు, ఆదర్శాలు ఎంతటి విశిష్టమై నవో ఆ ఆశయ సాధనా విధానముకూడా అంత విశుద్ధంగానే ఉండాలి. ఇదే మహాత్ముని మహత్తరబోధ. వర్గ వైమనస్యతవల్ల వర్గ వైమ నస్యములవల్లను తప్ప వర్గవిభేదములు విచ్చిపో వని ఖచ్చితంగా చెప్పేవారు కొంద రున్నారు. కాని వర్గ సామరస్యతద్వారా సాధించినదే సుస్థిరము- ఆదర్శప్రాయము. హింసాకాండతోకాని, వర్గ విద్వేషములోకాని నిమి త్తము లేకుండానే జమిందారీలు సంస్థానాలు సమసిపోయి చతికిలబడుటలేదా? ఆలస్యమైనా ఆదిలో అంత విశుద్ధంగా లేకపోయినా అహిం సాత్మకంగా చట్టరీత్యా సాధించడమే సన్మా ర్గముకాని విరుగుడులేని విద్వేషాలు పెంచుకొని పోట్లాడుకొనికాదు! భారతదేశమును బానిసగా బంధించి శోధించి వేపుకుతిని శతాబ్దాలుగా చీల్చి చెండాడిన బ్రిటిషు ప్రభుత్వమునకు ఈ విధానానకాదా కాళ్లు విల్లబడినది? ఇవన్నీ సాధ్య పడుతున్నప్పుడు భావి భారత సామా జిక వ్యవస్థలో ఆర్థిక అసమానత్వాన్ని రూపు మాపి సమతల సమాజాన్ని స్థాపించడానికి ఈ విధానమెందుకు విడనాడాలి?

శ్రీ గోగినేని ఉమామహేశ్వరరావు

నేటి మన వ్యవసాయ విధానంలో యంత్ర పరికరాల ఉపయోగమే లేనందువల్ల వ్యవసాయ కూలీల ఆవశ్యకత అవసరముఎంతైనా హెచ్చు. కూలీలు సమ్మెచేస్తే భూములు పాడుబెట్టవల సిందే. రైతులు సమ్మతించకపోతే కూలీల కడు పులు మల మల మాడవలసిందే. పరిశ్రమల లోనూ యిట్టి సమస్యలు లేకపోలేదు. కాని రైతులకు కూలీలకు ఉన్నంత సన్నిహిత సం బంధము మిల్లు యజమానులకు పారిశ్రామిక కార్మికులకు లేదు.

గొడ్లమేతకో, పొయ్యిమీది గింజలకో, పొయ్యిక్రింది పుల్లలకో వ్యవసాయకూలీలకు ప్రతినిత్యమూ రైతుతో పనివుంటుంది. తెగతెం పులుగా ప్రవర్తించడానికి యిద్దరికీవున్న అవినా భావ సంబంధాన్నిబట్టి సాధ్యపడదు. నీతో పనియేమిటని ధీమాగా గొడ్డలిపెట్టులాగా మా ట్లాడడానికి ఆస్కారములేదు. పారిశ్రామిక కార్మికులవలె కూలిడబ్బులతో తేలిపోయే వ్యవ హారముకాదిది. తెల్లవారి లేచినదిమొదలు కాయ

రైతుల రెక్కలకష్టము, కూలీల కాయకష్టము జంటగా అంటుకొని అల్లుకొని పెనవేసుకొని ఉంటయి. రైతులకు వ్యవసాయకూలీలకుమధ్య మిల్లు యజమానులకు పారిశ్రామికులకుఉన్నంత దూరము వ్యత్యాసములేదు. రైతుపలుగుతో గడ్డ విరుస్తుంటే కూలి వంచిననడుము ఎత్త కుండా గడ్డలేరుతుంటాడు. రైతు పారపట్టు కొని వల్లికలను మట్టిఎత్తుతుంటే కూలి మోస్తుం టాడు. రైతు తొట్లోకూర్చుని బండితోలుతుంటే కూలి వెనుకను కూర్చుంటాడు- పశువుల వద్ద, పంటరాశివద్ద, మైరుచేనువద్ద యిద్దరూ ప్రక్క ప్రక్కన గుప్పెడుగడ్డివేసుకొని పరుంటారు. కల్లాంలోగింజలని, కట్టెమోతమోపులని, వినాయ కుని పత్రికలని, పీరులకుప్పలని యేదోవో మా మూళ్లు, ముచ్చటలు వుంటాయి. రైతు వున్నా లేకపోయినా తనదిగానే తలమీదభారమువేసు కొని కూలి కాపాడుతుంటాడు. కళ్లుదాచుకో కుండా శ్రమచేస్తాడు. తనయజమాని అవుకు కోడెదూడపుడితే తనకేదో కొండవచ్చిపడినంత సంతోషముకూలికి. ఇంత సన్నిహితసంబంధ ముండి- ఇంతటి పరస్పర ప్రేమాభిమానాలున్న ఈ రెండువర్గాలకు వర్గవిద్వేషముద్వారా కాక వర్గసామరస్యతద్వారా ఎందుకు సఖ్యతసాధ్య పడదు? ఒకరికష్టసుఖాలు ఇంకొకరు గ్రహించి కాలగతిని గమనించితే తప్పకుండా సాధ్య పడుతుంది.

బాధ్యతలు గుర్తించాలి

పారిశ్రామిక కార్మికులకంటే ఎక్కువశ్రమ చేసినా వ్యవసాయకూలీలకు అంతకూలిగిట్టదు. కాని వారు ఖర్చుపెట్టవలసినంత వ్యవసాయ కూలీలు వెచ్చించే అవసరముండదు కాబట్టి కొంతవ్యత్యాసము సమకూర్చుకుంటుంది. పరి శ్రమలు నడిపేపెట్టుబడిదారులు లాభిస్తున్నట్లు రైతులెప్పుడూ లాభించలేరు. అన్నిఖర్చులూ మినహాయిస్తే రైతుకు నికరాదాయము సగటు

రాబడి పెద్దగా ఉండదని అందరూ అంగీకరిస్తున్నారు. కాని భారతక్షేత్రాంగములో అధిక సంఖ్యాకులు చిన్నచిన్న రైతులే. "భూస్వాములు" అనదగినవారు ఏకొద్దిమందో తప్పవుండరు. కాబట్టి రైతులు యిచ్చేవారని కూలీలు పుచ్చుకునేవారని పూర్తిగా అనడానికి వీలుకాకుండా ఉన్నది. సాంఘిక వ్యవస్థనుబట్టి చిన్న రైతులకు కూలీలకు భేదమున్నదేకాని సరిగా చూస్తే ఆర్థికంగా అంతగాలేదు. బీదరైతు తన పొలములోనే కూలిచేసుకున్నట్లు, కూలీ యితరులకు కూలికిపోయినట్లు, ఎకరము రెండెకరాలు ఉన్న బీదరైతులకుమంచికూలికంటె హెచ్చుగా గిట్టుబాటేమీ ఉండదు. అయినా నాదిఅనేది నాలుగుసెంట్లున్నా కూడాఅదొకతృప్తి - అదొక అంద. ఎంతచెప్పినా రైతులకంటె కూలీలు సాంఘికంగాను, ఆర్థికంగాను, వెనుకబడి ఉన్నమాట వాస్తవమేగదా. కాబట్టి రైతులు కూలీల సాధకబాధకాలు గమనించి కూలీలపట్ల వారి బాధ్యతలు గుర్తించి ఉదారతతో వ్యవహరించాలి. తాను తాగేగంజిలోను, తాను తినే కటికారములోను తోటి కూలికికూడా కొంత పెట్టడానికి సిద్ధపడాలి. గంజిలోకి ఉప్పులేదని కూలీలు గోలపెడుతుంటే పాలలోకి పంచదార లేదని రైతులు రాపిడిచేసి రచ్చపాలుకావడమే తప్పు రవ్వంతకూడా ప్రయోజనముండదు. కూలీలుకూడా మిల్లుయజమానులకు, బీదరైతులకు ఉన్న భేదమును గమనించి రైతుల ఆర్థిక దుస్థితిని, దీనత్వమును గుర్తుంచుకొని, తమకు రైతులతో ఉన్న నిత్యావసరాలను, సన్నిహిత సంబంధమును జ్ఞప్తికితెచ్చుకొని రైతులపట్ల ఓరిమి, కూరిమి చేకూర్చుకుంటూ తమన్యాయమైన హక్కులను సాధించుకోవాలికాని విముఖత వృద్ధిచేసుకోకూడదు.

వాద ప్రతివాదాలు

అంతేకాని వాదప్రతివాదాలతో ప్రయోజనమేమీయుండదు. పైపెచ్చు వివాదాలు, విద్వేషాలు పెచ్చుపెరిగితే సఖ్యత సాధ్యపడదు. పూర్వజన్మ సుకృతమని, దరిద్రులను దేవుడుకూడా బాగుచేయలేడని, ఇంకొక పావలా ఎక్కువకూలి యిచ్చినంతమాత్రాన కూలీల కష్టాలన్నీపోతాయా అని, అందరూ అందలమెక్కితే మోసేదెవరని, సమంగాపంచుకొన్న అన్నదమ్ములలోనే అదృష్టముకొద్దీ ఆకాశాన్ని అంటినవాళ్లు,దురదృష్టాన్నిబట్టి దమ్మిడీలేకుండా అధఃపతనమైనవాళ్లూ ఎందరోవున్నారని,అసలు ఆస్తిపరులకు నిరుపేదలకున్న సుఖము లేనేలేదని, వాళ్లకష్టాలు కడతేరే రోజులుకలిసిరావాలి కాని ఎన్ని జండాలు ఎత్తినా, ఎన్ని అరుపులు అరిచినా, ఎంతగా వివాదాలుచేసినా, ఎన్ని సమ్మెలు సాగించినా నిష్ప్రయోజనమేనని, ఎవరికర్మకు వాళ్లే కర్తలని, వారివారి పాపఫలితంగా దేవుడు బీదలనుపుట్టించి బాధిస్తుంటే మనము దేవునికంటే ఘనులమని బయలుదేరి వాళ్ళ దరిద్రమునంతా కష్టాలు ఈడేర్చితే దేవునికి మనమీదకూడా కోపమురావచ్చునని, కూటికిగుడ్డకులేని కుయుక్తివాదనలు చేసినంతమాత్రాన, శ్రీరంగనీతులు దిద్దినంత మాత్రాన చిల్లిగవ్వమాత్రమైనా ఫలితముండదు. అంతగా మితిమీరిపోతే నాట్లువేయకుండా పొలాలన్నీ బీడుపెట్టి పొగరు అణుస్తామని, చెట్టు చేను అంటుకున్నా,పుల్ల పేడముట్టుకున్నా ప్రాణాలు తీస్తామని రైతులు బెదరించి భయపెట్టి లాభము లేదు. ఇలాంటి మొండివాదనవల్ల విముఖతఎక్కువై కాకయెక్కి, కరువు తేలి, కష్టాలకు సహించిరైనా కడుపుమంట తీర్చుకోవాలన్న తెగింపు, పట్టుదల పెరిగిపోతుంది. నేనడిగినవన్నీ ఇస్తేనే తిప్పమాదు యితధాకా అని, నీకున్నదంతా నీయబ్బ గాడిసొమ్మా అని, అంతగావస్తే అగ్నిప్రయోగం చేస్తామని, అడిగినరేటుకు కూలికి పిలువకపోతే కొంపలు, కొట్లుదోస్తామని, సమ్మెచేస్తే దక్కిన్నూ కాళ్లబేరానికి రావలసిందేనని, సమ్మెచక్రాయుధమువంటిదని కూలీలు ఎందుకూ ఎక్కని కేకలు వేసి ప్రగల్భాలుకొట్టి ప్రయోజనములేదు. వాదప్రతివాదాలు వింతవాదనలు వివాదాలనుపెంచగలవేకాని సఖ్యతను సాధింపగలవా? కష్టములోవున్నవాడికి కడుపుమంట, చేజిక్కిన వాడికి జిగిడిపట్టుసహజము. కాని శాంతి యుతంగా సామరస్యత కుదరాలంటే రెండూసమన్వయపరచుకోవాలి.

పేదలు, గ్రహించవలసిన విషయమింకొకటి యేమంటేసమతల సమాజముస్థాపించుటలోను,వర్గవిభేదములు తగ్గించుటలోను లేనివారిని ధనికులుగా చేయడమే ప్రధానము. అట్లని శ్రీమంతులకు చీమకూడా కుట్టకూడదని కాని, ధనవంతులకు దోమకాటయినా తగులకూడదని కాని నా తాత్పర్యముకాదు.

బీదసాదలు తమ రక్షణకు, సహాయమునకు ప్రభుత్వమును ఒత్తిడిచేసి పైకిరావాలని ప్రయత్నించాలకాని నాలుగు కొండ్రలున్న రైతును నాకేమి లేనప్పుడు నీకెందుకుమాత్రము ఎందుకుండాలనికాదు అడుగవలసింది. కూలీలకు ఎన్నో వసతులు కల్పించవలసిన అవసరమెంతైనా వున్నమాట నిజమే. ప్రభుత్వము ఇవన్నీ చేకూర్చాలి. పూనుకుంటె చేయగలదుకూడా. ప్రభుత్వముతో పనిచేయించుకోలేక రైతుల వెంటబడితే సన్యాసి సన్యాసి రాచుకుంటే బూడిద రాలినట్లుంటుంది. తనకు కాదని ఏడిస్తే ఒక కన్నుపోతే, పరులకున్నదని ఏడిస్తే రెండోకన్ను కూడా పోయిందట. అట్లని రైతులు తమ బాధ్యతలను మరచిపోకూడదు.

కూలీలలో కులసమస్య

అభాగ్య భారతదేశములో అన్ని పిచ్చలకంటెను కుల, మతపిచ్చులు హెచ్చు. కులమత ద్వేషాలు రెచ్చగొట్టి కులాలకు, మతాన్నాలు కొంతకాలముపోయినా కూడా పెట్టుకొని రాకడానికి ఉపకరిస్తాయి. అందువల్లనే వెనుకబడి పడిపోయిన రకము కొందరు స్వార్థచింతతో యీవిధంగా పైకి రావాలని ప్రాకులాడుతుంటారు. తరతరాలు హరిజనులను అంటరానివారినిగా వెలివేసి అసహ్యంగా యీసడిస్తున్నందువల్ల వారికి స్వకులాభిమానము, ఇతరకులముల పట్ల కష్టము, కడుపుమంట, ద్వేషము, రోషము కల్పడడములో అసహజమేమీ లేదు. మన వ్యవసాయకూలీలలో హెచ్చుమంది మాదిగలనే హరిజనులు. వీరితోపాటు ఆర్థికంగా ఒకే అవస్థకస్థితిలోనున్న యితరవర్గములున్నా కూడా సమయమువచ్చినప్పుడు కులభేదాలనుపెట్టి కూలీలలో సఖ్యతను, ఐక్యతను కష్టతరముచేయడానికి సాధ్యపడుతున్నది.

దీనిని ఆధారముగాను పునాదిగాను తీసుకొని కొందరు సంకుచిత స్వార్థచింతతో తమ నాయకత్వముకొరకు హరిజనకూలీల కులాభిమానమును రెచ్చగొట్టి రగుల్కొల్పి సంఘములు స్థాపించాలని ప్రయత్నిస్తున్నారు. ఈ స్వార్థపరుల ప్రయత్నాలు కూలీల శ్రేయస్సుకు యోగక్షేమాలకు భంగకరము. కూలీల సమస్యలలో కులమత ద్వేషాలు చొప్పించడంవల్ల పోటీలేర్పడి అనైక్యత ఫలితంగా సంఘబలము సమసిపోతున్నది. కాబట్టి కూలీలందరు ఆర్థిక సమస్య మీద ఐక్యముకాకపోతే తమహక్కులుహుళక్కై

అవుతాయి. ఆచార్యరంగాగారి అధ్వర్యాన ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసు అన్ని కులముల కూలీలను చేర్చి వ్యవసాయకూలీ కాంగ్రెసును కాంగ్రెస్ అనుబంధ సంస్థగా పెంపొందించడము ప్రశంసనీయము. దీనికి పోటీగాను భిన్నంగాను తమ నాయకత్వ స్థాపనకు, కులమతద్వేషభావాలను రెచ్చగొట్టి హరిజనులొక్కరే వ్యవసాయ కూలీలన్నట్లు వ్యవసాయ కూలిసంఘాల పేర కొందరు కాంగ్రెసు హరిజనులే విచ్ఛిన్నకర యత్నాలు చేయడము శోచనీయము. అజ్ఞానములో తమ మేలు తాము తెలుసుకొనగని అమాయక కూలీలను స్వార్థముకొరకు యీవిధముగా వినియోగించుకోవడము విమర్శనీయము. ఇలాంటి నాయకమ్మన్యులు తమ విధానాలు ఎక్కడికి దారితీస్తవో యిప్పటికైనా గ్రహించాలి. కూలీలుకూడా కండ్లుతెరచి కీలుబొమ్మలు కాకుండా తమకు జరుగనున్న నష్టమును గ్రహించి మెలకువతో సంచరించాలి. రైతులు, పల్లెప్రజలు ఈనాటికైనా బూజుపట్టిన పురాతన దురాచారాలను మరచిపోయి, కులభేదాలను గంగలో కలిపి, కాలగతిని గమనించి, హరిజనులకు అనాదినుండి జరుగుతున్న అన్యాయాలను రూపుమాపి తమతోటి సహోదరులుగాను, సమానులుగాను గౌరవించడానికి వెనుదీయకూడదు. అనాడు స్వార్థచింతతో హరిజనులను రెచ్చగొట్టే ప్రయత్నాలు విఫలమవుతాయి. వ్యవసాయకూలీల ఆర్థిక అవస్థలను నిర్మూలించడము ఎంత అవసరమో హరిజనులకు సంఘములో సమాన గౌరవమర్యాదలు కల్పించడమూ అంత అవసరమే. హరిజనులుకూడా కులపిచ్చకు లోనుగాకుండా వ్యవసాయకూలీ కాంగ్రెసును బలపరచి ఐక్యసంఘంగా ఉండాలి.

రైతు - కూలీనాయకుల బాధ్యత

రైతులకు కూలీలకు ఉన్న అవినాభావ సంబంధమును, రైతుకూలీ సామరస్యతా పశ్యకతను రైతులు, రైతునాయకులు, కూలీలు, కూలీల నాయకులు గ్రహించాలి. సిసలయిన వ్యవసాయకూలీ నాయకులు కూలీలను రెచ్చగొట్టకుండా రైతు కూలీ సామరస్యతద్వారా కూలీల హక్కులను సాధించడానికి పూనుకోవాలి. రైతు- కూలీ సమస్య ప్రత్యేకతను గ్రహించి సఖ్యత పెంపొందింపుతూ కూలీల అభివృద్ధికై కృషి చేయాలి. నిజమైన రైతు శ్రేయోభిలాషులుకూడా అంతే. రైతులు ఉదారంగా వ్యవహరించుకొని కూలీలను తృప్తి పరచడానికి ప్రయత్నించాలని ప్రబోధించి సఖ్యతకు తోడ్పడాలి. మహాత్మా గాంధీ ఆశించిన అభ్యుదయకరము, ఆదునికము అయిన రైతు కూలి ప్రజారాజ్య నిర్మాణానికి వివిధ శ్రామిక వర్గాలమధ్య సుహృద్భావము స్థిరంగా నాటుకోవాలి. వివిధవర్గాలు సమంగా చైతన్యము పొంది వర్గ సామరస్యతకు దోహదమివ్వాలి. మన దేశములో ఇతర శ్రామిక వర్గాలకంటే రైతులు, కూలీలు అధిక సంఖ్యాకులు. కాబట్టి ఈ రెండువర్గాలమధ్య సహకారము ఎంతైనా అవసరము. కూలీలలో విద్య, విజ్ఞానము పెంపొంది చైతన్యము కలిగిననాడు స్వార్థపరుల ఆటలు సాగవు. హరిజనులకు సంఘసంస్కారము కావాలంటే ఆర్థికాభివృద్ధి అవసరము. మన దేశములో సాగుకనుకైన బంజరుభూములెన్నో ఉన్నవి. సెంటుభూమికూడా లేని నిరుపేదలలో హెచ్చుమంది హరిజనులే. కాబట్టి రైతుకూలి నాయకులు ప్రభుత్వాన్ని త్వరపెట్టి హరిజనులకు భూవసతి కల్పించాలి.

రైతుకూలి విముఖతవల్ల ఫలితాలు

రైతు కూలీ సామరస్యత కుదరక విద్వేషాలు హెచ్చయిననాడు పార్టీ ప్రాబల్యము కొరకు పోరులాడే పార్టీలు దీనిని ఆధారంగాను, అండగాను చేసుకొని బాగా బలపడడానికి అవకాశము లభిస్తుంది. కమ్యూనిస్టుల పితలాటకాల్కు ఎక్కువగా హరిజనులు వ్యవసాయ కూలీల మధ్యనే గదా? జరుగుతున్న అన్యాయాన్ని కండ్లముందుమాపి అరటికాయవలిచి చేతిలోపెట్టినట్లు తియ్యనిమాటలుచెప్పి బుజ్జగించి దుర్భరానికి కష్టములోవున్న కూలీలు సహజంగా వెయ్యమన్నఅడుగు వేస్తారు. రైతులపై కూలీలను రెచ్చగొట్టడంకంటె ప్రభుత్వము ద్వారా కూలీల అర్థకాభివృద్ధికి సంఘ సముద్ధరణకుకృషిచేయడమే కూలీలకు నిజమైనసేవచేయడం. కడుపుమండినకూలీలు చెప్పినదానికల్లా గంగిరెద్దులాగా తలలూపుతున్నారు. ఈధోరణి తగ్గాలంటే రైతులు కూలీలదుస్థితిని వారిపట్ల తమ బాధ్యతనుగమనించి ఉదారంగా వ్యవహరించాలి. రైతులకు కూలీలకుమధ్య పొత్తుపొసగకపోతే పల్లెప్రాంతాల బీదప్రజలు పట్టణాల క్రింద బలపడిన ధనికులక్రింద నలిగి నాశనమై పోవలసిందే. కాబట్టి రైతులు తమకున్నదానిలోనే కూలీలకుకూడా కొంత ఉదారతతోను, ఉత్సాహముతోను పెట్టడానికి సంకోచించకూడదు. కూలీలుకూడా రైతుల స్థితిగతులు కష్టసుఖాలు గమనించి అడుగడుగునా గొంతెమ్మకోర్కెలు కోరకుండా న్యాయసమ్మతంగా తమహక్కులు సాధించుకుంటూనే రైతులతో సామరస్యత పెంపొందించుకోవాలి. రైతు, కూలి నాయకులు ఈఅవసరాన్ని గుర్తించి ఐక్యకృషి చెయ్యాలి.

పెద్దపెద్ద సామ్రాజ్యవాదులు, సంస్థానాధీశ్వరులు జమీందారులు కాలగతిని గమనించి తలఒగ్గి పూర్వపు పంథామార్చుకొని మెలకువతో మెలగుతూ ప్రజాభిప్రాయాన్ని మన్నిస్తున్న ఈరోజులలో భూస్వాములు రైతులు కాలానికి ఎదురీదడానికి ప్రయత్నిస్తే ఆ ప్రవాహంతోపాటు కొట్టుకొని పోవలసిందే! పూర్వము పొందిన అదనపువసతులు అన్యాయపు లాభాలు ఆక్షేపణీయమైన అధికారాలు నేడుకూడా కూలీలను కాల్చుకొనితిని పొందాలంటే కుదరదు. ఆదిలోనే, పరిస్థితులు విషమించకముందే రానున్న పరిణామాలను ఫలితాలను దూరదృష్టితో గమనించి మేల్కొని మంచితనముగా మార్చుకొని, ఉదారంగా సహకరించాలి- తెలివిగలవాడు ఆఖరుక్షణంవరకు ఆగివుండి ముంచుకొని మీదపడి తనక్రిందకే నీళ్లువచ్చిన తరువాతకంటె ఆదిలోనే తెగువ, తెంపు మానెడతాడు. కూలీలుకూడా రైతులతో తమకుండే నిత్యావసరాలు, రైతు ఆర్థికస్థితి గమనించి మర్యాదగా మెలకువగా ప్రవర్తించుకోవాలి. ఆనాడే కూలీలకుమోక్షము. ఆనాడే రైతులకు మోక్షము. ఆనాడే పల్లెలు, బీదప్రజలు ప్రశాంతంగా జీవించేది.

ప్రభుత్వ విధివిషయంలో తన ప్రకేయము మేమీలేనట్లు తనకుపట్టనట్లు ముడుచుకొని కూర్చొనడానికి వీలుకాదు. సకాలంలోనాట్లు పడి సవ్యంగా పంటలు పండాలంటే పల్లెలు సుఖప్రదంగావుండాలంటే రైతు కూలి సామరస్యత సుస్థిరంగా స్థాపించవలసిన బాధ్యత ప్రభుత్వముమీదవున్నది. రైతుల ఆర్థికస్థితిని కూలీల కష్టాలను దృష్టిలోవుంచుకొని ఎప్పటికప్పుడు కూలీల గరిష్టకూలిని న్యాయంగా నిర్ణయిస్తూ వుండాలి. ఇందుకై రైతు-కూలి, ప్రభుత్వ ప్రతినిధులతోచేరిన సంఘమొకటి ఏర్పరచాలి.

నిర్ణయించిన గర్వితాలని రైతులందరిచ్చునట్లు కూలీలు పొందవలయునని ముగ్గురే మాటమాటకు తక్కువగా దుడుగులలాగా సమ్మెలకు పూనుకోకుండా వుండేటట్లు ప్రభుత్వము శ్రద్ధవహించాలి. స్మృతిమించి రాగానవడేదాక కడుపులో చల్ల కదలకుండా కూర్చుంటే కుదరదు.

(41 వ పేజి కొరవ)

శాశ్వతముగా ఆకర్షించాయి, ఆక్రమించాయి.

అందువల్లనే, ప్రపంచమునంతా తన బాహుబలముతో జయించి మహాసామ్రాజ్యమును స్థాపించి, 'అయ్యో, యిక జయించుటకు రాజ్యములు లేవే! ఓడించుటకు రాజులులేరే' అని బోట బోట కన్నీరుగార్చిన మహాబలశాలి అలెగ్జాండరు సామ్రాజ్యము అతనితోనే అంతరించినది. మహావైభవములననుభవించిన మొగలు సామ్రాజ్యము మనకు కానరాదు. మాసామ్రాజ్యములో రవి అస్తమింపడనిన బ్రిటిషు సామ్రాజ్యంగూడా అస్తమించింది. ఇటుల బాహుబలముతో స్థాపించిన అనేక సామ్రాజ్యములు మానవుని భౌతికదేహములాగునవే రూపులేకుండా పోయాయి. కాని హిందువులు, మానసిక ఆత్మబలములతో సామ్రాజ్యాలు నెలకొల్పారు. కనుకనే ఈనాటికీ ఆర్యసంస్కృతి సామ్రాజ్య చిహ్నములు చైనా, జపాన్, టిబెట్టు, సయ్యాం జావా, బాలీ మొదలైన ప్రదేశములలో కనబడుతున్నాయి. అవి యీ విశ్వమున్నంతవరకు శాశ్వతముగావుంటాయి.

మరల మూడువేల సంవత్సరములకు ఆ బుద్ధుని అహింసాధర్మమునే బోధించుటకు మహాత్ముడు అవతరించాడు. మనకు స్వాతంత్ర్యము సంపాదించియిచ్చాడు. కాని పవిత్రమైన ఆర్యమతిముయొక్క నిజతత్వమునెరుగని కొందరు స్వార్థపరులాతని ప్రాణములనే అపహరించారు. పూర్వముకలె యీనాడుగూడ దేశములోని ప్రతి కళారాధకుడు, కళావేత్త, కళోపాసి, కళాపిపాసి అమరానీయుడు బోధించిన ధర్మ సూత్రములతో ప్రపంచములోని మానవుల హృదయాలను జయించవలెను. పరస్పర వైరములతో, యుద్ధములతో, వినాశమొందుచున్న ప్రపంచములో సుస్థిర శాంతి స్థాపనకు పాలుపడి, శ్రీమహాపీనులు ప్రతిహింపజేయాలి. ఇదే భరతభూమిని జన్మించిన ప్రతి కళారాధకుని, ప్రతి కళాజీవియొక్క పరమ ధర్మము.

ముందంజవేయరా యువమూర్తి!

ముందంజవేయరా యువమూర్తి
ముజ్జగంబులు నిండ నీకీర్తి.
కొండప్రాయముతోడ నీడెలుంగనివాడ
వేడిరక్తము చిందులాడింపగలప్రోడ ॥ముంద॥

అగ్ని పర్వతము నీ కాటవంతిగదోయ
విప్లవాగ్ని జ్యోతి వెన్నెలైకనిపించు
పౌరుషంబే నీకు కలగాలి
బ్రిహ్మాండముసె మార్చగలవోయి ॥ము॥

కఠినదుర్భర దాస్యగతి దాటిపోయింది
దశదిశల నీజాతి తలయెత్తి తిరిగింది
అభ్యుదయ భావాలె రావాలి
అడుగు ముందుకువేసి నడవాలి ॥ము॥

కడుపులో చిచ్చులు కన్నీటి వెల్లువలు
ఏకమై నీజాతి వేచి కాల్చెడినన్న
దేశదైన్యము బాపు కోవన్నా
తెగువజూపి కదలిరావన్నా ॥ముం॥

మరఫిరంగులకైన మరణదేవతకైన
భయములేదనివాడు పలికి గర్జించావు
సాధించుకొన్నావు స్వాతంత్ర్యం
సరిదిద్దుకోవోయి నీరాజ్యం ॥ముం॥

భావిభారత భాగ్యబాల భాస్కరమూర్తి
పొడుపుగుబ్బలినుండి పొంచిచూస్తున్నాడు
కటికచీకటి విరిసి పోయిందోయ
కార్యదీక్షకు నడుము కట్టాలోయ ॥ము॥

★ శ్రీ ఉందేల మాలకొండారెడ్డి.

కమ్యూనిస్టులు, సోషలిస్టులు గ్రామీణప్రజలకు, ముఖ్యంగా రైతాంగానికి నాయకత్వం కట్టజాలరు

నిమ్నోన్నతాలులేని సమాజాన్ని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఏర్పరచగలదు

ఏ దేశమైనా దాని ఉజ్జ్వల భవిష్యత్తు బుద్ధికుశలత, ప్రజ్ఞ, ఉత్సాహం, దేహదారుఢ్యం కలిగిన దేశభక్తి ప్రపూరితులైన విద్యార్థులపై ఆధారపడియున్నది. అందుకే విద్యార్థులైన వారు దేశములోగల వివిధ రాజకీయసిద్ధాంతములు, రాజకీయపార్టీలఆశయ, ఆదర్శములు, దేశపరిస్థితులు తెలుసుకొని దేశభక్తి, రాజకీయ పరిజ్ఞానం, రాజ్యాంగ రచనాదురంధరత్వం అలవర్చుకోనవలసియున్నది.

ప్రస్తుతం మన మాతృదేశం అత్యంతక్లిష్టపరిస్థితులలో మునిగియున్నది. మనము దీర్ఘకాల పోరాటము ద్వారా అనేక త్యాగములకు గురియై సంపాదించుకొన్న స్వాతంత్ర్యము రెండేండ్లయినా నిండని శైశవదశలోనున్నది. దీనికికలిగిన అరిష్టములలో ఏ ఒక్కటైనా నాచాలు వచ్చిన స్వాతంత్ర్యమును వమ్ము చేయుటకు.

బాహ్యశత్రువులు ఒకప్రక్క కుట్రలు చేస్తూ విముక్తిచెందిన భారతజాతిని బానిసత్వపు కూపములో ముంచుటకు కుతంత్రయత్నాలు ఎన్నో కుట్రలు చేస్తూనేవున్నారుగదా. దానియొక్క ఫలితమే కాశ్మీరులో యుద్ధం. దేశంలోని రక్తపుటేరుల ప్రవాహం. తమఆస్తులు, పవిత్రమైన తమ జన్మస్థానములను వదులుకొని భారతయూనియన్లోనికి తరలివచ్చిన లక్షలాదిలక్షల కాందిశీక సమస్య. బ్రిటీషువారు మనలను హృదయపూర్వకంగా వదలిపోలేదు. ఏనాటికైనా మనం రాజ్యాంగ నిర్వహణచేసుకొనలేక ఎప్పటికైనా ప్రస్తుతం బర్మా ప్రభుత్వము ఆర్తత్రాణులై వారిసహాయము వలె పెక్కింటికి తప్పనటులే మనంకూడా 'పాహిపాహి' యని వారిసహాయమును తప్పనిసరిగా కోరుకోనక తప్పనట్లు విముక్తులను లోనుగావించి దేశమునుండి నిష్క్రమించిరి. తత్ఫలితంగా యేర్పడిన సంస్థానములసమస్య బహుగ అడ్డయినది.

ఈ రాతిమీద మనమర్పించిన స్వతంత్రం ముక్క చెక్కలై బ్రిటీషువరపాలన పునఃప్రతిష్ఠ జరుగునని వారాశించిరి. కాని మన అదృష్టవశాత్తు మహాత్మాగాంధీజీ నిర్మించిన పునాదులు చెక్కుచెదరని బలమైనవి. అందువలననే మహాత్ములు ప్రసాదించిన శ్రీమన్మంత్రముతో ప్రజ్ఞాధురీణుడైన తిన అనుచరుడు సర్దారు వల్లభాయి 600 సంస్థానములను త్రిటిమాత్రమున భారతయూనియన్లో విలీనమొనర్చిరు.

హైదరాబాద్ కాశ్మీర్ సంస్థానములు భారతయూనియన్ కర్తవ్యములో పాల్గొనకపోవుట మనకు దారుణమైన దెబ్బలవంటివి. అయినప్పటికీ అం...

శ్రీ కందుల ఓబులరెడ్డి

కార్యదర్శి, ఆం. రా. గ్రా. సం.

ఎంతటిబాధలను కలిగించుచున్నాయో ఆలోచించండి. కాశ్మీరుసంస్థాన ప్రభువు సకాలంలో భారతయూనియన్లో విలీనమగుటకు చేయవలసిన నిర్ణయము ఆలస్యమగుటవలననే కాశ్మీర్ ప్రాంతమంతయు ప్రపంచసమస్యగా మారడం జరిగింది. అనుదినం 20 లక్షల రూపాయలవ్యయం 8 మాసముల పర్యంతంగా ఖర్చు చేయవలసివచ్చినది. ఇంతటిగూడా తేమలక చివరకు భద్రతా సంఘముయొక్క రాయబారం చేయడం, దానివలన కలిగిన మరొకరకమైన కష్టనష్టాలు, వసందరకు సుస్పష్టమే. నేటి ద్రవ్యోల్బణంకూడా హెచ్చుగాదానివిపరిణామమే.అటులనే హైదరాబాదు సంస్థానసమస్యకూడా. సకాలంలో స్వయంనిర్ణయంపై భారతయూనియన్లో చేరుటకు ధిక్కరించినంత మాత్రమున యేర్పడిన చిక్కులు వర్ణనాతీతం.

రెండుసంస్థానములు యింతటి వ్యయప్రయాసలకు, కల్లోలాలను కలిగించినప్పుడు వీటితో పాటు దేశంలోని మిగత ఆరువందల సంస్థానములు ఒక్కుమ్మడిగా తిరుగుబాటు సల్పినట్లయితే మనఅవస్థ మరంతటి భీషణంగావుండేదో ఊహాతీతం. ఈ మహాగండము నుండి సర్దారు వల్లభాయిపటేలు యొక్క ప్రజ్ఞాధురీణతవలననే దాటగలిగితిమి.

మన ప్రధాని పండిత జవహరులాలు నెహ్రు నుడివినట్లు బాహ్యశత్రువులతో పోరుట కొంత సులభమేమో కాని అంతఃశత్రువులతో పోరుట (ఇంటి దొంగను ఈశ్వరుడును పట్టలేడన్నట్లు) సాంఘిక కులమత తత్వముల నాధారంగా జేసుకొని హిందూమహాసభ, ఆర్. యస్. యస్. ఒకవంక, మరోవంక కమ్యూనిస్టులు, సోషలిస్టులు, కార్మికలోకంలో అసంతృప్తిని, అసహన జ్వాలలను రెచ్చగొట్టి దౌర్జన్య పద్ధతులద్వారా ప్రజల ప్రభుత్వమైన కాంగ్రెసు ప్రభుత్వము కూలద్రోసి తమ తమ పార్టీ నియంతృత్వాలను నిర్మించుకొనవలయునని కుట్రప్రచారం చేయుచున్నారు. ఇదంతా మన అనుభవములో చూస్తున్నాము.

సోషలిష్టులునిన్న మొన్నటివరకుకాంగ్రెసులో వుండి, జాతీయకాంగ్రెసుచేసిన త్యాగాల ఫలితంగాను, కాంగ్రెసులోవుండే మహానాయకులు కొందరు బహు ధార్మికంగా వారిచ్చినప్రోత్సాహము వలననూ పొందినబలమును "అన్నమిం వాసములు లెక్క పెట్టినట్లు" కాంగ్రెసునే సమూలంగా నాశనము చేయుటకుప్రయత్నించుచున్నారు.

త్రిపురికాంగ్రెసునుండి నేటివరకు ఒక్క 42 ఉద్యమమున దప్ప ప్రతి ప్రధానఘట్టములోను సోషలిష్టులు దూరదృష్టిని, రాజకీయ విజ్ఞతను ప్రదర్శించజాలక పోయారు. యిప్పుడూ వారి

విధానం, అస్థిరత్వం, చాంచల్యము, అభివృద్ధి నిరోధకము, దేశానర్థదాయకంగా వుంటూనే వుంది.

త్రిపురి కాంగ్రెసు అధ్యక్షులుగా సుభాష్ బాబు పోటీచేయుటకు కారకులయ్యారు. అటు తరువాత అన్నివిధాలా ఆయనతో సహాయ నిరాకరణ చేసి, కాంగ్రెసులోని కొందరు పెద్దలు ఆయనను దించవలయునని చేసిన ప్రయత్నముల పట్ల తాటస్థ్యము వహించారు. ఈ ఒక ఉదాహరణ చాలును వారి రాజకీయ చాంచల్యమును పేర్కొనుటకు.

1941-లో వ్యక్తి సత్యాగ్రహము పట్ల, గాంధీజీ నాయకత్వముపట్ల వారు తమ వ్యతిరేక భావమును ప్రదర్శించి సత్యాగ్రహమార్గమునే ఎరిహసించారు. ఆనాటి స్వాతంత్ర్యము ఇంత త్వరలో వస్తుందని వారు తలపోయలేదు. ఇంకను దీర్ఘకాలం స్వాతంత్ర్యపోరాటము కొనసాగించవలసియుండు నని తలంచిరి. రాజ్యాంగ రచనా సభను, దాని ప్రాముఖ్యమును శంకించిరి. అందుకు దానికే [illegible] వలయునన్నరు. [illegible] ఆధ్వర్యమునుండి శ్రీ [illegible] కమలాదేవిని ఉపసంహరించుకొనునట్లు చేసిరి. దానియొక్క యదార్థ స్వరూపమును గుర్తించ [illegible] లేదు. అప్పుడు అయోగ్య [illegible] శము [illegible] వారు. సంయుక్త రాష్ట్ర [illegible] స్థానములను తమ [illegible] వల్లభ పంత్ [illegible] కాంగ్రెసు [illegible] అందుకు వారికోరికను మన్నించనందుకు పోటీచేసి డిపాజిట్లుసైతం కోల్పోయిరి. [illegible] కాంగ్రెసులోనే వుంటూ కాంగ్రెసు బొంబాయి కార్యవర్గ ఎన్నికలయందు అధికార కాంగ్రెసు అభ్యర్థులకు తమ పార్టీతరఫున అభ్యర్థులను నిర్ణయించి పోటీచేయించి క్రమశిక్షణకు వ్యతిరేకంగా వ్యవహరించారు.

మారటు కాంగ్రెసులో కాంగ్రెసు ఆశయములకు సంబంధించిన జయప్రకాశ్ తీర్మానము పట్ల తమపూర్తి సంతృప్తిని ప్రకటించిరి. కాంగ్రెసు నాయకత్వములో సంపూర్ణ విశ్వాసము కలిగియున్న శ్రీ ఆచార్య రంగాగారి ఆశీర్వాదమును బలపరుస్తూ ఇంతమాత్రము చాలదని కొంత అసంతృప్తిని ప్రకటించారు.

మధ్యజరిగిన ప్రభుత్వానికి, పెట్టుబడిదారులకు కార్మికులకు పారిశ్రామిక ఒడంబడిక పర్చలో తమప్రతినిధి పాల్గొని, ఒడంబడికకు పూర్ణామోదమును కనపరచి ఆ వదనాడే బొంబాయిలో సమ్మెలను ప్రోత్సహించిరి. [illegible] కమ్యూనిస్టులను [illegible] వంటి జాతీయ ట్రేడ్ యూనియను [illegible] ట్రేడ్ యూనియన్లతో చేతులుకలి[illegible] వారివలన [illegible] రైల్వేపనివారల ఫెడరేషన్‌కు అధ్యక్షులుగా వున్నారు.

[illegible] దేశ[illegible] ప్రభుత్వము [illegible]



రచయిత

[illegible] చేయవలెనని [illegible] ప్రయత్నించిరి.

[illegible] సమ్మెలను ప్రోత్సహించు [illegible] కమ్యూనిస్టులను అరెస్టుచేయుటకూడదని సోషలిస్టు మహానాయకులు ప్రతిఘటించిరి. నెత్తిన నోరుపెట్టుకొని రవాణాను నిరోధించు రైల్వే సమ్మెను, [illegible] మలయందు సమ్మెలకుచేయించ [illegible] మహాపరాధికరం. అందువలన ఇప్పటికే క్లిష్ట పరిస్థితులయందున్న ఆహారసమస్య [illegible] పోవుటవలన మరింత క్లిష్టతరముకాగలదు. [illegible] నాయకులు, ప్రభుత్వము సమ్మెలు చేయించవలదని ఎంతగా ప్రతిఘటించినను వినక రైల్వేపనివారల ఫెడరేషన్ చేత సమ్మె చేయించెదమని నోటీసునిచ్చుటద్వారా [illegible] నాయకులమాటలను [illegible] సమ్మెసలుపుటకు నిశ్చయించిరి. జయప్రకాశ్ ఫెడరేషన్‌కు అధ్యక్షుడుగా వున్నాడే కాని, [illegible] అతని పలుకుబడి లేదు. [illegible] నొకటి. కమ్యూనిస్టులు తమ స్వార్థముకొరకు [illegible] వుపయోగించుకొన్నారేగాని ఈ రైల్వేకార్మికుల ఫెడరేషన్ ([illegible]) అనగా [illegible] కమ్యూనిస్టులు [illegible] సత్యమును [illegible] నిరంజనులకపోయిరి. [illegible] తన అభీష్టానుసారం స్వారిచేయుచున్న [illegible] దాని యొక్క [illegible] దానిపై [illegible] ప్రభుత్వం [illegible] జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుయొక్క [illegible] సమ్మెలు [illegible] ప్రదర్శించుచు చేరారు. [illegible] పూనుకొనరని [illegible] గాంధీగారు చనిపోయినప్పుడు [illegible] ఆర్. ఎస్. ఎస్. [illegible] ప్రయోగించుకొన్న [illegible] యోగించు [illegible] బట్టి ప్రయత్నించిరి. [illegible] రక్షకుడైన వల్లభాయి [illegible]

కాని కారణమనిరి. వీరు ప్రభుత్వమునుండి వైదొలగవలయుననిరి. అప్పట్లో సోషలిస్టు నాయకులు చేసిన ప్రకటనలు, చేసిన యత్నాలు మానవమాత్రులకు గౌరవము చేకూర్చజాలనవి. అయితే రష్యాదేశము వంటి ... దేశము కాక పోయినట్టి మహాత్ముని యొక్క ..., అహింసా ప్రేమలయొక్క పడుగు పేకలతో ... సంస్కృతి కలిగినది కాబట్టి మన జవహరు పండితుడు, మన సర్దారు స్టాలిన్ ట్రాట్స్కీలవలె విరోధించి దేశాన్ని అరాజకము ... పాలములో ముంచక ... మరింత గాఢానురాగంతో సమ్మేళనంపొంది భారతదేశము ను కమ్యూనిస్టులు, సోషలిస్టులు, ఆర్. యస్. యస్ వారు పన్నిన కుట్రను భేదించి దేశమును రక్షించిరి.

సోషలిస్టులు చెప్పేదొకటి, చేయునదొకటి. వారి వివాదాలు వ్యక్తుల ఆశయాల్లో పొడుపు తారు. కాని చేతలుమాత్రం క్షుద్రహితములు. తమపార్టీని ఎలపర్చుటకు ఎంతదూరమైనా వెళ్ల గలరు. ఒకవంక కులమతవర్గభేదరహితమైన సామ్యవాదం కావాలంటారు. మరోవంక కులతత్వ వాదుల సహాయమపేక్షిస్తారు. మహారాష్ట్రంలో "ఠాక్రే" అనే ఒకకరడుకట్టిన కులతత్వనాయకుణ్ణి "మహాత్ముడు" ... అంటూ ... వారిని అర్చించాడు. ఇట్లు పాండుచ్చేరిలో ఆశ్రమజీవితమును గడుపుచున్న అరవిందఘోషుగారికి విప్లవము చేసి దేశాన్ని రక్షించవలెనని వారిని ప్రా[illegible]ముచేస్తారు. ఇటు ఆంధ్రదేశములో ప్రజలను ... స్వేదములపై మేడలు గట్టి విలాస – వినోదాలననుభవించు విజయనగర మహారాజు ... మహాత్ముని కోట అంటూ మురిసిపోతారు. ఈఒక్క సాదృశ్యము చాలు. సోషలిస్టుల నైతిక పతనమును రుజువుచేయుటకు.

సోషలిస్టులకు ... కమ్యూనిస్టులకువలెనే మార్క్సిజంలో విశ్వాసమున్నది. ఈనగ్నసత్యాన్ని మాటిమాటికి ఒప్పుకొంటూనే వున్నారు జయప్రకాష్. మార్క్సుసిద్ధాంతులకు పల్లెటూరుల అభివృద్ధిలో నమ్మకం శూన్యం. రైతులు విప్లవంలోను అభివృద్ధిలోను నమ్మకం లేదని మార్క్సుయొక్క సిద్ధాంతం. వారికి మిల్లు కార్మికుల నియంతృత్వములోనూ, దౌర్జన్యాలలోనూ అపరిమితవిశ్వాసం. మార్క్సు రైతులు మన్నుపోతుజాతివారని తెగనాడిరి. ఈనాటికైనా రైతువర్గం కూలీనియంతృత్వము సాధించుటకు రైతాంగవర్గమే వినాశనము కాకతప్పదనిరి. అందువలన కమ్యూనిస్టులు సోషలిస్టులు గ్రామీణప్రజలను ముఖ్యంగా రైతాంగానికి నాయకత్వం ... నిజమైన నాయకత్వము, వాక్, సభా, పత్రికా, స్వాతంత్ర్యము, నిమ్నోన్నతాలులేని సమతా సాంఘిక, ఆర్థిక, రాజకీయ ప్రభుత్వాన్ని కట్టగలిగిన, ఏర్పరచగలిగిన, రాజకీయసంస్థ ఒక జాతీయ కాంగ్రెసుమాత్రమే! మనకాంగ్రెసు జీవులు కమ్యూనిస్టులయొక్క కులతత్వవాదులపార్టీ అవకతవక మాయలకులోను గాక, కాంగ్రెసుసంస్థలో ... ప్రతిష్ఠ ... కాంగ్రెసును బలపరుచుకొంటూ మన ఆశయమైన "రైతుకూలీ ప్రజారాజ్య" స్థాపనకై నడుములుబిగించి కృషిచేద్దాము.

చైనా

రచన
'హంస'

రష్యన్ వార్తాసంస్థకు చెందిన "సోవియట్ న్యూస్" అనే పత్రిక ఇటీవల ఒకకథను ప్రచురించింది.

యుద్ధ వడగాడ్పులకు శోషిల్లిన ఒక చిన్న చైనాపట్టణమది. నడిబజారులో కూర్చొని, ఒక వృద్ధచైనీయుడు పగిలినగిన్నెలకు అతికేమందును అమ్ముతున్నాడు. బీటలువారిన ఒక పింగాణీ కప్పును పట్టుకొచ్చి, అతికిపెట్టమని కోరుతూ, ఒక చైనాయువతి డాలర్ నోట్లకట్ట నొకదానిని అతనిచేతిలో పెట్టింది. అమెరికాలో అచ్చువేయబడిన 'ఆ చైనీస్‌డాలర్' నోట్లనుచూస్తూ ఆయువతిని ఎగాదిగాపరికించి, ఆ వృద్ధుడు, "లోహపుపాత్రలకేగాని, పింగాణిసామానుకు ఈమందు అతకలేదు...నోట్లయితే, సరిక్రొత్తవి చక్కగా ముద్రింపబడి నిగనిగ లాడుతున్నాయి..."అని చప్పరించాడు. దారినపోతూవున్న ఒక అమెరికన్ సైనికుడు వీరి సంభాషణనువిని "అన్నినోట్లుయిచ్చినా అతకదా?" అన్నాడు ఆదోరకంగాచూస్తూ. "అతకదుబాబూ...మా పింగాణీ అలాంటిది. ఇప్పటికి ఇరవైఏండ్లుగా చూస్తున్నాను. ఎన్ని అమెరికన్‌మందులువేసినా ప్రయోజనంలేకపోయింది. పగిలినబీట పెద్దది కావడంతప్ప, కాసింతకూడా అతుక్కోలేదు" అన్నాడు ఆవృద్ధుడు. ముసలివాని మాటల లోని ధ్వనివిని "అతుక్కోకపోతే పగలగొట్టి అవతలపారెయ్ క్రొత్తదివస్తుంది" అంటూ హేళనగాచూస్తూ చేతిలోని కమిచీకర్ర విసురుకొంటూ చక్కా నడిచిపోయాడు ఆ అమెరికన్ సైనికుడు.

వినోదార్థమో, వివేకార్థమో 'సోవియట్ న్యూస్' పత్రిక ప్రకటించిన ఈకథ, చైనా సమస్యాపరంగా విపులార్థం ప్రతిపాదితమైవుంది.

'పగిలిన చైనాపాత్ర' యిక అతకదు! ఎన్ని అమెరికన్‌మందులురుద్దినా అది మరి అతకదు!! అంతే...!!!

* * *

చైనాప్రజలకు [illegible] రెండుదశాబ్దాలమీద [illegible] గడిచిపోయాయి-నేటికి ఇరవైరెండేండ్లనాడు-చైనాపై సర్వాధిపత్యాన్ని సంపాదించి, 'షాంగ్‌హై' నగరంలో చైనీయ కమ్యూనిష్టు నాయకులను ఏమహాత్ముడా చిత్రవధచేయించాడో-జనరలిస్సిమో 'మార్షల్ ఛియాంగ్ కై-షేక్' చైనాను [illegible] చితికగొట్టాడు. ఆనాడు అతడిధాటికనిలువలేని కమ్యూనిష్టులు, దక్షిణచైనాలో తమ 'కమ్యూనిస్టురాజ్యాన్ని' వేరుగా నెలకొల్పుకొని, భూసంస్కరణల నమలుపరచి 'ఛియాంగ్-చైనా' కు ప్రతిప్రభుత్వాన్ని నెలకొల్పుకొన్నారు. కాని, తరుణప్రాయపు స్వతంత్రరాజ్యమైన ఆ కమ్యూనిష్టుచైనా, ఛియాంగ్ దండయాత్రలకు తాళలేకపోయింది. తుదకు 1934 లో, ఐదు దండయాత్రల అనంతరం ఛియాంగ్ ఆ దక్షిణ చైనీయరాష్ట్రాలను ఆక్రమించి కమ్యూనిష్టులను తరిమివేశాడు.

తరిమివేయబడిన ఆకమ్యూనిష్టులు పశ్చిమ చైనాలో 'షువాన్' రాష్ట్రాన్ని పీఠంగా ఏర్పరచుకొని, మరోక్రొత్త కమ్యూనిస్టురాజ్యాన్ని స్థాపించుకొన్నారు. ఆస్థాపనాదికాలన్ని 1937 నాటికి పూర్తిగాను 'కమ్యూనిస్టుచైనా' సంపూర్తిగా దిటవుచెందింది.

చైనాదేశం-కమ్యూనిస్టుచైనాగాను, కొమింటాంగ్ చైనాగాను-రెండు చెక్కలై, నాటి నుండి నేటివరకు 'సుందోపసుందుల' చరిత్రను ప్రాచ్యఖండంలో అంతులేకుండా సాగిస్తూ వచ్చింది.

షుమారుపుష్కరంనుండి చైనాచీడ ప్రాచ్యఖండానికి ఒకపీడగాను, పశ్చిమఖండానికి ఒక పరిగపంటగానూ పరిణమించడమేగాదు-నేడు 'చైనాసమస్య' ప్రపంచరాజకీయాలకే ఒకముసలంగా ముందుకవచ్చింది.

చైనా 'సుందోపసుందుల' కథ కేవలం అంతరంగిత సమస్యే అయినా-ఆ 'కథ' కలహానికి దారితీయడంతో-అంతరంగిక సమస్య అంతర్జాతీయ సమస్యగా పరిణమించింది.

ఇద్దరు తగవులాడుకొంటూరంటే, 'తగువరి'గా తయారయ్యే మూడోవ్యక్తి ప్రవేశానికి అవకాశం అయాచితంగానే లభిస్తుంది. అందునా ఆ తగువు ఆశయాలకు సంబంధించినదైతే - అందు ప్రవేశించగోరే ఏ అల్పశక్తికైనా మరింత సులువైన అవకాశం లభ్యమవుతుంది-

చైనా [illegible] ఆశయాలకు సంబంధించినది, 1911 తో సమాప్తమైన 'విప్లవం' ఫలితంగా 'మంచూ' రాజవంశం స్వరూపనాశనమైంది. వెంటనే చైనా భాగ్యవిధాత సన్-యాట్-సేన్ 'చైనా రిపబ్లిక్'ను స్థాపించి, 'నాంకింగ్' నగరాన్ని పీఠంగాచేసుకొని నవ్యవ్యవస్థానిర్మాణాని కుపక్రమించాడు.-

ఒక మహావిప్లవకార్యంగా ఉద్భవించిన 'సోవియట్‌రష్యా' నవ్యస్వరూపాన్ని చైనాలో కూడా సాక్షాత్కరింప చేయవలెనని అతడు పటుతరప్రయత్నాలను చేశాడు. రష్యన్ విప్లవ రాజకీయవేత్తలను చైనాకు రప్పించి, చైనా విప్లవయువకులను రష్యాకు పంపించి-నవ్యప్రజావ్యవస్థ నిర్మాణానికి మొదటిపాఠాలను వల్లింప నారంభించాడు.

ఆ పాఠాలలో పరిణతప్రజ్ఞ నార్జించిన

చియాంగ్-కై-షేక్ ఆధారంగా 'నవచైనా' పుట్టుకు పొందుతుందనే సన్-యట్-సేన్ కలలు అతని మరణంతో కల్లలైపోయాయి- 1925 మార్చిలో అతను మరణించినప్పటి నుండి చైనా అంతర్యుద్ధానికి లోనైపోయింది.

సన్ ఎట్-సెన్ నిర్మించిన 'కొమింటాంగ్' పక్షానికి అధినేత అయిన చియాంగ్ కై-షేక్ కమ్యూనిస్టు [illegible] అనటువంటి [illegible] తాల నడుమనే జనించిన స్వల్ప [illegible] యాలు తుదకు అగ్నిమయంగా పరిణమించాయి-

ఇరువురికున్న 'ప్రజాస్వామ్య' సిద్ధాంతాలొకటే కాని, రష్యాను ప్రత్యక్షంగా అనుసరించవలసిన కమ్యూనిస్టువర్గాల అభిప్రాయం చియాంగ్‌కు అవగాహన కాలేదు. 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి' అంటూ రష్యాయిచ్చిన నినాదంలో చియాంగ్‌కు అదోకవిధమైన 'సామ్రాజ్యవాదం' ప్రతిధ్వనించింది. ఆశయాలు ఒకటే కావచ్చు. అంతర్గతమైన ఆశయాలపరంగా ప్రపంచవ్యాప్త రష్యా అధిపత్యాన్ని చైనాలో కొనసాగనీయరాదు- అనే సంకల్పంతో చియాంగ్ కమ్యూనిస్టులకు కంటకప్రాయుడు అయిపోయాడు.

చైనా రిపబ్లిక్ స్థాపించబడిన తొలిదినాలలో రష్యానుండి సలహాదారుగావచ్చిన "బోరోడిన్" ప్రవర్తనలో "చైనాకురష్యా భావదాస్యం" [illegible]నికగింపి, చైనాపై రష్యాకు ప్రత్యర్థిగా మారిపోయారు. తన్మూలంగా స్వదేశంలోని కమ్యూనిస్టులకు కూడా అతడు ప్రజల ప్రత్యర్థిగా పరిణమించాడు. కమ్యూనిస్టు సుత్తాన్ని [illegible], ఈ ప్రధానమైన కుల సంస్కృతంగా [illegible] కమ్యూనిస్టువర్గాలు [illegible] ప్రబల శత్రువులుగా మారిపోయాయి:-

[illegible] అంకురించిన [illegible]గా పరిణమించడంతో [illegible] అతిక [illegible]నిక పీలుతేకుండా [illegible] పోయింది- [illegible] నాలు [illegible], [illegible]లు, ఐక్య [illegible] ఒకదానివెంబడి ఒకటి జరిగినా, [illegible] అయిపోయింది చివరకు- [illegible], చైనాను ప్రాచ్యఖండానికి [illegible] ప్రశ్నార్థకంగా తయారుచేసింది.

చైనా అంతట [illegible] ప్రశ్నార్థకంగా తయారు వడానికి కేవలం చైనీయ రాజకీయాలే గాదు- ఆ రాజకీయాలలో ప్రవేశించిన అమెరికా, బ్రిటన్, జపాన్, రష్యాల చర్యలుకూడా ప్రధానకారణాలైపోయాయి.

అంతర్యుద్ధ కలుషితమైవుండిన చైనాపై 1937లో జపాన్ జరిపిన దండయాత్ర చైనా చరిత్రను ఒకపక్కదారిని పట్టించింది. అన్యుల సహాయంలేకనే అంతర్యుద్ధాన్ని నెరపు కొంటూవచ్చిన 'చియాంగ్' జపాన్ పెండు మాత్రలతో రెండు విధాల దౌర్బల్యాలకులోనై పోయాడు. జపాన్‌ను ఎదుర్కోవడానికిగాను ఆయుధ ఆర్థికంగా సహాయాలకోసం, అతడు అమెరికాను అర్థించవలసివచ్చింది. అంగబల సమృద్ధికోసం అతడు, తోడి చైనీయకమ్యూనిస్టు సోదరులను కలుపుకోన వలసివచ్చింది. కాని, కడుపులోలేని ప్రేమ కౌగలించుకొంటే రానట్లు కమ్యూనిస్టులతో జరిగిన కలుపుగోలుతనంఅతడికి పనంగాను కలిసిరాలేదు. అంతట ఆరాజీతత్వం భగ్నయింప, కమ్యూనిష్టులుతిరిగి విడిపోవడంతో చియాంగ్ ఒకవైపున జపాన్‌తోను, మరియొక వైపున కమ్యూనిష్టులతోనూ సంగ్రమాన్ని నెరుప వలసివచ్చింది.

ఈక్లిష్టదశలో అతడు అనుకోకుండానే, కాదు, కష్టారామూ స్తేనే అమెరికాకు క్రిమేణా అమ్ముడుపోయాడు...! యుద్ధావకాశాలను, అర్థిక, ఆయుధసహాయాల కృతంగా, వినియోగించుకొని, అమెరికా చైనాను పూర్తిగా ఆక్రమించింది.-

ఇంతలో ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామం [illegible] తరుణాన్ని పురస్కరించుకొని-చైనాను అమెరికా అన్ని విధాలా దగ్గరకు చేరదీసి, తన ఆధిపత్యాన్ని సుస్థిరంచేసికొన్నది-

జపాన్‌ను ఓడించడంకోసం- అమెరికా చైనాను అనేకవిధాలుగాకూడా గట్టుకొన్నది [illegible]గా చైనాలో భుక్తమవుతూవుండిన ప్రత్యేకాధికారాలను, అమెరికా బ్రిటన్‌లు 1942 లో వదులుకొని, చైనాకు అగ్రరాజ్యాలలోస్థానాన్ని కల్పించాయి. మిత్రరాజ్యాధినేతలలో చియాంగ్ కూడా ఒకడుగా గణింపబడినాడు. ఈ అగ్రస్థాయిని చూచుకొని, చియాంగ్ చైనాను అమెరికాకు ఒక యుద్ధస్థావరాన్ని చేసిపెట్టాడు- చైనాకు కించిత్ [illegible] లభించింది. అమెరికానుండి ఆయుధాలే గాక, అంగబలమేగాక, ఆహారధాన్యాలు కూడా చైనాకువిమానాలద్వారా వర్షించాయి. చైనా సైన్యాలకు తరఫీదునిచ్చి అమెరికన్ సైన్యాలు జపాన్‌తో చైనాలోనే యుద్ధాన్ని సాగించాయి

ఇందుమూలంగా చైనా, అమెరికాకు ఒక 'సేవకదేశం' గా మారిపోయింది...

జపాన్ చిత్తుఅయి, రెండో ప్రపంచయుద్ధం ముగిసినా యుద్ధకాలంలో చైనానేలపై బిగిసిన అమెరికన్ 'భరామేకు' లు ఇంతవరకు - [illegible]

పడలేదు. చైనా ఆర్థికచక్రం ఇంకా 'అమెరికన్ డాలర్' ఇరుసు ఆధారంగానే తిరుగుతుంది.—

జపాన్ యుద్ధ సమాప్తితో— 'అగ్రరాజ్య పంచకం లో' చియాంగ్‌కు స్థానం విలుప్తమైపోయింది— అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా' లు నాలుగున్న అగ్రరాజ్య చతుష్టయంగా మిగిలిపోయాయి. అగ్రరాజ్యాలలో 'కుర్చీ' ఎత్తివేయబడడంతో చియాంగ్ అమెరికాకు 'పరాన్నభుక్కు' లా తయారైనాడు. పరాన్నభుక్కుకు ప్రాణాధారమేది? అమెరికా పెట్టినదే అన్నం; కట్టినదే గుడ్డ, నడపినదే కార్యం!

దీనికితోడు ఈ యుద్ధసమాప్తి ఫలితంగా మరో ప్రమాదంకూడా దాపురించింది.

అణుబాంబుదెబ్బతో ఒక్కసారిగా అకస్మాత్తుగా యుద్ధం ముగియటంవల్ల చైనాలో చిందరవందరగా చెదరివున్న జపాన్ సైన్యాలను నిరాయుధుల చేయవలసిన అవసరాన్ని అవకాశంగాతీసికొని, ఉత్తరచైనాలో కమ్యూనిస్టులు అపారంగా జపాన్ ఆయుధాలను సంపాదించారు. నిరాయుధులనుచేయడం న్యాయమైన పని అయినా, ఆపనిని అదిపూర్తిచేసి, వాటనన్నిటినీ కమ్యూనిస్టులకు కట్టబెట్టినట్లు అనేక ఆధారాలున్నవని అమెరికా ప్రకటించింది.

కాని, దక్షిణచైనాలోని జపాన్ సైన్యాల నుండి అన్ని ఆయుధాలను అమెరికా లాగుకొన్నది. 'నిరాయుధులనుచేయడం' అనే ఈ పనివల్ల అటు కమ్యూనిస్టులూ శక్తివంతులైనారు, ఇటు అమెరికా బాగుపడ్డది. మధ్య 'మావో-సె టాంగ్-ఛియాంగ్' మాత్రమే రెండింటికీ చెడిన రేవడిఅయినాడు.

నూతన ఆయుధబలంతో కమ్యూనిస్టులు విజృంభిస్తూవుంటే అమెరికావద్ద బిచ్చమెత్తిన ముష్టిఆయుధాలతో ఛియాంగ్ పోరాడవలసి వచ్చింది. అసలే పరాధీనబలుడైన ఛియాంగ్‌కు ఇది మరింత దౌర్బల్యకారణమైపోయింది.

పరిస్థితుల ప్రభావంవల్ల వచ్చిన ఈ పల్లటింపులకుతోడు ఈతిబాధలుకూడా ఛియాంగ్‌ను చుట్టుముట్టాయి—


ఏండ్లతరబడిగా యుద్ధం సాగుతూ వుండడంవల్ల చైనాస్థితి దయనీయమైపోయింది— వ్యవసాయం నడువలేదు; నడచినదైనా చేతికి దక్కక శత్రుపరమై పోతూవచ్చింది. ఉత్పత్తి కుంటుపడటంతో ప్రజల ఆర్థికశక్తి క్షీణించింది. ఇందువల్ల చియాంగ్ ప్రభుత్వం ధనికవాదుల దయాధర్మ దాక్షిణ్యాలకులోనైపోయింది. కూమింటాంగ్ పక్షంలో ప్రాబల్య అవినీతి, ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతి— దేశాన్ని నిశ్శబ్దంగా అంతకంతకు క్షీణింపజేస్తున్నాయి. ప్రజలనెత్తిన పన్నులు పెట్టింది. యుద్ధనిర్వహణం కోసం ఇక నోటును అచ్చొత్తుతున్నది. ఆర్థికశాస్త్రవేత్తల అంచనాలనుబట్టి — చైనాలో పదేండ్లనాటికంటె ఈనాడు అమలులోవున్న కరెన్సీ 12,000 లక్షల రెట్లు. ఎంతో పెద్దపెద్ద పిపులుగా పప్పుకొవాలంటే—ఒక పెంచినిండా కాగితాలను కొనితెచ్చుకోవలెనంటే ఒకరిక్షానిండా కాగితపునోట్లు కట్టలుగా వేసుకొని వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందంటే— చైనా కరెన్సీవిలువ అర్థమవుతుంది. అసలు చైనా కరెన్సీని చైనాలోనే ముద్రించవలెనంటే— ఒక డాలర్‌నోటుకు ఉంచుకున్న దానికంటె ఖర్చుఅవుతూవుంది. అందుచేత ఆనోట్లు నన్నిటిని ఇటీవల అమెరికాయే అచ్చువేసి చైనాకు ఇస్తున్నది—

చైనా కరెన్సీ ఇంతటి నిష్పత్తిలో వుండగా చైనా దారిద్ర్యాన్నిగూర్చి చెప్పగల భాష లేదనడం అత్యుక్తికాదు—

ఛియాంగ్ చైనా పట్ల నిష్పక్షపాతంగా చెప్పడానికి సమస్య ఉన్నది

—కొరవ 67-వ పేజీలో

రంగాజీ



ఆచార్యరంగా, వారిసోదరులు లక్ష్మీనారాయణ, వెంకటప్పయ్య
ప్రాథమిక పాఠశాలలో



★

రంగా సోదరి
లక్ష్మమ్మ
సోదరులు వెంకటప్పయ్య

★





భారతీదేవితో ఆచార్య రంగా





ఆచార్య రంగా

భారతీదేవి

బర్మాలో







రంగా, లింగం వీరభద్రయ్య
వాసిరెడ్డి శ్రీకృష్ణ
ఆక్సుఫర్డ్ విశ్వవిద్యాలయంతో









ఇంగ్లండులో రంగా సహపాఠి
పార్టి థామ్సన్ వీరిప్పుడు!
ఇంగ్లండు ప్రభుత్వంలో
లేబరు మెంబరు





★

అఖిలభారత కిసాన్ కాంగ్రెస్
స్థాపకులు యిందులాల్ యాగ్నిక్,
సహజానంద సరస్వతి,
ఆచార్యరంగా

★



★

ఆచార్యరంగా కోపెన్‌హాగన్
అంతర్జాతీయ వుత్పత్తిదార్ల మహా
సభకు వెళ్ళివచ్చిన సందర్భంలో
బెజవాడలో జరిగిన అఖండ
సన్మానం

★

[ఈచిత్రాలన్నీ విజయవాడ దేశి కవితామండలివారి సౌజన్యంతో ప్రకటితము]

[43వ పేజీ కొనసాగింపు]

దానికి తోడు– ఆటు కమ్యూనిస్టుచైనా– అన్ని విధాలా అభ్యుదయరూపాన్ని అందుకొనసాగింది. భూమి సంస్కరణలు, కుటీర పరిశ్రమలు మొదలైనవి అమలుజరిగి దారిద్ర్యం నశించింది. సర్వ సమానత్వ సిద్ధాంతం అమలునందుతూ వుండడంవల్ల 'కూమిన్‌టాంగ్-చైనా'లోని ప్రజలుకూడా అందుకు ఆకర్షితులైనారు. 'కూమిన్‌టాంగ్' పక్షపరిపాలనలో అన్ని ఈతిబాధలతోను చితికి శీర్ణమైన ప్రజానీకం 'విముక్తి' కోసం రెపరెపలాడుతూ, కమ్యూనిస్టులకు అనేకరీతులుగా సహాయపడ నారంభించారు.

అయుధబలము, సంకల్పశక్తి ఇనుమడించిన కమ్యూనిస్టులకు దేశపరిస్థితులు, ప్రజాభిమానము కూడా కలిసిరావడంవల్ల వారి యుద్ధరథం ఈ మధ్య నల్లేరుపైబండివలె నడువసాగింది. చివరకు ఆరథం నేడు నాంకింగ్ నగర శివారులను ధణధణలాడిస్తున్నది.

'చైనా భాగ్యవిధాత'గా పంచఖండాలలోనూ ప్రఖ్యాతిసార్జించిన ఛియాంగ్-కే-షేక్ ఆశలు అడియాసలైనవి; 'జాతీయత' అతనిని దురాగ్రహునిచేసింది. అయినవారితో విరోధపడి, దేశాన్ని అన్యులకు అమ్మేశాడు. చివరకు అతనిస్థితి అందరిచేతా ఈసడింపుకు ఆస్పదమైపోయింది. 'కమ్యూనిస్టుల' విజాతీయత్వంపైఅతడి ఆగ్రహారం అతడిచేత చేయరాని పనులనుచేయించి తుదకు అతనిని అన్నివిధాలా ఉపయోగించుకొనినవారే అతణ్ణి అనేకవిధాల విమర్శించ నారంభించారు. ఈ సందర్భంలో– 'ఛియాంగ్' వ్యక్తిత్వం ప్రపంచదేశాల నాయకులకు ఒక చక్కని గుణపాఠంగా వినియోగపడితే......

* * *

ఛియాంగ్ పతనం పూర్తిగావస్తోంది. కూమిన్‌టాంగ్ పక్షం పూర్తిగా కూలిపోతే, ఛియాంగ్ వ్యక్తిత్వం మిగిలివున్న ఏమాత్రమైనాకూడా పతనమైపోతుంది– ఇక దీనిని ఆపగల శక్తిలేదు. అతనికి ప్రతిఘటించిన అమెరికా, పూర్తిగాకాకపోయినా, చాలావరకు చేతులు కడుగుకొన్నది. చైనాలో ఛియాంగ్ అనంతరం ఏర్పడిన ఏ మంత్రివర్గముకూడా కొన్నాళ్లపాటు నిలిచి నీడ చేరలేక పోతున్నదంటే– 'కూమిన్‌టాంగ్-చైనా' దుస్థితిఅర్థమవుతుంది.– మృత్యుముఖంలో వున్న కూమిన్‌టాంగ్ పక్షాన్ని బలపరచి కొందరు నిష్పక్షపాతులు నడిపిన అన్ని రాజీప్రయత్నాలున్నూ వృథా అయినవంటే కూమిన్‌టాంగ్ ప్రతిష్ఠకూడా బోధపడుతుంది.

కూమిన్‌టాంగ్ నిలువలేదు – నిలుపగలశక్తి దానికి ఏనాడో పోయింది. రెండో ప్రపంచ యుద్ధకాలంలో చైనారంగమందు అమెరికన్ సేనల సర్వసేనానిగాను, చైనాలో రాయబారిగాను పనిచేసిన జార్జిమార్షల్ రాజీప్రయత్నాలకు ఛియాంగ్ కలిసిరానినాడే–అతని పతనం ప్రారంభమైనది. తదుపరి బర్మా రంగంలో అమెరికన్ దళాధిపతిగా పనిచేసిన స్టిల్‌వెల్ విమర్శనలను వినకుండా ఏనాడు అతనిని తిరస్కరించుకొన్నాడో ఆనాడే ఛియాంగ్ పతనం మరింత సామీప్యమైనది– నేడు అతనిపక్షీయులే అతనికి సన్యాసమిచ్చి పంపించినారు.

అయితే– చైనాఅంతా, ఇక కమ్యూనిస్టుల పరమైపోతుందా? పోతే, దాని ఫలితాలేమిటి? అనే సమస్యలు ప్రపంచప్రజలను, ముఖ్యంగా పాశ్చాత్యదేశాలను మిక్కిలి కలవరపెడుతున్న సమయమిది.

ఈ కలవరపాటుకుకూడా తగిన కారణం లేకపోలేదు.

ఈనాటి చైనా సమస్యవెనుక అగ్రరాజ్య స్వార్థాలు సంఘర్షణ పడుతున్నవి. ఆ సంఘర్షణ ఫలితాలనుబట్టి చైనా సమస్య మారిపోగల అవకాశాలు లేకపోలేదు.

రెండో ప్రపంచయుద్ధం, ఏమిచేసినా, ఏమిచేయకపోయినా, ప్రజాస్వామిక శక్తులను బాగా పుంజీభూతం చేసింది– నేడు ప్రతి దేశంలోనూ సామ్రాజ్య తత్వమనేది ఏ రూపంలో వున్నా దానిపై ప్రజాశక్తి తిరుగుబాటుచేస్తున్నది. వెనుకటి "కేపిటలిజం" ఇక ముందు ఆ రూపంలోనూ, మరే రూపంలోనూకూడా వుండడాన్ని ప్రజ సహించలేనంత చైతన్యవంతమయింది.

అయితే యీ చైతన్యాన్ని తమతమ స్వార్థాలకు అనుగుణంగా త్రిప్పుకొని, తమతమ ఆధిపత్యాలను నెలకొల్పుకోజూచే ప్రబలశక్తులు కూడా ప్రపంచ రాజకీయాంగణంలో నేడు ఎత్తుకుపైఎత్తులు వేసుకొంటూవున్నాయి.

గతించినయుద్ధం అన్ని దేశాలను దుర్బలం చేసివేసింది. కాని, ఆదౌర్బల్యాలన్నిటినీ వికృతంగా బలంచేసుకొన్న దేశాలు రెండున్నవి. అవి అమెరికా, రష్యాలు. నేడు ప్రపంచాధిపత్యం ఈ రెండింటిలో దేనిది?

ఆ అధిపత్యంకోసం రెండున్ను పెనుగులాడుతున్నవి. "ప్రజాస్వామిక రక్షణకోసం" అనిచెబుతూ ప్రపంచదేశాలనన్నిటిని తనవైపు త్రిప్పుకోవడానికి అమెరికా అన్నిహంగులు ఏర్పరచుకొన్నది. ఆకలిగొన్న దేశాలకు ఆహారం పంపిస్తున్నది. డబ్బులేనిదేశాలకు డాలర్ అప్పులిస్తున్నది. 'మార్షల్ ప్రణాళిక'తో మంత్రాలు వేయడమేగాక, దుర్బలదేశాలను కొన్నికొన్ని కూటాలుగాకూడా కూడగడుతున్నది. అట్లాంటిక్ సమాఖ్య, పశ్చిమయూరప్ సమాఖ్య మధ్యధరాప్రాంత సమాఖ్య అంటూ ఐరోపాలోనేగాక, 'పాశ్చాత్యదేశాల' సమాఖ్య అను పేరులో ఇటు ఆశియారాజ్యాల కూటమిని కూడా సృష్టింపజూస్తున్నదనే సూచనలుకూడా

గోచరమవుతూ వున్నాయి. 'ప్రజాస్వామ్యాన్ని' దిగమ్రింగి ప్రాచీన విజ్ఞానాన్ని మంటగలిపే 'కమ్యూనిస్టు పిశాచి'నుండి దేశదేశాలను రక్షించడానికే తాను ఈచర్య తీసుకొంటూవున్నట్లు అమెరికా సభాపతి ట్రూమన్ అసందిగ్ధంగా చేయెత్తి చెబుతూవున్నాడు.

అమెరికా చేస్తూవున్న ఈపనులన్నిటికి ఎదురు దెబ్బలు తీయడానికి రష్యా పరోక్షంగాను, ప్రత్యక్షంగానుకూడా ఎప్పటికప్పుడు వ్యూహాలను పన్నుతూనేవుంది. ముందుగా 'కొమిన్ ఫారమ్'ను ప్రకటించింది. దేశదేశాలలోను కమ్యూనిస్టు వర్గాలకు వత్తాసియిచ్చి తిరుగుబాట్లను లేవనెత్తుతున్నది యూరప్‌ఖండంలో. అనగా, బ్రిటన్ ఫ్రాన్సు మొదలైన దేశాలలోని కమ్యూనిస్టులు "రష్యా దండయాత్ర వెడలివస్తే మాదేశంలోని కమ్యూనిస్టుల మందరము రష్యాకు సహాయంచేస్తాం" అంటూ ప్రకటనలుచేస్తూవుండడములోని రహస్యమిదే.

ఇట్లే ఇటుప్రాచ్యఖండలోకూడా కమ్యూనిస్టు విప్లవాలు పొంగుతూ వున్నాయి. ఇండో చైనా, ఇండొనీసియాలలో అవి లోలోన రాజుతూ వున్నాయి. మలయాలో అవి బాగా బలిమిడకేవచ్చింది. బర్మాలో కేవలం సాయుధ సంపూర్ణతయై సాగుతూవుంది. అందులోనూ చైనాలోని కమ్యూనిస్టు విజయాలు ఆయాదేశాలలోని కమ్యూనిస్టు విప్లవాలకు మరింత ప్రోత్సాహమిచ్చి వుండడంలో వింతలేదు. ఇంతేకాదు- 1947 లో కలకత్తాయందు జరిగిన "ఆసియా యువజన మహాసభ" ఆసియా దేశాలలో కమ్యూనిస్టు తిరుగుబాట్లకు ఒక పథకం రచించినదని- ఆ పథకాన్ని బట్టియే ఈతిరుగుబాట్లు అన్ని దేశాలలోను జరుగుతున్నవని- ఓ వాదం వున్నది.

వీటినిబట్టి చూస్తే- ప్రాచ్యదేశాలు ఇక కమ్యూనిస్టు తత్వానికి, అమెరికా నిర్వచించే ప్రజాస్వామిక తత్వానికి సంఘర్షణ కేంద్రాలుగా మారిపోక తప్పదనేది యదార్థం. ఈసంఘర్షణలో అమెరికా రష్యాలు ప్రత్యక్షంగాను పరోక్షంగానుకూడా పాల్గొంటవి. యుద్ధ 'ద్ధతిని రెచ్చగొట్టేవి ఆ అగ్రరాజ్యాలు- యుద్ధంచేసేవారు అమాయిక ప్రజలు. యుద్ధభూమిగా మారేది శాంతికేంద్రాలైన దేశాలు- అని చెప్పడం అత్యుక్తికాదు.

చైనా సమస్యకృతంగా, ఆసియాదేశాలలో కలుగుతూను, కలుగబోయేవి, పరిణామాలు ఇవే.!

ఈ పరిణామాలు వాటి దుష్టఫలితాలు ప్రపంచదేశాలు, అందునా ప్రాచ్య భూములు అనుభవించక తప్పదా? అనేదే నేటి ప్రాచ్య దేశ నాయకుల కెట్టెదుటవున్న పెద్దప్రశ్న-


ఈప్రశ్నకు తగినరీతగా ప్రత్యుత్తర మీయడానికే కాబోలు-భారత మహామంత్రి పండిత నెహ్రూ ప్రాచ్యదేశాలను సంఘటితపరుస్తున్నాడు-ప్రపంచంలోని ఏకూటంతోనూ చేరక, ప్రాచ్యఖండ ప్రశాంతిని రక్షించడంకోసం అతడు బహుళంగా శ్రమిస్తున్నాడు- క్షుభిత ప్రపంచానికి 'శాంతిని', శాంతికాయుకులకు విశ్రాంతిని ప్రసాదించడమే తనపరమలక్ష్యంగా అతడు చెబుతూవున్నాడు.

భారతదేశం అట్టి శాంతిసందేశమిస్తుందా ?

నవమాల



శ్రీ మదివర్తి
కొండమాచార్యులు



స్వామీ! వేంకటనాథ! తావక పదా
బ్జద్వంద్వ సేవాసుధా
ధామోన్నిద్రమతిన్: త్వదీయ గుణ గా
థావర్ణ యద్గీతికా
శ్రీ మాధ్వీరసపాన విస్మృతి కిరి
రిన్, నాదు మూర్ధమ్మునన్
ప్రేమాశీర్ణవ కుంకుమాక్షతల వ
ర్షింపంగదే మ్రొక్కెదన్.

దేవా! తావక చిత్కళాంశమును వ
ర్తింపంగనీవయ్యా! మ
ద్భావవ్యోమతలమ్మునందున; జడీ
భావాంధతా మిశ్రముల్
తావుల్ దూల, ప్రబుద్ధమై హృదయ క
ల్హారమ్ము చెల్వార; నా
నా విజ్ఞాన సుధామరాపగలు వి
స్నానమ్ముగా పారగన్.

స్ఫారశ్యామ మయూఖ హేమరుచులన్,
రాకా నిశాకల్లభ

స్ఫీతజ్యోత్స్నకలన్ హసించు భవద
క్షి ద్వంద్వశోభల్ ప్రభూ!
చేతఃప్రీతిగ మాపయింబఱపి ర
క్షింపంగదే! నీ పదా
బ్జాతంబుల్ మదినిల్పి కొల్చుకొనుటల్
భావించి మమ్మెప్పుడున్.

కలవారింటను పుట్టలేదయ ప్రభూ!
కర్పూర నీరాజన
మ్ములనెత్తంగ, సువర్ణ పుష్పముల సం
పూజింప, నెంతేని నె
య్యిలు లూరించెడు పాయసాన్నములనై
వేద్యమ్ము సల్పంగ నా
ని, లసన్మానస పూజసేతు దయరా
నియందదే నాపయిన్.

నిను సేవించెడు భక్తసంగతిని తం
డ్రి, తీవ్ర హృత్తాప త
ప్తుని గానింతువె? లేదులేదు కినియం
బోకయ్య! వాగ్దోష, మ
త్యను కంపార్ద్రమతిన్ క్షమింపుము పిపా
ఖాత్ముండ, బాలుండ నీ
మన సట్లో మఱి అట్టులే జరగుతన్
మాకేల దుర్భావనల్.

ఘటింపంగదె మోహవల్లికలు, నా
శిభూత పాపాగ్ని నే
లా దాహమ్మును రూపుమాపఁడె బా
లమ్మేలనో యింక, నీ
వే దిక్కంచు భజించువాడ; కరుణా
దృక్కోణ! నన్నేలుకో
రా! దాసుండ, దురంతిసంసృతి విపా
దాంభోధి నిర్మగ్నుఁడన్.

సజ్జనుల మాత్రమేకా దసజ్జనులను
పావనులఁజేయు నీనామభజన; పరుస
మది అయోవిగ్రహముసేమి వ్యాధుచేత
కఱకు కత్తినిగూడ బంగరుగ మార్చు.

పారికారమ్ములు చుట్టివచ్చు త్రుటిమా
త్రన్; నిల్వబోదొక్కచో
టన్ స్వాత్మ; అనుగ్రహింపగదె నా
యీ చిత్తమే నీ
శ్రీకైంకర్యము లందు నిల్చుగతి తం
డ్రీ! యింతకన్నన్ మహా

ఆకాంక్షల్ మదికేవు: నీ కెఱుంగ న
య్యా! మన్మన స్తత్వమున్.
అమరానంద సుధానిధానమతి! మో
దాపాదకమ్మున్ సువ
ర్ణమనోజ్ఞమ్మగు దీని భక్తిరస ధా
రా సంప్లుతాత్మండనై
తమి నీకర్పణజేతు చేకొనవె వా
త్సల్యమ్మునన్ కంఠ
హారముగా, పండగ మామకీన కవితా ప్రా
హ్మీ తపమ్మంతయున్.

ఉగాది

★

శ్రీ వై. వి. రమణారెడ్డి



స్వాగతము చైత్రమాసాను సారగమన
స్వాగతము సర్వప్రకృతి ప్రసన్నరూప
స్వాగతము కోకిలాలాప సాదుకంఠ
స్వాగతము నీకు ఋతురాజ సార్వభౌమ

అంగనల సోగకన్నుల చెంగలించు
వలపు కోర్కులు నీ సాగివచ్చుబాట
కదిరి ఆహ్వానమొనరింప, ఈధరిత్రి
కవతరించిన నీకు జోహారురాజ.

ఒకకంటన్ సతిలాంధ్రజాతి శుభసం
    యోగంబు కాంక్షించి, వే
రొక కంటన్ భువనప్రశాంతి కలితో
    ద్యోగంబు వీక్షించి, సాం
ఘిక స్వాతంత్ర్యము, నైతికార్థ సమతాం
    గీకార భావంబు, పొం
దికలన్ గూరిచి శాంతినేలుము; విరో
    ధీ! నీకు మేలయ్యెడున్

పోయెను సర్వధారి, విడి
    పోయెను దాస్య తమోంధకార, సం
ధాయత నీలమేఘసము
    దాయము, కాని—వినూత్న జీవనా
ప్యాయత భాగ్యలక్ష్మి మధు
    రార్ద్ర విలోక విశాల వీధికల్

కొంచెపువిరోధినామ ! భక
తోద్ధాని దోష, విశేషమిచేయుదో!

ఎన్నియో! ఎన్నియో కలల
దే ! పనిగా కనుచుంటిమయ్యా; ఆ
పన్నములైన మాబ్రతుకు
బాటల తీయని తేనెవాకలు
త్పన్నము లౌనటంచు, మరి
స్వప్నము లెల్లను కల్లలాయెనో
యన్న విరోధభావ తతు
లాగ్నుల దగ్ధము చేయబోకుమా!

పూజనము

శ్రీ ఏటుకూరు వెంకటనరసయ్య

[' రుద్రమదేవికి మగసంతులేదు. తిననమ్మకు గాకతీయ సామ్రాజ్య మన్యులకు దగునటుల దమునని తటపటాయించినది. జ్యోతిషికులు ఏక వెప్పరో తన చిన్ని కూతుయ ముమ్మడమ్మను వర్దె పల్లె గణపతి నారాధించుటకు గొంపోయినది. ఇదిగా నింత మగ మొలక గలుగునని ఆగిడ గోరెను. ఆ పూజాదృశ్య మిందుల్లేఖింపబడ్డది.]

వడ్డెపల్లె నాడు వాదితిరి ఘుంఘుమ
ధ్వాన విభృతి దిగ్వితానమయ్యె
దన్ని వాదములం బ్రభిన్న దిగ్వారణ
సద్భుత పాపవాహ్య మొదిగినదుమ.

వలిపము గట్టి రాజ్ఞి కర
వర్తి మధూక మధూళిధూళికా
కలిత సుగంధ పుష్పకలి
కల్ పాలయకా జనుదెంచె బిడ్డతో
కలపల దాపలకా గరలి
వచ్చిరి సెచ్చెలు లాగ్రహీత మం
గళకరవస్తు వైభవ వి
కాసవిగాహ దిశావకాశ్యల.

అంతమున్న మర్చత మ
హోజ్వలా లక్షణాధు నాలయా
భ్యంతర బాహ్యపార్శ్వముల
దనుము ఘుమీళిత తోనవొప్పర

స్వాంతము లింతలయ్యె విక
సన్ముఖముద్రలతో నితి స్థితిః
ప్రాంత నివిష్ట దృష్టులయి
పల్మరు ఋత్విక్కులు ఎత్తింగుమన్నెడన్.

ధదధ్రఘటప్రకాండ మరు
ప్రక్కులం గొంగ ముమ్మడమ్మతో
రుద్రమదేవి నిద్దఫ ను
గంగు టరుంగున దివ్యదీర్చి హి
మాద్రిని లోనికింపు నతిం
డర్పిత నమ్మల నానతించ న
రుద్రకుమార నెప్పడు
రోగుహాపూజన మనమ్మనన్.



ముందట ముమ్మడమ్మ తన
మ్రోలన రుద్రమ కెక్కులెల్లనశ
ప్పంపిమ మాంగరా నలవ
రించిన కోకొల సొచ్చి నర్చకుల్
తొందలమందు పబ్బురమ
గొల్పి రతోకిక మంత్రతంత్ర వాక్
నందల చిత్తవృత్తులయి
నారబలన్ నివృత్తికుగమ్ములన్.

చెంద్రికవన్నె వాసించు చేర్చుక్కపై
మలుపచ్చి గరి చెమ్మటి విదిర్చి
విరవాది మల్లెపూ వేణీభరమ్ముపై
పసిడి చాళ్ళము కచ్చుపాయముడిచి
కరకంచు జలతారుకమ్మి దువ్వలువపై
సెలకొన్న మొలక పన్నీరు దుడిచి

సెలవివాలు వచింపం జక్కలి కిరవుగా
నోసరిల్లిన యడ్డబొసదిద్ది

శ్రద్ధ ధా త్రియి యార్తి వెన్వనుకొంచుగ
ముమ్మడమ్మ కనగ్రిముల్ మొగిచి నిలిచె
దన వినిర్మలభక్తి తాత్పర్యగరిమ
కమరికిదక్క పూజారు లభినుతింప.

వెండ్రు వరయని స్నేహపూరమ్ముతో
దీర మాగ నఖండ దీపకలిక
అగురు గుగ్గులు మహిసాక్షి ధూపమ్ములో
గాజువారనది నీరాజనమ్ము
వందన ఉరచ్చమచర్చకాకలనతోం
జేయిగల్పిన పక్షి షేక ధార
మంత్రసగాత్రిస సంసద్భుగభుగలతోం
పురుపట్టిన దాజ్య జీవనమ్ము

ఘుంఘుప సిధు రసాభగ ధూమ్ములన
విధ తోరంకాంతు లావిర్భవించు
పనని నిగులు తిమ నీరాజనమ్ములను
న్నసవ లీల సెధి మలకొంచె.

నవాగ మఖాగ్రి ప్రవర్గ్య వర్గమ్ముల్
వత్స జ్యోత్స్న విరించ
లాజా పరిస్ఫురిత ఘృతాప్తముల్
హాస్తపిన్యాసమ్ము లాచరించు
ప నానావిధ ప్రమధ గణారముల్
కించిన ధుర్యముల్ కలయ గొండ
దానధారా ప్రభూతి ప్రభ మహా కమ్ము
లాత్మ సంభావన లనువుమరు


శ్రీ గణ గాప్రమతిక నర్చ చేసి ఉడప
మాధిక స్వామి నంగారు ముక్తాలుతో
వాలహస్తాగ్రముందుం దోమారదోడంగ
ప్రమధగణ మర్ధిగల్చి రప్పద్మముఖులు

స్వస్తి జగత్త్రియీపరికృత
శాస్త్రతుం గౌరి సిద్ధిరమా మా
నిస్తుల హేమ గౌరికని
నిర్మల ధర్మమయా ప్రసూనముల్
హస్త తలాగ్రతల్ శిరము
లందిడి పాడుచు నర్చకాగ్రిణుల్
ప్రస్తుతిసేసి రాడమ స
భాపతి పొరలుచు ప్రపంచముల్.



అనుగమన

శ్రీ జక్కా వేంకటేశ్వరుడు



లీలాపాంగ సుధామరీచులకు కే
లిస్థానమౌ మోమునన్
ధూళిందూలెదు ముంగురుల్ ముసర; ఏ
దో చెప్పగారాని బా
ధా లోలాత్మవునై అహర్నిశలు మా
తా! నన్ను వెన్నాడ దీ
వేలా? ఎవ్వరు నీవు నీచరిత మే
దీ? కొంత విన్పింపవే?

అతిదీనత్వము రూపుగొన్నయటు స్త్రీ
యాకారమొప్పార సం
తతముల్ జంపిరపేలికల్ మెయిక నా
ధారంబుగా గూర్చి—ఆ
నత వక్త్రాంబుజవై మహీస్థలముపై
నీ దృక్కులన్ నిల్పి న
న్నతుల ప్రేమను వెంటనంటెదవు ఏదీ
మ్మా! నీవు తెల్పంగదే?

రసమయిరైన ఈప్రకృతిం
రాగిణి నీవా గిలిగింతపెట్టి నం
తనము గూర్పజాలని వి
ధంబ త్వదాననసీమచెప్పు; నీ
రసమతి వౌచు నీగతి క
రంబు విచార దవాగ్నికీలికా
విసర నితాంత తాపమున
బగ్గిల కారణమేమి చప్పవే?

అతులిత భోగభాగ్య విధి
వాంబుధి దేలెడువారి కోమలాం
కతలములందు నివ్వలు సు
ఖంబున నుండక; ఏతదీయ హ
ర్మ్యతతి వసించు చెంతయును
హాయిగ కాలము వెళ్ళబుచ్చ కే
గతియునులేని నన్ దరియ
గా ఫలమేమిఖుటిల్లు నీకటన్.

భవదీయాంఘ్రియుగమ్ము దాకునటు మ
శ్శాలమ్ము సద్భక్తి సం
స్తవముంజేయుచు సాగిమొ్రొక్కెడుదు మా
తా! నాదువెన్నంటి ఛా
యా విధానన్ చనుదెంతువేల? ఎవర
మ్మా నీవు? దారిద్ర్య మే
అవతారమ్ము ధరించినట్టులుగ నీ
యాకారమొప్పారెడిన్;

అన— దుఃఖాశ్రు పరీత నేత్రియయి నా
న్యోగ్యకసల్ బమ్మ ది
ట్లనె, నన్నెంగని యానవిత్రి; వినుమ
య్యా! నేను దారిద్ర్యమా
లన పిశ్వంబు నకుమించు సుఖవాం
ఛ వ్యాప్తి నా కెంగ
ల్లని ఆ హేతువ్రతచేత నివ్వెడచి ఈ
గన్ రావు కాల్గింతయుః

ఓ! యాదృశవాంఛ తావక మన
స్పద్మమునంబుట్ట—కా
దని వాక్రుక్కువగ నేనెవండ నె? మహా హ్లా
దమ్ము దీవింప, ను
న్ని సౌఖ్యంబునుసంద, మామక శిరః
స్థానంబునన్ సంతతి
మిత్రను నాతల్లి! వసింపుమమ్మ నిను సం
పూజింతు సద్భక్తినై.



"హెచ్చు చలామణీ ముమ్మరంగా వున్న వర్తమాన కాలములో, ప్రజానీకము వీలయినంతవరకు తమ ఆదాయము నిలవచేసి, నిలవధనం ప్రభుత్వానికి అప్పు యివ్వడం దేశపు ఆర్థికక్షేమానికి ఎంతో అవసరం"



గౌ॥ ఆనరబుల్

డాక్టర్ జాన్ మత్తాయ్

ఇండియా ప్రభుత్వపు ఆర్థికమంత్రి

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు

ద్వారా

పొదుపుచెయ్యండి: మదుపుఇవ్వండి

ఐయిదు, లేదా ఏడు, లేదా పన్నెండు సంవత్సరాలలో

'మెచూర్' అయ్యే మూడు రకాల సర్టిఫికేట్లువున్నవి.

వాటిపై వరుసగా **3, 3½% 4¼%** వడ్డీ లభించును.

రూ **25,000** లు వరకూ మీరు మదుపు పెట్టవచ్చును.

అన్ని పోస్టాఫీసులవద్ద లభించును.

వివరాలకు యీ క్రింది అడ్రసుకు వ్రాయుండి

దిప్రొవిన్షియల్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసర్

మద్రాసు.

టెలిఫోన్. 86808.



బిచ్చగత్తె

శ్రీ కణ్వ శ్రీ



కటిక కసాయి వేసవి [illegible]
[illegible] గాలుపులో [illegible] సగ్గో[illegible]
త్ర్క్కుటు[illegible] నిప్పుకల్ మెఱు
గాఢ మహా[illegible] [illegible] వేళ ఆ
కి' యదిది యెమ్మ[illegible] కడుపు
[illegible]
ఎటుకు ఎ[illegible]
పీ పిడునా[illegible] [illegible]!

తగాలుచు సోలుచు [illegible]
తోట్రుపడ [illegible] మ్మటంచు ని
క్లోల అరణ్యాన[illegible]
నేడ్చెదు కన్నులమండ [illegible]
జాలయిపోవు? ఈ కుమ
సౌ[illegible] నిమగ్న [illegible] సం
ఘాలకు నీదుగోదన వి
నంబడునా? నిను ఆదరింతురా?

పేదల రక్తమాంసములు
పీలిచి అం[illegible] మంక సౌధ సం
పాదకులై జరీపటాల
పైబడి [illegible] కుబేరులల్లదో!

ఆడెసజూడుమా నరక
మందె ధనమ్ములు మూల్గుచున్నవ
మ్మా! దరిజేసి జీవులటు
అంచలకైనను చేరరాదువో!

భారతి బంధముక్తయయి
భాసిలె; నేడు స్వతంత్రలక్ష్మి సం
సారము గిద్దుచున్నయది;
[illegible] సచివత్వమెల్ల; వె
ల్వారెడి స్వర్గపట్టు లక్షి
లాభ్యుదయమ్ముల రాష్ట్ర; మట్టిచో
నారకి చిన్నమా! యిటు వ
నారిలెదేలొకొ ముద్దకూటికై?

జనగణమంగళదే విజయ
సంవత్సరము హార్ష మహోత్సవోత్థమై
నినదించులం బోవర్చెడిని,
[illegible]వును కేల్పయి కత్తి 'జే' యటం
చును స్వతంత్రభారతికి-
అకలి గికటి కానకేగి యుం
డెన కడుపింత చెమ్మగిలి
నిండున? యేమొ? స్వతంత్ర భిక్షుకీ!

సకల మహోజ్జ్వల మంగళాకృతమయి ఆ
కల్పండి నర్తింపు, నీ
వొక దౌర్భాగ్యపు జీవమే యిటులు కూ
డో యంచు అల్లాడ నే
లకో [illegible]వమై? స్వతంత్రులకిదే
లా బిచ్చపుంగర్మ? ర
మ్మిక నీ భాగము నీవునుంగొనుము ర
మ్మా మా స్వరాజ్యమ్మునన్.

అదిగో స్వతంత్రతామహిత
మై చెలువారు త్రివర్ణకేతన
మ్మదియె సుధర్మచక్రము వి
హాయస వీధికవాడు, దాని క
ట్టెదుటకు బోయి నీకడుపు
నేచెడి ఆకటిమంట[illegible], యే
మిదియని పృచ్ఛసేయుము మది
యేమనునో! మఱిమాటలాడదో!

తుముల నితాంత తూర్యమున
ద్యోస్థలిఁగ్రమ్మ చమూ దమాత్య స
త్తముడు విమానమందదో! అ
తండు ప్రజాహితుడందు, రట్టివో
మమునకు సాచి అకటను
మండెడు డొక్కను జూడుకొంచు ఏ
ద్యుమ్ము జగముల్ దర్శింప, అత
డుఁగని నీకథనో వ్యథావతీ!

అతిశయ కార్యభారమున
అకసపు నడిక్రొప్పు బాటపై
నతడు ప్రయాణమై చనెడి
అగ్గులుచిందులు ద్రొక్కుచున్న ఈ
ర్ష్యాతలమ్ముపైని నీవు విల
పించెద; వెట్లు క్షుధాకఠోర దు
స్థితి హాతమైన నీదు పరి
దేవన యాతనిగుండె దాకెడిన్?

ఇంత విశాలమౌ పృథివి,
యింత బహూత్సవదర్శకోటి, యిం
కింత ప్రజాధినాయకులు,
ఇందరు భావుకులుండియుఁ వ్యథా
క్రాంత భవన్మహోగ్రగతి
గాంచి యిదేమనరేల? స్వార్థ[illegible]
ల్పాంతమహోగ్నులన్ భువన
మంతయు మాడి శ్మశానమయ్యునా?

కానుక



ఈ భూజా ప్రసవంబు నందుకొనవో
యీ! సూనృతాహింస గీ
రూపుం గైకొనివచ్చి, నార్త జనతా
శోచిష్ణుతాకాంతుఁడై
బాపూజీ మనవేల్పు దీని నిచటం
బండించె, విశ్వప్రశం
సాంచద్విశిష్టమైన కావ్యమిది సు
బ్రహ్మణ్య! నీపాలుగాన్.

అసదాచారులు తాత్రిపుల్ పశుబలా
హంకార మపార నల్
వ్యసనంబెన్నవగాఁ గుదేశరుని గాం
ధిం గూడి సత్యాగ్రహం
బసిగాఁ గైకొని దండి సంగము శౌ
ర్యజ్యోతిపై నాతిమా
ననము దోఁచిన మేటి మానిసికి స
న్నా! నీకు జోహారువుల్.


ఏదో పాంగక నాఁడు రేఁగ ప్రజకిం
తో యంతో మేల్ సేయువా
రీదేశంబున నెందఱో కలరు కా
నీ! జీవితంబెల్ల సే
వాదీక్షన్ నడిపించు పుణ్యులు కృపా
వారాన్నిధుల్ కానరా
రేదేశంబునఁ జూచినం బలువురో
యెర్నేని! యుష్మాదృశుల్.

ఈ చతురబ్ధి ముద్రిత మ
హీన్ మతిసేయవు, నాకభోగముల్
నాఁచికొనందలంప, వపు
సర్భవమొల్ల వనంతి దుఃఖశే
ఖాంచితమైన లోకము సు
ఖంపడఁగోరుదు వెల్లకాలు, మీ
ని చరితంబు వెన్నెలలు
నించెనురా హరిదంతరంబులన్.

ఓ సత్యాగ్రహి! నీ జగద్ధిత గుణ
వ్యూహమ్ము నాలించుచో
నీ ఔన్నత్యము గాంచుచో నెడదలో
[illegible] నా సాధుసే

అభినవ తిక్కన

శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి



శ్రీ సీతారామమూర్తి చౌదరిగారు మహాత్ముని ఆత్మకథ అను పద్యకావ్యమును రచించి, శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యంగారికి అంకితమిస్తూ వారినిగూర్చి వ్రాసిన పద్యములు 'కానుక' పేరుతో యిచ్చట ప్రచురిస్తున్నాము. —సం. జ. రై.

వాసంసక్తికి లోఁగి పావన కథా
వాసద్వ్యయో వైభవం
బీ సత్కావ్యము నీకొసంగితిని నా
యీ కాన్క మన్నింపవే!

విరోధి!

శ్రీ మోచర్ల రామకృష్ణయ్య.

పంకిలమైన మా బ్రతుకు
బాటను [illegible] నరించు కోసమై,
వంకలు వాగులున్ గడుచు,
వానకు నెండకు నోర్చి, మాహితుల్
కంకర తెచ్చి పేర్చినను,
లాభము కల్గకపోయె మాకు—నీ
వింక 'విరోధి'వై సుఖము
లిత్తువె నూతన వత్సరంబునన్?

ఉగాది

'కవి చంద్రులు'

కోట సోదరకవులు

అష్టావధానులు.

శ్రీ విరో, నామాబ్దమా! శ్రీ విరోధి
వి నెపంగక, భాగ్య సంవృద్ధితోడ
జాతిబాధలవలన దుర్భీతిమాన్పి
జనుల కన్యోన్యమైత్రిని దనరనిమ్ము!

పక్షిశ్రేణికి కర్ణరంధ్రముల కా
వ్యాయమ్ము గావింప, స
మ్మద ముప్పొంగ సహకార భూజమున సొం
పుల్ కుల్క నాసీనయై
అదిగో! కోయిలసాని లేజిగురు నా
హారంబుగా మెక్కి త్వ
న్మృదుమాధుర్యరవంబు పెల్లెసఁగ హా
యిన్ బాడు నాలింపుఁడీ!

పదిరెండాకుల కాలచక్రి [illegible] మన
ప్రారంభమౌ మాసమం
దుదయించెను "ఉగాది" పండుగను న
త్యుత్సాహ మేపారఁగా
గదియం జేయుఁడు తెల్లవారలును వే
డ్కన్ వేపపూవిందు, స
మ్మద మొప్పంగ సతీసుతాప్తసుజన
మ్ముల్ చేర గేహమ్ములన్.



చిత్ర చర్యానిధి!

సాహిత్యప్రాపక

బ్ర॥ శ్రీ

దుర్భా సుబ్రహ్మణ్యశర్మ

★

తన కాంతన్ బరుఁ డింతి గన్గొనిన నీ
త్రైలోక్యముం గూలిపో
యినచందమ్మున సంభ్రమించు జనుఁడున్,
హేలన్ బరస్త్రీల మో
హనదృష్టిన్ దిలకింప నోటుపడుఁ, డీ
వ్యాపాదవుం జొప్ప త
ప్పని తోఁపింపవుగా యెటి ప్పుడును, దే
వా! చిత్రచర్యానిధీ!

తిన్నం గిప్పటి, పేరు మెత్తమని యా
జ్ఞాపించి తేవం దళా
పన్నం జెప్పయినన్ దిడంబడినఁ జే
పట్టీనికన్ మాటుగా
సన్నాహమ్మునఁ గాలఁ ద్రిన్నదివు! వా
త్సల్యంబు నా నిట్టిదా?
అన్నా! నీ పంతంబు కతగు, దే
వా! చిత్రచర్యానిధీ!

ప్రకృతిన్ నిన్నును వేలుసేయఁగఁ దరం
బా? కావియున్ బూవు, చం
ద్రికయుం జంద్రుఁడు వేఱువే అగుదురా?
ధీరుండు నిన్ జూచుఁ; ద్వ
త్ప్రకృతిన్ మాత్రము చూచుఁ బామరుఁడు; త్వ
త్తత్త్వజ్ఞాడో యింక రెం

టి కభిన్నత్వము చూచి తుష్టుఁ డగుఁ; దం
డ్రీ! చిత్రచర్యానిధీ!

తల్లిం జంపితి తండ్రివాక్యాసరు సా
ర్థక్యంబు కల్పింపఁగా,
తల్లిం బ్రాప్తవరం బొనర్చుటకుఁగాఁ
దండ్రిన్ మరుద్వే [illegible]
శెల్లంబుచ్చితి, ధర్మసూక్ష్మ మన ని
ప్పీ! యిట్టిదా యందు? నీ
యుల్లాసమ్మె నిషేధమున్ విధియు వి
ష్ణూ! చిత్రచర్యానిధీ!

అవురా కేలనదేమి? వేణువే? యదే
లా? నిదు లేనవ్వే వ్రే
పవలా యీలువలన్ హరింప, మఱి బృం
దన్ గొల్లయిల్లాండ్రతో

వ్యవహారంబు లవేమి రాత్రులకే? యిదే
నా గీత సీమోపు జ్ఞా
న విశేషంబును కర్మయోగమును! కృ
ష్ణా! చిత్రచర్యానిధీ!

[illegible]చుట్టున్ బ్రతిఘసర్మున్ జనము లం
తంబొందుటల్ గాంచియున్
దినదిన మాత్రము చావులేదనుచు సి
ద్ధాంతించు కొన్నట్లు, కే
[illegible] నిమగ్నండగు మర్త్యుఁ, డిట్టిభ్రమయు
లేకున్న విజ్ఞానిగా
నినుఁ గానన్ గమకించి యుండుఁగదా; తం
డ్రీ! చిత్రచర్యానిధీ!

———

నెల్లూరుజిల్లాలో అభ్రక పరిశ్రమ

పింగళి పరశురామయ్య
భూగర్భ శాస్త్రజ్ఞుడు.

ప్రకృతి ప్రసాదితమైన పారిశ్రామిక ఖనిజాలలో అభ్రకం ముఖ్యమైనది. దీనికిగల 'మైకా' అనే ఇంగ్లీషుపేరు 'మయికో' అనే లాటిన్ పదంనుండి పుట్టింది. ఈ లాటిన్ పదానికి అర్థం 'నేను ప్రకాశిస్తాను' (Mico-I shine) ప్రారంభంలో దీన్ని కిటికీలకుగాను, గ్లాసుకు బదులుగాను వుపయోగించడంవల్ల 'మస్కొవీ గ్లాసు' అనేవారు చాలామంది. 1850 సం||లో విశ్వవిఖ్యాతిపొందిన ఖనిజ శాస్త్రజ్ఞుడు డానా గారు యీఖనిజంలోని అతిముఖ్యమైన రకానికి 'మస్కొవీగ్లాసు' అనే పేరుమార్చి 'మస్కొవైట్' అని నామకరణం చేశారు. భారతదేశంలో అనాదినుంచీ, కృష్ణాభ్రకం అని మనం పిలిచే ఒకరకాన్ని వైద్యంలో వుపయోగించడం అందరికీ తెలిసినవిషయమే. ఈరోజుల్లో విద్యుచ్ఛక్తి పరిశ్రమకు యీఖనిజం మూలాధారమైంది. వేడిని, విద్యుచ్ఛక్తిని నిరోధించగల శక్తి, పొరలు పొరలుగా చీలేస్వభావం యీ ఖనిజానికిగలవు.

సామాన్యంగా లభ్యమయ్యే అభ్రకం 'మస్కొవైట్'; దీన్ని తెల్లఅభ్రకం అనికూడా అంటారు. మైకాల్లోకెల్లా యిది చాలావిలువైంది.

భూగర్భ శాస్త్రజ్ఞులచే 'పెగ్మటైట్' (Pegmatite) అని పిలువబడే, ప్రత్యేక గుణగణాలుగల ఒక జాతిరాయిలో పు[illegible]లుగా పుట్టుతుంది యీ విచిత్రఖనిజం.

దక్షిణ భారతావని మొత్తంమీద యీఖనిజోత్పత్తికి కేంద్రం నెల్లూరుజిల్లా. ప్రపంచ అభ్రక చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడిన గనులు చాలావరకు ఈ జిల్లాకుచెందిన గూడూరు, రాపూరు, ఆత్మకూరు తాలూకాలలోనివే. ఈ జిల్లాలో ప్రప్రథమంగా యీ ఖనిజాన్ని త్రవ్వ ప్రారంభించింది 1889 వ సంవత్సరంలో. ఈ సంవత్సరంలోనే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 'ఇనుకుర్తి' గనివద్ద పని ప్రారంభంగావడము. 1904-1914 లమధ్య 11,000 ఎకరాలకుపైగా విస్తీర్ణంగల మైకాప్రదేశం 166 లీజుల కింద మంజూరు చేయబడింది. క్రమేపీ యీజిల్లాలో-పైన వుదహరించిన తాలూకాలలో- ఎక్కడచూచినా కాకిబంగారపువంటే! నేడు మనం అనుభవిస్తున్న యీపంటకు ఆదిలో విత్తనంవేసినవ్యక్తి కీ|| శే|| అంచూరు సుబ్బానాయుడుగారు. నేటి 'ఇనుకుర్తి' గనినుండే పారిశ్రామిక ఖనిజప్రపంచంలో ఇంతవరకు కనీ విని ఎరుగని గొప్ప పరిమాణంగల అభ్రకఫలకాలు వుత్పత్తి అయినాయి. యీ ఉత్పత్తి కారణంగానే 'ఇనుకుర్తి గని' ఒక్కటేగాదు ప్రపంచ ప్రఖ్యాతిపొందడం తెల్లగోడు, కలిచేడు, లక్ష్మీనారాయణ, సాలమాను, సా[illegible]నులుకూడా పొందాయి.

1929-33 మధ్యకాలంలో రు 23,61,483 విలువగల, పారిశ్రామికంగా బంగారంకన్నా ఎక్కువ విలువైన కాకిబంగారం యీజిల్లాలో వుత్పత్తియై విదేశాలుచేరింది.

సుప్రసిద్ధ భూగర్భశాస్త్రజ్ఞుడు, "Mica deposits of India" (భారతదేశంలోని అభ్రక ప్రదేశములు) అనే అమూల్యగ్రంథకర్త అయిన టి. హెచ్. హాలండ్ అభిప్రాయంలో యీజిల్లాలో ప్రస్తుతంపనిచేస్తున్న గనులకన్నా గొప్పవి, పెన్న, సువర్ణముఖినదుల ఒండ్రుచే కప్పబడియున్నాయి. వీటిని యీ ఒండ్రుతెర నుండి పైకిలాగడం ఖనిజ పరిశోధకుల [illegible]

కాకిబంగారం పారిశ్రామికంగా చాలా [illegible]స్థానం పొందింది. [illegible], డైనమోలు, మోటార్లు, విద్యుల్లిప్త[illegible] వుత్పత్తిచేయ్యాలంటే [illegible] కాకిబంగారం ఎంతో ముఖ్యంగా వుండితీరాలి. విద్యుత్స్థాపనలోను, ఫోనోగ్రాఫులు తయారుచేయడంలోను యీఖనిజం ముందుగా కావాలి. వాయువిమాన నిర్మాణంలో యిది ప్రధానపాత్ర వహిస్తుంది. యుద్ధనౌకలలో కిటికీలుగా వుపయోగపడుతోంది. దీనిపొడితో 'మైకాలప్టర్ పెయింట్' అనే ఒకరకపు పెయింటు (రూలింగు) తయారుచేస్తున్నారు.

ఇన్ని పారిశ్రామిక వుపయోగాలుగల్గిన ఖనిజాన్ని మనదేశంలో వుపయోగించుకోకుండా విదేశాలవారికి ఎగుమతిచేసి, వారి దేశాలలోని పరిశ్రమలను అభివృద్ధిపరుస్తూ, మనం [illegible] వెంటనే యీజిల్లాలోని అభ్రకపుగనుల యజమానులందరు యికనైనను నిద్రనుండి మేల్కొని, ముడిఅభ్రకాన్ని యితరదేశాలకు ఎగుమతిచేయకుండానూ, ప్రభుత్వమే స్వయంగా పరిశ్రమలు నెలకొల్పవేటట్లునూ, జాతీయ ప్రభుత్వంచేత శాసనాలు చేయించుటకు తీవ్రమైన కృషి చేయించాలి

ఇటీవల, అభ్రకంతో తయారయ్యే వస్తువులన్నింటినీ యిక్కడే వుత్పత్తిచేసేందుకు, గూడూరు సమీపంలో ఒక కర్మాగారాన్ని ప్రసిద్ధ మైకావ్యాపారస్థులు [illegible] రాఘవరెడ్డిగారు నెలకొల్పుటకు ప్రయత్నించడం ప్రశంసనీయమైన విషయం. వీరికృషి ఫలించుగాక!

— —

మగువమాంచాల

ఉభయ భాషాప్రవీణ
శ్రీ ముక్కామల రాఘవయ్య

వలపు వాసనలీనువాని కౌఁగిలివీడి
కలకాల మేరీతి నిలిచితమ్మ!
జగదేకమోహన సౌందర్య ఖనిని నా
రాగసాగర మెట్లు లీఁగితమ్మ!
జాబిల్లి వెలుఁగులోఁ జల్లని గాలిలో
సుదీర్ఘమున కెట్టు లోర్చితమ్మ!
పూవులజల్లులోఁ దీవులవెల్లిలో
ప్రణయభర మ్మెట్టు లణఁచితమ్మ!

తీవ లల్లన చలువతో తిన్నెలందు
ప్రీతము చెదరకుండఁ బతినెట్టు వలచితమ్మ
తలఁచి కనలేదు నీ హృదంతరము నందు
మెలఁగు సద్భావ మెట్టిదో మించుబోణి.

పట్టి చిట్టికముల వలపింతువే కాని
భావమీవు ప్రియుఁడు పజ్జఁజేరఁ
దల్లి యొగ్గడించు ధర్మసూత్రము లెల్ల
నుల్లమందు దాఁగి యున్న వేమొ?

నిదురఁదేరు ప్రియునిఁ జదరంగమునఁదార్చి
గెలిచి యుల్లసములు వలుకు నపుడు
ముసురు గవిసినట్లు ముంచు మోహాభరమ్ము
నిన్నుఁ గలఁతవెట్ట కున్నదమ్మ?

తీయనితలఁపు లుద్దీప్తమ్ము లగుచుండ
సిగ్గుటొంతరలచే ద్రుంచ నేల?
పరిరంభ సౌఖ్యమ్ముఁ బడయు సంకేతఁదక్క-
స్నేహమాధుర్యమ్ముఁ జిలుక నేల?
ప్రేమ నిధానమ్ము కెదుఁద నిల్చిన యంత
మూఁగనోముల మేలిముసుగుఁలేల?
ప్రియుని కౌఁగిలి విభ్రమవీచికలఁదోఁగి
డగ్గరినఁ బైకి మొగ్గ వేల?

పచ్చివలపులు దలఁపులు పైకొనంగ
మదన సమ్మోహనాస్త్రాగ్ని మరఁగ నేల?
నవ్వుఁ బువ్వులఁ బ్రియతముఁ రువ్వగాదె?
మగువమాంచాల! నీవెంత దగరవమ్మ?

చిన్నారిమోమునఁ జిఱునవ్వులొలుక
వలిపెంపు జలతారు వలెవాటుజార
మురిసి ముచ్చటఁగొల్పు వరుఁడిల్లుచేర
మంకుఁజూపితివేల? మగువమాంచాల?

భువనమోహనుఁడైన పురుషసింహుండు
కేళిలోలుండైన బాలచంద్రుండు
మదనమోహనుఁడౌచు మాంచాల; నీదు
సంకమ్ము సేరి బ్రహ్మానందపడఁడె?

నాయకురాలి మన్నాడు రౌద్రుల నెల్లఁ
గనుపుఁగొట్టితి వెంత గడుసుఁదనమొ?
కాండ్రని దుముకు నాగమ్మ పౌజులనెల్ల
నుసుము సేసితి వెంత చుఱుకుఁదనమొ?
కారెంపు నీర నికాయమ్ముఁ జెండాడి
చుఱ్ఱించివైచితి వెంత దుడుకుఁదనమొ?
సామగ్రి మునుఁగి పైఁబడ్డ శత్రువు సేనఁ
జమరివైచితి వెంత వండితనమొ?

తూఁగ నెక్కి రిపులఁ దున్మాడు నిచుఁజూచి
నాయురాలిగుండె నవసిపోయెఁ
గింపుఁగూర్చి మగువమాంచాల! నెత్తుట
నాగులేరు దొప్పఁదోఁగిపోయె.


బీహారు మొదలు సింహళమువరకు ఒకే మైకాబెల్టు

శ్రీ మరుపూరు పిచ్చిరెడ్డి

సిక్కిం, టిబెటు మొదలు సింహళము వరకు, పంజాబు మొదలు బర్మావరకు, భరత వర్షమంతటా మైకాఖనిజము (Mica pegmetite) వ్యాపించియున్నది: దానిలో వాయువ్యంగా బీహారునుంచి ఆగ్నేయంగా సింహళము, ఇంకా మెడగాస్కరువరకుకూడా ఒకే శ్రేణిగా వ్యాపించియున్నది. బీహారు రాష్ట్రములో గయా, హజారీబాగ్, మాంఘీరు జిల్లాలు; ఒరిస్సాలో అంగుల్, అస్కా, గంజాం, జయపూరు, ప్రాంతములు, బస్తర్ స్టేటు. హైదరాబాద్, విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాలు, కృష్ణ, నెల్లూరు, చిత్తూరు, కడప, శేలం, కోయంబుత్తూరు, నీలగిరి వైనాడ్, మైసూరులోని కోలారు, మైసూరు, హసన్, షిమొగ్గ, చిట్లదుర్గ జిల్లాలు, తిరుచనాపల్లి, మధుర, తిరువాన్కూరు, సింహళమువరకు అతివిశాలమైన ప్రదేశములో ఒకే బెల్టుగ యేర్పడివున్నది. అందులో బీహారు, నెల్లూరుమాత్రమే ఉత్తమ శ్రేణికి చెందినవైవున్నవి. ఇంకనూ యీ పెద్దశ్రేణికి సంబంధించని అనంతపూరు, ఉత్తర ఆర్కాటు, కూర్గు, బొంబాయి రాజధానిలో చోటా వుదయపూరు, నరుకోట, సెంట్రలు యిండియాలో రీవా, రాజపుటానాలో అజ్మీరు-మీర్వార్, జయపూరు, కిషనగిరి, సిరోహి, టాంగ్; సెంట్రలు ప్రావిన్సెస్‌లో బాలఘాట్, బాస్టర్, బిలాస్‌పూర్‌లలోకూడా మైకా పెగ్మిటైటు వున్నది. ఇదిగాక విదేశములలో బర్మా ఆస్ట్రేలియా, యునైటెడ్ స్టేట్సు, కెనాడా, అర్జంటైనా, నార్వే, రషియా, బ్రెజిల్, ఆఫ్రికా, మెడగాస్కరు, రొడీషియా దేశములలో కలదు. కాని నెల్లూరు మైకాసంపద అసమానము. ఖనిజసంపదగల భూభాగం విశాలము. దానికితోడు లక్షలాది ప్రజలు గలిగివుండడం మనభాగ్యం. రత్నగర్భ నిత్యాయువ్వన, దినదినమూ క్రొత్తసంపదలను దాచిపెట్టి సిద్ధముగ వున్నప్పటికి మనం పొందజాలకున్నాము. 1900 సం॥ 72 గనులు, 1948 సం॥లో షుమారు 200 గనులు పనిచేసి యిప్పుడు 36 గనులకంటె యెక్కువగ పనిచేయుటలేదు. దీనినిబట్టి చూచిన మనం 'వెనుకకు పోవుచున్నామేకాని ముందుకుపోవునట్లు లేదు.

బ్రెజిల్, మడగాస్కర్, ఆఫ్రికాదేశములు మైకా వ్యాపారములో మనకు పోటీగా నిల్చుటకు సిద్ధముగనున్నవి. రొడీషియా చౌకరకం మైకాను తక్కువధరకు అన్ని మార్కెట్లు నింపివేస్తున్నది. యిటువంటి సమయములో మన ముపేక్షించిన, మన మైకా పరిశ్రమే దెబ్బతినగలదు. నెల్లూరుజిల్లా ఖనిజసంపద యెక్కువైనది. దానిని బయటకుతీసే విధానము ఆలోచించవలసియున్నది.

పరిశ్రమలు రెండువిధములు. యెక్కువ పెట్టుబడి యెక్కువకాలంబట్టే పరిశ్రమ ఒకటి. స్వల్పకాలంలో తక్కువ పెట్టుబడితో ప్రారంభించగలిగినది రెండవది. మైకా రెండవదానికి చెందుతుంది. కాని అనేక ఒడుదుడుకుల(risks)తోకూడి వుంటుంది అయినప్పటికి మన జిల్లాలోని



బీహారునుండి సింహళమువరకు మైకాబెల్టును తెలియజేయు పటము.

పరిశ్రమలలో యిదే మొదటిది.

వ్యర్థపు ఆశలు యెంతపొరపాటో అనవసరపు నిరాశకూడా అంత పొరపాటైన పని. ఒక్కరైనా మొదలంటు నష్టపడకుండా, యే ఒక్కరో ఏరీతి లాభము పొందకుండులాగున అందరికి అందుబాటులో వుండులాగున సంఘములు (Limited Companies) స్థాపించి ప్రతి భాగస్తుడు తనవంతు బాధ్యతగ సక్రమముగ నిర్వహించినప్పుడు గుంపు లాభములు పంచుకోగలరు.

పాశ్చాత్యదేశములన్నీ నూతన వాణిజ్యరంగము కొరకు వెతుకులాడుచున్న మనభారతదేశములో తప్ప మరిచ్చట వాటికి స్థానమున్నట్లు కనుపించదు. తిరిగి విదేశదోపిడికి చిక్కకుండులాగున చూచు బాధ్యత అందరియందున్నది. నెల్లూరులో స్థాపించి పని జరుగుచున్న మైకానైటు ఫ్యాక్టరీవల్ల వ్యర్థమనుకొన్న మైకాదుగకు సహితము యెంతవెల రాగలదు. అటువంటివే యింకా కొన్నింటికికూడా అవకాశమున్నది. ముడిపదార్థములు లభించుతావులందే పరిశ్రమాగారములు నిర్మించి పనికిమాలినవని పారవేయు వస్తువులుకూడా వుపయోగపడులాగు చూడవలెను. ప్రతివూరు ప్రతియిల్లు ఒక చిన్న ఫ్యాక్టరీగా మారునట్లు కుటీర పరిశ్రమలకే ప్రాముఖ్యమివ్వవలసి వుంటుంది. అప్పుడే పరిశ్రమ బాహుళ్యము వృద్ధి చెందగలదు. మైనింగుకూడా కొంతవరకే యిత్తున పెద్దగనులు కొంత, చిన్న విశోధనలరూపములో (prospecting) పనిచేయవలసి వుంటుంది. ప్రాస్పెక్టింగు పద్ధతి (Earth searching) భూమి గాలించే యుటు మంచి పద్ధతికాదు. పైనకనుపడు

రచయిత



లక్షణములను కనుపించకుండునట్లు చేయుటే ననే ఆక్షేపణ కొంతయున్నది అదిసరిఅయిన ఆక్షేపణ కాదు. పైపొరంగు (Out crops) లంతా యిప్పుడు కాకి అయినవో యీమార్గము తప్ప గత్యంతరములేదు. యేవో కొన్నితప్ప బాహ్యభాగం పైనుంచే (Bounds) లాక్కించలపు యివికూడా ఒకప్పుడు మార్గదర్శకములుగ వచ్చును పెద్దవికాని చిన్నవికాని అనవసరముగ (Dangers) పాడుచేయుటసహితప్పు. అది భావిపరిశ్రమకు గొడ్డలిపెట్టువంటిది

మైకా వ్యాపారమునకు మైనింగు ఆధారము. మైనింగు వ్యాపారము (Export) లాభదాయకము. కాన చిన్నవిగానైనా లిమిటెడ్ కంపెనీలద్వారా మైనింగు, మ్యాన్యుఫాక్చరింగు (Manufacturing) యెక్స్‌పోర్టింగు (Exporting) చేసేయెడల యెప్పుడు నష్టముండదు. దేశసంపద వృద్ధికావడం, మనం లాభపొందడం, అనేకవేలప్రజలకు జీవనోపాధి కలిగింపబడుతుంది. కాన కొన్ని సంఘములు స్థాపించి వాటిద్వారా పనిచేయడం దేశమునకు మనకు శ్రేయోదాయకము.

★ విరోధి

అలాన వసంతకాల వనాంత ఘుమ్మ
గుప్పు పుష్పవృతమ్మును గ్రోలి క్రోలి
మధువ్రతాంగన తద్దివ్య మధురగీతి
స్వాగతమిడ నీవు 'విరోధి' వత్సరంబ!

కహాభోజనుండు కాంతమై నినుగనె
కిక "విరోధి" వగుచు చెలగునట్లు
మేము విన్నమాత్రి భీతిగొల్పదు మాకు
ఏమి సేతువో గద! యింకమీద.

తెల్లదొరల తెల్ల తెలిదీవి కా ద్రోసి
భారతమత దాస్య బంధములను
ద్రెంచి నట్టివాడు దివికేగ; వనటచే
కలగ మేము నిన్ను గొలుచుటెట్లు?

భారతదేశమ్ము శాంతితో బరగుచుండ
నీదు నామంబు నైజాన నెరదనీక
లలిత కరుణారసామృతమ్ములయునట్లు
కాంచుమా మమ్ము భద్రవీక్షణల గురిసి.

శ్రీ ఎ. ఎస్. గోవిందస్వామి

★ మతాతీత రాజ్యమే భారతదేశం ★

లౌకిక రాజ్యమనే పదాన్ని చాలమంది తప్పుగా అర్థముచేసుకొంటున్నారు. దీనిని విపులంగా వివరించవలసి యున్నది. భారతదేశ రాజ్యాంగానికి లౌకిక రాజ్యానికి యుండవలసిన లక్షణాలున్నవా లేవా అని తెలుసుకోవాలంటే, భారతదేశాన్ని మతరాజ్యాలతో పోల్చి చూచినప్పుడే మనకు బోధపడుతుంది. ఇటీవలనే పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తు దేశపరిపాలనంతా ఇస్లాం న్యాయసూత్రాలరీత్యా జరగాలని ఒక తీర్మానానికి వచ్చింది. పాకిస్థాన్ ప్రధాని దేశములోనున్న ముస్లిమేతరుల హక్కుల రక్షణకు పూనుకొంటామని ఏనాడో హామీయిచ్చియున్నాడు. పాకిస్థాన్ ఇస్లాం రాజ్యమని ఏనాడు బహిరంగంగ ప్రకటించారో దేశములోని పౌరులకు రెండు విభిన్నములైన హక్కులు, విధులు ఏర్పడినవి. ముస్లింపౌరులు, ముస్లిమేతర పౌరులుగా పాకిస్థాన్ ప్రజలు వేరుచేయబడ్డారు. ముస్లింపౌరుల పౌరసత్వహక్కులువేరు, ముస్లిమేతరపౌరుల పౌరసత్వహక్కులువేరు. ముస్లింపౌరుల విధులువేరు. ముస్లిమేతరపౌరుల విధులువేరు. ఈవిధంగా పాకిస్థాన్ మతప్రాదిపదికపై పరిపాలన జరుగుచున్నది. ఇంకొకవిధంగాచెప్పాలంటే మతప్రాతిపదికపై పరిపాలనసాగే రాజ్యాలలో పౌరహక్కులు, విధులు వారివారి మతాలరీత్యా రక్షణ, నిర్వహణ జరుగుతూయుంటుంది. మరి లౌకికరాజ్యములోనో, పౌరులహక్కులు విధులు వారివారి మతాలనుబట్టి యుండకేరవు మతప్రసక్తే పౌరసత్వాలపటుగాదు. పౌరుడు ఏ మతానికిచెందినవాడైనప్పటికి, లేగా ఏమతానికి చెందనివాడైనప్పటికి దేశములోయుండే ప్రతి ఒక్క పౌరునికి ఎలాంటి హక్కులు, విధులు యున్నవో, అలాంటివే అతనికియుంటవి. లౌకిక రాజ్యాంగములో సాంఘికవ్యవస్థకు పౌరుడే ప్రాతిపదిక. అతడే మూలాధారము. మతరీత్యాగాని, సాంఘికపరిస్థితులదృష్ట్యాగాని, కులమును బట్టిగాని, మరి యితరవిధంగాగాని, పౌరుని ముఖ్యస్థితి తగ్గించేందుకు వీలులేదు. ప్రతిపౌరునిస్థితి అతను ఏమతానికిచెందినా, కులానికి చెందినా ఒకటే. మతాన్నిబట్టిగాని, కులాన్నిబట్టిగాని, మరేవిధంగాగాని పౌరసత్వాన్ని కుంచపరచేది లౌకికరాజ్యాంగములో కానరాదు.

లౌకికరాజ్యమంటే మతప్రసక్తిలేని రాజ్యమన్నమాట రాజకీయంగ లౌకికరాజ్యాంగములో మతాలనుగాని, కులాలనుగాని గుర్తించబడవు. అంతమాత్రాన లౌకికరాజ్యమంటే మత



డాక్టర్

పి. సి. అలెగ్జాండర్

ఎం. ఏ., లిట్.

వ్యతిరేకరాజ్యమనిగాని, మతాలన్నింటని త్రోసిరాజనే రాజ్యమనిగాని తప్పుడుగా భావించరాదు.

ఇటీవల కొన్ని అతివాదపత్రికలు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేలుగార్లు రాజకీయంగా జనబాహుళ్యానికి సంబంధించిన కార్యకలాపాలలో మతసంబంధమైన ఆచారాలను పాటిస్తున్నారని, తీవ్రంగా విమర్శిస్తూయుండడము, మనము చదవడము జరిగింది. వీరవిమర్శలలో లౌకిక రాజ్యాంగములో ప్రధాని, మంత్రులు తమ తమ మతవిశ్వాసాలను దాచుకోవాలని కాబోలు? ఇది లౌకిక రాజ్యానికి యుండవలసిన లక్షణముకాదు. లౌకికరాజ్యములో ప్రతి ఒకనికి మతస్వాతంత్ర్యమున్నది. కాని రాజ్యాంగము రాజకీయదృష్ట్యా మతాలనుగాని, కులాలనుగాని గుర్తించదు. భారతదేశము లౌకిక రాజ్యమని మనము ఎలుగెత్తి ప్రపంచానికి చాటబోయేముందు, మన హృదయాలను రాజకీయదృష్ట్యా ఆలోచించేందుకు అదుపులో పెట్టుకోవాల్సిన అవసరమున్నది. ప్రాచీన భారతములో రాజకీయ జీవితముపై కులతత్వము హెచ్చుపలుకుబడిని సంపాదించి, పెత్తనాన్ని చలాయించింది. ప్రాచీన భారత రాజకీయాలకు అధునాతన భారతరాజకీయాలకు పోలికయేలేదు. పురాతనకాలములలో పౌరసత్వము అనేభావనేలేదు. దేశములోనున్న ప్రతఒకడు పౌరుడే. పౌరులు తమహక్కులను కులాలరీత్యా సంఘములో ఏర్పడిన హెచ్చు తగ్గులనుబట్టి అనుభవించడము జరుగుతూయుండేది. తక్కువ కులమువారనే నెపముతో హెచ్చు ప్రజానీకానికి రాజకీయ, సాంఘిక, వైజ్ఞానిక, విద్యావిషయక హక్కులు, అవకాశాలు లేకుండా చేశారు. ఈ సాంఘికవ్యవస్థ కారణంగానే వివిధ కులాలమధ్య, వృత్తులమధ్య వైషమ్యాలు బయలుదేరడము, తత్ఫలితంగా భారతదేశము తన స్వాతంత్ర్యాన్ని కోల్పోవడము జరిగింది. మహమ్మదీయుల పరిపాలన కాలములో భారతదేశము నీచాతినీచమైన మతవైషమ్యసమన్విత రాజ్యంగా మారిపోయింది. ఎవరో కొద్దిమందితప్ప ఢిల్లీసుల్తానులు, మొగలాయి చక్రవర్తులు ఇస్లాం న్యాయసూత్రాలరీత్యా తమ పరిపాలనలను సాగించారు అట్టి తమ పూర్వీకుల అనాగరిక, అభివృద్ధి నిరోధకమైన మతవైషమ్య విధానాన్నే నేడు పాకిస్థాన్ ప్రధాని లియాకత్ ఆలీఖాన్ తన రాజ్యములో అమలుపరచ దలంచాడు. పౌరసత్వ హక్కులు ఒక్క ముస్లిములకే లభించేవి భారతదేశములో మహమ్మదీయుల పరిపాలనా యుగములో. మెజారిటీ ప్రజలైన హిందువులు మహమ్మదీయ మతమైన ఇస్లామ్ అనుచరులు కాకపోవడమువల్ల, వారికి పౌరసత్వ హక్కులు,

భావప్రకటనా స్వేచ్ఛ తదాది అవకాశాలు లేకుండా చేశారు. బ్రిటిషువారు భారతదేశములో కాలు నిలువద్రొక్కుకొనడముతో, పరిపాలనా విధానములో కొంతమార్పు వచ్చింది. ఆ సామ్రాజ్య వాదుల పరిపాలనలోనైనా భారతదేశము లౌకిక రాజ్యంగా మార్చబడలేదు. భారతదేశములో నున్న కులాలు, మతాలు, బ్రిటిషువారి పరిపాలన నిర్విఘ్నంగా సాగేందుకు ఎంతగానో తోడ్పడినవి. విభజించి, పరిపాలించడమే భారతదేశములో బ్రిటిషువారి రాజనీతి గాన వారు మత ప్రాతిపదికపై కొన్ని మతాలవారికి కొన్ని ప్రత్యేక అవకాశాలు కల్పించారు. అందువల్లనే వారు బలపడడము జరిగింది. అట్టి పరిస్థితులలో బ్రిటిషు ప్రభువులు లౌకిక రాజ్యంగా భారతదేశాన్ని మార్చదలంచలేదు. మార్చినందువల్ల వారికి ప్రయోజనము శూన్యము. అట్లుచేసిన వారి యునికికే ముప్పు. పైన చెప్పినవిధంగా లౌకిక రాజ్యము మతప్రసక్తికి తావులేని రాజ్యంగా యుండాలి. తెల్లదొరల పాలనలో కుల, మత తత్వాలు ప్రభుత్వముచే గుర్తింపబడిన సూత్రాలు. ప్రభుత్వోద్యోగాలలో శాసనసభలలో పరిపాలనా నిర్వహణ శాఖలలో మరి అనేక విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులమత తత్వాలకు అధికారయుతమైన ప్రాధాన్యతను, అధిక్యలను లభింపజేసింది బ్రిటిషు ప్రభుత్వము. అంతేగాక రాజ్యాంగరీత్యా, 1909, 1919, 1935 చట్టాలవల్ల బ్రిటిషు ప్రభుత్వము కుల, మత భేదాలను, ద్వేషాల నాధారంగా చేసుకొని, కొన్ని వర్గాలవారికి రాజకీయంగా చట్టసమ్మతమైన పెక్కు సదవకాశాలను కల్పించింది.

ఇంతకాలంగా, పారంపర్యంగా వస్తూయున్న మత ప్రసక్తితో కూడుకున్న రాజ్యాన్ని నేడు భారతదేశములో నెలకొల్పరాదనే నిర్ణయానికి భారతదేశము వచ్చింది. మనము గడచినవానితో పూర్తిగ సంబంధాలను త్రెంచుకొని, వినూత్న సాంప్రదాయ సిద్ధమైన లౌకిక రాజ్యాన్నేర్పాటు చేయబోతున్నాం. ప్రాథమిక హక్కులకు సంబంధించిన భారత రాజ్యాంగ చిత్తుముసాయిదాయొక్క మూడవ భాగముయందు లౌకిక రాజ్యాంగ లక్షణాలకు సంబంధించిన పెక్కు విషయాలు పొందుపరుపబడియున్నవి. ఈ రాజ్యాంగములో ఏపౌరునిపట్ల కుల, మత లింగ భేదములు పాటింపబడవు ప్రతిఒక్క పౌరుడు తనయిష్టమైనచోటికి వెళ్లేందుకు స్వేచ్ఛా స్వాతంత్రాలున్నవి. ప్రభుత్వోద్యోగాల్లో అందరికి ప్రభుత్వము పరిపూర్ణమైన సమానావకాశాలను కల్పిస్తుంది. అస్పృశ్యతను ఏ రూపములోను యీ రాజ్యాంగము సహించదు. అస్పృశ్యతను పాటించువారు చట్టరీత్యా శిక్షార్హులగుదురు. ప్రతిఒక్కనికి భావప్రకటనా స్వాతంత్ర్యమే కాక, సభాస్వాతంత్ర్యము, పత్రికా స్వాతంత్ర్యము తదితర స్వాతంత్ర్యాలు లభించును. ఎవరిమతాన్ని గూర్చి వారు ప్రచారము చేసుకోడానికి స్వాతంత్ర్యమున్నది. ప్రతి మతానికి మతసంబంధమైన సంస్థలను స్థాపించుకొనేందుకు హక్కున్నది.

కుల, మత ప్రాతిపదికలపై అనాదిగా జరుగుచున్న ఎన్నిక విధానాలను రద్దుచేయాలి. అలాంటివి లౌకిక రాజ్యాంగసూత్రానికి కేవలము విరుద్ధము. అయితే భారతరాజ్యాంగ చిత్తు ముసాయిదాయొక్క 14 వ భాగములో మైనారిటీ కులాలవారికి కొన్ని స్థానాలను ప్రత్యేకించడము జరిగింది. ఈవిధంగా కొన్ని కులాలవారికి రాజ్యాంగములో స్థానాలను ప్రత్యేకించడము లౌకిక రాజ్యాంగ సూత్రాన్ని అతిక్రమించినట్టే అవుతుంది. లౌకిక రాజ్యము రాజకీయంగా ఎలాంటి కులమత భేదాలను పాటించరాదు. భారత రాజ్యాంగములో, మైనారిటీలకు విశ్వాసాన్ని కల్గించేందుకే కొన్ని ప్రత్యేకసౌకర్యాలు కల్పించబడినవి. మైనారిటీల ప్రతినిధులు తమకు రాజ్యాంగములో స్థానాలను ప్రత్యేకించ నవసరములేదని చెప్పియుండవలసింది. ఏది ఎట్లున్నప్పటికి యీ స్థానాలను ప్రత్యేకించడము ఒక పది సంవత్సరములవరకే అమలునందుంటుంది.

కేవలము రాజ్యాంగ రచన విధానమువల్లనే లౌకికరాజ్యము భారతదేశములో ఏర్పడజాలదు. దేశములోనున్న మెజారిటీ, మైనారిటీ ప్రజలయొక్క వైఖరిపైననే భారతదేశ భవిష్యత్తు ఆధారపడియున్నది. లౌకికరాజ్యమును భారతదేశంలో జయప్రదంగా ఏర్పాటుచేయడము ప్రజానీక యిష్టముపైననే ఆధారపడియున్నది.

(ఆంగ్లమునుండి అనువాదం: శ్రీ ఉదతా వెంకటేశ్వర్లు)




'మన పెద్దరైతు'

సర్దార్ వల్లభాయ్ పటేల్



'సర్వప్రియ'

స్వర్గీయ సరోజినీదేవి



రాష్ట్రపతి

డాక్టరు. భోగరాజు పట్టాభిసీతారామయ్య

నెల్లూరువారి మాట చంద్రశేఖరం కాని చంద్రశేఖరంది నెల్లూరేకాదు ఆంధ్ర దేశమంతా. చెన్న రాజధాని హిందూదేశమే అతనిది. అతని కళ, ఆశయాలు, పట్టుదల - యివే యిందుకు కారణాలు.

మేటినటుడు; మేకప్‌లో అసమాన ప్రజ్ఞావంతుడు. మనోయుక్తియుక్తులలో అద్వితీయుడు. ఆలోచనలో, ఆశయాలలో నవీనత్వం, అభ్యుదయం, రిఫైన్‌మెంట్ వున్నవి. నాటకళాభివృద్ధి విషయంలో మన జిల్లాలో ఎంతో కృషిచేశాడు. నాటక విద్యాశాల స్థాపించి అనేకమంది విద్యార్థులకు నటనలో, వేషధారణలో, నాటకప్రదర్శనాలలో కాంపిటీషన్లు ఏర్పాటుచేసి వారికి ఎంతో ప్రోత్సాహము కలుగచేశాడు. క్రొత్త క్రొత్త నాటకాలను ప్రాక్టీసుచేసి ప్రదర్శించాడు. కళా వుత్సవాలు జరిపించాడు. వుపన్యాసాలు యిప్పించాడు. నాటకలైబ్రేరీ ప్రారంభించాడు. నూతన ఏకాంకనాటకాలు ప్రదర్శించాడు.



నిజస్వరూపంలో

శ్రీ వైద్యుల చంద్రశేఖరం

నెల్లూరు జిల్లాలో కార్యక్రమంజరిపి 6,7 సంవత్సరములయినవి.

ఈ వ్యవధిలో ఎన్ని ప్రాంతాలకు వెళ్ళినాడో, ఏ విధముగా ప్రదర్శనములు ఏర్పాటు చేశాడో, ఎటువంటి ప్రజలలో కలసి మెలసి వారికి కళాభిరుచి, ఆనందం కలుగచేశాడో, ఎంతమంది యువకులకు నటనయందు ప్రవేశం ప్రోత్సాహం కలిగించాడో, ఎంత కీర్తిని సంపాదించాడో ఒక పుస్తకం వ్రాయవచ్చు. అదే పైజామా, అదే లాల్చీ, అదేసంచి వీటితో తిరిగి యీరోజు నెల్లూరి వీధుల్లో తిరుగుతున్నాడు,


కాని దీపస్థంభంమాదిరి యితర ప్రాంతాలకు తన జ్యోతిని ప్రసరింప చేస్తున్నాడు. వీరిని గూర్చి నటకావతంస స్థానం నరసింహారావు ఎంతగొప్పగా వ్రాశారో ఆ వ్యాసం స్థలాంతరమున చూడవగును.

"ఇంతగొప్ప నటుడు ఆంధ్రదేశం వాడైనందుకు మనమంతా గర్వించాలి" అని ఆచార్య రంగాగారు అన్నారు.

"మీ కళాచాతుర్యాన్ని ఎప్పుడూ మెచ్చుకొంటాను. మీ విద్యాకళా ప్రదర్శనానికిగాను తగుఅవకాశాలు పరిస్థితులు, కలుగచేయ నందుకు విచారిస్తున్నాను" అని ప్రధాన న్యాయమూర్తి పి. వి. రాజమన్నారుగారు అన్నారు.

నెల్లూరుజిల్లా తరఫున నాటకళా రాయబారిగా హిందూదేశంలోని గొప్ప పట్టణాలకు వెళ్ళి వీరి అసమానకళల ప్రదర్శించడానికి కావలసిన సామగ్రి, ధనానుకూలం కలుగచేయ వలసిన భారం నెల్లూరు పౌరులది. నెల్లూరు పెద్దలది.





తన ప్రియురాలు తలపునకు వచ్చినప్పుడు సంతోషాతిశయంలో తన్మయుడైయున్న ఒక సైనికుని వేషంలో.



కళాకల్పనలో నిరాశ, నిస్పృహలతో దేశదిమ్మరైన ఒకకళాకారుడుగా....

కాలజ్ఞాన తత్త్వాలు

—నెల్లూరు వెంకట్రామానాయుడు.

రేపు నింగుమారి రేపోమాపో వచ్చి
కష్టజీవులకును కడుపుగొట్టి
లంచగాండ్ల ప్రతిభ రగిలించి చేయురా
విశ్వదాభిరామ, వినర రామ!

\+ + +

ఎన్. జి. ఓ. ల సమ్మె ఏనాడో జెప్పను
పోస్టు, రైలు సమ్మె మొన్న వచ్చె
గాంధితోడ పోలెజోకు కాంగ్రెసుల
విశ్వదాభిరామ, వినర రామ!

\+ + +

రామపాద సాగరంబందున్ సర్కార్ది
కృష్ణ పెన్న నీటి తృష్ణ మనకు
ఆంధ్ర రాష్ట్ర మొస్తె అదికొంపముంచురా
విశ్వదాభిరామ, వినర రామ!

ఉత్తరాదివారు [illegible] అంటారు
దత్తమండలిందున్ దంచుతారు
నడుమ [illegible] మనము నాల్కల్ల బెడతాము
విశ్వదాభిరామ, వినర రామ!

రామపాదజలము రావు నెల్లూరుకు,
[illegible]
ఆంధ్రరాష్ట్రమొస్తె అగచాట్లు [illegible]
విశ్వదాభిరామ, వినర రామ!

\+ + +

పదవుల తృష్ణతో పార్టీ కడుపారికి
సంయుక్త మద్రాష్ట్ర సమసిపోవు
కొట్టిపట్టిపోరు పిల్లదిల్లిపరీతి
విశ్వదాభిరామ. వినర రామ!

మండలీయుడొకడు మంత్రిగా నుండిన
ప్రజల కార్యములును భంగపడవు
[illegible] కాల దన్నుక కోర్కెల
విశ్వదాభిరామ, వినర రామ!

\+ + +

కమ్యూనిజము నాప గట్టిడీ మార్గంబు
తక్షణంబు అరయ దలపవలయు
దండనంబు గాదు దాన్ని మాన్పెడు మందు.
విశ్వదాభిరామ, వినర రామ!

కూలి, రైతు లొకటు కూడి జీవించగ
సేద్య మేకముగను సేయుటొకటె
పల్లెటూళ్ల బాగు పరచ మార్గంబిదే.
విశ్వదాభిరామ, వినర రామ!

పేద, ధనిక వర్గ భేదంబు పెంపొంది
పల్లెటూళ్ళు కలకబారి పోరు
సేద్య మేకముగను సేయింగ కలపరా
విశ్వదాభిరామ, వినర రామ!

ఇట్టి ఫక్కి దక్క నెట్టి సంస్కారమైన
పల్లెటూళ్ల బాగు పరచబోదు
కక్షలేకని తుదకు కాంగ్రెసోళ్ల పాలగు
విశ్వదాభిరామ, వినర రామ!

కూలి హెచ్చించినా, కూడు గల్గించినా
హెచ్చు తగ్గు వర్గ చిచ్చు పోదు
ఏక వృత్తిపథంబు యిమిడించివేయరా
విశ్వదాభిరామ, వినర రామ!

పంచాయతీలనీ, పరపతి నిధులని
ఎన్ని కల్పించినా యేమిఫలము?
రైతు, కూలి కేకరాశిలో జేర్చక.
విశ్వదాభిరామ, వినర రామ!

\+ + +

పల్లెటూళ్ల సలహా బాగా సెయున్నది
మిల్లు, కూలీల్ పరీక్ష చెల్లుబెట్లు?
శాస్త్రీయులకు కేంటి గతులం కల్పించరా
విశ్వదాభిరామ, వినర రామ!

పశులు [illegible] కాపరిమితి కొలువులు,
[illegible]
భాగమిచ్చి వాళ్ళ నంధించి చేయరా
విశ్వదాభిరామ, వినర రామ!

\+ + +

విద్యాలకు వృత్తి చేర్పరా వేగమె
శుద్ధవిద్య యేమి కూడుపెట్టు?
పాత చదువులన్ని పడగొట్టి చేయరా
విశ్వదాభిరామ, వినర రామ!

హరిజనులకు వేరు హాస్టళ్ళు యుండునా?
వాసములకు వేరు వాడలేల?
అందరి కొక్కటే ఆశ్రయ మియ్యరా
విశ్వదాభిరామ, వినర రామ!

\+ + +

పల్లెటూళ్ల వైద్య పద్ధతి పెంచాలి
ఉత్త సంచులచట వున్నవోయి!
కలిగినంతలోన కల్పించ యోచించు
విశ్వదాభిరామ, వినర రామ!

టీచరులకె వైద్య ట్రైయినింగు గాంచిచ్చి
దినమున కొకగంట పనిచేసి
పల్లెటూళ్లన్ని యాస్పత్రులై వెలయవా!
విశ్వదాభిరామ, వినర రామ!

ఉన్న వసతితోనె వూళ్లన్నిటికి వైద్య
భిక్ష పెట్టవచ్చు పేర్మి హెచ్చ
చెప్పెడుమాటల చెవిబెట్టువాడేడి?
విశ్వదాభిరామ, వినర రామ!

ఆకు పత్రులంటు, అసమాన ప్రతిభంటు,
తేలు, పాము, విషము దింపుచేవ్రు
పల్లెవాండ్ల వైద్య స్థితిబట్టిదారురా
విశ్వదాభిరామ! వినర రామ!

టీచరులకు రేపు తేలు, పాము చికిత్స,
మంత్రిశక్తినిచ్చి మనుపరయ్యా
అపుడు కానుపించు అసమానమగు సేవ
విశ్వదాభిరామ, వినర రామ!

చిట్కా వైద్యమెల్ల చెదరిపోయున్నది
ఒక్కచోటజేర్చి చక్కబరచి
పారమార్థికులకు పంచిపెట్టండయా
విశ్వదాభిరామ, వినర రామ!

\+ \+ \+

తప్పుదారిదొక్కి తడబడుచున్నాము
చదువు సాము రెండు వదలి పోయె
కందిచేనిలోన కల్లు వెదకుదయా
విశ్వదాభిరామ, వినర రామ!


చదువు సాము పూర్వ సాంప్రదాయంబున
బుద్ధి దేహబలము వృద్ధియయ్యె
నేడు ప్రేతకళకు నిలయంబులాయెరా
విశ్వదాభిరామ, వినర రామ!

శేకువర్షాముసే విద్యగిరచెడి వేళ
రెండలోన బుద్ధి మండిపోను
పరుల పాలనమున ప్రాప్తింపెరా యిది
విశ్వదాభిరామ, వినర రామ!

బల్లలు కుర్చీలు భరియింపరానివి
కీడెగ్గాని మంచి గూడదందు
చాపమీద చదువు సాగింపరా మరి!
విశ్వదాభిరామ, వినర రామ!




నెల్లూరు శ్రీ కస్తూరిదేవి బాలికా పాఠశాల భవనాలు





కస్తూరిదేవి పాఠశాల హాస్టలు



కాలేజి విద్యార్థులకుగా క్రొత్తగా కట్టబడిన హాస్టల
'నెహ్రూమాన్షన్సు'

లోకనాయకు లెవరు?

శ్రీ చుండి జగన్నాధం

ప్రపంచాన్ని ఇకనడిపించేదెవరు? దానినిరక్షించగలవారెవరు? స్టాలిన్, ట్రూమన్, బ్రిటన్, నెహ్రూ- మరెవరు? వీరెవరిచేతా ఆపనికాదు. ఆశక్తి ఒకమానవునికేవుండెను. ఇప్పటికైనా మించిపోలేదు- ఆయన ఉపదేశాన్ని గ్రహించే శక్తి లోకానికి వుంటే ముక్తి మార్గంవుంది.

కార్మిక విప్లవంద్వారా లోకోద్ధరణ జరగాలని పూనుకున్న కమ్యూనిస్టు మహోద్యమం చెడి, తప్పుదారి బట్టినతర్వాత, దానికి నాయకమణియై స్టాలిన్ వర్ధిల్లినాడు. గనక ప్రపంచానికి దారిచూపించే శక్తి అతనికిలేదు. రష్యాలో గెల్పొందిన విప్లవోద్యమం ఆదర్శంలో కుంటుపడకుండా, విచక్షణాభావంతో రష్యా రాజకీయాలను ప్రపంచ విప్లవాన్ని వేరుచేసి, లెనిన్ కన్పరచిన దూరదృష్టినే ఆ ఉద్యమం అప్పటినుంచీ కన్పరచివుంటే, ఈనాడు అమెరికా వద్దకు ఆటంబాంబుచేత పరిస్థితి వుండేదికాదు. ప్రజాభిప్రాయం అమెరికా వైపున వుండేదికాదు. అమెరికాలోనే ఒక నైతిక పరివర్తనం కలిగేది. 1917 లో రష్యా విప్లవానంతరం, దానిమీదకు దూకేటందుకు బ్రిటిష్ ధనాఢ్యులు చేసిన పన్నాగమును బ్రిటిష్ లేబర్ ఉద్యమం ఎదుర్కొన్నట్లుగానే, ఈనాడు అమెరికా వైఖరిని అదేవిధంగా ఆదేశంలోని ప్రజానీకం ఎదిరించేది. బహుశా అమెరికా ప్రభుత్వానికి ఇట్టి వైఖరి అవలంబించే సాహసం వుండేదికాదు.

ఇప్పటికైనా తూర్పు యూరప్‌లో సోవియట్ రష్యా ప్రేరేపణకల్గిన కమ్యూనిస్టు పార్టీలు అవలంబించే విధానంలో మార్పువస్తే, పరిస్థితి అభ్యుదయమార్గానికి అనుకూలం కాగలదు. తమకు పూర్తిగా సహకారాన్ని, తమ చేష్టలను అభిప్రాయాన్ని పూర్తిగా అంగీకరించే ఇతర పక్షాలతో కమ్యూనిస్టు పార్టీలు ఆయా దేశాలలో కలిసి పనిచేస్తున్నవి. తమ్ము విమర్శించే పక్షాలను విరోధులుగా భావించి హింసిస్తున్నవి. ప్రజాస్వామిక విధానంలో [illegible] విమర్శించే పక్షాలకు స్వేచ్ఛను అధికారంలోవున్న మనం కలిగించి, దానిని ఆదరించవలెను. ప్రజలు త్యాగంచేసినిర్మించుకున్న రాజ్యాన్ని కూలద్రోసే కుట్రదారుల సంగతివేరు. ఆ తరగతికి చెందని విమర్శకులు ఉత్తరోత్తర దేశానికి బలం కల్గించగలరు.

అంతేగాక ప్రపంచ ప్రజానీకాన్ని ఉద్ధరించే అభిలాష స్టాలిన్‌లో [illegible] వున్నదనేవిశ్వాసం లోకంలోని ప్రజాసామాన్యానికి కలగలేదు.

ఇక పోతే ట్రూమన్‌బాబు అవలంబించే విధానంకూడా నిర్దిష్టంగాలేదు. యూరప్‌ఖండాన్ని ఉద్ధరించడానికీ, అక్కడిప్రజలను ఆకలిబాధనుండీ - క్షామంనుంచీ తప్పించేటందుకు అమెరికా పూనుకున్నదిగాని, అమెరికా ప్రాపంచికవిధానం మొత్తంమీద లోకంలోని పీడిత ప్రజలకు భయంకరంగా వున్నది. డాలర్లతో దేశాల్ని లొంగదీసి, వాటికి మిలిటరీరక్షణలిచ్చి రష్యావ్యాప్తికి అడ్డకట్టగా వాటిని ఉపయోగించాలనే ప్రధానోద్దేశం అమెరికాలో ఎక్కువగా కన్పిస్తున్నది. అందుచేత ప్రజలకు అమెరికా పాలసీలో విశ్వాసంలేదు. స్వదేశీయులలోనే రంగుభేదంచేత కొందరినీ, కమ్యూనిస్టు భావభేదంచేత కొందరినీ అమెరికా ప్రభుత్వం ద్వేషిస్తున్నది.



అందుచేత ట్రూమన్ విధానం లోకరక్షక విధానంకాదు.

ఇక నెహ్రూవిధానం. ఈయన ఆసియా విధానం, వైదేశికవిధానం సిద్ధాంతరీత్యా నిర్దిష్టమని ప్రపంచాన్ని మెప్పించినవి. కాని ఆచరణలో వైదేశికవిధానం దేశాన్ని అమెరికాపక్షంలోకి తీసుకపోతుందనేభయం కలిగింది. అసలు దేశంలో అధికారం ప్రజాస్వామిక జనసామాన్యానిక ఎక్కువగా చెందేపద్ధతులలో నడిస్తే, చుట్టుపట్లదేశాలలో రగిలినఅగ్ని ఇక్కడవ్యాపించకుండా చేయవచ్చును.

బ్రిటిష్‌విధానం ఇండియాను రష్యాకెదురు మొగ్గకుండాచూచి, బ్రిటిష్ సంబంధంగలదేశలతో ఎక్కువగా బాంధవ్యంకల్పించి, అమెరికాకు దగ్గరచేర్చవలెనని సంకల్పించింది. బ్రిటిష్ దేశీయవిధానంలో నిర్దిష్టమైన అంశములు విశదంగా వున్నకిగాని బ్రిటిష్ వైదేశికరాజ్యాంగనీతి సామాన్యులు సాధారణంగా అంగీకరించగల పద్ధతిలోలేదు.

బ్రిటిష్ దేశీయవిధానం చైతన్యంగల ప్రగతిశీలపక్షాన రాజ్యాధికారంవహించిన అభ్యుదయపక్షం అవలంభించదగిన ప్రగతిశీలవిధానమును సూచిస్తున్నది. ప్రాపంచిక వ్యవహారాలకు ఇదిఒక ఆశాకిరణం.

ప్రపంచమంతటా ప్రజాతంత్ర విధానం అమలుజరగవలెను. యుద్ధాలు గెల్చేవారు శాంతి నిర్మాణానికి పనికిరాకపోతే వారిని తొలగించి యోగ్యులైనవారికి అధికారం ఈయవలెను.

ఇందుకై దేశదేశాల పరివర్తనలో పరివర్తనం కావలెను. ఈపరివర్తన సందేశాన్ని మానవకోటికి అందజేసినఘనుడు అమరజీవి మహాత్మాగాంధి. రాజ్లో, సామ్రాజ్యవాదుల మనసులు, కాపిటలిస్టుల చిత్తవృత్తి కరుగకపోని ఆ శక్తుల వల్ల పీడింపబడే ప్రజాకోటిలో స్వాతంత్ర్య పరివర్తనం కల్గితే, ప్రపంచానికి విముక్తిమార్గం ఎంతోదూరంలోలేదు.

మనుష్యులలో అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం, నైతికశక్తి, తిరుపరి మంచితనం కావలెనని గాంధిజీ ప్రబోధించినాడు. మహాత్మాగాంధి దేశంలోని ధనవంతులు పేదలను దోచినట్లు, దొంగబజారు వ్యాపారంచేసినట్లు, జాతి దురంహారం కలిగివున్నట్లు ఇక్కడా వుండకపోవచ్చు. బిర్లా, డాల్మియా ప్రభృతుల పెట్టుబడిదారీ తత్వంలో మార్పురాలేదు. వారెవరూ ధర్మకర్తలు కాలేదు. పూర్తిగా వారిలో కొందరు అధర్మకర్తలు అయినారు.

ఐనప్పటికీ దేశంలోని సామాన్యప్రజలలో నిలిచివున్న ఒక మహాశక్తిని ఆయన మేల్కొల్పినాడు. సర్వం దేశంకొరకు త్యాగంచేయగల చైతన్యమును వారిలో పుట్టించినాడు. ధర్మదీక్షకొఱకై ప్రపంచంలో ఒక జాగృతినికూడా కల్గించినాడు.

అనేకదేశాల ప్రజలలో, ముఖ్యంగా రష్యా, బ్రిటన్, అమెరికా ప్రజలలో ఆ ధర్మనిరతిని ప్రబోధించి ఆత్మనాశన, లోకవంచక విధానమైన యుద్ధపద్ధతినుండి లోకాన్ని తప్పించగల కంకణబద్ధుడు కావలెను.

ఇటీవల పారిస్‌లో జరిగిన ఆసియా, ఆఫ్రికా తదితర ఖండాలలో పీడితప్రజల సభలో దీన బాంధవులైన ఫెన్నర్‌బ్రాక్వే ఆది ఘటికులు పాల్గొన్నప్పటికీ, ఆ సమావేశప్రభావం ప్రపంచ ప్రజాసామాన్యం మీద పడలేదు. కారణం: అన్నిటికంటె ఉత్తమమైనది ధర్మదీక్ష-అన్యాయాన్ని నిర్భయంగా ఎదుర్కొనే చిత్తవృత్తి-అనే సంగతి స్పష్టంకాలేదు.

నీదేశం తప్పుచేస్తే తప్పుచేసిందని చెప్పే ధైర్యం అవసరం.

అట్టి అభిప్రాయాన్ని ప్రచారంచేయడానికి ఎల్లప్పుడూ మహాత్ములు మనవెంటవుండరు. తెలుసుకునే శక్తివుంటే వారి ఉపదేశములున్నవి.

ప్రపంచాన్ని మూడవప్రపంచ యుద్ధం నుండి ఈనాడు ఏదేశపు రాజకీయమూ రక్షించలేదు. నీవు ఏపక్షంవహించినా యుద్ధాన్ని తప్పించలేవు; అటంబాంబులు పడితే సర్వనాశనం అవుతుంది.

అందుచేత లోకరక్షక శక్తిని ప్రపంచంలో ఉద్భవింపచేయడం యుద్ధనివారణ యత్నకారుల ప్రథమకర్తవ్యం. ఆచరణద్వారా గాంధిని సంస్మరించడమే అందుకు మార్గం. తక్షణం గత్యంతరం లేదు.

ఉత్కృష్టతర జాగృతి పొందిన ప్రపంచ ప్రజానీకమే శాంతికి రక్ష. అందులో సందేహంలేదు. కాని అంటునే పైనచెప్పిన మార్గమే శరణ్యం.

ప్రపంచంలోని ప్రగతిశీల, అభ్యుదయ పక్షములన్నీ ఆమార్గాన్ని బలపరచవలెను.

విజ్ఞానం, మానవిక శాస్త్రం సర్వం ప్రజలకు ఉపకరించవలెనంటే ఆ మార్గమును అనుసరించడము తక్షణ కర్తవ్యం.

★ మన చిత్ర పరిశ్రమ ★

"ఆమంచర్ల"

రమారమి మూడేండ్లక్రింద బొంబాయినగరంలో భారత ప్రభుత్వం మన ఫిల్మ్ పరిశ్రమ యొక్క పుట్టుపూర్వోత్తరాలను చెప్పదలచింది. ఆ కథనంతా రెండు వేల అడుగుల ఫిల్మ్‌గా తయారుచేసి ప్రదర్శించాలని వారి సంకల్పం. ఈకథ- దర్శకుడూ, నిర్మాతా, ప్రధాన నటుడు- వీటినన్నింటిని ఒక్కడే నిర్వహించుకుంటూ ఒక్క సహాయ చిత్రగ్రాహకుని తోడ్పాటుతో సంపూర్ణ చిత్రాన్ని ఒకదానిని నిర్మించే నాటినుండీ, నేటివరకు సాగిపోతుంది. ఈ ప్రయత్నం మెచ్చుకోదగిందే కానీ ఫలించింది కాదు. ఎందువల్లననేది తెలిసిన విషయమే. ముప్పైయేండ్లలో ఎందరు ధనవంతులో, ఎందరు కళాభిమానులో, ఎందరు వ్యాపారస్థులో, ఎందరెందరో ఈ చిత్రకళాసుందరితో ప్రణయపూజ సాగించారు. ఆ కథనంతా రెండువేల అడుగులలో పొందుపరచటం సాధ్యమా? అంతేకాదు, రెండుముక్కల్లో చెప్పటమూ సాధ్యం కాదు.

మూగసినిమాలు వచ్చిన క్రొత్తల్లో సినిమా చూచేవాళ్ళు ఏ కొందరో- ఇంగ్లీషు చదవనేర్చినవారు, అర్థంచేసుకోగలవాళ్ళు- నాడు వచ్చేవన్నీ విదేశచిత్రాలే. బొంబాయి,మద్రాస్ లాహోర్‌లాంటి పెద్ద పెద్ద నగరాలలోను, మరికొన్ని పెద్ద పట్టణాలలోను యూరోపియను సినిమాహాలులుండేవి. మనవారిని మిక్కిలి అరుదు. ముఖ్యానికి టాకీ రాకపోవటంవలన ఆనాడు ఫిల్మ్ పరిశ్రమ చురుకుగా సాగలేదు. 1930, 31 లో టాకీ ఫిల్మ్ మొట్టమొదటసారిగా మన దేశంలోనికి వచ్చింది. టూరింగు సినిమాలు మొదలైనవి లెక్కలోనికి తీసుకోకుంటే యించుమించుగా ఈ క్రింది అంచనా సరిపోతుంది. మనదేశమంతటికీ 1927 లో 309, 1940 లో 996, 1947 లో 2000 సినిమాలు (హాలులు) ఉండేవి. ఇప్పటిలో యీ సంఖ్య పెరిగినమాట వాస్తవమే. కాని తయారవుతున్న ఫిల్మ్‌ల కంటే యీ సంఖ్య చాల తక్కువ. దానికి తోడు విదేశఫిల్మ్‌ల దిగుమతి మరీ యెక్కువైంది.

సర్వ జనాదరణీయమైన చక్కని చిత్రం నిర్మించటం యేనిర్మాతకైనా యిష్టమే. మన దేశమీనాడున్న స్థితిగతులలో పోల్చిచూస్తే ప్రాచీనకాలం మహోజ్వలంగా కనిపించటం



రచయిత

సహజం. మనదేశం ఆనాడు తేజోవిరాజమానమై విలసిల్లింది. మన దేశచరిత్రలో ఒడలు పులకింపజేసే ఘట్టాలు కావలసినన్ని వున్నాయి. అందువలననే చారిత్రాత్మకమైన చిత్రాలు ప్రజల హృదయాలను చూరగొన గలవనుట నిస్సందేహం. మన చరిత్రలో, మన సాహిత్యంలో, మన సాంఘికజీవనంలో, చిత్రనిర్మాణానికి పనికివచ్చే విషయసంపత్తి విశేషంగా వున్నది. దానితో ఒక్క మనదేశాన్నే కాదు- సర్వజగత్తును సంతోషపెట్టగల చక్కనిచిత్రాన్ని తీయవచ్చు. హిందీలోవచ్చిన 'చిత్రలేఖ', 'పుకార్', 'సికిందర్', 'సామ్రాట్ విక్రమార్క' మొదలైన చిత్రాలు ప్రజలనెంత ఆకర్షించిందీ మనకు తెలుసు.

విదేశాలకు పనికిరాగల చిత్రాన్ని తయారుచేయటమంటే, వాటితో ఎదుర్కొడ్డి నిలువగల పరిపూర్ణ శిల్పకళా విశిష్టతను సంపాదించటం అత్యవసరం. ఆ పని యీనాడు, ఇంతత్వరగ సాధ్యమయ్యేదికాదు. కెమెరామెన్, సౌండ్ రికార్డిస్టులూ, లేబరేటరి సూపర్‌వైజర్లు-తదితర శిల్పజ్ఞులందరూ ప్రయత్నపూర్వకానుభవంతోనే అంతకౌశలాన్ని సంపాదించారు. మన ఫిల్ము పరిశ్రమ ముప్పయిరెండేండ్లనాటిదే నన్నమాట మనసులోనుంచుకుంటే మనవారి 'స్టాండర్డ్' హెచ్చుస్థాయిలోనే వున్నట్లు ఒప్పుకొని తీరవలసిందే. టెక్నిక్‌లోపాలు అంతగా గమనించకుంటే మన చిత్రపరిశ్రమ బాగుగా అభివృద్ధిపొందినట్లు పరదేశీయులుకూడా ఒప్పుకుంటారు. మన చిత్రాలలో చక్కని కథావస్తువుతో నిర్మితమైన ఫిల్ములను ఇంగ్లాండు, అమెరికా దేశాలకు ఎగుమతిచేయవచ్చు నిస్సందేహంగా. శాంతారాం నిర్మించిన 'డాక్టర్ కొట్నీస్ అమరగాథ'ను ఇంగ్లీషులో తయారుచేయబూనుట మనం వినిందే. వాసన్‌గారి 'చంద్రలేఖ'ను (బాగోగులలావుంచండి) హిందీలోకూడా తయారుచేసి యావద్భారతదేశ ప్రచారం కలిగించాడు. మరికొన్ని దినాల్లో ఇంగ్లీషు వర్షన్ కూడాతీసి అమెరికా ఇంగ్లాండు దేశాలకుపంప తలపెట్టవచ్చు-ఇవి మనఫిల్ము పరిశ్రమలో ప్రోత్సాహకరమైన విషయాలు.

యుద్ధానికి పూర్వం తయారైన చిత్రాలలో 14 వేలు, 16 వేల అడుగులకులోపుగా వుండేవి అరుదు. ఈరోజుకూ అరవచిత్రాలు 19 వేల అడుగులవికూడా వున్నాయి. యుద్ధంవచ్చిన తర్వాత ఫిల్మ్ పొడవు 11 వేల అడుగులకు మించరాదనీ, దానితోపాటు రెండువేల అడుగుల న్యూస్‌రీల్సు చూపాలనీ ప్రభుత్వశాసనం వచ్చింది. యుద్ధం అంతమొందిన తర్వాత ఈ శాసనం ఉపహరించబడటం మరలా యిటీవలే మన ప్రభుత్వం చిత్రనిడివి, 13 వేల అడుగులుగా నిర్ణయించుతూ శాసనంచేయటం తెలిసిన విషయమే. దీనిపైన చెలరేగినవి వాదోపవాదాలు ఎన్నో. కానీ ఈ శాసనం ఫిలింపరిశ్రమకు మంచి భవిష్యత్తునే సూచించుతున్నదని నా ఎన్నిక. ఇప్పుడిప్పుడే ప్రభుత్వం ప్రజల జీవితంలో సినిమాకుండే ప్రాధాన్యతన్ను, చిత్రాలద్వారా నెరవేర్చగల యెన్నో ప్రయోజనాలను చక్కగా మనసుకు తెచ్చుకోగలిగింది. ఇన్ఫర్మేషన్ ఫిల్మ్స్ ఆఫ్ ఇండియా,

చిత్రపరిశ్రమలో చెప్పదగినంత కృషి చేయగల దని మనం ఆశించవచ్చు. మనకు నేడు కొఱతగావున్న శిల్పోపకరణాలను పెక్కింటిని తెప్పించుచున్నట్లుకూడా తెలుస్తున్నది. శీఘ్రకాలంలోనే మనదేశంలో, ఫిలిం పరిశ్రమ శాఖకు ఒక ప్రత్యేకమంత్రి నియమింపబడవలసిన అవసరంకూడ ఏర్పడగలదని నానిశ్చయం.

యుద్ధంవలన ప్రజలజీవితంలో కలిగినమార్పు లెంతో ముఖ్యమైనవి. ఒకవిధంగా జీవితాన్ని నెట్టుకపోవడంలో ప్రజలకు విసుగు జనించింది. మరింత మంచివస్తువులు కావలెననే కోర్కె ఉదయించింది. ఫిలిం పరిశ్రమ పైకూడా దీని ప్రభావంపోకింది. తామిన్నిదినాలుగా చూస్తున్న చిత్రాలు ప్రజలను తృప్తిపరచలేకపోతున్నాయి. 11 వేల అడుగులలోను 2500 అ. తక్కువలేకుండా ఏడు పలో (మంచి) సంగీతం, డ్యాన్సులు, అర్థంలేని మోటుహాస్యం,—వీటిడో నిండిపోయేది. ఇటువంటివాటితో ప్రజలను మెప్పించగలగటం ఈ దినాల్లో మరీకష్టం. కానీ ఫిలిం పరిశ్రమలో వచ్చిన మార్పు అంతసులువుగా మనకు గోచరించదు. అంతవరకు తయారైన చిత్రాలను తలదన్నే ఉత్తమ చిత్రాలు నాణ్యంతో ఆ మార్పు వ్యక్తమైంది.

నేను చెప్పదలచుకొన్నది. 1944లో నేను చూచిన హంరాహీ, 1947లో చూచిన 'ధరతీకేలాల్' అనే చిత్రాలనుగురించి 'హంరాహీ'ని, కలకత్తా న్యూథియేటర్సు వారు నిర్మించారు. ఇది సాంఘికచిత్రం. పెట్టుబడీ పరిశ్రమలకు మధ్యనుండే ఎడతెగనివైరం కథలోని ప్రధానవిషయం. ప్రపంచంలో జీవనయాత్ర సాగించటానికి ధనమే ప్రధానఅవసరం కాదు; సంస్కృతీ సౌశీల్యాలు, విశేషవిజ్ఞానాలు, పరువుప్రతిష్ఠలు, ప్రకృతి ప్రసాదితులయందే వుంటాయి, ధనబలంతో కొనితెచ్చుకో దలచిన వారికి గాదు.— ఈ యదార్థాన్ని చక్కగా ప్రతిబింబించింది, 'హంరాహీ! భావగర్భితమైన సంభాషణలే ఈ చిత్రానికి వన్నె చేకూర్చాయి.

'ధరతీకేలాల్' ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ ఎసోసియేషన్‌వారు నిర్మించినచిత్రం. పెక్కురు విద్యాధికుల తోడ్పాటుతో అహమ్మద్ అబ్బాస్ అతిస్వల్ప వ్యయంతో, నిర్మించాడు. భారతదేశ ప్రజల వాస్తవికజీవిత ప్రతిబింబమే "ధరతీకేలాల్! ఇటీవల తెలుగులో వచ్చిన 'ద్రోహి' చిత్రం అభ్యుదయమార్గంలో తయారైన చిత్రాలలో ఒకటిగా చెప్పవచ్చు. దీనియందు లోపాలు చాలావున్నమాట నిజమే. ప్రజల అభిరుచులను నిర్మాతలు అపార్థం చేసుకోవటంవల్లనే ఇట్టి లోపాలు ఈనాడు ఉంటున్నాయి. ఇటువంటి వాటిని సంస్కరించుకొంటే ఉత్తమచిత్ర నిర్మాణం జరగగలదని ఆశింపవచ్చు. చాలీచాలని ధనంతో ఏదో సంస్థను నెలకొల్పి అది మధ్యలో నిలిచిపోవటం ఈనాడు జరుగుతున్న విశేషం. కనీసం మూడు లక్షల యాభైవేల రూపాయలు చేతిలోవుంటే కానీ ఏ నిర్మాతా పరిశ్రమలో కాలుపెట్టరాదని ఖచ్చితంగా తెలుసుకోవాలి.

మన ఫిలిం పరిశ్రమకు సంబంధించిన వివరాలను ఆమూలాగ్రంగా తెలుపుటకు తగినంత "మెటీరియల్" లేదు. మన దేశంలోని వివిధ ఫిల్మ్‌కంపెనీలు, డైరెక్టరులూ మొదలైన విషయాలనుగురించి. "ఫిల్మ్‌డైరీ" అనే పుస్తకం ద్వారా తెలుసుకోవచ్చు- ప్రతి దర్శకుడూ, ప్రతి నిర్మాతా ప్రతి కళాకోవిదుడూ ఫిలిం ప్రపంచంలో, తాము సాధించిన విజయాలను తెలిపినప్పుడే, చిత్రపరిశ్రమ చరిత్రవ్రాయటం సాధ్యమవుతుంది. ఈ పనికి ప్రభుత్వమే పూనుకోవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను.

నిరీక్షణ

శ్రీ పఠాభి

తారా రహితంపు మింటి
వంకగంచు, నిలచియుంటి

ఏకాకిగ నిటుల—అవని
వనితా నువు వచ్చెదువని.

నిలబడినది అలసినగతి
అనిలంబది అఖిలజగతి,

ధ్యానమగ్న యోగిభంగి
కనులమూసి కలదువింగి.

ప్రకృతి చిత్రపటం బట్లు
కదలకుండ కనం బట్లు:-

కాని అన్య దంతరంగ
మది వ్యాకులంబు విస్ఫులింగ

మట్లు; అంతి నాదుబ్రతుకు
అవసాన వసంత ఋతువు

నాడీసిరయును విధమున
స్పందించును సరభసమున:-

నామట్టు తిమస్సు మేదు
రముగ ముట్టడించు;- నీదు

రాకపదా నిరీక్షించు
నాకాంక్ష మటుకు, మించు

మాడ్కి— మానసాంబ రతల
మందు రవులు తళతళతళ—

నీకోసము, నాప్రియతర
వర్ణని! సమయంపు చివర

కేచేతుల సాచి, వేచి
యుంటి, వేయి కళ్లు కాచి
యుంటి, హృదిని మధువువంటి
ప్రణయమ్మును దాచియుంటి

నాజన్మము ముగియుకమును
నాప్రాంత సుధారసమును

గ్రోలుముసఖి! కుతుకునిండ
బ్రతుకజాల, రమ్ము దండ!

నీరూప లసత్ కలాపి
పురివిప్పిన సిరిని జూపి

తీర్పుము నా కనుల కరువు
మాన్పుము నా మనకు బరువు.

కానరాదు నీదు స్మిత
మూర్తి, నాదు నుదుటివ్రాత!

కాని, ఏమిభాగ్య మిద్ది?
ప్రణయరాజ్య భావిసిద్ధి:-

స్మృతిమురళీ స్వనము విధిని
నాదు మానసపుటు వీధిని

వినంబడును నీ సుదూర
పాదధ్వని వీనులార:-

ఈ కాళ తిమోంతరాళ
మందు, అర్ధరాత్రివేళ,

రోధః కుహరమ్ము నందు
త్వన్నీరవ వంశివిందు-

కాని, నాకు గోచరింప
కుంటనీదు మూర్తి, అంప

మట్టుల, విరహమ్ము నన్ను
కోరుచుండ, కోరి నిన్ను

చిరము, నిరంతరము నీడ
యువతి, వేచియున్నవాడ

అరచేతనిపట్టి అసువు;-
నీమబ్బుల నీలి ముసుగు

విడనాడుము! నీదురాక
వల్ల మదుల్లమున, శీక
చీకట్లవరాలు, పంచ
బంగాళంబయి నశింప,-

విడిపోవగ జడ హిమాని
మంజుల కుసుమాలు పూని

మధుమాసము వచ్చుకరణి
తరుణీమణి! రమ్ము ధరణి


నాలోన సుఖమ్ము కార్వ!-
తిమిరాలు నశించి, పూర్వ

రక్త రోచి తోచు, ధాత్రి
రమ్ము మహానంద దాత్రి!

గారమ్ము లతాంగి! రమ్ము
ననుచేర్పుము నీ యురమ్ము.

———

మైకా వ్యాపారార్థము విదేశములకెళ్ళివచ్చిన ప్రముఖులు.



శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి

1930 - 1935 లలో యింగ్లండు జర్మనీలకు, 1939 లో జపానుకు, 1945 లో అమెరికాకు పోయివచ్చిరి.




శ్రీ పొన్నలూరు కోటారెడ్డి

1937 లో జర్మనీ, అమెరికాలకు, 1939 లో జపానుకు, 1940 లో 1945 లో మూడుసార్లు జపానుకు, 1949 లో తిరుగా జపానుకు పోయివున్నారు.



శ్రీ తాడిపత్రి కృష్ణయ్య

1945 లో ఆస్ట్రేలియాకు పోయివచ్చిరి.



శ్రీ గూటూరు చెంచురామయ్య

1938 లో యింగ్లండు, ఫ్రాన్సు, యిటలీ దేశములకు పోయివచ్చిరి.



శ్రీ వల్లమూడి వెంకటకృష్ణయ్య

వీరు గత సంవత్సరం పోయి బెల్జియం, హాలెండు, స్విడ్జర్లండు, యిటలీ, జకోస్లావేకియా, ఫ్రాన్సు, స్వీడన్, జర్మనీదేశాలలో సంచరించి యిప్పుడు యింగ్లండులో వున్నారు.



శ్రీ ఇస్కా రామయ్యనాయుడు

1927 లో యింగ్లండు, అమెరికా, ఫ్రాన్సు, స్పెయిన్, దక్షిణాఫ్రికాలకు పోయివచ్చిరి.



శ్రీ కప్ప సుబ్రహ్మణ్యం

వీరు ఫ్రాన్సు, యిటలీ, యింగ్లండులకు పోయివచ్చిరి.



శ్రీ పొన్నపోలు దశరథరామరెడ్డి

ఫ్రాన్సు, జర్మనీ, స్విడ్జర్ లండ్, యింగ్లండు, అమెరికాలకు పోయివచ్చిరి.



శ్రీ వాకాటి సంజీవిశెట్టి

1937 లో యింగ్లండుపోయివచ్చిరి.



శ్రీ మారంరెడ్డి రమణారెడ్డి

1947 లో యింగ్లండు, స్కాట్లండు, అమెరికా, హాలెండు, బెల్జియం, డెన్మార్కు, ఫ్రాన్సు, స్విడ్జర్లండు, యిటలీ, స్వీడన్, జకోస్లోవేకియా దేశములు; 1948 లో జపాన్, అమెరికా, యింగ్లండు, జర్మనీలు; 1949 లో రెండవపర్యాయం జపానుకు పోయివచ్చిరి.



శ్రీ పి. వి. కృష్ణయ్య

1941లో అమెరికాకుపోయి 48వరకు అచ్చటనేవుండిరి. తిరుగుదారిలో వీరి ఓడ కేప్‌టౌనులో నిలిపివేయబడింది. 15 రోజులపాటు ఆఫ్రికాలోని ప్రిటోరియా, నెటాల్, కేప్‌టౌన్లను చూచివచ్చిరి. 1948లో ఒకసారి జపానుకు పోయివచ్చిరి. తిరుగా 1949 జనవరిలో జపానుకుపోయి యిప్పుడచ్చటనేవున్నారు.



శ్రీ పి. ఆర్. రావు

1938 నుండి 39 వరకు యింగ్లండు, జర్మనీ, యిటలీ, ఫ్రాన్సు, స్విడ్జర్లెండు, హాలెండు, ఈజిప్టులలో సంచరించి వచ్చిరి.





శ్రీ వై. నరిహర రెడ్డి.
ఇంగ్లండు, హాలెండు, జర్మనీ, జకొస్లావేకియా, స్వీడన్, స్విడ్జర్లండు, ఇటలీ, ఫ్రాన్సు, బెల్జియందేశాలు తిరిగివచ్చిరి.



శ్రీ దొడ్ల సుబ్బరామరెడ్డి.
1937 నుండి 39 వరకు జపాన్‌లోవుండిరి. రెండవసారి 40లో జపాన్‌కు పోయివచ్చిరి. 1940 నుండి 42 వరకు అమెరికా, 1948లో ఇంగ్లండు, యూరప్, అమెరికాలకు పోయి వచ్చిరి.



శ్రీ దొడ్ల కోదండరామరెడ్డి.
1947 నుండి 48 వరకు ఇంగ్లండు, యూరప్, అమెరికాలలో సంచరించి వచ్చిరి.

*

శ్రీమతి పొణకా కనకమ్మ

నవభారతంలో స్త్రీలు

శ్రీమతి దోణంరాజు లక్ష్మిబాయమ్మ

★

'నవభారతం' అనగానే అరవైఏండ్ల కాంగ్రెసు చరిత్ర, ప్రఖ్యాతమైన స్వాతంత్ర్య పోరాటకథనము కనులకు కట్టుతుంది. ఇంకను రెండు శతాబ్దములు అనుభవించిన దుస్సహమైన బానిసత్వము స్ఫురణకువస్తుంది ఇంకను యుగయుగాలు వసుంధరంగా తేజరిల్లిన భారతదివ్యస్వరూపమూర్తి ముందు నిలుస్తుంది. అమరమూర్తి పూజ్య బాపూజీ సాక్షాత్కరిస్తారు పూజ్యజనని కస్తూర్బా ప్రత్యక్షం అవుతుంది.

శోభాయమానమైన భారతస్త్రీల ప్రశంస స్మరించుకుంటే మునుముందుగా గోచరించేది జగన్మాతయైన సీతామహాదేవి. ఏనాటి త్రేతాయుగము? అనంతమైన కాలవాహినిలో ఎన్ని తరాలు గడచినవి: అయినా అమహాత్మ్యమైన తేజోపీఠం ఆ నిరంతర కాలవాహినిపై జాజ్వల్యంగా ప్రకాశిస్తున్నది. పార్వతి, లక్ష్మి, సరస్వతి త్రిమూర్త్యాత్మకమైన ఆ పరాశక్తిని తలంచుకొని చేతులు జోడిస్తాము. వర్ణనలకందని ఏదో మహాదివ్యానుభూతులలో ఆనందిస్తాము. దాని వెంటనే ద్రౌపదిని చూస్తాము. సావిత్రి, చంద్రమతి, గార్గి, సులభ అందరూ కనుపిస్తారు. యుగాంతరాలు గతించిపోయిన ఈ చరిత్రలో చిరస్మరణీయులైన చారిత్రక స్త్రీలదృశ్యం మనపూర్వులు వరించి శ్రుతి స్మృతి పౌరాణికాలలో నాటి స్త్రీలే విశిష్టంగా నిలబడడానికి ఏదో ఒక విశేషం వుండాలి. ప్రపంచంలో కమ్యూనిజం క్రూరతలులేస్తున్న యీరోజులలో భారతావని తన అద్భుతమైన ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయంలోని ఉత్కృష్ట నాగరికత ఆకాశంఎత్తున చాటుతూ నిలిచివుండుటకు కారణమేమి? ఆ భారతీసంస్కృతిలో అమోఘమైన గొప్పదనం వుండితీరాలి. గగనమంటిన భారతధర్మ సంస్కృతికి నేటి ప్రపంచకల్లోలం ఒక చిరుగాలిమాత్రమే. ఎన్నిదేశాలు విజృంభించి అడుగంటలేదు? ఒక రెండేళ్లపూర్వం యీ హిందూదేశం ఆసియాఖండానికి నాయకమణియై లోకానికి దారిచూపగల ధర్మజ్యోతిగా వెలుగొందగలదని ఎందరనుకొన్నారు?

అమర బాపూ అవతార సమాప్తితో గర్భితమైన అంతశ్శక్తి జగద్వ్యాప్తమైనది. పశ్చిమాల వచ్చినా [illegible]ంచని సామ్రాజ్య చరిత్రలనుండి మనం స్వీకరించవలసినవి, నేర్చుకొనవలసినవి, పునరుద్ధరించుకొనవలసినవి ఎన్నో వున్నాయి. సింహావలోకనంచేసి అవి గ్రహించవలసివున్నది.

నేటి భారతపరిస్థితిలో స్త్రీలు తమ సముచిత పాత్రను నిర్వహించి సమభాగినులైనారు. ఏదేశంలో స్త్రీలు నేడు గవర్నరు, రాయబారులు, మంత్రులుగావున్నారు? స్త్రీలకు సర్వాధికారాలు సమాన స్వాతంత్ర్యాలు వున్నాయని చాటుకుంటున్నదేశాలవి. ఓటింగు హక్కు కోసం అక్కడస్త్రీలు సత్యాగ్రహం చెయవలసివచ్చింది. మాతృదేశ స్వాతంత్ర్యానికి, జాతీయ కళ్యాణానికి భారత స్త్రీలు సత్యాగ్రహం చేశారు. ఈ సత్యాగ్రహం ప్రపంచచరిత్రలో బంగారు పుటల్లో అంకితమైపోయింది. స్త్రీల ఈ మహాదభ్యుదయానికి పునాదిపెట్టినవాడు గాంధిమహాత్ముడు. జాగరితమైన భారతస్త్రీ ప్రజ్వలశక్తిని ఒక్క పిలుపులోనే కళకట్టిచూపినాడు ఆ మహానుభావుడు. పతితమైపోయే భారతజాతి సముద్ధరణకు స్త్రీలు నడుముకట్టి రంగంలో దుముకవలసిందేనన్నాడు. మాతా కస్తూర్బాను మన ముందు నిలిపినాడు.

శ్రీమతి పొణకా కనకమ్మ

జాతిసంపద తేజోవంతమగుటకు మూలము తల్లులు 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః' అని భారతభూమిలో స్త్రీలు కీర్తించారు ఋషులు. ఏనాటి స్త్రీ అభ్యున్నతిలో నున్నంతవరకు భారతజాతి అభ్యుదయం తారాపథంలో వెలిగింది. భారతనారి పదభ్రష్టమే జాతిపతనానికి మొదలు. మరల ఎప్పుడు భారతసాధ్వి సర్వశక్తులు కేంద్రీకరించుకొని ఉజ్వల తేజస్సుతో లేచి ముందడుగు వేసిందో అప్పుడే అఖండమైన అభ్యుదయానికి కవాటాలు విడివడి స్వాగతమిచ్చాయి.

నవభారత నిర్మాణం సర్వాంగసుందరంగా సర్వతోముఖ వికాసంతో దేదీప్యమానం కావలెనంటే స్వాతంత్ర్య సముపార్జనా యత్నంలోవున్న స్త్రీలు శతాధికంగా కృషి చేయాలి. స్త్రీ కర్తవ్యము నేడు 'ఇంటాబయట' అన్నట్లు అత్యంతంగా వున్నది. గృహసమస్యలు దిద్దుకుంటూ దేశసమస్యలకు తోడుపడవలసి యున్నది. స్వరాజ్యం రామరాజ్యం చేయగలరు స్త్రీలు.

భారత రాజ్యాంగంలో స్త్రీలకు సమాన హక్కులు, అధికారాలు ఇవ్వబడ్డాయి. ప్రముఖ స్త్రీలను బాధ్యతాయుతమైన పదవులలో నిల్పి మనప్రభుత్వము నాయకులు గౌరవిస్తున్నారు. ధన్యవాదాలు. కాని సేవాత్యాగాలే పరమావధిగా నిరంతర కార్యోద్యమములో కృషి చేస్తూ అజ్ఞాతంగా వుంటున్న మహిళలెందరో వున్నారు. వారిని ప్రోత్సహించి ఆహ్వానించి ఉన్నతస్థానాలలో నిల్పి సేవచేయించడం ప్రభుత్వధర్మము.

చిరకాలంగా జాతి సేవలో నిమగ్నులై ధారపోస్తున్న మహిళామణులను ఉత్తమమైన జాతీయ సేవాసంఘము, సన్నతి విద్యాసంస్థల ద్వారా నెలకొల్పి తమ కృషిని కొనసాగించేటట్టు అవకాశము ముఖ్యముగ స్త్రీల ఉన్నత విద్యా విధానము నిశ్చితంగా రూపొందుటకు తగిన సూత్రము రచింపబడవలెను. నారీలోకం విద్యా విజ్ఞానాలతో కళాకాంతులై, సంస్కృతీ సంప

న్నమై విరాజిల్లిననాడు స్త్రీల అభ్యుదయంలో జాతి అభ్యుదయం మహోన్నతంగా రాణించ గలదు.

స్త్రీ విద్యావిధానం నిర్ణయించేవారిలో విద్యావతులు, విజ్ఞానవతులూ అయిన స్త్రీలు కూడా వుండాలి. ఈమాట ఎందుకంటున్నా నంటే యీమధ్య బాలికోన్నత పాఠశాలల్లో గృహశాస్త్రం (హోమ్‌సైన్సు) శాఖ ప్రవేశ పెట్టింది ప్రభుత్వం. ఈప్రణాళిక తయారు చేసినవారంతా పురుషులే. ఈపద్ధతికి అయే ఖర్చులు ఎన్నో వేలు, లేక లక్షలు. ఈవిధానం నిర్ణయించడంలో సమర్థులైన స్త్రీల సహకారం కూడావుంటే యిప్పటిఖర్చులో యింతకు పది రెట్లు వుత్కృష్టవిధానం రచింపవచ్చునని మా విశ్వాసము.

హోమ్‌సైన్సు కాలేజి ఎక్కడో ఢిల్లీలో మాత్రమే ఒకటియున్నది. ఈకాలేజి ప్రతి రాష్ట్రంలో ఒకటివుండాలి. లేదా ప్రతికాలే జిలో ఈశాఖవుండాలి. ఢిల్లీలోచదివి ఈ డిగ్రీపొంది రావలెనంటే కొన్నివేలు అవుతుంది. ఇది సామాన్యస్త్రీలకు అందుబాటుకాదు. ఈ చదువు సామాన్యస్త్రీలకుకూడా కావాలి. ఈ డిగ్రీలుపొందినవారి జీతాలు స్వల్పమాత్రములే. ఈ స్వల్పజీతాలకు విపరీతఖర్చులుపెట్టి చదువుట సాధారణ కుటుంబీకులకు చాలకష్టము. కాబట్టి, గృహశాస్త్రం అభ్యసించే విద్యార్థి నులకు ప్రభుత్వం ప్రత్యేకం విద్యార్థివేతనాలు (స్కాలరుషిప్పు) తగినంతగా ఏర్పాటుచేయ డం వాంఛనీయము. లేదా ప్రతిరాష్ట్రంలో ఈ కాలేజీలు ఏర్పాటయి చదువు సులభ సాధ్యంకావాలి. గరల్సు హైస్కూళ్లలో కొన్నిటిలోమాత్రం ఈసంవత్సరం కొన్ని కొన్ని తరగతులనుండి కొందరికి ఈచదువు నేర్పుతు న్నారు. మాదృష్టిలో ప్రతిబాలికకు ఈ విద్య రావలసియుంటుంది.

స్త్రీలకు ఆర్థిక, సాంఘిక, రాజకీయహక్కులు పూర్తిగావుండాలి. స్వతంత్రశక్తి, స్వయంవ్యక్తి త్వం లోపించుటకు స్వంతఆస్తిలేనికారణ కారణంకావచ్చును. నవభారతంలో ఈ అవస్థితం ఉండకూడదు. వారసత్వం, ఆస్తిహక్కులు, సమానాధికారాలు పునర్లభ్యమైననాడు ఏమో విప్లవంవచ్చి ముంచుకుపోతుందేమోనసే భ్రాంతి సమసిపోవాలి.

జాత్యభ్యుదయానికి, సంఘశ్రేయస్సుకు వేరుపురుగైన కట్నాలదురాచారం నేడు నిరం కుశంగా ప్రబలమైపోయింది. పవిత్రమైన వివాహసంబంధము డబ్బుప్రాధాన్యంకావడం విషాదకరము. కట్నాలబాధతో ఆడపిల్లపెండ్లి పెద్దసమస్యఅయింది. సామాన్య గృహస్థులు నానాఅగచాట్లు పడుతున్నారు. ప్రధానమైన గుణశీలాలు, రూపసాంప్రదాయాలు గణనకు రావడంలేదు- వేలు లక్షలు లెక్క. ముఖ్యంగా స్త్రీలు ఈదురాచారన్ని నిర్మూలించాలి. ఆస్తి హక్కులబిల్లుతో ఈదుర్నీతి కొంతైనా అణగి పోగలదని విశ్వసిస్తాము. స్త్రీల వారసత్వం సమానహక్కులబిల్లు స్వేచ్ఛాస్వాతంత్ర్యయుత మైన స్వయంశక్తి వికాసానికి తోడ్పడగలదని ఆసిస్తాము.

భారతభూమికి ప్రాణప్రదమైనవి గ్రామ సీమలు. సంపద పరిపుష్టంగా ఉండవలెనంటే స్త్రీ సామాన్యంలో అవిద్యదూపు మాయాలి.

పల్లెటూళ్లు విద్యావంతములగుటకు పాఠశాలల్లో నిర్బంధ విద్యావిధానము మాత్రమే చాలదు. ప్రతియూర స్త్రీసమాజాలు నెలకొల్పబడి, వయోజన విద్యావ్యాప్తి కావాలి. సామాన్యజనుల బ్రతుకు తెరువుకు జీవితవికాసానికి మూలమైన గృహపరిశ్రమలద్వారా జ్ఞానం. విజ్ఞానం ఇచ్చే స్త్రీసమాజాలు స్థాపించుట అవసరము. ప్రభుత్వం దీనికితగిన ధనసహాయ మొనర్చి ఈ నిర్వాహణభారం ఆయాప్రాంతాలగల సేవాపరులు, విద్యావంతులు అయిన స్త్రీలకు వప్పగించి, గ్రామాభ్యుదయ కృషికి దోహదమివ్వాలి.

దేశంలో పేరుపడిన మహిళాసంఘాలు చాలా ఉన్నాయి. కాని పల్లెటి స్త్రీలు చాలాచోట్ల వీని పేరుకూడ వినియుండరు. మద్రాసు ప్రభుత్వం ఒక స్త్రీ శాఖను నిర్వహిస్తున్నది. కాని గ్రామాలవైపు మళ్ళించి పనిచేయించడం లేదు. గాంధీజీ ధర్మమా అని కాంగ్రెసుఒకటే అందరికి తెలిసినసంస్థ. శ్రీ కస్తూర్బా స్మారక సంఘము తగినంత పనిచేయకపోయినా, అట్టి వున్నతఆదర్శంగలసేవాసంస్థ ఊరూరగ శాఖోపశాఖలతో విస్తరిస్తే మహోన్నతమైన కృషి జరుగుతుంది. అసెంబ్లీ సభ్యులు తమ పదవికాలంలో సమంగా, స్వగ్రామాలలోని సమాజాలకు తోడ్పడి సేవచేయాలని, కనీసం నూరుమంది స్త్రీలకు అక్షరజ్ఞానం ఇవ్వాలని విధిగా నిబంధనఉంటే ఎంతైనా చక్కనిపని జరుగుతుంది. తగినచేయూత, ప్రోత్సాహంఉంటే పల్లెటూళ్ళ స్త్రీ సమాజాలు వయోజన స్త్రీవిద్యకు విశేషం సహకరించగలవు. సన్మార్గంలో నడిస్తే చలనచిత్రాలు నాటకాలు మంచి వికాసాన్ని ఇవ్వవచ్చును. కాని నేటి సినిమాజగత్తు కంటె పూర్వపు తోలుబొమ్మలు లక్షరెట్లు మేలు.

లలితకళ స్త్రీలసొమ్ము. వారు మరల సంపూర్ణముగా తమ సొత్తు చేబట్టాలి. కావ్యాలు పురాణాలు చదువుతూవుంటే స్త్రీలచేతిలో, హృదయంలో, శరీరంలో ఎంత మనోహరమైన కళ గుప్తమైయున్నదో గోచరిస్తుంది. స్త్రీ విద్యాస్వరూపిణియే కాదు. కళామూర్తికూడా కళలేనిదైన నిర్జీవమైపోతుంది. సంగీతము, చిత్రకళ, నృత్యము బాలికా పాఠశాలలన్నిటిలోను విధిగా నేర్పబడాలి. మనస్సుకు శరీరా

నికి ఉత్తమ వికాసాన్ని కల్పించ వలెను. ఈ దేశంలోని ఆడపిల్లలపుట్టుక, పెంపు, ఆట, పాట, విద్య, అలంకృతి అన్నీ కళాకలితమే. సకలకళా శోభితమైన ఏకైక కేంద్ర విద్యాసంస్థ స్త్రీలకు ప్రత్యేకము అవసరము. స్త్రీలకు ప్రత్యేక విశ్వవిద్యాలయము కావలెనన్న ప్రభుత్వం దృష్టిలో కూడనున్నది. ఈ సర్వకళాశాలలో లలితకళలకు ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి, కళాపోషణ చేయాలని, ప్రతి బాలికా విద్యాలయానికి లలితకళాశాఖ, గృహ పరిశ్రమల శాఖ అవశ్యము ఏర్పాటు చేయాలని, బీదవిద్యార్థినులకు కావలసిన సౌకర్యాలతో సహాయంచేయాలని కోరుతున్నాము. స్త్రీ విద్యాలయాలకు స్త్రీ సమాజాలకు విశేషసహాయంచేయుట ప్రభుత్వ విధులలో ముఖ్యమని మా విజ్ఞప్తి.


విద్యావతుల దృష్టి సేవాపరమై పల్లెటూళ్లను ఆకర్షించాల్సియున్నది. పల్లెపట్టుల సుందర దృశ్యాలు నిసర్గమనోహరంగా ఎప్పటికప్పుడు నూతన చైతన్యం మొలకలెత్తుతూ ప్రాణశక్తుల పోషిస్తూనుంటాయి. ప్రకృతి గమనీయకము, జీవనశోభ, అమృతశక్తి అంతా భారతదేశంలో గ్రామసంపదలో నేయున్నది. ప్రాచీన గ్రామ సౌభాగ్యం కనువిందు గొల్పుతూ పునర్నిర్మాణంగావాలి. గ్రామ పునర్నిర్మాణంలో జాతీయాభ్యుదయం నిండుగాయున్నది.

భారత స్త్రీ గృహానికి రాణి. జాతికి తల్లిఅని నవభారతంలో యశస్సుపొందాలి. ఇల్లుచక్కగా తీర్చి దిద్దవలసినట్లే ఊరుకూడా బాగుగా చక్కచేయవలసిన బాధ్యతనేడు భారత స్త్రీపై యున్నది. దేశాలను, జాతులను నిర్మూలించే అణుశక్తి శోధనలనుండి పాశ్చాత్యలోకదృష్టిని మరల్చి మహా మహిమాన్వితమైన పరమశక్తిని దర్శించుటకు జీవనజ్యోతులు వెలిగించే నవసృష్టికి భారతజనని శాశ్వత భిక్ష పెట్టవలసియున్నది. నవభారతంలో స్త్రీలు ఉజ్వల భావిని ప్రకాశమానం చేతురుగాక.


—జైహింద్




హంపి చిత్రాలు



శ్రీ విరూపాక్షస్వామి ఆలయము



జీర్ణించిన విఠలరాయని దేవాలయ గోపురము



శ్రీ విఠలరాయని దేవాలయంలో ప్రసిద్ధికెక్కిన రాతిరథము



ఏకశిలయందలి శిల్ప విశిష్టత



రా ణుల స్నానపల




అక్క-చెల్లెండ్ర రాళ్లు





మహానంది





దృశ్యాలు

హంపి: కృష్ణదేవరాయని ఆస్థాన మండపము. దీనినే కమల మండపమందురు.










శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్య



శ్రీ కె. సభా



శ్రీ గోగినేని ఉమామహేశ్వరరావు


సంచికలోని కొందరు రచయితలు





శ్రీ కణ్వశ్రీ





శ్రీ ఉండేల మాలకొండారెడ్డి.



ఈ సంచికకు అత్యంతాకర్షణీయంగా
ముఖచిత్రం వ్రాసిచ్చి తోడ్పడ్డ
శ్రీ టి. వి. యస్. శర్మ.



ప్రజా స్వామ్యము

ఏ విధంగా పనిజేసిన అది ఫలకారికాగలదు?

శ్రీ తిక్కవరపు రామిరెడ్డి

ప్రజాప్రభుత్వాలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి, తమ కార్యక్రమాలను, ప్రణాళికలను విజయవంతంగా నెరవేర్చవలెనంటే ప్రజల సహకారం మవసరం. దానికి ప్రప్రథమంగా ప్రజాబాహుళ్యం నీతివంతులై, ఎవరిధర్మంవారు, ఎవరి బాధ్యతలవారు సక్రమంగా నిర్వర్తించవలసి వుంటుంది.

ధనికవర్గం

ధనికవర్గమంటే పెట్టుబడిదారి వర్గము. పెద్ద పెద్ద పరిశ్రమలను నడిపేవారన్నమాట. ప్రజాస్వామికదేశ పురోభివృద్ధికి వీరి సహకారం అత్యంతవసరం. ప్రజాక్షేమదృష్ట్యా వీరు వుత్పత్తిని యితోధికం గావించు, న్యాయమైన లాభమపేక్షించి, వుత్పత్తివస్తువుల విడుదలచేస్తూ, ప్రభుత్వానికి రావలసిన పన్నులు సక్రమంగా చెల్లించి, కూలీలకు, యితర నౌకర్లకు తగిన వేతనాలిచ్చి, ప్రభుత్వాలకు సంపూర్ణంగా తోడ్పడుతూ, తమ బాధ్యతలను, ధర్మాన్ని నిర్వర్తించవలసియున్నది.

భూఖామందులు

దేశంలో ఆహారసమస్య ప్రత్యక్షంగా వుంది. అప్పుడే గుజరాత్ మొదలగుప్రాంతాల్లో క్షామము తీవ్ర రూపం దాలుస్తున్నది. ప్రభుత్వం యీ విషమ పరిస్థితినుండి



దేశాన్ని రక్షించాలంటే, భూఖామందులు తమ కుపండు ధాన్యాన్ని, తమ స్వంతవినియోగంకొరకు కావలసినంతవరకు సరిగా వుంచుకొని, మిగత ధాన్యాన్ని బ్లాక్ మార్కెట్ లో అమ్మకుండా, ప్రభుత్వాని కొప్పజెప్పవలెను. అలా ఒప్పజెప్పకపోయిననాడు, దేశంలో అరాచక మేర్పడి, మన ప్రభుత్వాలు పతనంకా గలవు.

కూలివాండ్లు

కూలివారు సక్రమంగా, దేహం దాచక పనిచేసి వుత్పత్తి అధికం గావించవలసివుంటుంది. కూలివారి జీవనోపాధికి సరిపోయేవిధంగా వారి జీతబత్తెములు ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం, ప్రజలమీద వున్నది. వారి బిడ్డలకు విద్యాభివృద్ధి, వారి ముసలితనంలో జీవించుటకు సదుపాయాలు కలుగచేయవలెను. నివసించుటకు స్వంతగృహములు ఏర్పాటుచేయవలెను.

ప్రజాప్రభుత్వాల్లో ప్రతి కుటుంబమునకు నివసించుటకు స్వంతగృహముండవలెను. ప్రతి ఒక్కడు విద్యనార్జించుటకు, విద్య అందరికి అందుబాటులో వుండవలెను. ఇతరదేశాలలో వలె, వయోజనులుగూడా విద్యనార్జించుటకు, వయోజన యూనివర్సిటీలను ఏర్పాటుచేయడం గూడా అవసరం.

ప్రస్తుతం మనం నెలకొల్పుకొన్న ప్రజాస్వామ్యాన్ని దౌర్జన్యంతోగూడిన కమ్యూనిజం నుండి రక్షించుకోవాలంటే ఎన్నో సంస్కరణలు తీసుకరావలసివుంది. దేశంలోని అందరు ప్రజల కనీస అవసరాల తీర్చవలసినభారం మన ప్రభుత్వాలపై వున్నది.

లంచగొండితనం నిర్మూలన

తక్కువజీతపు వుద్యోగులలో లంచగొండితనం మితిమీరిపోవుటకు కారణం వారికిచ్చు చాలీచాలనిజీతాలే! అందువల్ల తక్కువ జీతగాళ్లందరకు, యిప్పటిపరిస్థితులనుబట్టి కనీసం 100-రూపాయలకు తక్కువకాకుండా నెలజీతం ముట్టజెప్పడం న్యాయంగావుంటుంది. ఆఫీసర్లకు యిప్పుడిచ్చేజీతాలు చాలా అధికంగా వున్నవి. అందువల్ల ఆఫీసర్లకు [illegible]గా

జీతాలు పొద్దించి, వారివారి అధికారహోదాలను కాపాడడం సబబు. ప్రభుత్వశాఖల్లో కూడా న్యాయశాఖలో వుండేవారిలో లంచగొండితనం అంతగా కానరాదు. దీనికి కారణం వారికిసరిపోవు జీతాలివ్వడమే. అదీగాక తక్కువ కాలవ్యవధిలో పెద్ద పదవులకు పోవుటకు అందులో ఎక్కువ అవకాశాలున్నవి. జిల్లా మునిసిఫ్‌గావున్నవాడు హైకోర్టుజడ్జి అగుటకు అవకాశముంది. దీనివల్ల ఆడిపార్టుమెంటులో లంచగొండితనం చాలాతక్కువ. అందువల్ల తక్షణం యితర డిపార్టుమెంట్సులోగూడా చిన్న వుద్యోగులకు జీతాలెక్కువజేసినయెడల లంచగొండితనాన్ని త్వరలో రూపుమాపవచ్చు. ఇప్పుడు మంత్రుల హోదాలుచూచి, వారి జీతాలుజూస్తే హాస్యాస్పదంగా వుంటుంది. ప్రజాప్రభుత్వమన్నపుడు, ప్రతిఒక్కరు మంత్రి అగుటకు అవకాశముంటుంది. అలాంటప్పుడు యిప్పుడుండేజీతంతో, ఒకబీదమంత్రి, తన అధికార హోదాను కాపాడుకోడం దుస్సరమౌతుంది. అదీగాక నేడు కొందరు మంత్రిలు ప్రయాణాలపేరుతో ఎక్కువబత్తాలు గుంజుతున్నారనే వదంతులు వ్యాపించివున్నవి. మంత్రిలకు యిప్పుడుండేదానికంటే జీతాలధికం జేసిన, యిలాటి వదంతులకు ఆస్కారముండదు.

భూసంస్కరణలు

దీనితర్వాత ముమ్మందు, అత్యవసరంగా భూసంస్కరణలు అమలుకు తీసుకరావలెను. ఇది వరకు దేశంలో భూమి పెక్కుమంది స్వాధీనంలో వుంటుండేది. కాని క్రమేణా అది పోయి యిప్పుడు వున్నభూమంతా ఏ కొందరి క్రిందనో కేంద్రీకరింపబడివుంది. ఇలావున్నందువల్ల వుత్పత్తి చాలా తగ్గిపోతుంది. జమీన్, యినాములు రద్దుపరచుచున్నప్పుడు, ఒకేవ్యక్తి క్రిందవున్న విస్తారభూమిని ప్రభుత్వం తీసుకోవలెను. అందువల్ల ఒక్కొకకుటుంబానికి వుండతగిన గరిష్ఠ, కనిష్ఠ పరిమాణాలు నిర్ణయించి, మిగతభూమిని భూములులేనివారికి పంచవలసివుంది. ఇది జరగకపోతే నేడు వ్యవసాయ కూలీలు తదితరులలోవున్న అశాంతి, అసంతృప్తి క్రిటలి అరాజకానికి దారితీయవచ్చును. అధిక వుత్పత్తి దృష్ట్యాగూడా యీ సంస్కరణను [illegible] అమలుపరచవలసి వుంటుంది. 20 [illegible] నూటికి 80 మందికి తక్కువ లేకుండా భూములుగలవారుగా వుండవలెను. ఇలాగాక, రష్యాలోని కొన్ని ప్రాంతాలలో అమల్లోవున్నట్టు భూములను జాతీయంజేసి, వుమ్మడిసేద్యం (Joint farming) క్రింద పెట్టే, సేద్యం చేయువారిలో వుత్సాహము, ఆసక్తి నశించి వుత్పత్తి యిప్పటికంటే చాలా క్షీణించును. 'సొంతానికి ఏనుగు, వుమ్మడికి పీనుగ' అనేసామెత వుండనేవుంది. అందువలన పైన నేను సూచించిన విధానమే వుత్తమంగా కనబడుతుంది.

పరిశ్రమలు

పరిశ్రమలు తక్షణం ప్రభుత్వం స్వాధీనపరచుకొన్నందువల్ల ప్రయోజనము ఉండదు. ఇప్పుడు అధికంగా వుత్పత్తిచెయ్యాలనేకాంక్ష, జాతీయంజేసినప్పుడు వుండదు. దానిమూలంగా వుత్పత్తి కుంటుపడడమేగాక, ప్రభుత్వాలకు వాటిపై చాలా నష్టంగూడా సంభవించవచ్చు. అదీగాక ప్రభుత్వాలకు యిప్పుడున్న లక్ష్య

అటువంటి విషయములలో, యిది ప్రభుత్వానికి ఎక్కువ ఆందోళన కలిగించగలవు. అందువల్ల ముఖ్యవస్తువులను నిదానంగా జాతీయంచేయడం వుత్తమంగా వుంటుంది. అయితే ఇప్పుడు ఫ్యాక్టరీలలో తయారయ్యే వస్తువులవుత్పత్తి సరఫరాల విషయంలో కఠినమైన పర్యవేక్షణ వుండవలెను.

భిక్షకుల సమస్య

మన దేశంలో భిక్షకులసమస్య తీరనిదై యున్నది. దీనిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించవలెను. శక్తివున్న వారికితగినపనులుకల్పించి; శక్తిలేని కుంటి, గుడ్డివారికి, లంగర్‌ఖానా లాంటివి ఏర్పరచి, వారందరికి నిర్బంధంగా అందులో జీవనోపాధి కల్పించవలెను. దిక్కులేని బిడ్డలనుగూడా ప్రభుత్వమే చాకవలసి వుంటుంది. ఈ సంస్కరణాగూడా తక్షణం జరుగవలెను.

నేటి జైళ్లలోని శిక్షాపద్ధతిగూడా మారవలెను. నేడు జైళ్ల వాతావరణం దొంగలు కానివారినిగూడా దొంగలుగా తయారుచేసే విధంగావుంది. అవిధంగాగాక వారిలో నీతిని, మంచితనాన్ని ప్రబోధించి సత్ప్రవర్తనులుగా మార్పుచేయవలెను. ఈ ఆశయంతో జైళ్ల పరిపాలన సాగడం వుత్తమంగావుంటుంది.

మద్యనిషేధం

మద్యనిషేధం, లైసెన్సుల విషయంలో ప్రభుత్వాలు తప్పత్రోవతొక్కాయి. ఇలా నిర్బంధాలు పెట్టినందువల్ల, త్రాగుడుకు అలవాటై జరుగుబాటున్నవారు అటు పాండిచ్చేరి, యిటు హైదరాబాద్ మొదలగు ప్రదేశాలకుపోయిత్రాగడం, కొందరు స్థితిపరులు అచ్చటనే స్థిరనివాసా లేర్పరచుకోడం దొంగసారాయి దిగుమతిజేసుకోడం జరుగుతున్నది. అందువల్ల మనడబ్బు ఎంతో యితరదేశాలకు పోవడం, మనబడ్జెట్లు లోట్లురావడం సంభవిస్తున్నది. అందువల్ల యిచ్చటనే భాగ్యవంతులకు, ఒక పరిమితవయస్సు తర్వాత లైసెన్సు లివ్వడం మంచిది. వాటిమీద పన్ను అయిదురెట్లు, పదిరెట్లువేసిన ప్రభుత్వానికి మంచి ఆదాయం రాగలదు.

ఉప్పుపన్ను విషయంలోగూడా యిలాటి పొరపాటే జరిగింది. ఉప్పుమీద పన్నుతొలగించినతర్వాత అనుభవించే బీదవారు నష్టపడుతున్నారు. వుత్పత్తిదార్లు, వ్యాపారస్తులు మాత్రం అధికంగా లాభపడుతున్నారు. ప్రభుత్వానికి పన్ను రద్దుచేసినందువల్ల కోట్లాదినష్టం సంభవిస్తున్నది. అందువల్ల ఎప్పుడూ సమస్యలను వాస్తవిక దృష్టితో పరిశీలించి, అమలు పరచనిదే ప్రభుత్వాలు విజయవంతం కానేరవు.

భారతదేశం వెలుపల, లోపలవున్న పరిస్థితులను అవగాహన జేసుకొని, కమ్యూనిజాన్ని అరికట్టుటలో భాగ్యవంతుడు, వ్యాపారస్తుడు, భూస్వామందు, చిన్నరైతు, కూలీలు అందరూ సంపూర్ణమైన జవాబుదారీ వహించి, తమ బాధ్యలు తాము సక్రమంగా నిర్వర్తిస్తు ప్రభుత్వాలకు తోడ్పడకపోతే దేశంలోకలుగగల పరిణామాలు వూహింపరానివిగా వుండగలవు. మన మాశించిన ప్రజాస్వామ్యం మంటగలసిపోతుంది.

ఇతరదేశాలలో, ముఖ్యంగా యింగ్లండులో ఎన్ని విభేదాలువున్నా ప్రభుత్వ ఆజ్ఞలను ప్రజలు సమర్థిస్తారు. శిరసావహిస్తారు. మనదేశంలో ప్రభుత్వాలకు అలాటి సహకారముండుటలేదు.

హిందువులకున్న ప్రజ్ఞా విశేషాలు అసమానమైనవి. కానీ వారిలో నీతి నశించింది. నైతికంగా ప్రజలు ముందడుగు వేయనిదే ప్రజాస్వామ్యం ఫలకారి కాజాలదు.

ఆడ మళయాళ దేశము

* ★ *

ఈదేశమును పరశురాముడు సంపాదించి బ్రాహ్మణులకు దానముచేసినట్లు చెప్పెదరు. మహాధర్మాత్ముడైన బలిచక్రవర్తిని దేవతలు జయించజాలనందున విష్ణుమూర్తి వామనరూపమును ధరించి మూడుజానలుచోటును యాచించగా వెంటనే యిచ్చుటకు సమ్మతించిన చక్రవర్తిని మోసవిధముగ పాతాళలోకమునకుఅణగ ద్రొక్కినకథ యిచ్చటజరిగినదనియు, మళయాళీయులకు ముఖ్యమైన ఓణంపండుగ యీకథకు సంబంధించినదనెదరు. ఇచ్చట మిగతదేశములలోవలె పురుషులనుగాక అవసరమైనప్పుడు స్త్రీలనే దత్తతతీసుకొనవలయును. ప్రస్తుతపు తిరువాన్కూరు రాజకుటుంబములోనున్న రాణులిద్దరును మావల్కార అను గ్రామమునుంచి దత్తత తేబడినవారే! ఇచ్చట స్త్రీలకు గోషా లేదు. విధవా వివాహములు, వివాహ విచ్ఛేదములును (డైవర్సు) యున్నవి. కుటుంబఆస్తిలో పురుషునికంటెను స్త్రీకే హక్కుఎక్కువ. మరియును రాజు పుత్రుడుగాక, రాజు సోదరి పుత్రుడే రాజగును. అట్టి హక్కులలో కొన్నిటిని తమ స్త్రీలకును సంపాదించిపెట్టుటకొరకే హిందూదేశములోని సంఘ సంస్కర్తలు, రాజకీయ వేత్తలును యిప్పటికిని పోరాడుచున్నారు. ఇచ్చట రాజ కుటుంబపు స్త్రీలేగాక క్షత్రియులు మొదలగు వున్నతజాతిస్త్రీలును గొప్ప విద్యావంతురాండ్రైయుండియు అన్నివిధముల యీడు జోడైన తమ స్వజాతి పురుషులను వివాహమాడగూడక ఆచారప్రకారం నంబూద్రి బ్రాహ్మణులనే వివాహమాడుచున్నారు.

శ్రీ వాకాటి వీరరాఘవ రెడ్డి

ఈ బ్రాహ్మణకుటుంబములలోని జ్యేష్ఠభ్రాత యొక్కడుమాత్రమే తన జాతిస్త్రీని వివాహమాడి కుటుంబపు సొత్తంతను అనుభవించును. తక్కినసోదరులు యితరజాతిస్త్రీలను వివాహమాడెదరు. ఈకారణముచే కొందరు నంబూద్రి స్త్రీలు వివాహములేకనే యావజ్జీవమును కన్యలుగానుండి మరణింతురు. శంకరాచార్యులు వారు నంబూద్రి బ్రాహ్మణులే. క్షత్రియులు మొదలగు వున్నతజాతిస్త్రీలు యిప్పటికి పది సంవత్సరములుగా క్రమేణా బ్రాహ్మణులను వివాహమాడుటకు యిష్టపడక తమ స్వజాతి వారినే వివాహమాడుచున్నారు. బ్రాహ్మణులలోని కొందరు సంఘసంస్కర్తలును తమ కులములో ఒకానొకరు యితరజాతిస్త్రీని వివాహమాడదలచిన సత్యాగ్రహముచేసి అట్టి వివాహమును మాన్పించుచున్నారు. ఈకారణములచేత బ్రాహ్మణస్త్రీలందరికిని యిప్పుడు వివాహములగుచున్నవి. హిందూదేశములో విద్యావంతుల లెక్క దామాషాన చూచిన మొదటి స్థానము కొచ్చినుకు, రెండవస్థానము తిరువాన్కూరు రాజ్యమునకును వచ్చును. ఈ దేశములోని బ్రాహ్మణ, క్షత్రియ, నాయర్లు మొదలగు వున్నతజాతులవారు కొందరుతప్ప మరెవ్వరును ఆలయములు, తటాకములు, సత్రములలోనికి ప్రవేశింపరాదు. హరిజనుడయినయెడల పబ్లిక్ రోడ్డులో నడుచునప్పుడును గుర్తుదెలియుట కొరకు తాటియాకో టెంకాయమట్టో తనచేత నుంచుకొని బాటసారులు ఆదారిన వచ్చుచున్నట్లు చూచినవెంటనే బిగ్గరగా కేకవేయవలయును. వచ్చెడి బాటసారులు వున్నతజాతివారైనచో కేకబెట్టెదరు. వెంటనే రోడ్డుదిగి దూరముగా పోవలయును. ఇది 1980వసంవత్సరములో మున్సిపాలిటీయగు అళ్వాయికి సమీపమున నేను స్వయముగచూచిన విషయమే. వివేకానందస్వామి ఈదేశమునకు వచ్చినప్పుడు యిటువంటి మూఢాచారములను కొన్నిటిని చూచి యీమళయాళదేశమొక పిచ్చిఆసుపత్రి అనిరట. గాంధిమహాత్ముని ధర్మమున తిరువాన్కూరులో సి. పి. రామస్వామిఅయ్యర్ దివానుగా నున్నప్పుడు రాజుగారి ఒక్క ఫర్మానాతో ఆరాజ్యములోని ఆలయములు మొదలగు వాటన్నిటిలోనికి ప్రవేశించుటకు హరిజనులకుసహా వీలుకలుగజేసి హిందూదేశములో మొట్టమొదట ప్రవేశమిచ్చిన కీర్తిని పొందిరి.

ఈ ప్రజలలో అనేకులు ఉన్నత విద్యావంతులైనను ప్రతిదినమును రెండుమార్లు స్త్రీపురుషులును శిరస్నానమాచరించి భక్తితో ఆలయములకు వెళ్ళెదరు. తెల్లటివస్త్రములను ధరించెదరు. చాలా పరిశుభ్రముగనుందురు. మరియును గృహములును శుభ్రముగనుంచుకొందురు.

కన్యాకుమారి, గురువాయూరు, అనంతశయనం, శుచీంద్రం, శైలం, తిరుచూరు, [illegible]

బ్రహ్మాండంబేశిన జనార్ధనం, శంకరాచార్యులకు జన్మస్థానమైన కాలడిగ్రామం ఇవి ఇచ్చట ముఖ్యమైన క్షేత్రములు. వేసవి కాలములో జరిగెడి బ్రహ్మోత్సవములలో తిరువూరునకు 60 ఏనుగులును, ఆరాటుపురమునకు 100 ఏనుగులును వచ్చును. ఈ ఉత్సవములు రెండును చూడదగినవి. హిందూదేశములోని ముఖ్యపట్టణములును, మరియు కన్యాకుమారి మొదలు హిమవత్పర్వతమువరకు కల యాత్రాస్థానములు కొన్నిమార్లు ప్రదక్షిణమాచరించిన నేను విని చూచినంతవరకును ఈమలయాళదేశము వంటి సుందరతరమైనది అనుకూలమైనశీతోష్ణ స్థితినిగల ప్రదేశమును మరెచ్చటనులేదు. ఇచ్చట ప్రజలు చాలా వినయవిధేయతలు కలవారు. ఇచ్చట చందనము, జాజి, ఏలక, పోక, మిరియం మామిడీ, నారికేళ వృక్షములు విస్తారముగ కలవు. మరియును అరటితోటలుగలవు. అరటిచెట్లలో ఒక్క సేంద్రింజాతికితప్ప మరే చెట్లకును నీరు పోయనక్కరలేదు. ఇచ్చటకురిసెడి వర్షపునీరుతోనే వృక్షములు చక్కగ పెరుగును. కొండలలో, కాఫీ, టీ, రబ్బరుతోటలును గలవు. ఇచ్చటదొరికెడు పూవం అరటిపండు ఆంధ్రదేశములోదొరికెడు చక్కెర కేళిపండుకంటె గుణకరమైనది. కాయగూరలన్నిటిలోను మిగుల శ్రేష్టమైనవని వైద్యులుచెప్పెడి బుడమదోసకాయలు ఇచట విస్తారముగనున్నవి. ఇందులో పెద్దవి ఒక్కొక్కటి అర్థమణుగులతూకంగలవి కూడాదొరుకును. పునలూరు మొదలగు కొన్నిచోట్లలో చాలాపెద్దవియును రుచికరమైనవియు నగు అనాసపండ్లును దొరకును. చేపలు ఎక్కువ. పశువులు, పాడి బహుకొద్ది. వేసవికాలములో 92 డిగ్రీలకంటె ఎక్కువపోదు. జూన్‌నెల ప్రారంభంలో వర్షములు కురియనారంభించి ఆగష్టు 15 వ తేదివరకును మరల అక్టోబరునెల మధ్యలో ప్రారంభమై నవంబరు అంత్యమువరకును కురియును. కొన్ని ప్రదేశములలో సాలుకు 100 పదున్లు కురియును. మరికొన్ని చోట్ల 65 పదున్లుకురియును. ఇట్లుకురిసినను చలి చాలాతక్కువ. ఈదేశము ఏటవాలుగను కొండప్రదేశముగను యున్నందున వర్షపునీరంతయును సముద్రప్రపాలగును. ఈ కారణముచేత దేశముచాలా బీదస్థితిలో నున్నది.

క్రీస్తుశకము ప్రారంభమునుండియు ఇచ్చట సిరియన్ క్రైస్తవులును రోమన్ కేథలిక్కులును వున్నందున అనేక ఏండ్లక్రిందటనే పాశ్చాత్యదేశములనుంచి మిషనరీలు ఈదేశమునకు వచ్చి తమ ద్రవ్యముతో- పాఠశాలలు-కళాశాలలును ఏర్పాటు చేసిరి. దీనికి తోడు ఇచ్చట రాజ్యాధిపతులును విద్యకై ద్రవ్యమును విరివిగ ఖర్చుపెట్టిరి. ఇచ్చట బి. ఏ; యం. ఏ. మొదలగు పట్టభద్రులలో అనేకులు మిషనరీల సహాయ్యముతోను- ఇతరుల సహాయ్యముతోను పాశ్చాత్యదేశములకు వెళ్లి చదివివచ్చి హిందూదేశములోని నలుమూలలకేగాక. బర్మా సిలోన్, సింగపూరు,పినాంగు,మలయా, మొదలగు దేశములకును వెళ్లి ధనం ఆర్జించుకొనుచూ గౌరవముగను సుఖముగను జీవనము చేయుచున్నారు. వీరికి తమ దేశస్థుల ఎడల అభిమానము మెండైనందున కొన్ని విద్యావంతులును కూలిజనములును వైవారి సహాయ్యముతో మూర

దేశములకు వెళ్లి సుఖజీవనము చేయుచున్నారు. స్వదేశములో నుండెడి విద్యావంతులును పోషకులుగ నుండిరి- ఇంగ్లీషు- హిందీ- బెంగాలి మొదలగు భాషలలో గొప్ప కవీశ్వరులు వ్రాసిన గ్రంథములను తమ మళయాళ భాషలోకి తర్జుమాచేసి యున్నారు- ఇచ్చట నెల ఒకటికి రు 15-0-0 లు జీతము తెచ్చుకొనెడి ఉపాధ్యాయులు మొదలగువారుముగ్గురు- ముగ్గురుగ కలిసి సాలుకు రు 12-0-0 లు ఐందాల దిన పత్రికను తెప్పించుకొనెదరు. నాలుగువేల జనసంఖ్యగల వర్కల అనెడి ఒక బీదగ్రామములోని జనులు 75 దిన పత్రికలను తెప్పించుకొనెదరు. ఈ గ్రామములో 50 ఎకరములు మాత్రం మాగాణియున్నది. చాలా ఆరోగ్యమైన గ్రామము. సముద్రపుదరి. సొనలద్వారా సదానీరు ప్రవహించుచుండును. ఈగ్రామమును ఆనుకొని దక్షిణపు తట్టును, పడమర తట్టును సముద్రము. చల్లటిగాలి వీచుచుండును. దీనినే జనార్థన క్షేత్రమనెదరు. మద్రాసుకు 500 మైళ్ల దూరము. సింగపూరు మలయా మొదలగు దూరదేశములకు ఈపరగణానుంచి వెళ్లియున్న కూలిజనులు తపాలుద్వారా నెల ఒకటికి 15



నెల్లూరుజిల్లా జమీన్ రైతు సంఘాధ్యక్షుడు.
బద్దెపూడి పేరారెడ్డి

వేల రూపాయలు మనిఆర్డర్లు బంపెదరు. ఈ దేశములోనిబీదలనేకులు అన్నందినుటకు గతిలేక రాత్రిపూట మాత్రిని పెండలంగడ్డలు తినెదరు. తలకొక్కటికి ఒక్కదమ్మిడీమాత్రం ఖర్చగును. వీరెంత దారిద్ర్యములో నున్నారో తెల్పుకొనుడు. ఇటువంటి ప్రజలు కష్టపడి చదువుకొని ఇతరులకు మార్గదర్శులై యున్నారు. తిరువాన్కూరు రాజ్యములో అతి దారిద్ర్యములోనున్న ఈ రైతులు చెల్లించెడి శిస్తుతో కొన్ని వందల సంవత్సరములుగా 45 ప్రదేశములలోనున్న సత్రములలో బ్రాహ్మణులకు ఉచితముగ భోజనంపెట్టుచుండిరి. కొన్నిఏండ్లగా ఈరాజ్యమునకు ముఖ్య పట్టణమగు తిరువనంతపురమునందుమాత్రం గవర్నమెంటువారు బ్రాహ్మణులకు రెండుమార్లు ఉచితముగ భోజనం పెట్టించుచున్నారు. షుమారు పూటకు మూడువేలు వచ్చెదరు- నెలకు 60-70 రూపాయలు సంపాదించెడి బ్రాహ్మణ కుటుంబీకులు తమఇంట వంటచేయకయే ఆబాలవృద్ధులును రెండుమార్లు వెళ్లి భోజనముచేసి వచ్చెదరు. మంగుళూరుజిల్లాలోని ఉడిపి క్షేత్రములో బ్రాహ్మణులకు వెయ్యిమంది (సహస్రం) కి మాత్రం మృష్టాన్నం పెట్టెదరుగాని ఇచ్చట సాధారణ భోజనపెట్టెదరు. ఈదేశములో కొబ్బరనూనెయే వంటకు, ఫలహారములకైనా వాడెదరు. మజ్జి

ములోని సెక్రిటేరియట్, హైకోర్టు, మెడికల్ మొదలగు డిపార్టుమెంటులలో ఎన్ని పెద్ద ఉద్యోగములు తమళయాళీలు ఆక్రమించుకొని యున్నారో, ఎన్ని కీపాలవన్ను వీరిచేతిలో నున్నవో ఆంధ్రులందరెరిగికొని బాగుపడ గోరదను.

శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య నాయుడుగారు.



మానికొండ హైస్కూలుకు 70 వేలు, తెనాలి సహదేవ పశువైద్యశాలకు 5 వేలు, ఎన్నో యితర సంస్థలకు సహాయంచేసిన వదాన్యులు. సైదాపురం హైస్కూలు స్థాపనకు 10 వేలు, గూడూరు హాస్పిటల్ కు 10 వేలు యిచ్చుటకు వాగ్దానము చేసి యున్నారు. శ్రీ కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు అనాధశిశుశరణాలయములు, శ్రీ నాయుడుగారి దాతృత్వమును అపేక్షిస్తున్నవి.

మా కృతజ్ఞత

ఈ సంచికకు ముఖచిత్రాన్ని వ్రాసి జమీన్ రైతుకు సాయపడిన కళారాధకుడు శ్రీ టి. వి. యస్. శర్మగారికి మా కృతజ్ఞత తెలుపుచున్నాము.

—సంపాదకుడు.
జమీన్ రైతు.

సముద్రఘోష

శ్రీ ఆత్రేయ

వినరాదా ?
వినలేదా ?
ప్రపంచమంతా ప్రతిధ్వనించే
సముద్రఘోష ! హాహాకార !
హాహాభస్మం మిళితంచేసిన

గంగా యమునా నదీనదమ్ములు
దేశంతిరిగి విరాళచెంది
చివరకుచేరిన సముద్రఘోష!
అనంతఘోష హాహాకార
వృధాప్రయాసేనా ?

చితికెడుభస్మం కలిసినంతనే
అణువు అణువునా "సత్యమహింస!
సత్యమహింస! శాంతి! శాంతి!" యను
అహోరాత్రముల సముద్రఘోష
అనంతఘోష హాహాకార
వృధాప్రయాసేనా ?

షికారుకెళ్లే యువతుల్లారా!
వహారుచేసే యువకుల్లారా!
ఉపన్యసించే నాయకులారా:
దగాలుచేసే దొంగల్లారా!
వినరాదా ?
వినలేదా ?

...ాలయం
...ము సంఖ్య.........
తే.ి ....

పాఠకలోకమునకు ఉగాదికి ఉత్తమ గ్రంథరాజములు

1 నానార్థశివశతకము

— పూర్వకవి విరచితము. —

ఒక పదముయొక్క నానార్థముల నిఘంటువు సహాయములేకయే తెలిసికొనవచ్చును. బాలబాలికలకుకూడ మిక్కిలి యుపయుక్తమగు గ్రంథము వెల రు 0-8-0.

2 నరనారాయణ సుచరిత్రము

— నీలి వీరరాఘవదాసు విరచితము —

రెండవ ముద్రణము: కృష్ణార్జునుల విచిత్ర చరిత్రము. పామరజనులకు సుబోధకమగు గ్రంథము. మోక్షమార్గమునకు ప్రథమ సోపానము. వెల రు 0-14-0

3 మాధవదాసు చరిత్ర

— నీలి వీరరాఘవదాసు విరచితము —

ఆరవ ముద్రణము: త్రివర్ణముఖ చిత్రముతో సుందరముగా నున్నది.

వెల రు 1-4-0

4 ధర్మదీక్ష

ముదివర్తి కొండమాచార్యులు

కళాప్రపూర్ణాద్యనేక కవిరాజుల ఆశీస్సులందిన పద్యకావ్యము, త్రివర్ణముఖచిత్రంతో

వెల రు 1-4-0

5 త్యాగమూర్తి

ముదివర్తి కొండమాచార్యులు.

జంబుకేశ్వరమాధురాయని పవిత్ర గాథ వచన గ్రంథము త్రివర్ణముఖ చిత్రముతో

వెల రు 1-4-0



6 కిరీటి

రత్నాకరం అనంతాచార్యులుగారు

మృదుమధుర పదభావనతో అందవెలుకు అర్జునుని విజయయాత్ర వెల రు 0-14-0.

7 ప్రేమభిక్ష

భట్టారం గోపాలసుందరయ్య

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి పరిచయ వాక్యాలతో వెల్లివిరిసిన ఒక బౌద్ధభిక్షుకురాలి కథ. పద్యకావ్యము.

వెల రు 0-14-0

8 భరతుడు

అభినవతిక్కన, సాహిత్యస్థాపకులు:

దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు

త్రివర్ణ ముఖచిత్రముతో ముద్రితాలంకృత వచనగ్రంథము. వెల రు 0-12-0

9 గిరిజా కళ్యాణము

సరసకవి మోచర్ల రామకృష్ణయ్యగారు

...ంగకవి ముదలగువారి అభిప్రాయములతో నిండిన వచనకావ్యము. వెల రు 0-15-6

10 కవికోకిల గ్రంథావళి

(సారస్వత వ్యాసాలు)

కీ॥ శే॥ దువ్వూరి రామిరెడ్డిగారు

జగ ద్ఘోరిగినవారి రచనలగూర్చి వ్రాయనేల?

వెల రు 2-0-0

11 గౌతమబుద్ధ

ఆచార్య ఆత్రేయగారు

ఆంధ్రనాటక కళాపరిషత్తువారిచే నాటక రచనమున ప్రథమ బహుమానమందిన వీరి రచనలు. వెల రు 1-0-0

12 అశోకసామ్రాట్

ఆచార్య ఆత్రేయ

వెల రు 1-4-0

13 అజాతశత్రు

చంద్రశేఖర శాస్త్రి

ప్రముఖుల అభిప్రాయ శతకములకు నొప్పుచున్న బౌద్ధగాథ చక్కని నాటకము

వెల రు 0-12-0

14 ప్రతిమాదేవి

అయితం యిందిరాభారతీదేవిగారలు

చక్కని వచనగ్రంథము వెల రు 1-4-0

15 విజయఘోషణ

ఆకిలి శ్రీరామశర్మ

హిందీమూలమునకు అనువాదము వెల రు 1-0-

జిల్లాబోర్డు పరిపాలనలోని ఎలిమెంటరీ పాఠశాలలకు, గ్రామసంఘముల లయిబ్రరీలకు, పంచాయతీ బోర్డువారి పరిపాలనలోని అన్ని లయిబ్రరీలకు, తెనుగు భాషకుగల ప్రప్రథమ సోపానమగు మా ప్రచురములు ప్రోత్సహింప ప్రార్థన.

వడ్లమూడి రామయ్య

రిజిష్టర్డు - ఎడ్యుకేషనల్ పబ్లిషరు, స్టేషనరీ కంట్రాక్టరు,

ట్రంకురోడ్డు * నెల్లూరు.